www.andhrajyothy.com
నిజామాబాద్ సిటీ*
ఆంధ్రజ్యోతి
సంపుటి: 14
సంచిక: 194
వెల: రూ.5.00

గురువారం | 25-1-2018 పేజీలు: 20 + 16
శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: అష్టమి మ. 3.14 తదుపరి నవమి; నక్షత్రం: అశ్వని ఉ. 8.21 తదుపరి భరణి; వర్జ్యం: సా. 5.36-7.09; దుర్ముహూర్తం: ఉ. 10.36-11.21, మ. 3.05-3.49; అమృతఘడియలు: రా. 2.53-4.25; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 6.53; సూర్యాస్తమయం: 6.03
Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai


2

నటి కృష్ణకుమారి కన్నుమూత

- కొంతకాలంగా కేన్సర్‌కు చికిత్స
- బుధవారం ఉదయం తుదిశ్వాస
- ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు పూర్తి


14

లాలూకు మరో ఐదేళ్ల జైలు

- 10 లక్షల జరిమానా కూడా..
- దాణా స్కాం మూడో కేసులోనూ శిక్ష
- విచారణలో మరో రెండు కేసులు


14

ప్రాణదాతకు పతకం

- అమర్‌నాథ్ యాత్రికులను కాపాడిన బస్సు డ్రైవర్‌కు రెండో అత్యున్నత పౌర పురస్కారం
- గణతంత్ర దినోత్సవ రాష్ట్రపతి పతకాల ప్రకటన
- టీఎస్‌పీఏ డైరెక్టర్ జితేందర్‌కు ఉత్తమ పతకం
- డీఎస్పీ నరేందర్ నారాయణరావుకు కూడా
- తెలంగాణలో 13 మందికి పోలీస్ మెడల్స్

ఐఏఎస్ ముదిగొండ వీరభద్రయ్య లింగైక్యం


2

వైద్య విద్యలో సంక్షోభం



ప్రొఫెసర్ల కొరతతో కాలేజీలు సతమతం

- ఉస్మానియాలో 27 పోస్టులకు 17 ఖాళీ
- సిద్దిపేటలో 22 పోస్టుల్లో ఉన్నది ముగ్గురే
- రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో దుస్థితి
- అర్హులైన అసోసియేట్ ప్రొఫెసర్లందరికీ ఇప్పటికే ప్రొఫెసర్లుగా పదోన్నతి
- కొత్తగా పదోన్నతులు ఇవ్వలేని స్థితి
- కొరతతో వైద్య సీట్లలో కోత పడే ముప్పు
- ముందే గుర్తించిన కేంద్రం, పలు రాష్ట్రాలు
- వయో పరిమితి పెంపుతో లోటు భర్తీ
- నిమ్మకు నీరెత్తినట్టున్న తెలంగాణ సర్కారు
- అతి తక్కువ వయో పరిమితి ఇక్కడే

ఎంబీబీఎస్ విద్యార్థులకు మానవ శరీరంపై అవగాహన కల్పించేందుకు అనాటమీ ప్రొఫెసర్లుండాలి. కానీ.. ఉస్మానియాలో అనాటమీ ప్రొఫెసర్ పోస్టులు మూడు ఉంటే.. మూడూ ఖాళీనే. అంతేకాదు పాథాలజీ, రేడియాలజీ, పీడియాట్రిక్స్ విభాగాల్లోనూ ప్రొఫెసర్లు లేరు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఇదే దుస్థితి! ఫలితంగా.. ఆయా కళాశాలలు ఎంబీబీఎస్, పీజీ, సూపర్‌స్పెషాలిటీ సీట్లను కోల్పోయే ముప్పు పొంచి ఉంది.



హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైద్య విద్యా రంగం సంక్షోభంలో చిక్కుకుంది. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ల కొరత తీవ్రంగా ఉండడమే ఇందుకు కారణం. దీనివల్ల యువ వైద్యుల్లో వృత్తి నైపుణ్యం లోపించడమే కాక.. వైద్య సీట్లలో కోత పడే ప్రమాదమూ పొంచి ఉంది. అనుభవజ్ఞుల కొరతతో రోగులకు సరైన వైద్య సహాయం అందే పరిస్థితీ లేకుండా పోయింది. వీటన్నిటికీతోడు ప్రభుత్వ వైద్య కళాశాలలకు

మిగతా 8వ పేజీలో...

వర్సిటీల్లో ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- నిబంధనలు రూపొందించిన వర్సిటీలు
- రోస్టర్ తేలగానే నోటిఫికేషన్లు
- 11 వర్సిటీల్లో 1,061 పోస్టుల భర్తీ

8

'ఫీజుల పెంపు'పై మెమో అమలు నిలిపివేత!

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- అదనపు వసూళ్లు ప్రత్యేక ఖాతాకు





▸▸ కనువిందుగా మండమెలిగె!

మేడారంలో భక్తుల సందడి

- సమ్మక్క, సారలమ్మ ఆలయాల్లో శుద్ధి.. సంప్రదాయబద్ధంగా పూజాదికాలు
- గ్రామదేవతలకు నైవేద్యాలు.. జాతరకు ఆహ్వానం.. తరలుతున్న జనం

'పంచాయతీ' ప్రతిపాదనలకు గడువు పొడిగింపు!

- నెలాఖరు వరకూ పెంపు.. ఫిబ్రవరిలో ఎన్నికలు సాధ్యమేనా?
- సర్పంచును ఎలా ఎన్నుకుందాం.. అధికారులతో సీఎం సమీక్ష



హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ చట్ట సవరణ, మునిసిపాలిటీల్లో పంచాయతీల విలీనం, కొత్త పంచాయతీల ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించేందుకు గడువును పొడిగించారు. వాస్తవానికి ఈ నెల 25(గురువారం)లోగా ప్రతిపాదనలను అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ తొలుత ఆదేశించారు. అయితే క్షేత్రస్థాయిలో కసరత్తు పూర్తి కానందున గడువు పొడిగించాలని నిర్ణయించారు. బుధవారం ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించిన అనంతరం గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించారు. అప్పట్లోగా పూర్తి స్థాయిలో సమాచారాన్ని అందించాలని అధికారులను

మిగతా 8వ పేజీలో...

ఇంటర్న్‌షిప్ తప్పనిసరి

ఇంజనీరింగ్ విద్యలో భారీ మార్పులు

- థియరీ క్రెడిట్స్ 220 నుంచి 160కి తగ్గింపు
- అందులో 14 క్రెడిట్స్ సమ్మర్ ఇంటర్న్‌షిప్‌తో!
- థియరీ కన్నా ప్రాక్టికల్స్‌కే పెద్ద పీట
- మారిన టెక్నికల్ కోర్సుల కరిక్యులమ్
- కొత్త పాఠ్యప్రణాళిక విడుదల
- పరిశ్రమ అవసరాల మేరకే: జావడేకర్
- 2-3 నెలల ఇంటర్న్‌షిప్ ఉండాలి: ఏఐసీటీఈ
- ఎంబీఏ, పీజీడీఎంలకు కనీస క్రెడిట్స్ 102

న్యూఢిల్లీ, జనవరి 24: దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్, టెక్నికల్ కోర్సుల పాఠ్యప్రణాళికలో (కరిక్యులమ్) ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) మార్పులు చేసింది. ఇప్పటి దాకా థియరీకి 220 క్రెడిట్స్ ఉండగా.. సవరించిన పాఠ్యప్రణాళికలో దాన్ని 160కి తగ్గించింది. అందులో 14 క్రెడిట్లు సమ్మర్ ఇంటర్న్‌షిప్ ద్వారా సంపాదించాల్సి ఉంటుంది. ఈ మేరకు

మిగతా 8వ పేజీలో...



దావోస్‌లో నోవార్టిస్ కంపెనీ పబ్లిక్ పాలసీ అధిపతి పెట్రాలక్స్‌తో కేటీఆర్

పెట్టుబడులతో తెలంగాణకు రండి

- దావోస్‌లో పారిశ్రామికవేత్తలకు కేటీఆర్ పిలుపు
- ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో విస్తృత చర్చలు

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): తెలంగాణకు పెట్టుబడులతో రావాలని దావోస్‌లో పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొంటున్న ఆయన ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో బుధవారం విస్తృత చర్చలు జరిపారు. తెలంగాణ

మిగతా 8వ పేజీలో...




దేవుడు ఎక్కడ ఉంటాడు?



దేవుడు సర్వాంతర్యామి. అంటే అన్ని ప్రాణుల్లో ఉన్న చైతన్యరూపమే అని చెప్పడానికి మన ప్రాచీనులు కొన్ని చమత్కారమైన ఉదాహరణలిచ్చారు. మహాభారత యుద్ధం తర్వాత ఒకసారి కృష్ణుడు పాండవుల వద్దకు వెళ్లినప్పుడు ద్రౌపది అతనితో కొంత నిష్ఠూరంగా మాట్లాడిందట. 'ఆనాడు కౌరవసభలో దుశ్శాసనుడు నా వస్త్రాలు లాగడానికి ప్రయత్నిస్తున్నప్పుడు నేను ఎంతో ఏడ్చిన తర్వాత కానీ నీవు నన్ను కరుణించలేదు' అన్నదట. అప్పుడు కృష్ణుడు.. 'నీవు ఆ సమయంలో ఏమని ప్రార్థించావో చెప్పు' అన్నాడట. ద్రౌపది కూడా ఆ సంఘటన గుర్తు తెచ్చుకుంది. తొలుత ఆమె.. గోవిందా, ద్వారకావాసా, గోపీజనప్రియా అని పిలిచింది. ఆయన పలుకలేదు. తర్వాత రమానాథా అని పిలిచింది అయినా పలుకలేదు. ఆ తర్వాత ఓ మహాయోగీ, విశ్వాత్మా, విశ్వభావనా అని పిలిచింది. అప్పుడు ఆయన పలికాడు. అదే విషయాన్ని ద్రౌపది చెప్పగా.. 'నీవు మొదట్లో ద్వారకావాసా అని నన్ను ద్వారకకు మాత్రమే పరిమితం చేశావు. గోపీజనులతో ఆడుకుంటున్న నేను వారిని వదిలి ద్వారక నుంచి బయలుదేరి రావడానికి ఎంతో సమయం పడుతుంది కదా. ఆ తర్వాత రమానాథా అన్నావు. వైకుంఠం నుండి బయలుదేరి రావాలి. దానికీ సమయం పడుతుంది. ఆ తర్వాత విశ్వాత్మ అంటూ విశ్వమంతటా వ్యాపించి ఉన్న నన్ను గుర్తు తెచ్చుకున్నావు. అందువల్ల వెంటనే అక్కడ నిన్ను ఆదుకున్నాను' అన్నాడు. ద్రౌపది మరేమి చెప్పలేకపోయింది. మహాభారత సభాపర్వంలో అరవై ఎనిమిదవ అధ్యాయంలో వ్యాసుడు వ్రాసిన ఈ శ్లోకాలకు పై విధంగా చమత్కార పూరితమైన వ్యాఖ్యను మన పండితులు చెప్పారు. దేవుణ్ణి గూర్చి మనం చేసే వర్ణనలన్నీ పరమాత్మ అనంతమైన స్వరూపాన్ని పరిమితం చేసేవే. దేవుడు ఎలాంటివాడని, ఎక్కడ ఉంటాడని మనం భావిస్తే దేవుడు అలాగే ఉంటాడని అన్నమయ్య కీర్తించాడు. 'ఎంతమాత్రముననెవ్వరు దలచిన అంత మాత్రమే నీవు' అంటూ వేదాంత సారాన్నంతటినీ తన పాటలో ఇమిడ్చి చెప్పాడు.

-కె.అరవిందరావు

Paramjyothi పరంజ్యోతి



పోలీసులు రూపొందించిన గైడ్ టు మేడారం యాప్ ఇదే

మేడారం మొబైల్ యాప్

▸ రూట్‌మ్యాప్, పార్కింగ్ సహా సమస్త సమాచారం

భూపాలపల్లి, మేడారం, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మేడారం జాతరకు వెళుతున్నారా? రూట్ మ్యాప్, పార్కింగ్ స్థలాలపై అవగాహన లేదా? కంగారు పడాల్సిన పనిలేదు. మేడారం జాతరకు సంబంధించిన సమస్త సమాచారం తెలుసుకునేందుకు ఓ మొబైల్ యాప్ వచ్చేసింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రూట్‌మ్యాప్, పార్కింగ్ స్థలాలు, వన్‌వేలు, జాతరలో ఏర్పాట్ల రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు భక్తులకు అందించేందుకు పోలీస్‌శాఖ 'గైడ్ టు మేడారం-2018' పేరుతో మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఈ అప్లికేషన్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సమ్మక్క, సారలమ్మ జాతరకు సంబంధించి ఈ యాప్‌లో పూర్తి సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ బస్‌పాయింట్, జంపన్నవాగు, గద్దెల దర్శనం, క్యూలైన్లు, తప్పిపోయినవారి వివరాలు నమోదుచేసే కేంద్రం గురించి యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మేడారానికి వెళ్లే రూట్‌కు సంబంధించి.. రోడ్డు, ఆకాశ, రైలుమార్గాల రూపంలో యాప్‌లో ఆప్షన్లు ఉంటాయి. ఉదాహరణకు ప్రైవేటు వాహనాల ద్వారా వెళ్లాలనుకునేవారు ఆ ఆప్షన్‌ను క్లిక్ చేస్తే.. అందుకు సంబంధించిన సమాచారం ప్రత్యక్షమవుతుంది. ఇక పస్రా నుంచి మేడారం, తాడ్వాయి నుంచి మేడారం, చిన్నబోయినపల్లి నుంచి కొండాయి మీదుగా మేడారం రూట్లలో వచ్చే భక్తుల కోసం పార్కింగ్ ఆప్షన్లు ఇచ్చారు. గైడ్ టు మేడారం యాప్‌లో తెలుగు, ఇంగ్లిషులో ఏ భాషనైనా ఎంచుకోవచ్చు.

కనువిందుగా మండమెలిగె!

సమ్మక్క, సారలమ్మ ఆలయాల్లో శుద్ధి.. సంప్రదాయబద్ధంగా పూజాదికాలు

▸ గ్రామదేవతలకు నైవేద్యాలు.. జాతరకు ఆహ్వానం



సమ్మక్క గుడిలో అలంకరణ చేస్తున్న దృశ్యం

మేడారం, ములుగు, జనవరి 24(జయశంకర్ జిల్లా): అమ్మవార్ల పూజా ప్రాంగణాలు, గద్దెలను శుద్ధి చేశారు.. పుట్టమట్టి తెచ్చి చక్కగా అలికి ముగ్గులు వేశారు. గ్రామదేవతలకు ప్రీతిపాత్రమైన నైవేద్యాలు పెట్టారు! వనదేవతలు సమ్మక్క, సారలమ్మ జాతరలో భాగంగా మేడారంలో బుధవారం వైభవంగా నిర్వహించిన మండ మెలిగె పండుగ సంరంభం ఇది! మేడారంలోని సమ్మక్కగుడిలో, కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో ఈ మండమెలిగె పండుగను పూజారులు నిర్వహించారు. సమ్మక్క ఆలయంలో పూజామందిరాన్ని, ఆలయప్రాంగణాన్ని పూజారుల కుటుంబీకులు శుద్ధి చేసిన అనంతరం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కిష్టయ్య సహా పలువురు గిరిజన పూజారులు బాజా భజంత్రీలతో మేడా రం గ్రామంలో పసుపు కుంకుమలతో ఊరేగింపు నిర్వహించారు. జాతరకు రావాల్సిందిగా గ్రామదేవతలను ఆహ్వానించారు. కల్లు, బ్రాందీతోపాటు ప్రత్యేక శాకాన్ని నైవేద్యంగా పెట్టారు. అనంతరం మేడారం శివరు, ఊరు స్వాగత తోరణం వద్ద పాలమురుగు గుంజలతో కట్టడి చేశారు. గుంజలకు కోడిపిల్ల, కంకణాలు, సొరకాయ, నిమ్మకాయలు కట్టి 'ఊరుకట్టడి' కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్వాత శుద్ధి చేసిన నీటిని ఊరంతా చల్లారు. సాయంత్రం సమ్మక్క- సారలమ్మ పూజారులు గద్దెల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వన దేవతలకు జంతుబలులు ఇచ్చి, రాత్రి జాగారం చేసిన అనంతరం గురువారం తెల్లవారుజామునే సమ్మక్క గద్దె నుంచి పూజారులు పసుపు, కుంకుమలను తీసుకెళ్లడంతో మండమెలిగె పండుగ ముగుస్తుంది. కన్నెపల్లిలో సారలమ్మ గుడిలోనూ, కొండాయిలోనూ, గోవిందరాజులు, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలోని పునుగుండ్లలో పగిడిద్దరాజు ఆలయంలోనూ మండమెలిగె పండుగను గిరిజనులు వైభవంగా నిర్వహించారు. కాగా జాతరకు ముందే మేడారంలో ఆ సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో మేడారం కిటకిటలాడుతోంది.

జంపన్నవాగులోకి లక్నవరం నీరు


మేడారానికి వచ్చే భక్తులకు నీటి కష్టాలు తీరనున్నాయి. పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా జంపన్నవాగులోకి లక్నవరం సరస్సు నుంచి అధికారులు మంగళవారం నీటిని విడుదల చేశారు. 27వ తేదీనాటికి ఈ ప్రవాహం మేడారానికి చేరుకుంటుందని తెలిపారు. మధ్యలో ప్రవాహానికి ఆటంకం ఏర్పడకుండా గ్యాంగ్‌మెన్‌లను నియమించినట్లు వెల్లడించారు. ఈ జలాలు ఇప్పటికే మేడారం సమీపంలోని దయ్యాలవాగుకు చేరుకున్నాయి. సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునే భక్తులు దయ్యాలవాగులో తలారా స్నానం చేయడం సంప్రదాయంగా వస్తోంది.

ఐఏఎస్ ముదిగొండ వీరభద్రయ్య కన్నుమూత

▸ హైదరాబాద్, ఆదిలాబాద్ కలెక్టర్‌గా సేవలు

▸ భూకబ్జాదారులను వణికించిన రిటైర్డ్ అధికారి

▸ నేడు వరంగల్‌లో వీరభద్రయ్య లింగైక్యం



హైదరాబాద్/హైదరాబాద్ సిటీ/వరంగల్ అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మైనింగ్ మాఫియాను, భూకబ్జాదారులను గడగడలాడించిన, కార్పొరేట్ కాలేజీల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన రిటైర్డ్ ఐఏఎస్ ముదిగొండ వీరభద్రయ్య (67) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వీరభద్రయ్య హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీలో చికిత్స పొందులూ బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరభద్రయ్య భార్య అమృతలక్ష్మి.. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్నారు. పూర్వ వరంగల్ జిల్లా ఏటూరు నాగారంకు చెందిన ముదిగొండ వీరభద్రయ్య 1978లో గ్రూప్-1 ఆఫీసర్‌గా కెరీర్ ప్రారంభించి మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. 1988లో కన్‌ఫర్డ్ ఐఏఎస్‌గా పదోన్నతి పొంది.. ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాలకు కలెక్టర్‌గా పనిచేశారు. రెవెన్యూశాఖలో చేరడానికి ముందు హన్మకొండలోని సీకేఎం కాలేజీలో దివంగత ప్రొఫెసర్ జయశంకర్‌తో కలిసి అధ్యాపకుడిగా పనిచేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ జయశంకర్‌తో కలిసి పనిచేశారు. హైదరాబాద్ కలెక్టర్‌గా పనిచేసిన కాలంలో పేరుమోసిన భూ క బ్జాదారుడిపై పీడీ యాక్ట్‌లు పెట్టడానికి వీరభద్రయ్య తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించింది. ఉమ్మడి రాష్ట్రంలో దేవాదాయ శాఖ కమిషనర్, బేవరేజెస్ కార్పొరేషన్ అధిపతిగా, ఆల్విన్ సంస్థ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల కమిషనర్‌గానూ పనిచేశారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్‌గా ఆయన అమలు చేసిన సంస్కరణలతో కార్పొరేట్ కాలేజీలు బెంబేలెత్తిపోయాయి. ఓబుళాపురం మైనింగ్ వ్యవహారం సమయంలో మైనింగ్ కార్పొరేషన్ ఎండీగా పలు సంస్కరణలతో మైనింగ్ మాఫియాను వణికించారు. ఆ పదవిలోనే 2007లో రిటైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టీఎస్‌పీఎస్సీ, ఇంటర్‌బోర్డు లైజన్ అధికారిగా పనిచేశారు. వరంగల్ శైవ మహాపీఠం అధ్యక్షుడిగానూ వ్యవహరించారు. తన మొత్తం కెరీర్‌లో ఉన్నతాశయాలుగల అధికారిగా, అవినీతికి దూరంగా పనిచేసి కీర్తి ప్రతిష్ఠలు సంపాదించారని పలువురు అధికారులు కొనియాడారు. వీరభద్రయ్య లింగైక్యం గురువారం ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆరాధ్య శ్మశానవాటికలో జరుగుతుందని ఆయన బంధువు, పూర్వ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సురేష్ పొద్దార్ తెలిపారు.

పొగమంచులో గణతంత్రం!

▸ రాబోయే 3 రోజులు

ఢిల్లీలో 5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత

న్యూఢిల్లీ : ఈ సారి గణతంత్ర దిన వేడుకలు దట్టమైన పొగమంచులో చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. దేశ రాజధాని ప్రాంతంలో రాబోయే మూడు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, ఉష్ణోగ్రతలు 5 డిగ్రీలకు పడిపోవచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 30వరకు పొగమంచు సాధారణ స్థాయిలో ఉన్నా.. జనవరి 26న మాత్రం దట్టంగా మంచు కురిసే అవకాశముందని తెలిపింది. దీంతో రాజ్‌పథ్‌లో ప్రధాన కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా జరపడం కేంద్రానికి సవాలుగా మారింది. పొగమంచును క్లియర్ చేయడం చాలా ఇబ్బందితో కూడిన పని. పొగమంచు కారణంగా ప్రస్తుతం ఢిల్లీలో పది అడుగుల దూరంలో ఎవరున్నారనేది కూడా తెలుసుకోలేని పరిస్థితి. సాధారణంగా జెండా వందనం కార్యక్రమా న్ని 8 గంటల లోపు పూర్తిచేస్తారు. కానీ ఈసారి ఉదయం 10 తర్వాత కానీ జరుపుకోలేమని ఢిల్లీ వాసులు చెబుతున్నారు.

కృష్ణకుమారి కన్నుమూత

▸ కొద్దికాలంగా కేన్సర్‌తో బాధపడుతూ బుధవారం ఉదయం తుదిశ్వాస

▸ ముగిసిన అంత్యక్రియలు.. పలువురి సంతాపం



బెంగళూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అలనాటి మేటి నటి.. రెండు దశాబ్దాలపాటు వెండితెరను ఏలిన కథానాయిక.. బహుభాషానటి కృష్ణకుమారి(84) ఇక లేరు. కొద్దికాలంగా కేన్సర్‌తో బాధపడుతున్న ఆమె బుధవారం ఉదయం.. బెంగళూరు శివార్లలోని తన నివాసంలో కన్నుమూశారు. ఆమెకు కుమార్తె దీపిక, అల్లుడు విక్రమ్ బెంగళూరులోనే ఉంటున్నారు. చెల్లెలి మృతిపై షావుకారు జానకి తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. కాగా, కృష్ణకుమారి అంత్యక్రియలు బుధవారం సాయంత్రం ఆమె ఫామ్‌హౌస్‌లోనే జరిగాయి.

సినీ వైభవం...

కృష్ణకుమారి తండ్రి వెంకోజీరావు ఉద్యోగరీత్యా పశ్చిమబెంగాల్‌లో ఉన్నప్పుడు.. ఆ రాష్ట్రంలోని నైహతిలో 1933 మార్చి 6న జన్మించారు. మెట్రిక్ దాకా షిల్లాంగ్‌లో చదివారు. ఇంటర్మీడియట్‌లో చేరే సమయానికి వారి కుటుంబం మద్రాస్ చేరుకుంది. అక్కడ ఒకరోజు ఆమె తన తల్లితో కలిసి 'స్వప్నసుందరి' సినిమాకు వెళ్తే.. తమిళనాడు టాకీస్ సౌందర్‌రాజన్ కుమార్తె భూమాదేవి కృష్ణకుమారిని చూశారు. మర్నాడు వారింటికి వెళ్లి తాము తీసే సినిమాలో కృష్ణకుమారికి హీరోయిన్ ఆఫర్ ఇచ్చారు. ఆ సినిమా.. నవ్వితే నవరత్నాలు (1951). అదే కృష్ణకుమారి మొదటి చిత్రం. తర్వాత ఆమె నటించిన కొన్ని చిత్రాలు వరుసగా విఫలమైనప్పటికీ.. క్రమంగా విజయాలబాట పట్టి సూపర్‌స్టార్ రేంజ్‌కి ఎదిగారు. 'సెట్‌లోకి ఆమె వస్తే మహారాణి వచ్చినట్లు ఫీలయ్యేవాళ్లం' అని ప్రముఖ నటి శ్రీదేవి చెప్పడం కృష్ణకుమారి పొందిన స్టార్ స్టేటస్‌కు ఉదాహరణ. తెలుగులో ఎన్టీఆర్, ఏఎన్నార్, కాంతారావు వంటి అగ్రహీరోలతో.. బందిపోటు, అగ్గిపిడుగు, లక్షాధికారి, ఇలవేల్పు, కులగోత్రాలు, వద్దంటే పెళ్లి, అంతస్తులు ఇలా 110 చిత్రాల దాకా చేశారు. తమిళనాట, కన్నడనాట స్టార్ హీరోలతో నటించారు. కన్నడంలో దాదాపు 15 సినిమాలు చేశారు. ఇక, వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మాజీ సంపాదకుడు అజయ్ మోహన్ ఖైతాన్‌ను 1969లో వివాహం చేసుకున్నారు. వివాహం అయ్యాక రెండేళ్ల పాటు సినీ పరిశ్రమకు దూరంగా ఉన్న ఆమె.. తర్వాత మళ్లీ నటించడం ప్రారంభించారు. 2003లో దాసరి తీసిన 'ఫూల్స్' ఆమె చివరిచిత్రం. కాగా, కృష్ణకుమారి మృతిపట్ల తెలుగు, తమిళ, కన్నడ సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్య, నటుడు నందమూరి బాలకృష్ణ, బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.

నిద్రను మింగేస్తున్న సోషల్ మీడియా



ఒక్క గంట.. నిద్రావ్యవస్థకు భారీ దెబ్బ

▸ నిద్రలేమితో సతమతమవుతున్న టీనేజర్లు

▸ దుష్ప్రభావాలు తప్పవని హెచ్చరిస్తున్న శాస్త్రవేత్తలు

'మా అబ్బాయి చాలా చురుగ్గా ఉండేవాడు. ఏమైందో ఏమో మాటిమాటికి తలనొప్పి వస్తోందని అంటున్నాడు. ఎందుకని అడిగితే, నిద్ర పట్టడం లేదంటున్నాడు. రోజుకు కనీసం 6 గంటలు కూడా నిద్రపోవడం లేదు.. ఓ వైద్యుడి వద్ద ఓ తండ్రి ఆవేదన.'

'మా అమ్మాయి ఈ మధ్య ఎప్పుడూ ముభావంగా ఉంటోంది. చిన్న పని చెబితేనే శివాలెత్తిపోతోంది. చిరాకు, కోపంతో ఊగిపోతోంది. ఏమైందో అర్థం కావడం లేదు. నిద్ర కూడా సరిగా పోవడం లేదు.. మానసిక వైద్యుడి వద్ద గోడు వెళ్లబోసుకున్న ఓ తల్లి.'

కారణమేంటని వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించారు. శారీరకంగా ఎలాంటి సమస్య లేదు. రోజూ ఏయే పనులు చేస్తావని వారిని ప్రశ్నించగా 'సోషల్‌మీడియాలో చాటింగ్, సర్ఫింగ్ చేస్తుంటాం.!' అన్నారు. అప్పుడు అర్థమైంది వైద్యులకు. సోషల్ మీడియా వల్లే వారు నిద్రలేమితో బాధపడుతున్నారని. సోషల్‌మీడియాకు దూరంగా ఉంటే చాలని సలహా ఇచ్చి పంపించేశారు. ఈ రెండు సందర్భాలు చిన్న ఉదాహరణ మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా టీనేజర్లంతా ఇదే సమస్యతో బాధపడుతున్నారట. కనీసం 8 గంటలు నిద్రపోక.. నిద్రపట్టక నరకం అనుభవిస్తున్నారట. ఇదే విషయం చెబుతూ నిద్రలేమి ఇలాగే కొనసాగితే జీవక్రియ దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రోజుకు కేవలం గంట పాటు సోషల్‌మీడియాతో సహవాసం చేసినా నిద్రావ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని కెనడా పరిశోధకులు తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి యాప్‌లు నిద్రను మింగేస్తున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా టీనేజ్‌లో ఉన్న ఆడపిల్లలు సోషల్‌మీడియాకు బానిసలుగా మారి శారీరక, మానసిక సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని వివరించారు. చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆఫ్ ఈస్టర్న్ ఒంటారియో రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వైద్యుడు డాక్టర్ జీన్ ఫిలిప్పే మాట్లాడుతూ.. 'మానసిక, శారీరక ఆరోగ్యానికి నిద్ర తప్పనిసరి. గత కొన్ని దశాబ్దాలుగా టీనేజర్లు నిద్రకు దూరమవుతున్నారు. కృత్రిమ కాంతి, కెఫిన్, నిద్ర కు నియమాలు లేకపోవడం దానికి కారణాలు. ముఖ్యంగా సోషల్ మీడియా ఎక్కువగా ఉపయోగించడం వల్లే నిద్రలేమి సమస్య ఉత్పన్నమవుతోందని పరిశోధనలో తేలింది.' అని చెప్పారు. మరోవైపు, సోషల్‌మీడియా ప్రభావంతో యుక్త వయసు వచ్చే సరికి చెడు అలవాట్లను అలవర్చుకుంటున్నారని హెచ్చరించారు. ఈ అధ్యయనం ఆక్టా పీడియాట్రికా జర్నల్‌లో ప్రచురితమైంది. - ఒట్టావో

'బ్లాక్‌మెయిల్ బాబా' పరార్!

▸ ఓ మహిళ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

వరంగల్ అర్బన్ క్రైం, జనవరి 24: హన్మకొండలోని 'బ్లాక్ మెయిల్ బాబాగారు' పరారయ్యాడు! వినాయక్‌నగర్ కాలనీలో తాంత్రిక, కన్య, చక్రపూజలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న లక్ష్మీనారాయణ బాబా బండారం బయటపడింది. ఆయన లీలలపై 'బ్లాక్ మెయిల్ బాబాగారు' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన కథనం స్థానికంగా కలకలం రేపింది. విషయం తెలుసుకున్న బాగా అదృశ్యమవగా.. ఇంటి యజమానులు పాత బ్యానర్లతో ఆయన 'దుకాణాన్ని' కట్టేశారు. ఆంధ్రజ్యోతి కథనంపై స్పందించిన హన్మకొండ ఏసీపీ రాజేంద్రప్రసాద్ తమ సిబ్బందితో బాబా స్థావరానికి వెళ్లారు. అక్కడివారి నుంచి బాబా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ.. బాబాను నమ్మి డబ్బులు పోగొట్టుకున్నామని చెప్పారు. పూజలు చేయించుకుని మోసపోయిన మరికొందరు బాధితులు బాబాకు క్షుద్ర పూజలు, వశీకరణ, తాంత్రిక విద్యలు తెలుసన్న భయంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదని తెలిసింది. కాగా, బాబా కుటుంబ సభ్యులు ఎక్కడున్నారు? అతను ఎక్కడి నుంచి వచ్చాడు? ఆస్తులు ఎన్ని ఉన్నాయి? వంటి అంశాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు. అనిత అనే బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఐపీసీ 420, 406 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు మ్యాజిక్ మెరిడియన్ యాక్ట్‌ల కింద కేసులు నమోదు చేశామని, నిందితుడు లక్ష్మీనారాయణ పరారీలో ఉన్నాడని తెలిపారు.



మూసివేసిన లక్ష్మీనారాయణ పూజా స్థావరం

ప్రేమ పెళ్లి చేసుకుందని 'శిరోముండనం'

▸ కన్నకూతురిపై తల్లిదండ్రుల అమానుషం

పోచమ్మమైదాన్ (వరంగల్ అర్బన్) జనవరి 24 : ప్రేమించి పెళ్లి చేసుకుందనే కోపంతో కన్న కూతురుకి శిరోముండనం చేయించారు తల్లిదండ్రులు. హసన్‌పర్తి సీఐ పుల్యాల కిషన్ కథనం మేరకు.. వరంగల్ అర్బన్ జిల్లా 1వ డివిజన్ పైడిపల్లికి చెందిన మంద ప్రవీణ్, జన్ను వీణ నెల కిందట ప్రేమవివాహం చేసుకుని పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు ప్రేమ జంటతో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయితే తమ అభీష్టానికి వ్యతిరేకంగా ప్రేమవివాహం చేసుకుందని కుమార్తెపై వీణ తల్లిదండ్రులు సాంబయ్య, ప్రేమలత కోపం పెంచుకున్నారు. ఈ క్రమంలో ఈనెల 22న వీరితో పాటు బంధువులైన జన్ను రవి కుమార్, అనిత, జన్ను రాజు, మానసలు వీణను జమ్మికుంటలోని మేనమామ ఇంటికి తీసుకెళ్లి గుండు కొట్టించారు. బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేశారు.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు


కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	11.5	30.5
వరంగల్	14.0	32.0
సంగారెడ్డి	14.5	29.0
హైదరాబాద్	16.2	31.4
రామగుండం	16.6	30.6



నాకు ఒక్కతే భార్య ఉంది ఆమె నా ఇంట్లోనే ఉంటుంది

చాలామంది నాకు ఎంతమంది భార్యలున్నారని అడుగుతుంటారు. నాకు ఒక్కతే భార్య ఉంది. ఆమె నా ఇంట్లోనే ఉంటుంది. ముస్లిం వ్యక్తికి నలుగురు భార్యలు ఉండవచ్చని కొందరు నిందిస్తుంటారని, కానీ ముస్లిం వ్యక్తికి ఒక భార్యను పోషించడమే కష్టంగా ఉంది.

- ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



ఆరెస్సెస్‌ను శాస్త్రి వ్యతిరేకించలేదు

దివంగత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆరెస్సెస్‌ను సైద్ధాంతికంగా ఎన్నడూ వ్యతిరేకించలేదు. శాస్త్రి నిబద్ధత కలిగిన కాంగ్రెస్‌వాది. ఆయన వ్యక్తిగత సుగుణాలు దేశవ్యాప్తంగా మంచిపేరు తెచ్చిపెట్టాయి. నెహ్రూ, ఇందిరాగాంధీలా జన్‌సంఘ్, ఆరెస్సెస్‌ల పట్ల సైద్ధాంతిక శత్రుత్వాన్ని పాటించలేదు.

- బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీ

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.76.70	పాత ధర 68.86
కొత్త ధర రూ.76.76	కొత్త ధర 69.02
పెరుగుదల 00.06 పైసలు	పెరుగుదల 00.16 పైసలు



పసుపు తిను.. జ్ఞాపకశక్తి పెంచుకో!

లాస్ ఏంజెలిస్, జనవరి 24: మనం తినే ప్రతీ కూరలో పసుపు కచ్చితంగా ఉంటుంది. సూక్ష్మజీవి నాశనిగా, శోథ నిరోధకంగా పనిచేసే పసుపుతో ఆరోగ్యపరంగా ఎన్నో ఉపయోగాలు. ఐరన్, కాల్షియం, పొటాషియం, విటమిన్-సీ.. ఇలా బోలెడన్ని పోషకాలు దీని సొంతం. దెబ్బ తాకి రక్తం కారితే ప్రథమ చికిత్సగా పసుపునే వాడతాం. ఈ ఉపయోగాలే కాదు.. అల్జీమర్స్ వ్యాధిని కూడా దూరం చేసి జ్ఞాపకశక్తిని పెంచే దివ్యౌషధంగా పసుపు పనిచేస్తుందని తాజా అధ్యయనంలో తేలింది. అంతేకాదు.. మనసు ప్రశాంతంగా ఉండటానికీ దోహదం చేస్తుందట. పసుపుపై పరీక్షలు చేసిన అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు.. దానిలోని పోషకాలు అభిజ్ఞశక్తిని పెంచుతాయని గుర్తించారు.



ఆహారం, నీళ్లలో బ్యాక్టీరియాను పసిగట్టే స్మార్ట్‌ఫోన్ టూల్

వాషింగ్టన్, జనవరి 24: ఆహారంలో, నీళ్లలో బ్యాక్టీరియాలో ఉందో లేదో చూసుకోకుండానే లాగించేస్తుంటాం. దాంతో అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే, నీళ్లలో, ఆహారంలో బ్యాక్టీరియాను పసిగట్టే స్మార్ట్‌ఫోన్ సాధనాన్ని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. చవకైన చిప్‌ను తయారుచేసిన పరిశోధకులు దాని సాయంతో స్మార్ట్‌ఫోన్ బ్యాక్టీరియాను గుర్తించే విధానాన్ని రూపొందించారు. కాంతి సూక్ష్మదర్శినిని ఉపయోగించుకొని పనిచేసే చిప్ ఏ బ్యాక్టీరియానైనా ఇట్టే పసిగడుతుందట.

44 నెలల్లో అద్భుతాన్ని చేసిన కేసీఆర్

- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- సమగ్ర అభివృద్ధి కోసమే జిల్లాల పునర్విభజన: స్పీకర్
- 200కుపైగా సంస్కరణలు: ఈటల
- అభివృద్ధిలో భాగమే కలెక్టరేట్లు: తుమ్మల
- బ్యాంకుల ద్వారా ఆశావర్కర్ల జీతాలు: లక్ష్మారెడ్డి
- అండగా ఉండేందుకే కల్యాణలక్ష్మి : అల్లోల
- వచ్చే ఏడాది మరో 119 గురుకులాలు: రామన్న
- బేగంబజార్ చేపల మార్కెట్‌ను ఆధునీకరిస్తాం: తలసాని
- దళిత యువతకు ఎయిర్‌హోస్టెస్ శిక్షణ: జగదీశ్ రెడ్డి

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 44 నెలల్లోనే సీఎం కేసీఆర్ అద్భుతాన్ని చేసి చూపించారని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడుతూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. నిపుణులు సైతం ఆశ్చర్యపోయేలా కాళేశ్వరం, పాలమూరు, దేవాదుల పనులు జరుగుతున్నాయన్నారు. స్పీకర్ మధుసూదనా చారి మాట్లాడుతూ తెలంగాణ సత్వర సమగ్ర అభివృద్ధి కోసమే జిల్లాల పునర్విభజన జరిగిందన్నారు.


వరంగల్‌లో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 200కు పైగా సంస్కరణలు చేశామన్నారు. సంక్షేమ పథకాల కోసం ఎన్ని జీవోలు తెచ్చామో మాకే తెలియదంటే కేసీఆర్ ఎంత పారిపాలనాదక్షుడో అర్థం అవుతోందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగానే నూతన కలెక్టరేట్లు నిర్మిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పరిశీలనకు వెళ్లిన రాష్ట్ర గవర్నర్ నర్సింహంను కాంగ్రెస్ నేతలు విమర్శించడం సిగ్గుచేటని మంత్రి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు పనులను పర్యవేక్షిస్తే సీఎం కేసీఆర్‌ను మెచ్చుకోవడం తథ్యం అన్నారు. ఆశ వర్కర్ల జీతాలు ఇకపై బ్యాంకు ఖాతాలో వేస్తామన్నారు. బుధవారం కామారెడ్డిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవుడి తర్వాత దేవుడు వైద్యుడని, అలాంటి కొందరు వైద్యులు పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఆడపిల్లలకు అండగా ఉండేందుకే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని మంత్రి అల్లోలఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్‌లో అన్నారు. రాష్ట్రంలో వచ్చే ఏడాది మరో 119 గురుకుల పాఠశాలలు ప్రారంభిస్తామని మంత్రి జోగు రామన్న తెలిపారు. వెనుకబడిన విద్యార్థులకు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం లో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షల శిక్షణ "సెంటర్ ఫర్ ఎక్సలెన్స్"ను ప్రారంభించి మాట్లాడుతూ 19 బాలుర, బాలికల కళాశాలల నుంచి 386 మంది విద్యార్థులకు ఐఐటీ, నీట్‌లో నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. బేగంబజార్ హోల్‌సేల్ చేపల మార్కెట్‌ను రూ.5.25 కోట్లతో ఏడాదిలోపు ఆధునీకరించి చేపల వ్యాపారులకు వినియోగంలోకి తెస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. పాత చేపల మార్కెట్ స్థలంలో మూడంతస్తుల భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. దళిత యువతకు ఎయిర్‌హోస్టెస్ అండ్ స్టీవార్డ్‌లో శిక్షణ కార్యక్రమాలను మంత్రి జగదీశ్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ క్రమంలో జాతీయ పర్యాటక ఆతిథ్య సంస్థ(ఎన్ఐటీహెచ్ఎం)తో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. శిక్షణకు ఎంపికైన 40 మంది ఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 60.80 లక్షలు వ్యయం చేయనుంది.

జగిత్యాలలో ముగ్గురి ఆత్మహత్యాయత్నం

- ప్రభుత్వ కార్యాలయాల ముందు పురుగు మందు తాగిన వైనం

జగిత్యాల, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం వేర్వేరు ఘటనల్లో ముగ్గురు ఆత్మహత్యకు యత్నించడం కలకలం రేపింది. సారంగాపూర్ మండలం రేచపల్లి అనుబంధ గ్రామమైన లచ్చానాయక్ తండాకు చెందిన అజ్మీర రవిపై సాంబారు జింకను వేటాడిన ఘటనలో అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. బుధవారం అటవీ శాఖ కార్యాలయానికి విచారణ కోసం రావాలని ఆదేశాలు జారీ చేశారు. తాను నేరం చేయలేదని, తనపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ కార్యాలయం ఎదుట రవి పురుగు మందు తాగాడు. రాయికల్ మండలం మైతాపూర్‌కు చెందిన ఎట్టం జైపాల్, అదే గ్రామానికి చెందిన నెమిల్ల నారాయణకు మధ్య కొన్ని రోజులుగా భూసమస్యపై గొడవ జరుగుతోంది. మంగళవారం పోలీసు స్టేషన్‌లోఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. తనకు న్యాయం జరగలేదని ఎట్టం జైపాల్ జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట పురుగు మందు తాగాడు. బుగ్గారం మండలం యశ్వంత్‌రావుపేటకు చెందిన దొనకంటి రాజన్న భూ సమస్యను పరిష్కరించడం లేదని జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట పురుగు మందు తాగేందుకు యత్నించాడు. అక్కడే ఉన్న స్థానికులు ఆయనను అడ్డుకున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ఆర్డీవో అతడికి హామీ ఇచ్చారు.

ఉగ్రదాడులు జరగొచ్చు.. జాగ్రత్త

- రాష్ట్రానికి కేంద్రం హెచ్చరికలు

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని రాష్ట్రానికి కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఉగ్రవాదులు రసాయన దాడులకు పాల్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పోలీసులకు సూచించింది. ఈ నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లతో పాటు అన్ని రద్దీ ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు.

28న పల్స్ పోలియో

పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్రంలో 28 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్ల లోపు గల 41,57,210 మంది చిన్నారులకు పోలియో చుక్కలను రెండు దఫాలుగా వేస్తారు. తొలి దఫాలో జనవరి 28 నుంచి 31 వరకు.. రెండో దఫాలో మార్చి 11 నుంచి 14 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 28న డ్రాప్స్ వేసుకోని చిన్నారులకు ఆరోగ్య కార్యకర్తలు 29, 30, 31 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారు. దీనిపై వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. కార్యాచరణను వైద్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి గురువారం వెల్లడిస్తారు.

సికింద్రాబాద్–మన్మాడ్ మధ్య 'డబ్లింగ్'

- దక్షిణ మధ్య రైల్వే జీఎం


నిజామాబాద్ రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న జీఎం వినోద్‌కుమార్

నిజామాబాద్/బాసర, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి వయా నిజామాబాద్ జిల్లా మీదుగా మన్మాడ్ వరకు ఉన్న రైలు మార్గంలో డబ్లింగ్ పనులను నాలుగేళ్లలో పూర్తి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని నవీపేట, నిజామాబాద్, డిచ్‌పల్లి, ఇందల్వాయి, రైల్వే స్టేషన్లను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్-మన్మాడ్ మార్గంలో త్వరలో విద్యుదీకరణ పనులను కూడా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ నుంచి వయా కరీంనగర్ మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడతామని వెల్లడించారు. వచ్చే మార్చి నుంచి ఇవి ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెప్పారు. నిర్మల్ జిల్లాలోని బాసర స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బొల్లారం నుంచి ముత్కేడ్ వరకు డబుల్ లైన్ ఏర్పాటుకు సర్వే పూర్తయిందని.. ఇప్పటికే దీనిపై ప్రభుత్వానికి నివేదిక వెళ్లినట్లు చెప్పారు. బాసరలో మరిన్ని రైళ్లను నిలిపే విధంగా చూస్తానని స్టేషన్‌కు వచ్చిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి హామీ ఇచ్చారు. పెండింగ్ రైల్వే పనులన్నీ రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లామని, అలాగే ప్రజాప్రతినిధులు ఇచ్చిన ప్రతిపాదనలను సైతం పంపించామని తెలిపారు.


గోపూజ నిర్వహిస్తోన్న స్వరూపానందేంద్ర సరస్వతి

లోకకల్యాణం కోసమే యాగాలు: స్వరూపానందేంద్ర

పెందుర్తి, జనవరి 24: లోక కల్యాణం కోసమే తాము యజ్ఞయాగాదులు నిర్వహిస్తున్నట్టు విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి తెలిపారు. విశాఖ చినముషిడివాడలోని శారదాపీఠం వార్షిక వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పీఠం ప్రాంగణంలోని వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో వనదుర్గా హోమం, యజుర్వేదసంహిత హోమం నిర్వహించారు. అనంతరం స్వరూపానందేంద్ర సరస్వతి భక్తులనుద్దేశించి మాట్లాడుతూ యాగం ఒక యోగం అన్నారు. యాగ నిర్వహణతో పంచభూతాలు ఆధీనంలో ఉంటాయన్నారు. ఏటా శ్రౌత, శాస్త్ర మహాసభలు నిర్వహించడం పీఠం సంప్రదాయమన్నారు. కార్యక్రమంలో ఉత్తర పీఠాధిపతి బాలాస్వామి, వేదపండితులు శ్రీకృష్ణశర్మ, ధర్మాధికారి కామేశ్వరరావు, ట్రస్టీలు పాల్గొన్నారు.



ఆర్మూర్ ఆర్డీవోకు రిమాండ్

- బ్యాంక్ లాకర్‌లోని బంగారం, పత్రాలు సీజ్

కరీంనగర్ క్రైం, జనవరి 24: లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆర్డీవో బాలె శ్రీనివాస్‌ను రిమాండ్‌కు తరలించినట్లు వరంగల్ రీజియన్ ఏసీబీ డిప్యూటీ డైరెక్టర్ సుదర్శన్‌గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీనివాస్‌కు సంబంధించి కరీంనగర్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ లాకర్‌లో రూ. 21 లక్షల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్ల పత్రాలు, 17 తులాల బంగారు ఆభరణాలను.. హైదరాబాద్ ముసారాంబాగ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో రూ.21 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పత్రాలనూ సీజ్ చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు కరీంనగర్, అల్లీపూర్, హైదరాబాద్‌లో రూ.8 కోట్ల వరకు ఆస్తులను గుర్తించామని తెలిపారు. శ్రీనివాస్‌ను బుధవారం కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్‌కు ఆదేశించగా.. కరీంనగర్ జైలుకు తరలించినట్లు చెప్పారు.

3 పెళ్లిళ్లు చేసుకోవడమేనా మీ సంస్కృతి: వీహెచ్

- రాజకీయాల్లో 'పాపం పసివాడు' పవన్ : రేణుకాచౌదరి
- ప్రజల్లో ఆయనకు విశ్వసనీయత లేదు : కోమటిరెడ్డి



ఖమ్మంటౌన్/తిప్పర్తి/హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): సంస్కృతి గురించి గొప్పగా మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్.. మూడు పెళ్లిళ్లు చేసుకోవచ్చా? అని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ప్రశ్నించారు. అతడి నుంచి విడాకులు పొందిన మహిళ మళ్లీ పెళ్లి చేసుకోవడానికి వీల్లేదంటూ బెదిరించడం సమంజసమేనా? అని నిలదీశారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ పవన్ సంస్కృతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏపీ, తెలంగాణ సీఎంలకు పవన్ రాజకీయ పావుగా మారాడని, వాళ్లిద్దరికీ భజన చేస్తున్నాడని మండిపడ్డారు. రాజకీయాల్లో పాపం పసివాడు పవన్ కల్యాణ్ అని ఎంపీ రేణుకాచౌదరి ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ అజ్ఞాతవాసికి రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. కాగా, రోజుకో మాట మాట్లాడే పవన్‌కల్యాణ్‌కు ప్రజల్లో విశ్వసనీయత లేదని సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకోకుండానే కేసీఆర్‌ను స్మార్ట్ సీఎంగా అభివర్ణించడం పవన్‌కే చెల్లిందన్నారు. నల్లగొండ జిల్లాలో రెండు ఎంపీలు, 12 ఎమ్మెల్యేలను టీఆర్ఎస్సే గెలుస్తుందన్న మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రకటనపై స్పందిస్తూ సూర్యాపేటలో ఆయనకు డిపాజిట్ కూడా దక్కదని జోస్యం చెప్పారు.

కుట్లు లేకుండా వెన్నెముక శస్త్రచికిత్స

- స్టార్ ఆస్పత్రి వైద్యుల ఘనత


మాట్లాడుతున్న డాక్టర్ సుకుమార్

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): వెన్నెముకలోని బలహీన డిస్క్ అంచు చిరిగి దాని మధ్య భాగంలో మెత్తగా ఉండే మృదులాస్థి బయటకు తోసుకురావడాన్ని హెర్నియేషన్(డిస్క్ ప్రొలాప్స్) అంటారు. మృదులాస్థి బయటికి వచ్చి వెన్ను నుంచి మోకాళ్లలోకి ప్రయాణించే నరాలపై ఒత్తిడి కలుగజేయడం వల్ల వెన్ను నొప్పి వస్తుంది. డిస్క్ ప్రొలాప్స్ సమస్యకు ఇప్పటిదాకా.. వీపుపై పెద్ద గాటు పెట్టి ఎముకను బయటకు తీసి సర్జరీ చేసేవారు. దాంతో చర్మంపై పెద్ద గాటు పడేది. నాడీ కణజాలం కూడా తగ్గిపోయేది. అయితే, ఈ సమస్యను అధిగమించేందుకు దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా 'ట్రాన్స్‌ఫార్మినల్ ఎండోస్కోపిక్ లేజర్ స్పైన్ సర్జరీ విజయవంతంగా నిర్వహించినట్లు స్టార్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ సుకుమార్ తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లోని స్టార్ ఆస్పత్రిలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ కొత్త చికిత్సతో తక్కువ నొప్పితో, కేవలం 4-6 ఎంఎం గాటుతో సర్జరీ పూర్తి చేయవచ్చన్నారు. సర్జరీలో కుట్లు వేయాల్సిన పని లేకపోవడంతో సర్జరీ చేసుకున్న కొన్ని గంటల్లోనే డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లిపోవచ్చన్నారు. దీన్ని 'కీ హోల్ సర్జరీ' అని కూడా పిలుస్తారని తెలిపారు.

23 బార్లకు నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఎక్సైజ్ శాఖ 23 బార్లకు బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. గతేడాది 169 బార్లకు నోటిఫికేషన్‌ను ఇవ్వగా.. 132 బార్లకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయి. వీటికి మూడుసార్లు నోటిఫికేషన్లను ఇచ్చినా.. ఇంకా 23 మిగిలాయి. దీంతో వీటికి ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి, ఇన్‌చార్జి కమిషనర్ సోమేష్‌కుమార్ బుధవారం మరోసారి నోటిఫికేషన్ ఇచ్చారు. ఆసక్తి గల వారు ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఫీజును రూ.50 వేలుగా నిర్ణయించినట్లు ఆయన వివరించారు. బెల్లంపల్లిలో 3, భైంసాలో 2, మందమర్రిలో 3, నిర్మల్‌లో 1, అచ్చంపేటలో 2, కల్వకుర్తిలో 1, అయిజాలో 1, సదాశివపేటలో 2, బోధన్‌లో 2, నిజామాబాద్‌లో 4, తాండూరులో 2 చొప్పున మొత్తం 23 బార్లకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

నలుగురు రైతులను బలిగొన్న అప్పులు

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: అప్పుల బాధ నలుగురు రైతులను బలిగొంది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన అన్నం శంకర్‌రెడ్డి(60) ఐదున్నర ఎకరాల్లో పత్తి, వరి పంటలు సాగుచేశాడు. పంట నష్టపోయి సాగుకు చేసిన అప్పులు భారం కావడంతో, అవి తీర్చేందుకు తన భూమిపై రూ.4లక్షల బ్యాంకు రుణం తీసుకున్నాడు. అప్పుల భారం అధికమవడంతో మంగళవారం వ్యవసాయ బావివద్ద పురుగు మందు తాగాడు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం నక్కగూడెం తండాకు చెందిన గుగులోతు హరినాయక్(35) రెండు ఎకరాల్లో పత్తి, మరో రెండు ఎకరాల్లో మిర్చి పంటను సాగుచేశాడు. మిర్చి పంటకు బొబ్బ తెగులు సోకడంతో తీవ్రంగా నష్టపోయాడు. పంట పెట్టుబడి కోసం చేసిన రూ.7లక్షల అప్పుల భారం పెరగడంతో మనస్తాపం చెంది బుధవారం తెల్లవారు జామున పొలం దగ్గర పురుగు మందు తాగాడు. మెదక్ జిల్లా నంగునూరు మండలం అప్పలాయచెరువు గ్రామానికి చెందిన గట్టు ఐలయ్య(39) వ్యవసాయం సాగు చేసేందుకు గతంలో నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు రాలేదు. పక్కనే ఉన్న ఎకరం పొలం కౌలు తీసుకొని సాగు చేశాడు. సుమారు రూ.4 లక్షల అప్పులు తీర్చే మార్గం లేక బుధవారం తెల్లవారుజామున పొలంలో ఉరేసుకున్నాడు. రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎగుర్ల ఎల్లయ్య (55) అప్పుల బాధతో బుధవారం తెల్లవారుజామున ఉరేసుకున్నాడు.

రైతులపై దాడి ఘటనపై నివేదిక ఇవ్వండి

- సీఎస్, డీజీపీలకు హెచ్ఆర్సీ నోటీసులు

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్‌లో రైతులపై దాడి ఘటనపై నివేదిక సమర్పించాలని రాష్ట్ర సీఎస్, డీజీపీలకు మానవ హక్కుల కమిషన్(హెచ్ఆర్సీ) నోటీసులు జారీ చేసింది. మార్చి 20లోపు పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించింది. బాధితుల వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా వత్తుగండ్లకు చెందిన రఘువీర్, ధర్మవీర్ డిసెంబరులో కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌తో రోడ్డు పైకి వచ్చారు. అటుగా వెళ్తున్న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ అంగ రక్షకులు ఈ విషయంలో వారితో గొడవ పడ్డారు. వారిని బూటు కాళ్లతో తన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. కేసు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించినందుకు బాధితులను, వారి తండ్రి వెంకట్‌రెడ్డిని కోస్గి పోలీస్ స్టేషన్‌లో పోలీసులు తీవ్రంగా కొట్టి వారిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. దీంతో వారంతా న్యాయం చేయాలని కోరుతూ మానవ హక్కుల కమిషన్(హెచ్ఆర్సీ)కు ఫిర్యాదు చేశారు.

మళ్ళీ జైలు!


మోదీని గద్దెదించేవరకూ విశ్రమించేది లేదన్న బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఇప్పటికే జైల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. సరిగ్గా నెల క్రితం దాణా కుంభకోణానికి సంబంధించిన ఓ కేసులో జైలుకు వెళ్ళిన లాలూను సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఇప్పుడు మరో కేసులోనూ దోషిగా నిర్ధారించింది. దియోగఢ్ ట్రెజరీనుంచి ఎనభైలక్షల రూపాయలు ఉపసంహరించిన రెండో కేసులో నెలక్రితం ఆయనకు మూడున్నరేళ్ళ జైలు శిక్షపడితే, ఈ మూడో కేసులో ఐదేళ్ళ శిక్షపడింది. ఈమారు ఆయనతో పాటు మరో మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రా కూడా ఉన్నారు. మొన్నటి కేసులో మిశ్రాను వదిలేసిన న్యాయస్థానం ఈ మారు లాలూతో సమానంగా ఆయనకూ శిక్షవేసింది. ప్రస్తుతం జార్ఖండ్‌లో ఉన్న ఛాయ్‌బాసా ఖజానా నుంచి సుమారు నలభైకోట్లు అక్రమంగా ఉపసంహరించిన కేసులో లాలూకు పడిన శిక్ష ఇది. వందలాది కోట్ల రూపాయల దాణా కుంభకోణం ఈ డెబ్బయ్యేళ్ళ నాయకుడిని ఇప్పట్లో వదిలేట్లు లేదు.

జార్ఖండ్‌లోని బిర్సా ముండా కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న లాలూ మీద ఉన్న మొత్తం ఐదుకేసుల్లో ఇప్పటికి మూడు రుజువైనాయి. దమ్‌కా ఖజానా నుంచి నాలుగుకోట్లు, దొరాండా ఖజానానుంచి 184 కోట్లు అక్రమంగా ఉపసంహరించిన కేసులు ఇంకా ఆయనమీద ఉన్నాయి. లాలూ తనయుడు సహజంగానే తన తండ్రి హీరో అనీ, నిర్దోషి అనీ అంటున్నారు. లాలూతో పాటు మరో నలభైమందికి శిక్షలుపడినప్పటికీ, ఇందులో రాజకీయమే ఉన్నట్టుగా, మోదీ కంటే నితీశ్‌కుమారే తన తండ్రిపైన వ్యక్తిగతంగా కక్షకట్టినట్టుగా తేజస్వికి కనిపిస్తున్నది. ఉన్నత న్యాయస్థానాలు లాలూను ఏ మేరకు కాపాడతాయో తెలియదు కానీ, ఇప్పటికైతే ఆయన పీకలోతుగా కేసుల్లో కూరుకుపోయి కీలకమైన తరుణంలో జైల్లోనే ఉండిపోవలసి వస్తున్నది. కరువు బీహార్‌లో పశువులు పశుగ్రాసం లేక కన్నుమూస్తున్న నేపథ్యంలో, కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరంభించిన దాణా పథకాన్ని నాయకులు, అధికారులు కలసికట్టుగా మేసిన కుంభకోణం ఇది. బడ్జెట్ కేటాయింపులకు మించి బిహార్ పశుసంవర్ధకశాఖ నిధులను వినియోగిస్తున్నట్టుగా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గుర్తించి తూర్పారబట్టడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. 1993–96 మధ్యకాలంలో కేవలం ఆరు ట్రెజరీలనుంచి అధికారిక కేటాయింపులకు భిన్నంగా నాలుగైదురెట్ల మొత్తాన్ని ఉపసంహరించినట్టు కాగ్ గుర్తించింది. పదికోట్లు అనుమతి ఉన్న చోట పదిరెట్లు నొక్కేసిన పలు విన్యాసాలు ఆర్థికశాఖకు తెలిసినప్పటికీ చర్యలు లేకపోవడం విచిత్రం. ఆ తరువాత ప్రస్తుత బిహార్ ఉపముఖ్యమంత్రిగా ఉన్న సుశీల్‌కుమార్ మోడీ సహా పలువురు హైకోర్టును ఆశ్రయించడం, సీబీఐ దర్యాప్తులో భయంకరమైన నిజాలు వెలుగుచూడటం తెలిసిందే. రాజకీయనాయకులు, అధికారులు కట్టగట్టుకొని దాణా కొనుగోలు పేరిట వందలరెట్ల సొమ్మును ట్రెజరీలనుంచి ఎలా మింగేశారో సీబీఐ వెలికి తీసింది. ఒకే కుంభకోణంలో ప్రతీ జిల్లా ఖజానానుంచి సొమ్ము ఉపసంహరించినప్పుడు విడివిడి కేసుల్లో తనకు వేరువేరు శిక్షలు వేయడం సరికాదని లాలూ యాదవ్ సుప్రీంకోర్టులో వాదించారు. కుట్ర ఒకటే అయినా, ప్రతీ ఉపసంహరణా అక్రమమని వేర్వేరుగా నిర్ధారించి శిక్షలు వేయాల్సిందేనని సుప్రీంకోర్టు తేల్చేయడంతో ఇలా ఒక్కో కేసులో ఆయనకు శిక్షలు పడుతున్నాయి.

ఒకనొకదశలో దేశ ప్రధాని కావచ్చునని కూడా అనుకున్న లాలూ ఇప్పుడు జైలుకు పరిమితం కావడం విచిత్రమైన పరిణామం. రాజ్యసభ సభ్యురాలిగా కుమార్తె, శాసనసభ్యులుగా ఇద్దరు కుమారులు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నప్పటికీ, లాలూ ప్రత్యక్షంగా లేని ప్రభావం బిహార్‌లో వేరు. తమ పొత్తు ఆర్జేడీతోనే కానీ, లాలూతో కాదని కాంగ్రెస్ ఎంతగా బుకాయిస్తున్నా లాలూ లేని ఆర్జేడీ ఏమిటో దానికీ తెలుసు. బిహార్‌లో బలమైన ఓటుబ్యాంకుతో అధికస్థానాలు నెగ్గుకొచ్చి, నితీశ్‌ను గద్దెనెక్కించిన లాలూ ఆ తరువాత మోదీ మంత్రాంగంతో ఎదురుదెబ్బ తినవలసి వచ్చింది. నితీశ్‌కుమార్ లాలూను దెబ్బకొట్టి బీజేపీతో చేతులు కలిపేశారు. విపక్షాలన్నింటినీ ఏకం చేసి బిహార్‌ను గెలుచుకున్న లాలూకు కొత్తగా పుట్టుకొచ్చిన మోదీ–నితీశ్ మైత్రి పెద్ద సవాల్. ఈ ఇద్దరి భరతం పడతానని శపథం చేసిన ఆయన సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కార్యక్షేత్రానికి ఎంత కాలం దూరంగా ఉంటే పార్టీ అంత వేగంగా బలహీనపడుతుందన్న మాట వాస్తవం. మోదీ–నితీశ్ కూటమిని తట్టుకొని నిలబడగలిగే శక్తి రాజకీయాల్లో ఇప్పుడిప్పుడే పాఠాలు నేర్చుకుంటున్న కుమారులకు లేదు. ఈ మహాగడ్బంధన్ సృష్టికర్త బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం చేయడంలో దిట్ట కాబట్టే ఆయన మీద మోదీ కక్షసాధిస్తున్నారన్న వాదనలో వాస్తవం ఉండివుండవచ్చు. రైల్వే క్యాటరింగ్ కాంట్రాక్టుల కేసులు, లాలూ కుటుంబం మీద కేంద్ర ప్రభుత్వ విభాగాలు జరుపుతున్న దాడులు కక్షపూరితమైనవని కొందరు వాదించవచ్చు. కానీ, కీలకమైన తరుణంలో ఆయన రాజకీయ భవిష్యత్తును అంధకారంలో ముంచిన ఈ ఇరవైయేళ్ళనాటి దాణా కుంభకోణం మాత్రం చేజేతులా ఆయన చేసుకున్న పాపమే.

ఓటు విలువ తెలుసుకో!

ఓటు అనే రెండక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉంది. ఓటు వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తిస్తుంది, వ్యవస్థ మార్పుకు నాంది పలుకుతుంది. కానీ ఓటు విలువ చాలా తక్కువ మందికి తెలుసు. కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. ఓటు ఆవశ్యకత, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటుకున్న పాత్ర గురించి యువ ఓటర్లను చైతన్యం చేయడంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటైన జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం జరుపుతున్నది. 'భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం నా వంతు కర్తవ్యాన్ని గుర్తించి ఉన్నతమైన నాయకున్ని ఎన్నుకుంటానని' ఓటర్లతో ప్రమాణం కూడా చేయిస్తున్నది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష, ఆర్థిక భేదభావం



లేకుండా దేశంలో నివసించే మేజర్ అయన ప్రతి యువతి, యువకుడు ఓటు హక్కు పొందే అవకాశం భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 కల్పిస్తున్నది. 125 కోట్ల జనాభా కలిగిన మన దేశంలో సుమారు 100 కోట్ల ఓటర్లు ఉన్నారు. ఇందులో కేవలం 50కోట్ల లోపు ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు!

న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలకంటే శక్తివంతమైన పాత్ర శాసనాలు తయారుచేసే పార్లమెంట్, అసెంబ్లీలది. ఉన్నత విలువలతో కూడిన ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన రాజకీయ నేతలే నేరస్తులైతే నేరమయ భారతం నిర్మితమౌతుంది. దీన్ని అడ్డుకొనే సంస్కరణలు తీసుకు రావడానికి 1975లో తార్కుండే కమిటి, 1998లో ఇంద్రజిత్ గుప్తా కమిటీలను కేంద్రం ఏర్పాటుచేసింది. ఈ కమిటీలు అనేక ఉన్నతమైన సంస్కరణలు ప్రతిపాదించాయి. అందులో భాగంగానే 1971 నుండి ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమలవుతోంది. లోక్‌సభ ఎన్నికల ఖర్చు 25 లక్షలు, అసెంబ్లీ ఎన్నికల ఖర్చు10 లక్షలు దాటకూడదని 2004లో నిబంధనలు విధించినప్పటికీ అభ్యర్థులు మాత్రం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నారు. అభ్యర్థి నేరస్తుడైనా కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు ఎన్నికల్లో టికెట్ ఇచ్చి ప్రతి పార్టీ ప్రోత్సహిస్తోంది. సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా పాలకుల మితిమీరిన జోక్యంతో సత్ఫలితాలు రావడం లేదు. మంచి నాయకత్వం లేకుండా మంచి సమాజం ఏర్పడదు. వయోజనులైన ప్రతి వ్యక్తికీ ఎలాంటి భేదభావాలు లేకుండా ఓటు హక్కును కల్పించింది మన రాజ్యాంగం. రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే సాంఘిక, ఆర్థిక, సమానత్వాన్ని సాధించాలని, రాజ్యాంగం యొక్క లక్ష్యం కూడా అదేనని, రాజకీయ ప్రజాస్వామ్యం సామాన్యులకు అందకపోతే బాధితులు ఈ రాజ్యాంగ వ్యవస్థను కూల్చేస్తారని నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్‌కు సమర్పిస్తూ అంబేడ్కర్ హెచ్చరించారు. జాతీయ ఓటరు దినోత్సవం రోజైనా దేశ భవిష్యత్‌ను కాపాడాల్సిన యువత ఓటు విలువ తెలుసుకుటుందని ఆశిద్దాం.

■ **గాలి వినోద్ కుమార్**

(నేడు జాతీయ ఓటరు దినోత్సవం)

అంబేడ్కర్ దృష్టిలో ఆర్యద్రావిడ వివాదం

ఉత్తర భారతదేశ భాషల్లో, యూరోపు, జర్మనీ, స్లావ్ మొదలైన సముదాయాల భాషలతో చాలా పోలికలున్నాయి. వీటి ఆధారంగా భాషావేత్తలు వీటన్నింటికి మూలం ఏదో ఒక ఆదిమ భాష అయి ఉంటుందని ఊహించారు. దానిని మాట్లాడేవారు విభిన్న శాఖలుగా విడిపోయారు. కొంత మంది గ్రీస్ వెళ్ళారు. కొంతమంది ఇటలీ వెళ్ళితే మరికొంతమంది ఉత్తర యూరోపులో స్థిరపడిపోయారు. వారిలోనుంచే ఒక శాఖ ఇరాను మీదుగా భారత దేశం వచ్చింది. ఇక్కడి ద్రవిడ వాసుల్ని బయటి నుంచి వచ్చిన ఆర్యులు గెలిచారు. పాలకులయ్యారు. ఇక్కడి మూలవాసుల్ని శూద్రులుగా, దాసులుగా చేసారు. ఆర్యుల్ని వేరే తెగగా, ద్రవిడుల్ని వేరే తెగగా ఈ మేధావులు భావించేవారు. ఆర్యుల్ని తెల్లవారుగా, ద్రవిడుల్ని నల్లవారుగా భావించేవారు. ఎలాగైతే 18వ శతాబ్దంలో భారత దేశం మీద ఆంగ్లేయులు అధికారం చెలాయించారో అలాగే కొన్ని వేల సంవత్సరాల క్రితం తెల్ల ఆర్యులు ఇక్కడి నల్ల ద్రవిడుల మీద అధికారం చెలాయించారు. భారత దేశంలో కొంత మంది తెల్లగా ఉన్నారు. చాలామంది నల్లవారున్నారు. మరికొంత మంది అటు తెల్లవారు కాదు, ఇటు నల్లవారు కాదు. మధ్య రంగు వారున్నారు. చారిత్రక భాషా శాస్త్రం ప్రకారం దేశ విదేశ మేధావులకు సమాజ శాస్త్ర విశ్లేషణ కోసం ఒక ఆధారం దొరికిపోయింది. తెల్ల ఆక్రమణదారులు నల్లరంగు కలిగిన మూల నివాసుల మీద ఆధిపత్యం పొందడంతో కుల వ్యవస్థ అభివృద్ధి చెందింది. ఉత్పత్తి పంపిణీ వ్యవస్థతో కూడా కుల వ్యవస్థకు సంబంధం ఉంది. కులవ్యవస్థను తుదముట్టించడానికి భూస్వామ్య ఉత్పత్తి పద్ధతిని మార్చాల్సిన అవసరం ఉంది.

> **అంబేడ్కర్ అభిప్రాయంలో శూద్రులు ఆర్యుల నుంచి వేరు కాదు. ఆర్య సంస్కృతిని ఒప్పుకునేవారు ఆర్యులు. ఈ అర్థంలోనే 'ఆర్య' పద ప్రయోగం జరిగింది. ఈ దృష్టిలో శూద్రులు కూడ ఆర్యులే. ఎవరైతే ఆర్య సంస్కృతికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసారో వారు దాసులుగా పిలువబడ్డారు. చాలాకాలం తరువాత కౌటిల్యుడి అర్థశాస్త్రంలో శూద్రులను ఆర్యులుగానే పరిగణించారు.**

ఇలాంటి ప్రశ్నలనుంచి తప్పించుకుని జమీందారులకు, పురోహితులకు వ్యతిరేకంగా సామాన్య ప్రజల పోరాటం నుంచి దృష్టిని మళ్ళించి, తెల్లనల్ల వారి మధ్య పోరాటాన్ని సృష్టించే ప్రయత్నం మేధావులు చేసారు. దక్షిణ భారతంలో ద్రవిడ భాషలు మాట్లాడుతారు. ఈ ద్రవిడ భాషలు మాట్లాడేవారు అక్కడి జమీందారులకు, పురోహితులకు వ్యతిరేకంగా పోరాడాలి, దానికి బదులు ఉత్తర భారతదేశ వారితో పోరాడే విధంగా వారి దృష్టిమళ్ళించడం జరిగింది. ఈ ఆర్యద్రవిడ సమస్య భారత దేశ చరిత్రలో ఈ రకంగా మునుపెన్నడు ముందుకు రాలేదు. భారత దేశంలో ఆంగ్లేయుల పాలన ఏర్పడ్డాక సాహిత్యం, సమాజ శాస్త్రం, భాషాశాస్త్రం మొదలైన రంగాల్లో చాలా తీవ్రంగా ఈ సమస్యను మళ్ళీమళ్ళీ లేవనెత్తడం జరిగింది. భారత దేశంలో ఆంగ్లేయుల పరిపాలనకు ప్రధానమైన సామాజిక ఆధారం రూపంలో ఇక్కడి పెద్దపెద్ద రాజులు, జమిందారులు, పురోహితులుండేవారు. భారత దేశ ప్రజలు ఆంగ్లేయుల పాలనకు, దానికి సహాయ పడుతున్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేయకూడదు. ఉత్తర దక్షిణ ప్రాంతాల ప్రజలు పరస్పరం కొట్లాడుకొంటూండాలి. జమీందారులకు వ్యతిరేకంగా రైతుల పోరాటాన్ని వెనక్కి నెట్టివేయాలి. ఇందులో ఆంగ్లేయుల పాలన, దానికి సహకరిస్తున్న భూస్వామ్య సంక్షేమం ఇమిడి ఉండేది.


1948లో అంబేడ్కర్ పుస్తకం 'అన్‌టచబుల్స్' (అంటరానివారెవరు? ఎలా అంటరానివారయ్యారు?) అచ్చయింది. అందులోని ముఖ్యమైన అంశాలు:

"'తమిళం' యొక్క సంస్కృత రూపాంతరమే 'ద్రవిడ' పదం. తమిళం కేవలం దక్షిణ భారత దేశంలో మాట్లాడే భాష మాత్రమే కాదు. ఆర్యులు రాక మునుపు అది సమస్త భారతావని భాష."

ఇందు కోసం వారు ఆర్.జి. భండార్కర్ గారి ఉదాహరణ ఇస్తారు:

"ద్రవిడుల మరో పేరు నాగులు. ఉత్తర భారత దేశంలో నాగులు తమ భాషను వదిలేసి ఆర్యుల భాషను స్వీకరించారు. కాని, దక్షిణ భారత దేశంలో నాగులు తమిళ భాషను అనుసరించారు. దాసులు అని ఎవరినైతే అన్నారో వారే నాగులు. నాగులే ద్రవిడులు. భారత దేశంలో ముఖ్యంగా రెండు తెగలు ఉండేవి – ఆర్యులు, నాగులు. నాగ పదం తెగ లేదా సంస్కృతి సూచకం, ద్రవిడ పదం భాష పేరు."

ఇక్కడ రెండు తెగల సిద్ధాంతాన్ని ఒప్పుకుంటూనే వర్ణభేదం కోసం తెగ భేదాన్ని అంబేడ్కర్ అంగీకరించలేదు. తెగ భేదాన్ని గుర్తించడం కోసం వారు కేవలం రంగుని విశ్వసించలేదు సరికదా ముక్కు కొలతలను ఆధారంగా తీసుకున్నారు.



భారత దేశంలో కుల బంధుత్వం, తెగల మీద ఘుర్యే పుస్తకాన్ని ఉటంకించిన అనంతరం వారంటారు: "పంజాబులోని అంటరానివారి ముక్కు నిర్మాణం, ఉత్తర ప్రదేశ్‌లోని బ్రాహ్మణుల ముక్కు నిర్మాణంలో తేడా లేదు. ఇదే విధంగా బీహార్ చర్మకారుల ముక్కు, బ్రాహ్మణుల ముక్కు నిర్మాణంలో ప్రత్యేకమైన తేడా ఏమీ లేదు." విషయమేమిటంటే తెగ భేదాన్ని గుర్తించడం కోసం ప్రజల తలలు, ముక్కులు మొదలైన వాటి కొలతలు తీసుకుని వైజ్ఞానిక పద్ధతిలో అధ్యయనం చేస్తే ఏ తెగ ఆధారంగా అంటరానివారిని చేసారనే సిద్ధాంతం పటాపంచలవుతుంది.

ఇక్కడ మరొక గొప్ప సూత్రాన్ని వారు ఇచ్చారు. భారత దేశ ప్రజలు ఒక సమయంలో గణసమాజాల ఆధారంగా (on tribal basis) సంఘటితంగా ఉండేవారు. ప్రతి గణ సమాజం కులం, గోత్రం మొదలైన వాటితో వేరుపడి ఉండేది. ఈ కుల గోత్రాలను అధ్యయనం చేయడం అవసరం. ఈ సూత్రమెందుకు గొప్పది?

ఆర్య భాషలు మాట్లాడేవారు గణ సమాజాల్లో సంఘటితంగా ఉండేవారు. ద్రవిడ భాష మాట్లాడేవారు కూడ గణ సమాజాల్లో సంఘటితంగా ఉండేవారు. ఆర్య భాషలు మాట్లాడే వారంతా ఒకే ఆది గణంతో ఉత్పన్నమైనారని, ద్రవిడ భాషలు మాట్లాడేవారంతా ఒకే ఆది గణంతో పుట్టారని ఎవరూ అనరు. ఒకవేళ ఒకే ఆది గణంతో సమస్త ద్రవిడ భాష గణాలు ఉత్పన్నం కాకపోతే సమస్త ద్రవిడ భాషల ఆది జననీ ఏదో ఒక గణ భాష కాదు, సమస్త ఆర్య భాషల జననీ ఏదో ఒక ఆర్య ఆది గణ భాష కాదు, అట్లాగే, గ్రీసు, ఇటలీ, జర్మనీ, భారత దేశం మొదలైన దేశాల భాషల్లో కనబడే సమానత్వం ఏదో ఆది గణ భాష సమానత్వం కాదు. అమెరికా, ఆస్ట్రేలియా మొదలైన ఖండాలలో అనేక గణ సమాజాలు ఇప్పటికీ ఉన్నాయి. వాటి భాషల మీద అధ్యయనం జరిగింది. అమెరికా ఆదివాసీల భాషల్ని ఏదో ఒక భాషా కుటుంబంతో కలపడం సాధ్యం కాలేదు. నిజానికి పరస్పరం కలయికలో వినిమయ వికాసంలో భాషా స్వభావాల మార్పిడి జరుగుతుంది. అలా భిన్న భాషల్లో సమానతలు చోటుచేసుకుంటాయి. ఆర్యద్రవిడ సమస్య మీద ఆలోచించేటప్పుడు అతితక్కువమంది గణ సమాజాల విషయం మాట్లాడుతారు. అందుకే అంబేడ్కర్ ఇచ్చిన ఈ సూత్రం చారిత్రక ప్రాముఖ్యతని కలిగి ఉంటుంది.

డా. అంబేడ్కర్ వైపు నుంచి సమస్యకు ఇది అంతిమ సమాధానం కాదు. అనేక మంది పెద్దపెద్ద ఆలోచనాపరులు, మేధావుల మాదిరి నిరంతరం సమస్యల గురించి ఆయన ఆలోచిస్తుండేవారు. ఆయన అనేక పుస్తకాలు రాయడానికి పథకం తయారు చేసారు. పుస్తకాలకు కొన్ని అధ్యాయాలు రాసారు. కొన్ని పూర్తయ్యాయి. మరికొన్ని మధ్యలో ఉండి పోయాయి. రచనల మూడో భాగంలో ఇలాంటి కొంత సమాచారం మొదటిసారి అచ్చయింది. దీని గురించి సంపాదకులు ముందుమాటలో రాసిన దాన్ని బట్టి స్పష్టమయ్యేది ఏమిటంటే 1956లో అంబేడ్కర్ మరణించడంతో వారి పనిలోని చాలా భాగం అసంపూర్ణంగా మిగిలిపోయింది. ఆయన ఇంకా 10–15 సంవత్సరాలు జీవించి ఉండి ఉంటే తప్పకుండ ఈ పథకాన్ని పూర్తి చేసి ఉండేవారు. ఆయన తమ వ్యాసాలను ఎల్లప్పుడూ దిద్దుతుండేవారు. మార్పులు చేర్పులు చేస్తుండేవారు. అవి శైలిపరమైన మార్పులు కావు. విషయ వస్తువులకు సంబంధించిన మార్పులు. ఒక సమస్య గురించి సంవత్సరాల తరబడి ఆలోచించే మేధావులే తమ వ్యాసాలలో అలాంటి మార్పులు చేస్తారు. అంబేడ్కర్ రాసిన ఈ అముద్రిత సామగ్రి 30 సంవత్సరాల వరకు పెట్టెల్లో బంధీగా ఉంది. చివరకు పెట్టెలను తెరచి పాత కాగితాల్ని తీసినప్పుడు వాటిని శుద్ధి చేయడం కోసం విషం కలిపిన పొగను వాడాల్సి వచ్చింది. ఫలితంగా సంపాదకులు ఆ పాత కాగితాలను చదవడం మొదలు పెట్టినప్పుడు కాగితాలలో ఉండిపోయిన విష దుర్గంధ ప్రభావం వారి చర్మం, కళ్ళ మీద పడింది. వారికి డాక్టర్లతో చికిత్స చేయించాల్సి వచ్చింది. డా.అంబేడ్కర్ అముద్రిత సామగ్రి ఏదైతే తరువాత ముద్రించబడిందో, దానితో స్పష్టమయ్యేది ఏమిటంటే వారి సిద్ధాంతం నిరంతరం అభివృద్ధి వైపు పయనిస్తూ ఉంది. ఒక అభిప్రాయానికి వచ్చిన తరువాత వారి ఆలోచన అక్కడితో ఆగేది కాదు. నిరంతరం కొనసాగేది.

'శూద్రులు – ప్రతివిప్లవం' వ్యాసంలో అంబేడ్కర్ ఇలా ప్రశ్నించారు: 'మనువుకి ముందు శూద్రుల పరిస్థితి ఏమిటి?' మనుస్మృతిలో వర్ణించిన సమాజ వ్యవస్థ భారత దేశ చరిత్రలో ప్రారంభం నుంచి ఉందని మనుస్మృతిని సమర్థించే వారు చాలామంది విశ్వసిస్తారు. మనుస్మృతి వ్యతిరేకులు కూడ దానినే నమ్మి విమర్శిస్తారు. వీరికి భిన్నంగా శూద్రుల పరిస్థితి మనువుకి ముందు ఒక రీతిలో మనువు తరువాత వేరే రీతిలో ఉందని అంబేడ్కర్ స్పష్టంగా అంటారు. ఈ సందర్భంలో ఆయన "మనువు శూద్రులను అనార్యులుగా చర్చిస్తారు. ఎందుకంటే ఆర్యుల సామాజిక, మత సంబంధమైన హక్కుల నుంచి వారిని బయట ఉంచవచ్చు. శూద్రులు అనార్యులు అని సామాన్య ప్రజలు దురదృష్టవశాత్తు చాలా సులభంగా అంగీకరిస్తారు. అయితే ప్రాచీన ఆర్యుల సాహిత్యంలో ఇందుకు సంబంధించి ఏ మాత్రం ఋజువు దొరకదనే విషయంలో ఎలాంటి సందేహం లేదు

ఆర్యులు ఏదో ప్రత్యేక తెగకు చెందిన ప్రజలు అనే అభిప్రాయాన్ని అంబేడ్కర్ తీవ్రంగా ఖండిస్తూ చాలా స్పష్టంగా రాసారు– "ఆర్య అనేది ఒక జన సముదాయం పేరు. ఒక ప్రత్యేకమైన సంస్కృతి వారిని ఒకటిగా ఉంచింది. అది ఆర్య సంస్కృతిగా పిలువబడింది. దానిని భద్రంగా చూసుకోవడం వారికి ఇష్టం. ఆర్య సంస్కృతిని స్వీకరించేవారంతా ఆర్యులు. ఆర్య పేరుతో ఏ తెగ లేదు. అందుకే ఆర్య పేరు పెట్టడానికి ఒక నిర్దిష్టమైన రంగు గాని, ఒక నిర్దిష్టమైన శరీర నిర్మాణం గాని లేదు. ఆర్యులు తమ నుంచి భిన్నంగా భావించడానికి ఎలాంటి చప్పిడి ముక్కు, నల్ల రంగు ప్రజలు ఉండేవారు కాదు." దస్యులు నల్లగా ఉండేవారు. వారికి భిన్నంగా ఆర్యులు తెల్లగా ఉండేవారు– అన్న అభిప్రాయాన్ని ఖండిస్తూ అంబేడ్కర్ ఇలా రాసారు: "ఆర్యులలో రంగుపరమైన ద్వేష భావముండేదని, దానితో వారి సమాజ వ్యవస్థ నిర్మితమైందన్న విషయం ఏ మాత్రం తలాతోక లేని విషయం. రంగుపరమైన ద్వేషభావం లేని జన సముదాయం ఏదైనా ఉందంటే అది ఆర్యుల సముదాయమే. ఎందుకంటే వారిని విడిగా గుర్తించడానికి వారిలో ఎలాంటి ప్రత్యేకమైన రంగు లేదు".

కొంతమంది పాశ్చాత్య మేధావులు, వారి దేశీయ అనుయాయులు ఆర్య అనార్యుల మధ్య భేదం గురించి చాలా మాట్లాడారు. ఈ సందర్భంలో అంబేడ్కర్ "దస్య ప్రజలను తెగ అనే అభిప్రాయంతో అనార్యులంటే పొరపాటవుతుంది. దాసులు ఆర్యులకు ముందు భారత దేశంలో ఉన్న ఆదివాసీల తెగలవారు కాదు. కొన్ని నమ్మకాలు, కొన్ని పనులు ఆర్య సంస్కృతిలోని మౌలికమైన అంశాలుగా పరిగణించబడేవి. ఆర్య జన సముదాయంలో ఎవరైతే వీటిని అంగీకరించే వారు కాదో వారిని ఆర్యులనే పేరుకు దూరంగా ఉంచేవారు. దాసులపై తెగ భావం ఆధారంగా అనార్యులు అనే విశ్వాసం ఎలా చోటు చేసుకుందో అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఋగ్వేదం (10:49)లో ఇంద్రుడు –'కవి అనే మనిషి సంక్షేమం కోసం నేను వజ్రంతో దాడి చేసాను. రక్షణ సాధనాల్ని ప్రయోగించి కుపుడిని రక్షించాను. శుష్ణుడిని చంపడం కోసం వజ్రాన్ని ఎత్తాను. దాసులను ఆర్య పేరు నుంచి వంచితులను చేసాను' అంటాడు. ఇంద్రుడి పైమాటల కంటే ఇంకా ఎక్కువ ఆమోదయోగ్యమైన స్పష్టత ఏం కావాలి? ఆర్యులు మరియు దాసులు ఒకే సమాజంలోని సాంస్కృతిక వ్యవహారాల భేదాన్ని సూచిస్తారే కాని ఆక్రమణదారులు మరియు మూలవాసుల భేదాన్ని సూచించరు."

ఆక్రమణదారులైన ఆర్యులు బయటి నుంచి వచ్చి మూలవాసుల మీద విజయం సాధించారనే ప్రచారంలో ఉన్న అభిప్రాయాన్ని ఖండిస్తూ అంబేడ్కర్ ఇలా రాసారు– "ఆర్య ఆక్రమణదారులు శూద్రులను గెలిచారనే అభిప్రాయం తప్పు. మొదటి విషయం ఏమిటంటే ఆర్యులు బయటి నుంచి భారత దేశంలోనికి వచ్చారని, వారు ఇక్కడి మూలవాసుల మీద దాడి చేసారనే కథను సమర్థించే ఎలాంటి సాక్ష్యాలు లేవు. భారత దేశం ఆర్యుల మూల నివాస స్థలం అని నిరూపించడానికి ప్రమాణ సామగ్రి చాలా వుంది. ఆర్యులు, దాసుల మధ్య యుద్ధాలు జరిగాయి అని రుజువు చేయడానికి ఎలాంటి సాక్ష్యాలు లేవు. ఇక దాసులకు శూద్రులతో ఇచ్చిపుచ్చుకోడాలు ఏమీ లేవు. మూడో అంశమేమిటంటే సైనిక పరంగా ఆర్యులు చాలా శక్తిమంతులనడాన్ని విశ్వసించడం కష్టం". అంబేడ్కర్ అభిప్రాయంలో శూద్రులు ఆర్యుల నుంచి వేరు కాదు. ఆర్య సంస్కృతిని ఒప్పుకునేవారు ఆర్యులు. ఈ అర్థంలోనే ఆర్య పద ప్రయోగం జరిగింది. ఈ దృష్టిలో శూద్రులు కూడ ఆర్యులే. ఎవరైతే ఆర్య సంస్కృతికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసారో వారు దాసులుగా పిలువబడ్డారు. చాలా కాలం తరువాత కౌటిల్యుడి అర్థశాస్త్రంలో శూద్రులను ఆర్యులుగానే పరిగణించారు.

హిందీ మూలం ■ **రాం విలాస్ శర్మ**

అనువాదం: **ఆచార్య వి. కృష్ణ**

బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆవిర్భావ సభ

తెలంగాణ సామాజిక రాజకీయరంగంలో ఇప్పుడొక గాలి వీస్తోంది. 25 పార్టీలతో నేడు 'బహుజన లెఫ్ట్ ఫ్రంటు' (బీఎల్ఎఫ్) ఆవిర్భవించనున్నది. పూలే, అంబేద్కర్, మార్క్స్ సిద్ధాంతాల ఆలోచనల మేళవింపు, అన్ని రకాల దోపిడీ అసమానతలపై యుద్ధం, రాష్ట్రంలో రాజకీయాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా ఫ్రంట్ అడుగులు వేస్తున్నది. మతోన్మాద బిజెపి, అవినీతి కాంగ్రెస్, నియంతృత్వ టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కలిసి వచ్చేవారంతా ఒక్క చోటికి చేరుతున్నారు. మనం తెచ్చుకున్నది భౌగోళిక తెలంగాణ మాత్రమే. సామాజిక న్యాయ విప్లవం సాధించడానికి కదలవలసి ఉన్నది. బడుగుల బలం, దళితుల గళం, ముస్లిం మైనారిటీల మైత్రీ ఈ ఫ్రంటుకు అండ. టీఆర్ఎస్ గెలిచినప్పటి నుండి మునుపటి పాలకుల పాలనే. సామాజికార్థిక అసమానతల తగ్గింపు, రైతు ఆత్మహత్యల నివారణ, నాణ్యమైన విద్యావైద్య సదుపాయాలు, ఉపాధికల్పన, చేతివృత్తులకు చేయూత... ఎన్నింటిని స్వరాష్ట్రంలో సాధించుకోగలిగాం? ఇక సహించేది లేదు. ఇప్పటికే ఈ ఫ్రంటు పాదయాత్ర ద్వారా పల్లెల్లో ప్రజలను చైతన్య పరిచింది. వామపక్ష, బహుజన నాయకులు, అనేక ఉద్యమాలలో రాటుతేలినవారు బీఎల్ఎఫ్‌కు పెద్ద ఆస్తి. గద్దర్, కాకి మాధవరావు, నల్లా సూర్యప్రకాశ్, తిరుమలి, జె.బి.రాజు, కంచ ఐలయ్య, పిఎల్ విశ్వేశ్వరావు తదితరులు ఇందులో ఉన్నారు. సామాజిక న్యాయం కోసం వెలసిన దళిత బహుజనుల పార్టీ 'బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆవిర్భావ సభ నేడు హైదరాబాద్‌లో జరగనుంది.

– భూపతి వెంకటేశ్వర్లు

'వీరుల పోరుగడ్డ మేడారం' పుస్తకావిష్కరణ


సమ్మక్క సారక్కల చారిత్రక కథ 'వీరుల పోరుగడ్డ మేడారం' పుస్తకం విడుదల సభ నేడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఉ.12గం.లకు జరగనుంది. మొదటిసారి కోయడోలీలు గానం చేసిన సమ్మక్క సారలమ్మల మహోజ్వల చరిత్రని బహిర్గతం చేస్తున్న పరిశోధక గ్రంథం ఇది. చరిత్రలో నాడు మేడారంలో ఏం జరిగిందన్న క్రమ సంఘటనల కాలనాళిక ఇది. డోలీలు కోయచరిత్రకు, గోత్ర పురాణాల కథలు పాడే అధికారిక గాయకులు. జయధీర్ తిరుమల రావు సంపాదకుడిగా, గూడురు మనోజ, పద్దం అనసూయలు సహసంపాదకులుగా వ్యవహరించిన ఈ చరిత్ర గ్రంథం ఆవిష్కరణ సభలో పొట్లపల్లి వరప్రసాదరావు, నందివాడ భీమారావు, ఆర్.ఎస్. సర్రాజు, అప్క నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారు.

–వినాయక్‌రెడ్డి, కన్వీనర్, సాహితీ సర్కిల్

ప్రమాదంలో రాజ్యాంగం

ప్రపంచంలో మరే దేశంలోనూ లేని కులవ్యవస్థ మన దేశంలో వేళ్ళూనుకొని ఉంది. అందుకనే రాజ్యాంగ నిర్మాణ కమిటీలో అనేక మంది సామాజిక, ఆర్థిక శాస్త్రవేత్తలు, దేశ భక్తులకు చోటు కల్పించబడింది. భారత రాజ్యాంగ సభలో డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ పాత్ర ఎప్పటికీ మరువలేనిది. ఆయన అనేక దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలించి, దేశ వ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసి, సకల జాతుల సమగ్రాభివృద్ధికి పెద్ద పీట వేశారు. అంటరాని కులాలుగా ముద్రవేయబడి, ఊరి వెలుపలకు వెలి వేయబడిన ఎస్సీ, ఎస్టి తదితరులకు రక్షణలు కల్పించారు.

రాజ్యాంగంలో మూడు ప్రధాన అంగాలు.. లెజిస్లేచర్, కార్యనిర్వాహకవర్గం, న్యాయవ్యవస్థలు. ఇవి వేటికి అవి స్వతంత్రంగాను, సమన్వయంతోనూ వ్యవహరించాలి. వీటికి పరిధి కూడా విధించబడింది. అలాగే, మన దేశంలో భిన్న కులాలు, మతాలున్నందున భిన్నత్వంలో ఏకత్వం, పరమత సహనం పాటిస్తూ లౌకిక వ్యవస్థకు కట్టుబడి ఉండాలి. రాజ్యాంగం అమలులోకి వచ్చి 67 సంవత్సరాలు గడిచాయి. గతంలో నిస్వార్థత, నిబద్ధత కలిగిన రాజకీయ వ్యవస్థ ఉండేది. నేడు రాజ్యంగం ముసుగులో చట్టసభలు మేకవన్నె పులులాగా పని చేస్తున్నాయి. ఎందుకు ఈ దుస్థితి ఏర్పడింది? ఈ దుస్థితికి ప్రజల బాధ్యత ఎంత? రాజకీయ పార్టీల బాధ్యత ఎంత? అనే అంశంపై సమీక్ష జరగాలి. కింది అంచెలోని స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి రాష్ట్రపతి వరకూ అన్ని స్థాయిల్లోని ఎన్నికైన ప్రజా ప్రతినిధులు రాజ్యాంగ సూత్రాలను ఖచ్చితంగా అమలుపరుస్తామని, ప్రమాణం చేసి, పదవీ బాధ్యతలు చేపడతారు. ఆ మరుక్షణం నుంచి ఉల్లంఘనలు ఆరంభమవుతాయి! 1972 వరకు రాజ్యాంగం అమలు ఒక స్థాయిలో జరిగినా, 1975లో విధించిన అత్యవసర పరిస్థితితో ఉల్లంఘనల పర్వం వూపందుకుంది. అది నేడు పతాకస్థాయికి చేరింది. కేంద్రంలో మోదీ పాలన చూస్తుంటే భవిష్యత్ అంతా అంధకారమేనన్న భయం కలుగుతోంది. ఉత్తరాఖండ్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మణిపూర్‌లాంటి చోట్ల ప్రతిపక్ష ప్రభుత్వాలు ఏర్పడకుండా, ఏర్పడినవి కొనసాగకుండా అధికార దుర్వినియోగం జరిగింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ తప్పుపట్టినా పాలకులు చలించడం లేదు. ఎన్నికల్లో వేల కోట్లు ఖర్చుపెట్టి, కార్పొరేట్ అధిపతులకు లక్షల కోట్ల పన్నుల రాయితీలివ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? స్వచ్ఛభారత్, అవినీతి రహిత భారత్ అని గొప్పలు చెప్పిన మోదీ సర్కారు కార్పొరేట్ సంస్థలకు ఈ మూడు నెలల్లోనే 2.14 లక్షల కోట్ల పన్ను రాయితీలివ్వడాన్ని ఏమనాలి? ఎమ్మెల్యేలు పార్టీలు ఫిరాయించినా చట్టపరమైన చర్యలు లేవు. ఎమ్మెల్యేల రాజీనామాలను కూడా స్పీకర్ల ద్వారా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టించడం జరుగుతోంది. వివిధ రాష్ట్రాల్లోని ప్రతిపక్ష ప్రభుత్వాలకు అదనపు నిధులివ్వకుండా ఇబ్బందులు పెట్టడమే కాకుండా, దాడులు, హెచ్చరికలతో కేంద్రం రాష్ట్రాలలో పరోక్ష పెత్తనం సాగిస్తోంది.



> **సమయం, సందర్భం, అనుభవాల ఆధారంగా సవరణలు చేసుకునే అవకాశాన్ని రాజ్యాంగ నిర్మాతలే కల్పించారు. సవరణల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మూల అంశాలకే తూట్లు పొడవాలనుకుంటే, 125 కోట్ల ప్రజలను ఏకతాటిపై ఉంచుతున్న రాజ్యాంగం ఆత్మను కోల్పోతుంది.**

ఇటీవలి పరిణామాల నేపథ్యంలో రాజ్యాంగంలో అత్యంత కీలక అంగమైన న్యాయవ్యవస్థ కూడా చర్చనీయాంశంగా మారింది. ఇందులో కూడా రాజకీయ జోక్యం పెరిగిపోయింది. జనవరి 11న నలుగురు సుప్రీంకోర్టు జడ్జీలు మీడియా ముందుకు రావడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కేసుల అలాట్‌మెంట్‌లో వ్యక్తిగత పోకడలకు పోతున్నారన్న ఆరోపణలు ఎదుర్కోడం ఆందోళన కలిగించే విషయం. న్యాయమూర్తులు మీడియా ముందుకు రావడంపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, అత్యున్నత న్యాయస్థానంలోని నలుగురు సీనియర్ న్యాయమూర్తులు, అందునా ఛీఫ్ జస్టిస్ మిశ్రా తరువాత ప్రధాన న్యాయమూర్తి బాధ్యత చేపట్టాల్సిన జస్టిస్ గొగొయ్ కూడా మీడియా ముందుకు రావడం విషయ గంభీరతను తెలియజేస్తోంది. వారు లేవనత్తిన అంశాల్లో సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి లోయా అనుమానాస్పద మృతి కూడా ఉండడం గమనార్హం. ప్రస్తుత బీజేపీ అధ్యక్షులు అమిత్ షా ముద్దాయిగా ఉన్న సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసును జస్టిస్ లోయా విచారిస్తున్న దశలోనే ఆయన నాగ్‌పూర్‌లో పెళ్ళికి వెళ్ళి అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆ తరువాత లోయా స్థానంలో వచ్చిన న్యాయమూర్తి ఈ కేసు నుండి షాకు విముక్తి కల్పించారు. ఈ నేపథ్యంలో లోయా మృతిపై అనుమానాలు ముసురుకున్నాయి. దేశంలో ఏ వ్యవస్థలో న్యాయం జరగకున్నా, న్యాయవ్యవస్థలో జరుగుతుందన్న నమ్మకం ప్రజలకుండేది. అలాంటి వ్యవస్థే ఇప్పుడు సంక్షోభంలో పడడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. మున్సిఫ్ కోర్టు నుండి సుప్రీంకోర్టు వరకూ న్యాయమూర్తుల నియామకాలు ప్రభుత్వపెద్దల సూచనలమేరకే జరుగుతున్నాయన్న వాదనలను తిరస్కరించలేము. న్యాయ వ్యవస్థకు కూడా చెదలు పట్టిందన్నది అక్షర సత్యం. అయినా, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం సడలలేదు. అనేక కుంభకోణాలు వెలుగులోకి వచ్చాయంటే కోర్టుల పుణ్యమేనని చెప్పకతప్పదు. ఈ నేపథ్యంలో న్యాయ కోవిదులు, సామాజిక శాస్త్రవేత్తలు, న్యాయ నిపుణులతో కమిటీ వేసి రాజ్యాంగాన్ని ఆమూలాగ్రంగా అధ్యయనం చేసి న్యాయ వ్యవస్థ స్వతంత్రతను నిలబెట్టే చర్యలు తక్షణం చేపట్టాల్సిన అవసరముంది.

కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై కూడా ఇటీవల విమర్శలు వస్తున్నాయి. ఒకేసారి కాలవ్యవధి పూర్తి చేసుకున్న హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల శాసనభలకు ఒకేసారి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయలేదు. బీజేపీ అధ్యక్షుడు, ప్రధాని స్వంత రాష్ట్రమైన గుజరాత్‌కు ఆలస్యంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం వెనుక అధికార పార్టీ హస్తం ఉందని బలంగా వినిపించింది. ఇక, బ్యూరోక్రసీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచింది! చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన అధికారులు ప్రజా ప్రతినిధుల కనుసన్నలలో పని చేసే దుస్థితి దాపురించింది. ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పిందే చట్టం అనే భావన ఏర్పడటంతో చట్టాల ఉల్లంఘన నిత్యకృత్యమయ్యింది. అవినీతి, కుంభ కోణాల్లో పాత్రధారులై ఐఏఎస్, ఐపీఎస్‌లు జైళ్ళకు వెళ్లే దుస్థితి దాపురించింది.

మరోవైపు, రైతన్నల ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. అయినా పాలకులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్రకృతి వైపరీత్యాల ద్వారా నలిగిపోతున్న రైతును ఆదుకోవడానికి ప్రణాళిక లేదు. విపత్తు నిధి లేదు. వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా పాలకులలో చలనం లేదు. ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. సామాజిక న్యాయం ఊసే లేదు. పాలకులు ఎన్ని పథకాలు ప్రకటించినా ఆచరణ లోపం కారణంగా పేదరికం పోవడం లేదు.

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగం ప్రమాదపుటంచుల్లోకి నెట్టబడుతోంది. ప్రధానమంత్రి మోదీ ఒక వైపు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను పొగుడుతూనే, మరోవైపు ఆయన రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి ఉద్దేశపూర్వకంగానే గండి కొడుతున్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం కాలపరీక్షను తట్టుకొని దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో సఫలమైందని చెప్పిన ప్రధాని, తన మంత్రివర్గ సహచరుడు అనంత్‌కుమార్ హెడ్గే 'రాజ్యాంగాన్ని మార్చాలని' వ్యాఖ్యానించినా స్పందించ లేదు. రాజ్యాంగాన్ని మార్చాలనడం బీజేపీకి కొత్తేమి కాదు. గతంలో ఎన్‌డిఏ అధికారంలో ఉండగా నాటి ప్రధాని వాజ్‌పేయి రాజ్యాంగ సమీక్షా కమిటీని నియమించారు. అణగారిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లపై కూడా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, కేంద్ర మంత్రులు ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నారు. 60 దేశాల రాజ్యాంగాలను క్షుణంగా అధ్యయనం చేసి తయారు చేసిన మన రాజ్యాంగం అత్యంత ఆదర్శవంతమైనది. దానికి సమయం, సందర్భం, అనుభవాల ఆధారంగా సవరణలు చేసుకునే అవకాశం రాజ్యాంగ నిర్మాతలే కల్పించారు. సవరణల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మూల అంశాలకే తూట్లు పొడవాలనుకుంటే, 125 కోట్ల ప్రజలను ఏకతాటిపై ఉంచుతున్న రాజ్యాంగం ఆత్మను కోల్పోతుంది. 'రాజ్యాంగం మనల్ని విఫలం చేసిందా? మనం రాజ్యాంగాన్ని విఫలం చేసామా?' అని రాజ్యాంగ స్వర్ణోత్సవ సందర్భంగా నాటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ చేసిన వ్యాఖ్యలు పాలకులకు కనువిప్పు కావాలి. రాజ్యాంగ పరిరక్షణకై ప్రతి పౌరుడూ ప్రతిజ్ఞ తీసుకోవాలి.

■ **చాడ వెంకట్‌రెడ్డి**

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

(జనవరి 26ను 'రాజ్యాంగ పరిరక్షణ' దినోత్సవంగా పాటించాలని సీపీఐ పిలుపునిచ్చింది)

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ

(భారత ప్రభుత్వం)

బహిరంగ ప్రకటన

(జాతీయ రహదారుల చట్టము 1956లోని సెక్షన్ 3-జి(3) క్రింద నోటీసు, ఎన్.హెచ్-161పై సంగారెడ్డి-నాందేడ్-అకోల సెక్షన్‌లోని కి.మీ. 79.850 నుండి కి.మీ. 134.650 మరియు కి.మీ. 135.582 నుండి కి.మీ. 136.118 వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ కొరకు)

F.No. A/10/2016. **తేది:24.01.2018**

కామారెడ్డి జిల్లా, బాన్సువాడ రెవిన్యూ డివిజన్ పరిధిలో 161 నెంబరు జాతీయ రహదారి కి.మీ. 79.850 నుండి కి.మీ. 134.650 మరియు కి.మీ. 135.582 నుండి కి.మీ. 136.118 వరకు విస్తరణ చేయు నిమిత్తం భారత ప్రభుత్వ అధికార పత్రంలో అసాధారణ భాగం-II, విభాగం 3, ఉప విభాగం (ii) జనవరి 09, 2018 తేదిలో ప్రచురించబడిన నోటిఫికేషన్, S.O. 116(ఇ)లో పేర్కొనబడిన ప్రకారం జాతీయ రహదారుల చట్టం, 1956లోని సెక్షన్ 3-డి(2) క్రింద దిగువ షెడ్యూల్‌లో సూచించిన నిర్మాణములు, చెట్లు వగైరాలతో కూడిన భూములు ఎటువంటి వివాదములు లేకుండా భారత ప్రభుత్వానికి సంక్రమించినవి. ఈ భూములందు గల నిర్మాణములపై ఆసక్తి గల వ్యక్తులు స్వయంగా లేదా మధ్యవర్తి ద్వారా, న్యాయ సలహాదారు ద్వారా వారి భూములలో గల నిర్మాణములకు సంబంధించిన అసలు పత్రములు మరియు వాటి నకలు ప్రతులను తీసుకొని సంబంధిత అధీకృత అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, బాన్సువాడ వారి సమక్షంలో, దిగువ పట్టికలో పేర్కొన్న తహశీల్దార్ వారి కార్యాలయములో ఆయా గ్రామాల ఎదురుగా సూచించిన తేదీలలో హాజరయి నిర్మాణముల పట్ల వారికి గల హక్కును ధృవపరుచుకోవలసిందిగా, తెలియజేయవలసిందిగా కోరడమైనది.

క్ర. సం.	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ ప్రదేశం	తేది & సమయం
1	2	3	4	5	6
1	కామారెడ్డి	పిట్లం	పిట్లం చిన్న కొడప్గల్ ధర్మారం	తహశీల్దార్ వారి కార్యాలయం, పిట్లం	తేది: 01.02.2018 సమయం: ఉ॥11.00 గం.లకు
2		పెద్ద కొడప్గల్	బేగంపూర్ జగన్నాథ్ పల్లి పెద్ద కొడప్గల్ చిన్న తక్కడపల్లి	తహశీల్దార్ వారి కార్యాలయం, పెద్ద కొడప్గల్	తేది: 05.02.2018 సమయం: ఉ. 11.00 గం.లకు
3		బిచ్కుంద	మల్కాపూర్ (కొడప్గల్ పల్లి) ఫతేపూర్ కందర్‌పల్లి రాజోల్లా	తహశీల్దార్ వారి కార్యాలయం, బిచ్కుంద	తేది: 07.02.2018 సమయం: ఉ. 11.00 గం.లకు
4		జుక్కల్	కౌలాస్ ఖేమాజి కల్లాలి	తహశీల్దార్ వారి కార్యాలయం, జుక్కల్	తేది: 09.02.2018 సమయం: ఉ. 11.00గం.లకు
5		మద్నూర్	పెద్ద ఎక్లార దుసిగాన్ శేఖాపూర్ మేనూర్ మద్నూర్ వాడి ఫతేపూర్	తహశీల్దార్ వారి కార్యాలయం, మద్నూర్	తేది: 12.02.2018 సమయం: ఉ. 11.00 గం.లకు
6		నిజాంసాగర్	నర్సింగ్ రావుపల్లి మంగళూర్	తహశీల్దార్ వారి కార్యాలయం, నిజాంసాగర్	తేది: 15.02.2018, సమయం: ఉ॥11.00 గం.లకు

షెడ్యూలు

తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి నం.161 **కి.మీ. 79.850 నుండి కి.మీ. 134.650 మరియు కి.మీ. 135.582 నుండి కి.మీ 136.118** వరకు (సంగారెడ్డి - నాందేడ్ - అకోల సెక్షన్) గల భూభాగంలోవున్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించాల్సిన భూముల వివరణ.

సర్వే నంబరు	భూమి రకం	భూమి స్వభావం	చ.మీలో విస్తీర్ణం	భూమి యజమానులు/ప్రయోజనం గల వ్యక్తుల పేరు/అనుబంధ కట్టడాలు
1	2	3	4	5
మండలం: 1. నిజాంసాగర్				గ్రామం: (3) నర్సింగ్‌రావుపల్లి
16	ప్రైవేట్	మెట్ట	5912.410	కె.మైసవ్వ భర్త సాయిలు చిలక విట్టల్ తండ్రి బాలయ్య చిలక లింగయ్య తండ్రి బాలయ్య రాజబోయిన రాములు తండ్రి మైసయ్య రాజబోయిన నారాయణ తండ్రి వెంకయ్య కుర్మ కిష్టయ్య తండ్రి బాలయ్య రామా గౌడ్ తండ్రి భూమా గౌడ్ (జి1 షెడ్) (రెసిడెన్షియల్) గైని విట్టల్ తండ్రి గంగయ్య (ఆర్‌సిసి ప్రూఫ్) (రెసిడెన్షియల్) గైని శ్యామల భర్త హెహసేన్ (ఆర్‌సిసి ప్రూఫ్) (రెసిడెన్షియల్) చిలక కిష్టయ్య తండ్రి లింగయ్య చిట్టికోర్ల మీరాభాయి భర్త నారాగౌడ్ చిలక కిష్టయ్య తండ్రి లింగయ్య చిలక కిష్టయ్య తండ్రి లింగయ్య
20/1	ప్రభుత్వ	మెట్ట	33735.231	సుబ్బిరి సాయిలు తండ్రి శివయ్య సుబ్బిరి రాములు తండ్రి శివయ్య బొట్ట నారాయణ తండ్రి పూసయ్య గైని పరవయ్య తండ్రి కాశయ్య గైని సాయిలు తండ్రి కాశయ్య గైని సంజీవయ్య తండ్రి లక్ష్మయ్య గైని గంగయ్య తండ్రి లక్ష్మయ్య మడిగి కాశయ్య తండ్రి భూమయ్య మడిగి పరవయ్య తండ్రి భూమయ్య మడిగి పోచయ్య తండ్రి భూమయ్య చెక్‌పోస్ట్, మంగలి షాపు భూమాగౌడ్ తండ్రి రామాగౌడ్ సిహెచ్. సాయా గౌడ్ తండ్రి కాన గౌడ్ ప్రభుత్వ భూమి
22	ప్రైవేట్	మెట్ట	101.22	వడిమైపు పుష్పలత భర్త దామోదర్ రెడ్డి దామోదర్ రెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి
23/14	ప్రైవేట్	మెట్ట	194.650	సాయిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి
24/1	ప్రైవేట్	మెట్ట	506.680	దామోదర్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి
28/1	ప్రైవేట్	మెట్ట	38.95	ముత్యాల సాయిలు తండ్రి వెంకయ్య ముత్యాల సాయిలు తండ్రి రామయ్య ముత్యాల బాలవ్వ భర్త గంగారాం
మండలం: 1. నిజాంసాగర్				గ్రామం: (4) మంగళూరు
165	ప్రభుత్వ	మెట్ట	3409.27	ప్రభుత్వ భూమి
మండలం: 2. పిట్లం				గ్రామం: (1) పిట్లం
871	ప్రైవేటు	మెట్ట	1620.912	బి. పద్మావతి భర్త రాజేశ్వర్ (ఒక బోరు) చాత్రి సాయిలు అరవిందా చారి తండ్రి నారాయణ గుర్ల బాలారాజు తండ్రి భూమయ్య
881	ప్రైవేటు	మెట్ట	7091.49	పద్మావతి భర్త కుషాల్ రావు (ఒక బోరు) ప్రమీళ భర్త ప్రకాశ్ (ఒక బోరు)
880	ప్రైవేటు	మెట్ట	3726.11	పోతురాజు భూమవ్వ భర్త బాలయ్య బార్దలాల్ రంజిత్ సింగ్ తండ్రి హరిలాల్ పోతురాజు దుర్గయ్య తండ్రి లక్ష్మయ్య
872	ప్రైవేట్	మెట్ట	911.763	పోతురాజు భూమవ్వ భర్త బాలయ్య చిలక సాయిలు తండ్రి సాయిలు
873	ప్రైవేట్	మెట్ట	1620.912	ఇబ్రహీం బేగం తండ్రి అహ్మద్ బేగం మీరాజా సుల్తాన్ బేగం
879	ప్రైవేట్	మెట్ట	6155.14	మొగుడం నారాయణ తండ్రి నాగయ్య (ఒక్క బోరు) లక్ష్మి భర్త కుషాల్ రావు అబ్దుల్ రషీద్ తండ్రి జబ్బార్
877	ప్రైవేట్	మెట్ట	1844.18	బత్తిలి అంజయ్య తండ్రి రాములు (ఒక్క బోరు) బత్తిలి రామవ్వ భర్త అంజయ్య
874	ప్రైవేట్	మెట్ట	709.149	నీలకంట పురుషోత్తం తండ్రి నారాయణ నీలికంట శ్రీనివాస్ తండ్రి నారాయణ
875	ప్రైవేటు	మెట్ట	709.149	బత్తిలి రామవ్వ భర్త అంజయ్య
76	ప్రైవేటు	మెట్ట	9725.472	కుమ్మరి రాములు తండ్రి గంగారాం కొటారి నాగేశ్వర్ తండ్రి భాగయ్య కొటారి ప్రభాకర్ తండ్రి గంగాదర్
80	ప్రైవేటు	మెట్ట	3087.24	వాసారి రమేష్ తండ్రి పున్నయ్య రజనీకాంత్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి
77	ప్రైవేటు	మెట్ట	8003.253	కె.రాములు తండ్రి సాయిలు కె.శంకర్ తండ్రి సాయిలు కె. శేఖర్ తండ్రి సాయిలు కె.విట్టల్ తండ్రి గంగారాం కె.దయానాద్ తండ్రి గంగారాం
52	ప్రైవేటు	మెట్ట	3444.438	పంతులు విజయలక్ష్మి భర్త సంజీవ్ కుమార్ రమేష్ తండ్రి పున్నయ్య (జి1 షెడ్ వైర్ ఫెన్సింగ్, ఒక్క బోరు) షేక్ సైదులా తండ్రి మోహుద్దిన్ ఎం.సుధాకర్ తండ్రి విట్టల్ జిన్నా సాయిలు తండ్రి రామయ్య ఆవార్ బాల్‌రాజ్ తండ్రి విట్టల్ బి.శేఖర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి గొడుగు పోతన్న తండ్రి సాయన్న
885	ప్రైవేటు	మెట్ట	15398.664	మాదా జ్ఞానేశ్వర్ తండ్రి మల్లయ్య గొల్ల హన్మందులు తండ్రి భూమయ్య గొల్లర నారాయణ తండ్రి భూమయ్య గొల్ల సైదులు తండ్రి భూమయ్య సురత్ రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి దయ్యపు గంగవ్వ భర్త హన్మాండ్లు దయ్యపు పెంటవ్వ భర్త లక్ష్మయ్య కుర్మ మల్లేష్ తండ్రి మల్లయ్య దయ్యపు సాయిలు తండ్రి లక్ష్మయ్య దయ్యపు కృష్ణ తండ్రి నారాయణ వందనపు శ్రీకాంత్ తండ్రి అమృతం
896	ప్రైవేటు	మెట్ట	9320.244	రవీందర్ తండ్రి రాములు బంకుల కిష్టారెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి కృష్ణా రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి పద్మమ్మ వేణు తండ్రి విట్టల్ చిట్యాల నామ్‌దేవ్ తండ్రి పండరి కె.లింగమ్మ భర్త గంగాదర్
51	ప్రైవేటు	మెట్ట	6990.183	సురత్‌వంత్ రెడ్డి తండ్రి ముకుంద్ రెడ్డి ఈశ్వర్ దయాల్ రెడ్డి తండ్రి భూమేష్ రెడ్డి కల్వకుంట్ల రామ్ తండ్రి సంగమనాథ్
87	ప్రైవేటు	మెట్ట	4558.815	జొన్న లలిత భర్త బాల్ రెడ్డి (ఎ/సి రూఫ్ కమర్షియల్, (1997)
890	ప్రైవేటు	మెట్ట	4964.043	గైని కిష్టయ్య తండ్రి పాపయ్య వదనపు అచ్యుతాం తండ్రి రామయ్య వదనపు శ్రీధర్ తండ్రి అచ్యుతాం
889	ప్రైవేటు	మెట్ట	5065.35	సయ్యద్ మునిరొద్దిన్ తండ్రి వాహిదొద్దిన్
893	ప్రైవేటు	మెట్ట	2290.65	సయ్యద్ అజాజ్ తండ్రి అహ్మద్ సయ్యద్ మునిరొద్దిన్ తండ్రి వాహిదొద్దిన్ సయ్యద్ అజాజ్ తండ్రి అహ్మద్ నజీరుద్దిన్ తండ్రి ఇమాంసాబ్
894	ప్రైవేటు	మెట్ట	2431.368	నిలికంఠ సుజాత భర్త రాధాకృష్ణ సయ్యద్ అబ్దుల్ సాయాజ్ రఫియా సుల్తాన్ భర్త అబ్దుల్ ఫయాజ్
895	ప్రైవేటు	మెట్ట	9320.244	డి.వదనపు అచ్యుతాం భర్త రామయ్య
84	ప్రైవేటు	మెట్ట	5432.37	రుక్మినిభాయ్ భర్త విట్టల్
85	ప్రైవేటు	మెట్ట	9826.779	తిరుమల రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి జొన్న లలిత భర్త బాల్ రెడ్డి (ఎ/సి రూఫ్, కమర్షియల్, (1997)
876	ప్రైవేటు	మెట్ట	1013.07	నిలకంటి పురుషోత్తం తండ్రి నారాయణ నిలకంటి శ్రీనివాస్ తండ్రి నారాయణ
882	ప్రైవేటు	మెట్ట	6584.955	జలీమా బీ భర్త షరీఫొద్దిన్ బషీర్ (ఒక్క బోరు) వేణుగోపాల్ తండ్రి రమణయ్య సయ్యద్ అబ్దుల్ రహీం తండ్రి అబ్దుల్ గన్ని ముజీద్ ఫూదిన్ తండ్రి అబ్దుల్ వాహీం
884	ప్రైవేటు	మెట్ట	4153.59	జౌసుల విశ్వేశ్వర్ తండ్రి మల్లయ్య (ఒక్క బోరు) పుడుగులా శ్రీకాంత్ తండ్రి నర్సింహులు (ఒక్క బోరు) పెట్రోల్ పంపు గొల్ల సాయిలు తండ్రి వీరయ్య
869	ప్రైవేటు	మెట్ట	49.83	గంగా శ్రీనివాస్ తండ్రి గంగయ్య కుమారి రాములు తండ్రి గంగారాం కాసాని నర్సింహులు బంకులా కృష్ణా రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి
53	ప్రైవేటు	మెట్ట	9826.779	పిరి అంజమణి భర్త కృష్ణా మూర్తి (ఆర్.సి.సి బిల్డింగ్, కాంపౌండ్ వాల్ విత్ గేట్, (2010) ఒక్కబోరు) జోషి చంద్ర శేఖర్ శాస్త్రీ తండ్రి అంబాదాస్ రఘు పతి అంబా రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి అవాసుల ప్రమీళ భర్త శేషాద్రి దారావత్ తులసీ భాయ్ భర్త గణపతి నాయక్ బంకులా దత్తురామ్ రెడ్డి తండ్రి హనుమంత్ రెడ్డి గడ్డిమల్లి జైలక్ష్మీ భర్త బాబు అవాసుల సరళ భర్త అంజయ్య మర్రి శేషాద్రి తండ్రి గంగారాం భీమార్ నార్ల గౌడ్ తండ్రి గంగా గౌడ్ లింగాపురం సాయి గౌడ్ తండ్రి రామ్ గౌడ్ డి.అశోక్ చారి తండ్రి కిష్టయ్య చారీ డి. సవిత భర్త అశోక్ చారి చిట్యాల కృష్ణ మూర్తి తండ్రి పండరినాథ్ గుండ్ల శెట్టి నాగమణి భర్త లక్ష్మీ నారాయణ బానాకుల దత్తురామ్ రెడ్డి తండ్రి హనుమంత్ రెడ్డి పుట్నాల బాలకిషన్ తండ్రి బాలయ్య కుమారి భారతి భర్త శంకర్ కె.గంగా రెడ్డి తండ్రి బాలకిషన్ రెడ్డి నారాయ్ జీవన్ తండ్రి విట్టల్ గురుపు కిష్టయ్య తండ్రి రామయ్య అవునులా సుదర్శన్ తండ్రి నర్సింహులు సయ్యద్ అక్బర్ తండ్రి పాతుసాబ్ బొమ్మల దేవేందర్ తండ్రి నారాయణ రంజా సింగ్ తండ్రి వాజు సింగ్ తిరుమలేష్ తండ్రి రాములు కదాపూర్ లక్ష్మయ్య తండ్రి బ్రహ్మయ్య పి.ప్రవీణ భర్త శ్రీనివాస్ రెడ్డి కోటగిరి శంకర్ తండ్రి మానిక్ బి. సదానంద్ తండ్రి రాములు ఎస్.జగ్గరాం తండ్రి జట్టియ ఎం.బ్రహ్మానంద్ రెడ్డి తండ్రి నిర్సింహారెడ్డి టి. వెంకట్ రావు తండ్రి విట్టల్ రావు
81	ప్రభుత్వ	మెట్ట	5895.83	ఎల్లమ్మ కుంట శిఖం
93	ప్రభుత్వ	మెట్ట	1827.070	దారాయ్
94	ప్రభుత్వ	మెట్ట	661.440	కెనాల్
97	ప్రభుత్వ	మెట్ట	706.310	గైరాన్
99	ప్రభుత్వ	మెట్ట	36.030	దారాయ్
100	ప్రభుత్వ	మెట్ట	37.920	దారాయ్
103	ప్రభుత్వ	మెట్ట	1048.120	కెనాల్
మండలం: 2. పిట్లం				గ్రామం: (2) చిన్న కొడాపగాల్
726	ప్రైవేటు	మెట్ట	72.980	లింగాగొండా తండ్రి దుర్గొండ అంబుగొండ తండ్రి లింగాగొండ జమాబాయ్ భర్త నరేందర్
713	ప్రైవేటు	మెట్ట	107.740	ఎర్కుల లక్ష్మయ్య తండ్రి పోచయ్య గాజుల గౌస్ తండ్రి హాస్సేన్ సాబ్ కిరణ్ తండ్రి గంగాదర్ విష్ణు తండ్రి ఐలేరయ్య
372	ప్రైవేటు	మెట్ట	2026.140	మాణిక్ రెడ్డి తండ్రి నారాయణ్ రెడ్డి
374	ప్రైవేటు	మెట్ట	709.149	ముకారొద్దిన్ తండ్రి హాజిఅబ్దుల్లా
375	ప్రైవేటు	మెట్ట	1154	ముకొరుద్దిన్ తండ్రి హాజిఅబ్దుల్లా వేణుగోపాల్ తండ్రి రామయ్య
322	ప్రైవేటు	మెట్ట	2330.061	బేగారి నారాయణ తండ్రి పోచయ్య పరవయ్య తండ్రి బాలయ్య
764	ప్రైవేటు	తరి	80.120	ఎర్కులా పోచయ్య తండ్రి లక్ష్మయ్య
767	ప్రైవేటు	తరి	303.921	పారాని కేరోబారావు తండ్రి మోతి రావు బోళ్ళ మాణిక్యం తండ్రి భూమయ్య ఇస్మాన్ ఖాన్, రహీం, నర్సింహా, రోడ్డు
714	ప్రైవేటు	మెట్ట	116.630	కాతిక్య రాములు తండ్రి శివరాజు బొంతల పండరి తండ్రి రాములు బొంతల లింగవ్వ భర్త హనుమంతు మత్తు తండ్రి విట్టల్
762	ప్రైవేటు	మెట్ట	607.842	పాపా గౌడ్ తండ్రి రామా గౌడ్ (టైల్డ్ రూఫ్) దత్తా గౌడ్ తండ్రి పాపా గౌడ్ నరేందర్ గౌడ్ తండ్రి పాపా గౌడ్ (టైల్డ్ రూఫ్) రామా గౌడ్ తండ్రి పాపా గౌడ్ (రెసిడెన్షియల్, 2012)
727	ప్రైవేటు	మెట్ట	57.070	యేమా బాలయ్య తండ్రి బుచ్చయ్య (జి1 రూఫ్, రెసిడెన్షియల్) పోచయ్య తండ్రి బుచ్చయ్య హన్మాన్ గౌడ్ తండ్రి రామా గౌడ్ నారాగౌడ్ తండ్రి రామాగౌడ్ భీమ్ రావు తండ్రి కాతిక్య విట్టల్ కుమారి తుకారామ్ తండ్రి పోచయ్య
761	ప్రైవేటు	తరి	3241.824	కవితా భర్త నారాయణ రెడ్డి (ఆర్‌సిసిప్రూఫ్) మారి రెడ్డి తండ్రి సాయి రెడ్డి (కమర్షియల్, ఒక బోరు)
763	ప్రైవేటు	తరి	506.535	సంతోని సాయిలు తండ్రి లక్ష్మయ్య (ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్, 1997) పద్మావతి భర్త నాగయ్య లింగవ్వ భర్త హనుమంతు పండారి తండ్రి రాములు దత్తు తండ్రి విట్టల్ ఎర్కులా లక్ష్మయ్య తండ్రి పోచయ్య
811	ప్రైవేటు	తరి	607.842	ఉప్పరి తులసయ్య భర్త బాగయ్య ఉప్పరి గంగారామ్ తండ్రి మధు దుర్గొండ తండ్రి బాలగొండ
812	ప్రైవేటు	తరి	607.842	అమరాం లచ్చవ్వ భర్త ఎల్లయ్య
813	ప్రైవేటు	మెట్ట	283.010	జనగం సుభద్ర భర్త నర్సింహులు
814	ప్రైవేటు	మెట్ట	97.640	బాలుగొండ తండ్రి రామగొండ బీరవ్వ భర్త గంగొండా
733	ప్రైవేటు	మెట్ట	293.980	మేదరి బాలరాజు తండ్రి హన్మాండ్లు కొట్టం వెంకటరాములు తండ్రి బాలయ్య
734	ప్రైవేటు	మెట్ట	173.130	గ్రినిసాం సంతోష్ తండ్రి భద్రయ్య ఆర్.నర్సింహా రెడ్డి తండ్రి నర్సం రెడ్డి
728	ప్రైవేటు	మెట్ట	423.500	మహమ్మద్ హాస్సేన్ ఖాన్ తండ్రి అలీఖాన్ బచ్చా విష్ణు మూర్తి తండ్రి కారయ్య
679	ప్రైవేటు	మెట్ట	512.370	షేక్ గౌస్ తండ్రి యాద్దులా (జి1 కమర్షియల్ షెడ్) జీమా రాములు తండ్రి సాయిలు (ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్) నస్కూర్ నారాయణ తండ్రి నర్సప్ప (ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్) జీన రాములు తండ్రి నర్సప్ప (రెసిడెన్షియల్ - కమ్ కమర్షియల్, 2012) బోయిన నారాయణ తండ్రి సాయన్న (ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్) జెన్న అశోక్ తండ్రి సాయన్న షేక్ గౌస్ తండ్రి సాయమ్మ అన్నరాములు తండ్రి సాయన్న తద్కల్ గ్రామం ప్రైవేట్‌దారులు
775	ప్రైవేట్	తరి	554.660	నర్సుల రుక్మవ్వ భర్త నారాయణ రవి తండ్రి నారాయణ (రెసిడెన్షియల్) ప్రభుత్వ భూమి నారాయణ తండ్రి ఆగమనయ్య (రెసిడెన్షియల్)
629	ప్రైవేట్	మెట్ట	1013.070	నర్సల్ నర్సయ్య తండ్రి లచ్చయ్య
778	ప్రైవేట్	తరి	2127.447	నర్సల్ నర్సయ్య తండ్రి లచ్చయ్య లక్ష్మయ్య తండ్రి గంగయ్య ఈశువరన్న భర్త గంగయ్య ఆకాశ్‌గౌడ్ భర్త గంగాగౌడ్ ఏసన్న భర్త కిష్టయ్య లక్ష్మయ్య తండ్రి గంగయ్య సాయాగౌడ్ తండ్రి చెన్నగౌడ్ బాలయ్య
776	ప్రైవేట్	తరి	1378.840	రోడ్, లాయక్‌అలీ తండ్రి ఖస్సిల్ జిపి, అనసూయ భర్త శ్రీనివాస్‌రెడ్డి బాలమణి భర్త బాలయ్య చింతల గోపాల్‌రెడ్డి తండ్రి కిష్టారెడ్డి ప్రభుత్వ భూమి విఠల్‌రెడ్డి తండ్రి కిష్టారెడ్డి బెస్తా నాగమణి భర్త బాలయ్య
787	ప్రైవేట్	మెట్ట	390.820	నానుల్ అంజయ్య తండ్రి బాలయ్య దర్గ (ఎస్.పి, రెసిడెన్షియల్) ఉబేరాబేగం భర్త ఇసాక్ (ఎస్.పి, రెసిడెన్షియల్) గడ్డమీది పెంటయ్య తండ్రి రామయ్య కుమారి సాయిగొండ గడ్డమీది మైసయ్య తండ్రి లక్ష్మయ్య
667	ప్రైవేట్	మెట్ట	348.960	గడ్డమీది ఎల్లయ్య తండ్రి లింగయ్య గడ్డమీది ఎల్లయ్య తండ్రి ఎల్లయ్య
666	ప్రైవేట్	మెట్ట	101.307	జగదీశ్వర్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి గోపాల్‌రెడ్డి తండ్రి భూమారెడ్డి
665	ప్రైవేట్	మెట్ట	405.228	ఎల్లారపు గంగవ్వ భర్త రాంరెడ్డి హనుమంత్‌రెడ్డి తండ్రి గంగారెడ్డి
663	ప్రైవేట్	మెట్ట	147.860	గోపాల్‌రావు తండ్రి తుకారాం దాకలి విఠల్ తండ్రి పాపయ్య
774	ప్రైవేట్	మెట్ట	454.740	గడ్డమీది గంగయ్య తండ్రి రాములు (పర్మినెంట్ రెసిడెన్షియల్)
95	ప్రైవేట్	మెట్ట	8744.150	దొడ్ల మొగులయ్య తండ్రి రామయ్య పోచయ్య తండ్రి రామయ్య నరేందర్ తండ్రి మలుగొండ మొగులయ్య తండ్రి పీరయ్య
92	ప్రైవేట్	మెట్ట	3140.517	బీరవ్వ భర్త బీరుగొండ బాల్గొండ తండ్రి రాంగొండ
91	ప్రైవేట్	మెట్ట	3039.210	బాల్గొండ తండ్రి రాంగొండ బీరవ్వ భర్త బీరుగొండ మలుగొండ తండ్రి బాల్గొండ రామవ్వ భర్త రాంగొండ లింగగొండ తండ్రి దుర్గగొండ
85	ప్రైవేట్	మెట్ట	2311.140	పాపగొండ తండ్రి మలుగొండ దుర్గొండ తండ్రి పాపగొండ పాపగొండ తండ్రి లింగుగొండ చిన్నదత్తుగొండ తండ్రి లింగగొండ కంగ్ గొండజెందా తండ్రి బాల్గొండ గొడ్డిగాన్ గంగాగొండ తండ్రి మలుగొండ గొడ్డిగాన్ గంగాగొండ తండ్రి మలుగొండ రాజీగిరి రామయ్య తండ్రి సాయిగొండ
86	ప్రైవేట్	మెట్ట	2694.200	వెంకట్‌రాంరెడ్డి తండ్రి నారాయణరెడ్డి
88	ప్రైవేట్	మెట్ట	1215.684	జ్యోతిరెడ్డి తండ్రి వెంకట్‌రాంరెడ్డి
89	ప్రైవేట్	మెట్ట	358.510	దుర్గగొండ తండ్రి సాయిగొండ బీరవ్వ భర్త బీరుగొండ సాయిగొండ తండ్రి సాయిగొండ నరేందర్ జనక
90	ప్రైవేట్	మెట్ట	286.180	జానకి భర్త నరేందర్ రాజీగిరి గాన్‌గొండ తండ్రి రాంగొండ మల్లుగొండ తండ్రి రాంగొండ
94	ప్రైవేట్	మెట్ట	1039.960	పోచయ్య తండ్రి రామయ్య మొగులయ్య తండ్రి రామయ్య మొగులయ్య తండ్రి పీరయ్య గాన్‌గొండ తండ్రి బాల్గొండ
825	ప్రైవేట్	తరి	1679.080	దుర్గ సాయవ్వ తండ్రి భీమయ్య
786	ప్రైవేట్	మెట్ట	101.307	అలిగారి బాలయ్య తండ్రి రామయ్య
377	ప్రైవేట్	మెట్ట	303.921	వేణుగోపాల్ తండ్రి రామయ్య
373	ప్రైవేట్	మెట్ట	303.921	బాజిరావు తండ్రి విఠల్‌రావు
637	ప్రైవేట్	మెట్ట	177.680	రెడ్డి హన్మాండ్లు తండ్రి సాయిలు రెడ్డి పోచయ్య తండ్రి బాలరాజు
636	ప్రైవేట్	మెట్ట	607.842	కుర్మ లచ్చుగొండ తండ్రి దుర్గగొండ కుమ్మరి నర్సవ్వ భర్త పాపయ్య వాగవ్వ భర్త విఠల్ బోయిని నారాయణ తండ్రి సాయిలు
634	ప్రైవేట్	మెట్ట	101.307	గొంగొండ తండ్రి బాల్గొండ
632	ప్రైవేట్	మెట్ట	444.480	జానకి భర్త నరేందర్
631	ప్రైవేట్	మెట్ట	506.535	గుట్టమీది సాయిలు తండ్రి బాలయ్య గుట్టమీది పెద్ద బాలయ్య తండ్రి రామయ్య గుట్టమీది పురుషోత్తం తండ్రి గంగయ్య
630	ప్రైవేట్	మెట్ట	911.763	బాగుగొండ తండ్రి గానుగొండ ప్రభుగొండ తండ్రి బాలుగొండ మాల్గొండ తండ్రి బాలుగొండ
639	ప్రైవేట్	మెట్ట	142.260	ఉప్పరి గంగారాం తండ్రి మధు ఉప్పరి తుల్జవ్వ భర్త బాగయ్య
638	ప్రైవేట్	మెట్ట	28.810	కోకొండ జమలయి భర్త నరేందర్
646	ప్రైవేట్	మెట్ట	170.010	నర్సిమశర్మ తండ్రి కిష్టయ్య ప్రేమీల బాయి భర్త అచ్యుత్‌రావు
779	ప్రైవేట్	తరి	303.921	వాసుదేవ్‌రావు తండ్రి హాల్‌రావు సీతారామారావు తండ్రి నర్సిమరావు వెంకట్‌రావు
784	ప్రైవేట్	మెట్ట	202.614	గరిగె దత్తుగొండ తండ్రి లక్ష్మగొండ
780	ప్రైవేట్	తరి	2023.710	జగదీశ్వర్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి
782	ప్రైవేట్	తరి	810.456	కొంగొండ వీర్‌గొండ తండ్రి రాంగొండ
736	ప్రైవేట్	తరి	303.921	నర్సిమరెడ్డి తండ్రి నారాయణరెడ్డి
832	ప్రైవేట్	తరి	37.060	చాకలి సాయిలు తండ్రి బాలయ్య అంబవ్వ భర్త కిష్టయ్య
817	ప్రైవేట్	మెట్ట	224.460	వడ్ల గంగవ్వ భర్త హన్మండ్లు బాల్గొండ్ భర్త అంగొండ వడ్ల రాములు తండ్రి మాణిక్యం అన్నారం భూమవ్వ భర్త పీరయ్య
781	ప్రైవేట్	మెట్ట	101.307	ఎం.గోపాల్‌రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి గోదమీది మైసయ్య తండ్రి లక్ష్మయ్య
768	ప్రైవేట్	తరి	709.149	రాంగొండ తండ్రి లక్ష్మగొండ బాల్గొండ తండ్రి రాంగొండ
766	ప్రైవేట్	తరి	1316.991	మిద్దింటి రామయ్య తండ్రి పీరయ్య లచ్చవ్వ భర్త పోచయ్య
759	ప్రైవేట్	మెట్ట	101.307	తమ్మన్నగారి నారాయణరెడ్డి తండ్రి రాంరెడ్డి ఆలే పాపాగౌడ్ తండ్రి రామాగౌడ్ మోదీ కమలమ్మ భర్త రామయ్య దుర్గె సాయవ్వ భర్త విఠల్
739	ప్రైవేట్	మెట్ట	1244.290	అన్నారం రాములు తండ్రి గంగయ్య అన్నారం వీరవ్వ తండ్రి గంగయ్య అన్నారం భారతి భర్త రాములు
668	ప్రైవేట్	మెట్ట	190.050	ఎం.దత్తాగౌడ్ తండ్రి విఠల్‌గౌడ్ అనిషవ్వ భర్త రామాగౌడ్ సంగవ్వ భర్త విఠల్‌గౌడ్
633	ప్రైవేట్	మెట్ట	810.456	జానకి భర్త నరేందర్
315	ప్రైవేట్	మెట్ట	1722.219	రమాదేవి భర్త శ్రీనివాస్
87	ప్రైవేట్	మెట్ట	4613.390	నర్సింహారెడ్డి తండ్రి నారాయణరెడ్డి సుధాగర్ ప్రియాంక తండ్రి గంగయ్య సుధాగర్ నందిని తండ్రి గంగయ్య సతీష్ కోమ్మె తండ్రి దశరథ్
738	ప్రైవేట్	తరి	607.842	రాములు తండ్రి గంగయ్య (షెడ్,1బోరు)
302	ప్రైవేట్	మెట్ట	178.820	భూమయ్య తండ్రి రామయ్య
303	ప్రైవేట్	మెట్ట	159.030	విజయలక్ష్మి తండ్రి ప్రసాద్
326	ప్రైవేట్	మెట్ట	3241.824	పిట్లం పలివర్ ప్లాంట్స్ కోడి రుక్మవ్వ భర్త బాగయ్య
328	ప్రైవేట్	మెట్ట	1114.377	గుట్టమీది పురుషోత్తం తండ్రి గంగయ్య గుట్టమీది బాలయ్య తండ్రి రామయ్య సంతోష్‌కుమార్ తండ్రి రాజేంద్రప్రసాద్ రెడ్డిపెట్టి ప్రదీప్‌కుమార్ తండ్రి రాంచందర్ సి. హెచ్ గోపాల్ తండ్రి విఠల్ ముదిపిల్లి కమలమ్మ భర్త రాజయ్య
828	ప్రైవేట్	తరి	1393.170	మంగలి భజురంగ్ తండ్రి ప్రభు
324	ప్రైవేట్	మెట్ట	810.456	మాణిక్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి విఠల్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి కుమ్మరి గంగారాం తండ్రి సాయిలు
323	ప్రైవేట్	మెట్ట	805.340	కుమ్మరి ఉల్లవ్వ భర్త గంగారాం సదాశివ్ తండ్రి రాములు దప్పు రాములు తండ్రి రాములు
711	ప్రైవేట్	మెట్ట	141.250	బొంతల శంకర్ తండ్రి భూమయ్య బాలాజీరావు తండ్రి తులసీరావు మాగి రాములు తండ్రి గంగారాం లింగగౌడ్ తండ్రి శహంకర్‌గౌడ్ మాగి హన్మాండ్లు తండ్రి రాములు కళావతి భర్త కిరోబారావు మోహన్ తండ్రి విఠల్ చింతల శ్రీను తండ్రి రాజయ్య
319	ప్రైవేట్	మెట్ట	6468.800	కొమ్ కృష్ణారెడ్డి తండ్రి గంగారెడ్డి (ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్, 2010) జగదీష్ తండ్రి మనోహర్‌బాబు (ఒక బోరు) సబ్‌స్టేషన్
318	ప్రైవేట్	మెట్ట	10486.710	బద్దా మనోహర్ తండ్రి గంగయ్య (వైర్ ఫెన్సింగ్, 1 బోరు) అన్నారం బాలయ్య తండ్రి భూమయ్య చింతల సాయరెడ్డి తండ్రి గంగారెడ్డి అన్నారం రాములు తండ్రి గంగారం
831	ప్రైవేట్	తరి	339.200	దాకలి కిష్టవ్వ భర్త సాయిలు దాకలి నర్సింలు తండ్రి లింగయ్య దాకలి సాయిలు తండ్రి బాలయ్య పార్వయ్య తండ్రి బీరుగొండ గాన్‌గొండ తండ్రి బాల్గొండ పరుపుగొండ తండ్రి బాల్గొండ బీరవ్వ భర్త బీరుగొండ గొంగొండ తండ్రి బాల్గొండ పరుపుగొండ తండ్రి బాల్గొండ పోచవ్వ భర్త మాల్గొండ
829	ప్రైవేట్	తరి	645.370	మాగిరాములు తండ్రి పాపయ్య కొండ జానకి భర్త నరేందర్ గుట్టమీది సాయిలు తండ్రి బాలయ్య పురుషోత్తం తండ్రి గంగయ్య బాలయ్య తండ్రి గంగయ్య
830	ప్రైవేట్	తరి	478.530	ప్రభుగొండ తండ్రి బాల్గొండ
320	ప్రైవేట్	మెట్ట	667.840	పద్మరామ్‌కిషన్ తండ్రి అంజయ్య
321	ప్రైవేట్	మెట్ట	222.090	జగదీష్ తండ్రి మనోహర్‌బాబు
749	ప్రైవేట్	మెట్ట	486.390	యామ బాలయ్య తండ్రి బుచ్చయ్య తుకారాం తండ్రి సంతోష్‌రావు
740	ప్రైవేట్	మెట్ట	134.470	అన్నారం భారతి భర్త రాములు
735	ప్రైవేట్	మెట్ట	303.921	నర్సిమరెడ్డి తండ్రి నారాయణరెడ్డి వెంకన్నగారి సాయిలు
635	ప్రైవేట్	మెట్ట	511.690	బాంజ మన్మధ్‌అప్పా తండ్రి రామప్ప వడ్ల వెంకవ్వ భర్త చంద్రయ్య రోడ్
379	ప్రైవేట్	మెట్ట	861.100	బోయిని మాణిక్యం తండ్రి భూమయ్య
807	ప్రైవేట్	తరి	2228.754	అనురాధ తల్లి సక్కుబాయి
783	ప్రైవేట్	తరి	1267.760	దాకలి సాయిలు తండ్రి కిష్టయ్య దాకలి విఠల్ తండ్రి పాపయ్య లింగయ్య తండ్రి రామయ్య కిష్టయ్య తండ్రి ఎల్లయ్య మొగులయ్య తండ్రి బాలయ్య కిష్టయ్య తండ్రి ఎల్లయ్య అబ్దుల్ సత్తార్ తండ్రి మల్లన్న గిరిగొండ తండ్రి రాంగొండ కార్లె, గులాం, గౌస్
808	ప్రైవేట్	మెట్ట	911.763	గోర్లె దత్తుగొండ తండ్రి లింగుగొండ
809	ప్రైవేట్	తరి	1316.991	మల్లుగొండ తండ్రి రాంగొండ
810	ప్రైవేట్	తరి	534.250	దత్తుగొండ తండ్రి లింగుగొండ
640	ప్రైవేట్	మెట్ట	202.420	లింగంపేట్ సాయిలు తండ్రి బాలయ్య అంజమ్మ తండ్రి దత్తురాం
మండలం: 2. పిట్లం				గ్రామం: (3) ధర్మారం
72	ప్రైవేట్	మెట్ట	2750.600	రాజీగిరి సంగవ్వ భర్త గన్‌గొండ రాజీగిరి సత్తవ్వ భర్త దత్తగొండ బోయిని మైశయ్య తండ్రి బాలయ్య గాయిని ప్రవయ్య తండ్రి ఆగమయ్య రాజీగిరి లక్ష్మి భర్త అంబుగొండ రాజీగిరి లక్ష్మి భర్త అంబుగొండ
71	ప్రైవేట్	మెట్ట	4670.950	గాయిని పోచవ్వ భర్త పోచయ్య గాయిని దేవయ్య తండ్రి గంగయ్య మశిదేవి భూమయ్య తండ్రి రామయ్య మశిదేవి లచ్చవ్వ భర్త నాగయ్య మశిదేవి భూమయ్య తండ్రి రామయ్య మశిదేవి లచ్చవ్వ భర్త రామయ్య
70	ప్రైవేట్	మెట్ట	667.440	గాయిని పోచవ్వ భర్త పోచయ్య
69	ప్రైవేట్	మెట్ట	3647.052	సాయిగొండ తండ్రి దేవ్‌గొండ పరుపుగొండ తండ్రి పెద్దబాగుగొండ పరన కిరోజి తండ్రి మారుతిరావు జి.మాణిక్ రెడ్డి నారాయణరెడ్డి
68	ప్రైవేట్	మెట్ట	901.990	అల్లారావు సంతోష్‌రెడ్డి తండ్రి హన్మంత్‌రెడ్డి గాంధరి మాణిక్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి
67	ప్రైవేట్	మెట్ట	25510.320	కటికె లక్ష్మణ్ తండ్రి రాములు కటికె రఘువీర్ తండ్రి రాములు
66	ప్రభుత్వ	మెట్ట	1215.684	ప్రభుత్వ భూమి
65	ప్రైవేట్	మెట్ట	3369.630	యమ్మ నారాయణ తండ్రి పెంటయ్య
64	ప్రైవేట్	మెట్ట	933.310	శ్రీరాం సందీప్ తండ్రి భద్రయ్య దాండ్‌పాషా తండ్రి ఇబ్రహీం దెమె ప్రశాంత్ తండ్రి లక్ష్మణ్ శ్రీరాం రాజేశ్వర్ తండ్రి శివయ్య దెమె ప్రశాంత్ తండ్రి లక్ష్మణ్
76/2	ప్రైవేట్	మెట్ట	1330.250	లాధ గోపాల్ తండ్రి బాగయ్య మీరాన్ అలీ తండ్రి షేక్ అలీ అన్నారం లింగవ్వ , ప్రభుత్వ భూమి
75	ప్రైవేట్	మెట్ట	2050.000	సాయవ్వ భర్త అబుగొండ బేతి ఆగవ్వ భర్త సాయిలు బేతి భూమయ్య తండ్రి బేతయ్య పీరాల నర్సయ్య తండ్రి బలరాం
74	ప్రైవేట్	మెట్ట	3678.460	శివుగొండ తండ్రి దేవ్‌గొండ మారెడ్డి గంగమ్మ భర్త బాల్‌రెడ్డి పరన్న కిరోబరావు తండ్రి మారుతిరావు బాల్గొండ తండ్రి రాంగొండ కొమ్‌గొండ్ బాల్గొండ తండ్రి రాంగొండ
73	ప్రైవేట్	మెట్ట	1933.38	రాజీగిరి సాయవ్వ భర్త సాయిగొండ అన్నారం రాములు తండ్రి గంగయ్య
77	ప్రైవేట్	మెట్ట	3141.88	దుంపల గంగమణి భర్త సాయిలు దుంపల గంగమణి భర్త పోచయ్య అలీహసన్ తండ్రి బశుమయ్య దండ్ల రామయ్య తండ్రి రామయ్య గాయిని ప్రవీణ్‌కుమార్ తండ్రి దేవయ్య గాయిని సులోచన భర్త దేవయ్య
78	ప్రైవేట్	మెట్ట	202.614	మారెడ్డి గంగమ్మ భర్త బాల్‌రెడ్డి
79	ప్రైవేట్	మెట్ట	202.614	కముగొండ బాల్గొండ తండ్రి రాంగొండ శివుగొండ తండ్రి దేవ్‌గొండ
80	ప్రైవేట్	మెట్ట	531.93	రాజీగిరి సాయవ్వ భర్త సాయిగొండ గంగారెడ్డి తండ్రి రాంరెడ్డి
81	ప్రైవేట్	మెట్ట	703.36	మాణిక్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి రాజీగిరి సత్తవ్వ భర్త దత్తగొండ రాజీగిరి లక్ష్మి భర్త అంబుగొండ రాజీగిరి సాయవ్వ భర్త సాయిగొండ రాజీగిరి లక్ష్మి భర్త అంబుగొండ గాయిని ప్రవయ్య తండ్రి ఆగమయ్య సాయిగొండ తండ్రి హన్మగొండ
మండలం: 3. పెద్ద కొడప్గల్				గ్రామం: (1) బేగంపూర్
23	ప్రైవేట్	మెట్ట	607.842	నారాగౌడ్ / బాలాగౌడ్
మండలం: 3. పెద్ద కొడప్గల్				గ్రామం: (2) జగన్నాథపల్లె
8	ప్రైవేట్	మెట్ట	219.440	విఠల్‌రెడ్డి తండ్రి నాగిరెడ్డి
మండలం: 3. పెద్ద కొడప్గల్				గ్రామం: (3) పెద్ద కొడప్గల్
71	ప్రభుత్వ భూమి	మెట్ట	14.93	అడవి
235	ప్రైవేట్	మెట్ట	1722.219	పల్లి హన్మగౌడ్ తండ్రి రామాగౌడ్
236	ప్రైవేట్	మెట్ట	111.590	తోట లింగాబోయి తండ్రి సైదబోయి
238	ప్రైవేట్	మెట్ట	607.842	జంగం నాగభూషణం తండ్రి రామప్ప బసప్ప తండ్రి కంఠప్ప బస లింగవ్వ భర్త గౌరయ్య
240	ప్రైవేట్	మెట్ట	405.228	బైతిరాం తండ్రి రామసింగ్
241	ప్రైవేట్	మెట్ట	2836.596	ఇషముద్దీన్ తండ్రి ఇస్మాయిల్ రొడ్డ లక్ష్మి భర్త ఎరప్ప
242	ప్రైవేట్	మెట్ట	4585.940	జమినిబాయి భర్త ముకుంద్
274	ప్రైవేట్	తరి	1215.684	చనప్ప తండ్రి బాల్గొండ ఎల్. సుగుణవ్వ భర్త తిరమల్‌రెడ్డి
275	ప్రైవేట్	తరి	1256.370	కుర్దల హన్మండ్లు భర్త గౌరయ్య పేరెడ్డి సాయవ్వ భర్త గంగారాం
276	ప్రైవేట్	తరి	2532.675	వాడల వజ్రమణి భర్త విఠల్ ఎల్. సుగుణవ్వ భర్త తిరుమల్‌రెడ్డి
281	ప్రభుత్వ	తరి	925.250	ప్రభుత్వ భూమి పి.పి
285	ప్రైవేట్	మెట్ట	19743.180	పి. జనార్ధన్‌రెడ్డి తండ్రి ఆగంరెడ్డి పి. సంజీవరెడ్డి తండ్రి ఆగంరెడ్డి
286	ప్రైవేట్	మెట్ట	7453.980	నాగమణి భర్త ఆగంరెడ్డి పి. ఆగంరెడ్డి తండ్రి భూంరెడ్డి
287	ప్రైవేట్	మెట్ట	1114.377	ఎల్.చంద తండ్రి దిబ్బా
41	ప్రైవేట్	మెట్ట	4761.429	బాలవ్వ భర్త భీమయ్య వీరేశం తండ్రి రాములు
464	ప్రైవేట్	మెట్ట	187.460	ప్రభుత్వ భూమి పి.పి
473	ప్రైవేట్	మెట్ట	1889.210	గంగాబోయి భర్త శివబోయి
479	ప్రైవేట్	తరి	3748.359	ఎల్ పీరారెడ్డి తండ్రి తిర్మల్‌రెడ్డి (1బోరు)
48	ప్రైవేట్	మెట్ట	4761.429	లక్ష్మి భర్త బాల్‌రాజు
480	ప్రైవేట్	తరి	559.260	ఎల్. లక్ష్మి భర్త పీరారెడ్డి (1 బోరు)
481	ప్రైవేట్	తరి	3090.670	మోహన్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి (1బోరు)
482	ప్రైవేట్	తరి	303.921	మోహన్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి
483	ప్రైవేట్	మెట్ట	4419.210	మారెపల్లి భూమవ్వ భర్త పర్వయ్య బల్లింగాని లచ్చవ్వ భర్త సాయిలు ప్రభుత్వ భూమి

(మిగతా 11వ పేజీలో)

ఆంధ్రజ్యోతి

దిక్సూచి

6 diksuchi@andhrajyothy.com

నిజామాబాద్ • గురువారం 25 జనవరి 2018

కెరీర్ గైడ్

బిజినెస్ స్కూల్ ఎంపిక ఇలా..



ప్రతిష్ఠాత్మక క్యాట్ పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. దీనికితోడు ప్రముఖ బిజినెస్ స్కూల్స్‌లో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి వీలు కల్పించే ఎన్‌మ్యాట్, ఐఐఎఫ్‌టీ, స్నాప్ (సింబయాసిస్) పరీక్షల ఫలితాలు కూడా వచ్చాయి. దీంతో బీ స్కూల్స్ ప్రవేశాల సందడి నెలకొంది. ఆయా పరీక్షల్లో సాధించిన స్కోర్లు, తమ ఆసక్తి, కెరీర్ లక్ష్యాలు వంటి ప్రమాణాల ఆధారంగా తమ నేపథ్యానికి ఎలాంటి బీ స్కూల్స్ సరిపోతాయి అనే అంశంపై కుస్తీ పడుతున్నారు. అయితే అసలు బీ స్కూల్‌ను ఎంచుకునే ముందు ఎలాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి? వేతన ప్యాకేజీలు, ఫీజులు, వసతులు తదితర అంశాల్లో ఏవి ముఖ్యం?

ఎంబీఏ మేనేజ్‌మెంట్‌లో పీజీ.. కార్పొరేట్ ప్రపంచంలో మెరుగైన కెరీర్‌కు మార్గం. ఎంబీఏ ప్రముఖ బీస్కూల్‌లో చదివితే.. కంపెనీలకు హాట్‌కేక్‌గా మారొచ్చు. ఒక్కోసారి ఈ అంశం జీవితంలో గేమ్ ఛేంజర్‌గా మారుతుంది. కాబట్టి కెరీర్‌పరంగా ఒక కోర్సు ఎంపిక ఎంత ముఖ్యమో కాలేజీని ఎంచుకోవడమూ అంతే కీలకం. ఎందుకంటే భవిష్యత్‌కు కావల్సిన నైపుణ్యాలను అందించడంలో కళాశాలది ప్రధాన భూమిక. దానికితోడు మంచి ఫ్యాకల్టీ, మౌలిక వసతులు, చక్కని లైబ్రరీ వంటి అంశాల్లో మెరుగ్గా ఉన్న కాలేజీని ఎంచుకుంటే నేర్చుకునే అవకాశాలు అధికంగా ఉంటాయి. ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోకుంటే కెరీర్ మొత్తం ప్రభావితమవుతుంది. కాబట్టి ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కులు, కెరీర్ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని కాలేజీని ఎంచుకోవాలి.

ప్లేస్‌మెంట్స్.. ప్యాకేజీలు



చాలా మంది బీ-స్కూల్స్ ఎంపికలో ప్లేస్‌మెంట్స్, ప్యాకేజీకి ప్రాధాన్యం ఇస్తుంటారు. కెరీర్‌పరంగా ఇవి చాలా ముఖ్యం అనేది కాదనలేని వాస్తవం. అయితే ఈ అంశాలను కొంత జాగ్రత్తగా గమనించాలి. ఈ సందర్భంలో కేవలం యావరేజ్ ప్యాకేజీ (సగటు వేతనం) మాత్రమే గమనంలోకి తీసుకోవద్దు. ఆ స్కూల్లోని విద్యార్థులకు మొత్తం మీద ఆఫర్ చేసిన తక్కువ ప్యాకేజీ, ఎక్కువ ప్యాకేజీ, మధ్యస్థ ప్యాకేజీ వంటి అంశాలను పరిశీలించాలి. అంతేకాకుండా ఆయా ప్యాకేజీలు ఆఫర్ చేసిన కంపెనీల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. వాటి ప్రొఫైల్స్‌ను అధ్యయనం చేయాలి. తద్వారా ఈ విషయంపై ఒక స్పష్టత వస్తుంది. తద్వారా మెరుగైన రికార్డు ఉన్న కాలేజీని ఎంచుకోవడం సాధ్యమవుతుంది.

- ఉదాహరణకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ (ఎన్‌ఐటీఐఈ), ఐఐటీ - బాంబే ఇన్‌స్టిట్యూట్‌లను తీసుకుంటే.. బోధన, ప్రమాణాలు తదితర అంశాల్లో రెండు సంస్థలదీ ఒకటే స్థాయి. అయితే వీటిల్లో ఏదో ఒక దాన్ని ఎంచుకోవాలంటే? ఈ ప్రశ్నకు సమాధానం చాలా సులభం. ఆసక్తి ఉన్న స్పెషలైజేషన్, ఆ స్పెషలైజేషన్‌లో రెండు ఇన్‌స్టిట్యూట్‌ల ప్లేస్‌మెంట్ రికార్డ్ ఆధారంగా ఒక నిర్ణయానికి రావాలి.
- ఐఐఎంలలో ఇటీవల నిర్వహించిన సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్‌లో బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్) రంగం అగ్రస్థానంలో నిలిచింది. ఐఐఎం - కోజికోడ్‌లో 25 శాతం; ఐఐఎం - కోల్‌కతలో 26 శాతం మేర బీఎఫ్ఎస్ఐ రంగాలకు చెందిన సంస్థల ఎస్‌పీఓలు పెరిగాయి. ఐఐఎం- ఇండోర్‌లో 12శాతం మేరకు బీఎఫ్ఎస్ఐ ఎస్‌పీఓల్లో పెరుగుదల నమోదైంది. మొత్తంగా చూస్తే అన్ని ఐఐఎం క్యాంపస్‌లలోనూ గతేడాది కంటే 30 శాతం నుంచి 40 శాతం మేర బీఎఫ్ఎస్ఐ రంగంలో అధికంగా ఎస్‌పీఓలు లభించడం విశేషం.

ఫీజులు కీలకమే

బీ స్కూల్ ఎంపికలో ఫీజుల పాత్ర కీలకమే. గత ఐదేళ్లలో బీ స్కూల్స్ ఫీజులు విపరీతంగా పెరిగాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లు (ఐఐఎం) రూ. 20 లక్షల వరకు ఫీజులను వసూలు చేస్తున్నాయి. టైర్-2 ఇన్‌స్టిట్యూట్‌లలో (నాన్ ఐఐఎంలు) కూడా ఐఐఎంలతో సమానంగా ఫీజులు ఉంటున్నాయి. అన్ని బీ స్కూల్స్ ఫీజులను పరిశీలించాలి. ఆయా ఫీజులను భరించడం సాధ్యమా? కాదా? అనే విషయాన్ని బేరీజు వేసుకోవాలి. తరవాత ఒక నిర్ణయానికి రావడం మంచిది. ఎందుకంటే కేవలం ఫీజు ఒక్కటే చెల్లిస్తే సరిపోదు. నివాస, వసతి తదితర ఖర్చులు కూడా అదనంగా ఉంటాయి. అయితే టాప్ బీ స్కూల్స్‌లో ప్రవేశం లభిస్తే బ్యాంకులు విద్యా రుణాలు ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తాయి.

మౌలిక వసతులు

కాలేజీ ఎంపికలో మౌలిక వసతులదే కీలక పాత్ర. అధునాతనమైన తరగతి గదులు, సెమినార్ హాల్స్ తదితరాలు మేనేజ్‌మెంట్ విద్యలో కీలక పాత్ర పోషిస్తాయి. విద్యార్థికి అకడెమిక్ విద్యతోపాటు పరిశోధనలూ కీలకమే. లైబ్రరీలో ఉన్న బుక్స్, జర్నల్స్, అవసరమైన మేరకు ఇంటర్నెట్ సదుపాయాలు విద్యార్థుల జ్ఞానార్జనలో దోహదపడతాయి. ఈ వసతులన్నీ ఉన్న కాలేజీలో చేరితే కమ్యూనికేషన్ స్కిల్స్, లాంగ్వేజ్ స్కిల్స్ మెరుగుపరచుకోవచ్చు. పోటీని తట్టుకుని కెరీర్‌లో మెరవాలంటే ఈ స్కిల్స్ ఉండాల్సిందే. కాబట్టి కాలేజీ ఎంపికలో తప్పనిసరిగా మౌలిక వసతులను పరిగణనలోకి తీసుకోవాలి.

అక్రెడిటేషన్

దేశంలోని విద్యా ప్రమాణాలను ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసీటీఈ), నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ (ఎన్‌బీఏ), నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్)లు పర్యవేక్షిస్తాయి. విద్యార్థులు కాలేజీ ఎంపిక సమయంలో ఎఐసీటీఈ, ఎన్‌బీఏ, న్యాక్‌లు ఆయా కాలేజీలకు ఇచ్చిన అక్రెడిటేషన్‌ను తప్పని సరిగా పరిశీలించాలి. అక్రెడిటేషన్‌లో భాగంగా ఈ సంస్థల బృందాలు కాలేజీలలోని మౌలిక వసతులు, బోధన, లైబ్రరీ, ఉత్తీర్ణత శాతం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలిస్తాయి.

ఫ్యాకల్టీ

చాలా కాలేజీలు మౌలిక వసతుల కల్పనకు పెద్ద మొత్తంలో వ్యయం చేసి ఫ్యాకల్టీపై మాత్రం దృష్టి సారించటం లేదు. కేవలం భౌతికమైన మౌలిక వసతులు మాత్రమే ఎలాంటి ఫలితాలను తీసుకురాలేవు. నిపుణులైన అధ్యాపక బృందానికి మెరుగైన వసతులు తోడయితే అద్భుత ఫలితాలొస్తాయి. విద్యార్థికి సబ్జెక్టుపై ఫ్యాకల్టీ కలిగించే ఆసక్తి, ప్రేరణలు ఎంతో స్ఫూర్తిని ఇస్తాయి. ఈ అంశాలు వారిని మరింత ప్రతిభావంతులుగా తయారు చేస్తాయి. అందువల్ల కాలేజీ ఎంపికలో ఫ్యాకల్టీ అంశం కీలకమైంది.

స్పెషలైజేషన్ ప్రభావం

మరో కీలకమైన అంశం స్పెషలైజేషన్. కెరీర్‌లో ఎలాంటి స్థానంలో స్థిరపడాలి అనుకుంటున్నామనే విషయాన్ని ఈ అంశం అత్యంత ప్రభావితం చేస్తుంది. ఎంబీఏలో స్పెషలైజేషన్‌ను ఎంచుకోవడం తప్పనిసరి. కంపెనీలు నియామక ప్రక్రియ లేదా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో స్పెషలైజేషన్ ఆధారంగానే అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తాయి. జనరల్ మేనేజ్‌మెంట్ స్కిల్స్ కంటే ఏదో ఒక రంగంలో నిష్ణాతులైన వారికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.

- మారుతున్న పోటీ ప్రపంచం.. వ్యాపార రంగాల విస్తరణ, కార్యకలాపాల కారణంగా మరెన్నో నూతన స్పెషలైజేషన్స్ అందుబాటులోకి వచ్చాయి. వాటిని ఎంచుకోవడం ఉత్తమం.
- ఉదాహరణకు ఎన్‌ఐటీఐఈలో సప్లయి చైన్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్ పాపులర్. అదేవిధంగా జేవియర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లలో ఫైనాన్స్ స్పెషలైజేషన్‌కు డిమాండ్ ఉంది. ఐఐటీల్లో బిజినెస్ అనలిటిక్స్, ఐటీ స్పెషలైజేషన్స్‌కు మంచి ఆదరణ ఉంది.



- సంప్రదాయ ఇన్‌స్టిట్యూట్‌లలో మార్కెటింగ్, సేల్స్ స్పెషలైజేషన్స్ మెరుగ్గా ఉంటాయి. చాలా మంది కోర్సు ప్రారంభం నాటికే ఎంపిక చేసుకోవాల్సిన స్పెషలైజేషన్‌పై ఒక స్పష్టతతో ఉంటారు. రెండో సంవత్సరంలో స్పెషలైజేషన్ ఎంపిక చేసుకునే సమయం వచ్చేసరికి వేరేదానికి మారుతుంటారు. మొదటి సంవత్సరంలో ఎదురైన పరిస్థితులు, కెరీర్‌పరంగా అవకాశాలు తదితర అంశాలు నిర్ణయాన్ని ప్రభావితం చేస్తుంటాయి.
- ఉదాహరణకు మీకు ఫైనాన్స్‌లో ఆసక్తి ఉంటే.. ఐఐటీ బాంబే, ఎన్‌ఐటీఐఈలలో ఆ స్పెషలైజేషన్‌కు సంబంధించిన గణాంకాలను పరిశీలించాలి. బీఎఫ్ఎస్ఐ (ఫైనాన్స్) రంగంలో ఐఐటీ బాంబేలో 17 ఆఫర్లు, ఎన్‌ఐటీఐఈలో 15 ఆఫర్లు వచ్చాయి. ఈ విషయంలో ఐఐటీ బాంబే ముందుంటుంది. కాబట్టి ఐఐటీ - బాంబేకే ప్రాధాన్యం ఇవ్వాలి. సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ (ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్) స్పెషలైజేషన్ ఐఐటీ - బాంబే కంటే ఎన్‌ఐటీఐఈలో మెరుగ్గా ఉంటుంది. కాబట్టి ఈ స్పెషలైజేషన్ పట్ల ఆసక్తి ఉన్నవారు ఎన్‌ఐటీఐఈని ఎంపిక చేసుకోవడం ఉత్తమం.

నేర్చుకోవడానికి ప్రాధాన్యం

- బీ స్కూల్ ఎంపికలో ప్రదేశం (లొకేషన్) కూడా కీలకమే. ఎందుకంటే ఆయా ప్రదేశాల ప్రాధాన్యం, దాని ద్వారా నేర్చుకోవడానికి గల అవకాశాలు వంటివి ప్రభావితం చేస్తుంటాయి. ఉదాహరణకు ముంబైని తీసుకుంటే ఫైనాన్షియల్ మార్కెట్స్ అన్నీ అక్కడే కేంద్రీకృతమై ఉన్నాయి. కాబట్టి ఫైనాన్స్‌ను స్పెషలైజేషన్‌గా తీసుకునే వారికి ముంబై అనుకూలమని భావించవచ్చు.
- చదువు మొత్తం ఉత్తర భారతదేశంలో సాగి ఉంటే ఐఐఎం ఇండోర్ కంటే ఐఐఎం కోల్‌కతాకు ప్రాధాన్యం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. అదేవిధంగా దక్షిణ భారతదేశం వారైతే ఉత్తర భారతదేశంలోని ఇన్‌స్టిట్యూట్స్‌ను ఎంచుకోవడం ప్రయోజనకరం. ఎందుకంటే కొత్తగా నేర్చుకోవడానికి మంచి అవకాశం ఉంటుంది.
- ప్రదేశం అనేది కేవలం వ్యక్తిగతం మాత్రమే. మిగతా విషయాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు కొన్ని సందర్భాల్లో ఈ అంశానికి అంతగా ప్రాముఖ్యం ఇవ్వాల్సిన అవసరం లేదు.


పరిశ్రమలతో అనుసంధానం

మరో కీలక అంశం.. పరిశ్రమలతో అనుసంధానం. ఈ విషయానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. ఎందుకంటే కోర్సుపరంగా నేర్చుకున్న జ్ఞానాన్ని వాస్తవిక పరిస్థితుల్లో అన్వయించడానికి ఈ అంశం దోహదపడుతుంది. కాబట్టి పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్న కాలేజీని ఎంచుకోవడం ఉత్తమం. తద్వారా ఇంటర్న్‌షిప్స్, లైవ్ ప్రాజెక్ట్ వంటి అంశాల్లో ప్రయోజనం ఉంటుంది.



ఎ.ఆర్.కె.ఎస్. శ్రీనివాస్
సీఈఓ - ఎంబీఏ గ్రూప్
కెరీర్ లాంచర్

'వెజనార్'లో భారత్‌కు సభ్యత్వం



వెజనార్ అరేంజ్‌మెంట్‌లో చేరిన భారత్

ఆయుధాల ఎగుమతులను, సాంకేతికతను ద్విముఖంగా ఉపయోగించే అంతర్జాతీయ శక్తులను పర్యవేక్షించి, నియంత్రించే వెజనార్ అరేంజ్‌మెంట్‌లో భారత్ 42వ సభ్య దేశంగా చేరింది. ఈ అరేంజ్‌మెంట్‌లో చేరడానికి గత రెండేళ్లుగా భారత్ ప్రయత్నిస్తుంటే ఇటలీ అడ్డుకుంటోంది.

- **వెజనార్ అరేంజ్‌మెంట్ (డబ్ల్యుఏ):** అణుసరఫరాదారుల గ్రూపు (ఎన్ఎస్‌జి), మిస్సైల్ టెక్నాలజీ కంట్రోల్ రిజిమ్ (ఎంటిసిఆర్) మాదిరిగా ఆయుధ ఎగుమతుల నియంత్రణ కోసం 1966లో (ప్రచ్ఛన్న యుద్ధం తరవాత) ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం వియన్నాలో ఉంది. దీనిపై చైనా తప్ప భద్రతా మండలిలోని శాశ్వత సభ్యులందరూ సంతకాలు చేశారు.
- **డబ్ల్యుఏ విధులు:** అన్ని దేశాలు ఎగుమతుల నియంత్రణకు ప్రామాణిక అంశాల జాబితాను రూపొందిస్తాయి. డబ్ల్యుఏలో చేరే ప్రయత్నంలో భాగంగా భారత్ కూడా 2015లో కొన్ని అంశాల జాబితాను తయారుచేసింది. గుర్తింపు లేని బదిలీలను అరికట్టడమే దీని ప్రధాన ఉద్దేశం. అన్ని దేశాల ఆయుధాల వివరాలు, ద్విముఖ సాంకేతికత బదిలీ సంబంధ విషయాలను ప్రతి ఆర్నెల్లకు ఒకసారి డబ్ల్యుఏకు నివేదించాలి.
- **వెజనార్ నియంత్రణ జాబితా:** ఈ జాబితా ప్రకారమే అరేంజ్‌మెంట్ కొనసాగుతుంది. ఇందులో అంగీకరించిన చేసిన దేశాలను నియంత్రిస్తారు. సభ్యేతర దేశాలకు ఈ నియంత్రణ జాబితాలోని అంశాల బదిలీలను అంగీకరించరు.
- **డబ్ల్యుఏ పై విమర్శలు:** డబ్ల్యుఏ అనేది ప్రచ్ఛన్న యుద్ధానికి పనిముట్టు వంటిది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు కీలక సాంకేతికతను బదిలీ చేయకుండా పశ్చిమ దేశాలు కంపెనీలను అడ్డుకొని డిజిటల్ అంతరాన్ని సృష్టిస్తున్నాయనే విమర్శ ఉంది. కంప్యూటర్ శాస్త్రవేత్తలు, విధాన విశ్లేషకులు కూడా సైబర్ భద్రతకు ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. డిజిటల్ హక్కుల గ్రూపు అయిన ద ఎలక్ట్రానిక్ ఫ్రంటియర్ ఫౌండేషన్.. సాంకేతికత, బదిలీపై మరిన్ని ఆంక్షలను విధిస్తున్న యుఎస్ తీరు బాగోలేదని విమర్శలు వస్తున్నాయి.
- **డబ్ల్యుఏ సభ్యత్వంతో భారత్‌కు ప్రయోజనాలు:** భారత్, అణు ఆయుధాల నిరోధక ఒప్పందం (ఎన్.పి.టి)లో సభ్యదేశం కానప్పటికీ అణ్వాయుధాల నిరోధంలో కీలకపాత్ర పోషించనుంది. డబ్ల్యుఏ సభ్యత్వం పొందడం ద్వారా అణు సరఫరాదారుల సంఘం (న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ - ఎన్ఎస్‌జి)లో చేరడానికి రాచబాట వేసినట్లవుతుంది. పౌర అణు ఇంధన కార్యక్రమాలకు మనదేశంలో యురేనియం నిల్వలు తక్కువగా ఉన్నాయి. వాటిని దిగుమతి చేసుకోవడం సులభతరమవుతుంది. రక్షణ (డిఫెన్స్), అంతరిక్ష (స్పేస్) కార్యక్రమాలకు అత్యున్నత సాంకేతికతను సమకూర్చడానికి వీలవుతుంది. భారతదేశ పరిశ్రమలు రక్షణ పరికరాలను ప్రపంచదేశాలకు ఎగుమతి చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

పోటీ పరీక్షల ప్రత్యేకం
అంతర్జాతీయ అంశాలు

అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం

'అభివృద్ధి, శాంతి, భద్రత కోసం అవినీతికి వ్యతిరేకంగా ఏకమవ్వడం', (యునైటెడ్ ఎగైనెస్ట్ కరప్షన్ ఫర్ డెవలప్‌మెంట్, పీస్ అండ్ సెక్యూరిటీ) ఇతివృత్తంగా 2017 డిసెంబరు 9న అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా పాటించారు.

- **కీలకాంశాలు:** అవినీతి ఏ విధంగా విద్య, వైద్య, న్యాయ, ప్రజాస్వామ్య అభివృద్ధిపై ప్రభావం చూపిస్తుందో తెలియజేసేందుకు ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి), మాదక ద్రవ్యాలు, నేరాలపై యుఎన్ కార్యాలయం (యుఎన్‌ఒడిసి)లు సంయుక్తంగా ప్రచారాన్ని ప్రారంభించాయి. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో అవినీతి ఎలా ఆటంకమవుతుందో తెలపడం మీద దృష్టి సారించాయి.
- **ముఖ్య సమాచారం:** 2003 అక్టోబరు 31న యుఎన్ సాధారణ సభ అవినీతి వ్యతిరేక ఒప్పందాన్ని ప్రవేశపెట్టింది. ఈ ఒప్పందం 2005 డిసెంబరు నుంచి అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందంపై సంతకం చేసిన తరవాత భారత్‌లో మొదటగా అవినీతి వ్యతిరేక దినోత్సవం 2006 డిసెంబరు 9న జరిగింది.
- **అవినీతి స్థాయి:** ఏటా ఒక ట్రిలియన్ డాలర్లు లంచం రూపంలో చెల్లిస్తుండగా 2.6 ట్రిలియన్ డాలర్లు అవినీతి రూపంలో ఆవిరైపోతున్నాయి. ఈ మొత్తం ప్రపంచ జిడిపిలో 5 శాతానికి పైగా ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అయితే అధికారిక అభివృద్ధి సహాయం కంటే పది రెట్ల నిధులు అవినీతికి ఆహుతవుతున్నాయి.



డాక్టర్ పి.వి. లక్ష్మయ్య
(డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్)

జాబ్ కార్నర్

టిఎస్‌పిఎస్సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివిధ ప్రభుత్వ విభాగాల్లో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి విడుదల చేసిన ప్రకటనకు సవరణ చేసింది. కొన్ని విభాగాల్లో ప్రభుత్వం అదనపు పోస్టులకు అనుమతినివ్వడంతో దరఖాస్తు గడువు తేదీని పెంచారు.

- మొత్తం ఖాళీలు: **325**
- విభాగాలవారీ ఖాళీలు: ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమం 103, వైద్య విద్య 88 + 39 (127), వైద్య విధాన పరిషత్ 9 + 86 (95)
- అర్హత: ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు డిఎంఎల్‌టి / బిఎస్సీ (ఎంఎల్‌టి) పూర్తిచేసి ఉండాలి. తెలంగాణ పారా మెడికల్ బోర్డులో సభ్యులై ఉండాలి
- వయసు: 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండాలి
- ఎంపిక: రాత పరీక్ష, అనుభవం ఆధారంగా
- దరఖాస్తు ఫీజు: రూ.280
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 10
- వెబ్‌సైట్: https://tspsc.gov.in

పవర్ గ్రిడ్ కార్పొరేషన్

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్) గేట్ 2017 స్కోరు ద్వారా అసిస్టెంట్ ఇంజనీర్ ట్రైనీల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది. ట్రైనింగ్ పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్లుగా ఉద్యోగావకాశాన్ని ఇస్తుంది.

- మొత్తం ఖాళీలు: **150**
- విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 100, ఎలక్ట్రానిక్స్ 20, సివిల్ 20, కంప్యూటర్ సైన్స్ 10
- వయసు: 2016 డిసెంబరు 31 నాటికి 28 ఏళ్లు మించరాదు. రిజర్వుడు వర్గాలవారికి ప్రభుత్వ వయోపరిమితిలో సడలింపు వర్తిస్తుంది.
- అర్హత: కనీసం 65 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్/ బిఎస్సీ ఇంజనీరింగ్ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: గేట్ 2017 ఎగ్జామ్‌లో (సంబంధిత పేపర్‌లో) సాధించిన మార్కులను 100 మార్కులకు లెక్కించి గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలకు షార్ట్‌లిస్ట్ చేస్తారు. గేట్ 2016, 2018 స్కోర్లను పరిగణనలోకి తీసుకోరు. షార్ట్‌లిస్ట్‌లో ఎంపికైన అభ్యర్థులు ఇంటర్వ్యూ కోసం వారి లాగిన్ ద్వారా సంస్థ వెబ్‌సైట్ నుంచి కాల్ లెటర్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అభ్యర్థులు ఇంటర్వ్యూలో అర్హత పొందాలంటే కనీసం 40 శాతం మార్కులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. అదే ఒబిసి/ ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు 30 శాతం మార్కులు వస్తే చాలు. ఇంటర్వ్యూలో అర్హత పొందినవారికి ఆరోగ్య పరీక్ష నిర్వహిస్తారు.
- వెయిటేజీ: గేట్ 2017 స్కోరుకు 85 శాతం, గ్రూప్ డిస్కషన్‌కు 3 శాతం, పర్సనల్ ఇంటర్వ్యూకి 12 శాతం వెయిటేజీని నిర్దేశించారు.
- ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
- స్టయిపెండ్: నెలకు రూ.24,500
- ఎంపికైన అభ్యర్థులు ట్రైనింగ్ పూర్తయిన తరవాత కనీసం మూడేళ్ల వరకు సంస్థలో కొనసాగడానికి అనుమతిస్తూ బాండ్ సమర్పించాల్సి ఉంటుంది.
- దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మెన్ లకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: జనవరి 27
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 17
- వెబ్‌సైట్: www.powergridindia.com

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్


భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్) తాత్కాలిక ప్రాతిపదికన డిప్యూటీ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.


- మొత్తం ఖాళీలు: **27**
- విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రానిక్స్ 18, మెకానికల్ 3, కంప్యూటర్ సైన్స్ 4, మార్కెటింగ్ 2
- కాంట్రాక్టు వ్యవధి: మూడేళ్లు
- అర్హత: 2017 డిసెంబరు 1 నాటికి 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎఎంఐఇ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ / ఎలక్ట్రానిక్స్ & టెలి కమ్యూనికేషన్స్/ కమ్యూనికేషన్/ టెలి కమ్యూనికేషన్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్)/ ఎంబిఏ (మార్కెటింగ్) ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- వయసు: 2017 డిసెంబరు 1 నాటికి 26 ఏళ్లు మించరాదు
- పోస్టింగ్: దేశంలోని వివిధ రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా పోస్టింగ్ ఇస్తారు.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 7
- వెబ్‌సైట్: www.bel-india.com

మగ జాతి అంతం?

కుచించుకుపోతున్న 'వై' క్రోమోజోము

మరో 46 లక్షల సంవత్సరాలలో టైము.. కెంట్ వర్సిటీ పరిశోధకుల రిసెర్చి





మేం మగాళ్లమంటూ విర్రవీగే మగజాతి ఆణిముత్యాలకు.. మగపిల్లలతోనే వంశం తరిస్తుందనుకునేవారికి దుర్వార్త! మగజాతి అంతరించిపోయే దిశగా సాగుతోందని వర్సిటీ ఆఫ్ కెంట్ రిసెర్చిలో తేలింది!


పురుషుల పుట్టుకకు కీలకమైన 'వై' క్రోమోజోము క్రమంగా కుచించుకుపోతోందని వారి పరిశోధనలో వెల్లడైంది. సాధారణంగా ప్రతి మనిషికీ ప్రతి కణంలోనూ 23 జతల (46) క్రోమోజోములుంటాయి. వాటిలో 22 జతలు ఆటోజోమ్స్. మిగిలిన ఒక్క జత.. ఎక్స్, వై క్రోమోజోములను 'సెక్స్ క్రోమోజోమ్స్' అంటారు. తల్లి కడుపులో ఉన్న పిండం తాలూకు లింగాన్ని నిర్ధారించేవి ఇవే. రెండు ఎక్స్‌లు కలిస్తే ఆడపిల్ల.. ఎక్స్, వై క్రోమోజోములు కలిస్తే మగపిల్లాడు పుడతారు. అలాంటి 'వై' క్రోమోజోము గతంతో పోలిస్తే బాగా కుచించుకుపోతోందట. ఉదాహరణకు 16.6 కోట్ల సంవత్సరాల క్రితం.. తొలినాళ్ల క్షీరదాల్లో ఎక్స్, వై క్రోమోజోములు ఒకే పరిమాణంలో ఉండేవి. ఎక్స్ క్రోమోజోములో ఉన్న అన్ని జన్యువులూ 'వై'లోనూ ఉండేవి. అయితే, 'వై' క్రోమోజోములున్న ఉన్న ప్రాథమిక లోపం ఏమిటంటే.. మిగతా అన్ని క్రోమోజోములూ రెండు కాపీలు ఉంటే (జతలుగా).. ఒక్క వై క్రోమోజోమ్ మాత్రమే 'సింగిల్ కాపీ' ఉంటుంది. తండ్రి నుంచి కొడుక్కి వస్తుంది. సాధారణంగా తరాలు గడిచేకొద్దీ జన్యుఉత్పరివర్తనాలు (జీన్ మ్యుటేషన్స్) జరుగుతుంటాయి. రెండు కాపీలు ఉంటే గనక.. హానికరమైన జన్యు ఉత్పరివర్తనాలు జరిగినప్పుడు ఈ రెండు కాపీల నుంచి జెనెటిక్ రీకాంబినేషన్ జరుగుతుంది. ఫలితంగా తదుపరి తరాలకు ఆరోగ్యకరమైన జన్యువులు మాత్రమే వస్తాయి. 'వై' క్రోమోజోముకు ఆ సౌలభ్యం లేకపోవడంతో దానిలోని జన్యువులు తగ్గిపోతూ అది కుచించుకుపోవడం ప్రారంభించింది. ఇది ఇలాగే కొనసాగితే మరో 46 లక్షల సంవత్సరాలకు.. భూమ్మీద మగవాళ్లే లేకుండా అంతరించిపోతారని కెంట్ వర్సిటీ పరిశోధకులు అంచనా వేస్తున్నారు.

పనికిరాని క్రోమోజోమ్ అదొక్కటే!

'వై' క్రోమోజోము మగతనానికి చిహ్నమని చాలామంది విర్రవీగుతారుగానీ.. అది లింగాన్ని నిర్ణయించడంలో తప్ప మనిషి మనుగడకు మరేరకంగానూ పనికిరాని క్రోమోజోమ్ అదొక్కటేనట! నమ్మాలనిపించట్లేదు కదూ.. కానీ నమ్మక తప్పదు. అందుకు ఉదాహరణ మన చుట్టూ ఉన్న మహిళలే. వై క్రోమోజోము లేకుండానే వారు చక్కగా ఉన్నారు కదా!! మగవాళ్లకు 'ఎక్స్' క్రోమోజోమ్ తప్పనిసరిగానీ.. ఆడవాళ్లక 'వై'తో పనే లేదు మరి. మగాళ్లూ.. మైండిట్!!

అంతరిస్తుంది.. అంతరించదు!

'వై' క్రోమోజోము అంతరిస్తుందా? అంతరించదా? అనే అంశంపై శాస్త్రజ్ఞులు రెండు గ్రూపులుగా విడిపోయారు. అంతరిస్తుందంటున్నవారిని 'లీవర్స్'గానూ.. 'అంతరించదు, ఏదో ఒక రక్షణ వ్యవస్థను ఏర్పరచుకుంటుంది' అనే వారిని 'రిమైనర్స్'గానూ వ్యవహరిస్తున్నారు. జన్యు నష్టాన్ని ఆపుకొనే ప్రయత్నం చేసినప్పటికీ అది తాత్కాలికమేనని, వై క్రోమోజోములు ఎప్పటికైనా ముగిసే కథేనని లీవర్స్ వాదన. అందుకు ఉదాహరణగా వారు జపనీస్ స్పైనీ రాట్స్ (ఒకరకం ఎలుకలు)ను, మోల్ వోల్స్‌ను చూపుతున్నారు. ఆ రెండు క్షీరదాల్లో వై క్రోమోజోములు పూర్తిగా అంతరించాయి. మనుషుల్లో కూడా అదే జరుగుతుందని, దీనివల్ల భవిష్యత్తులో పూర్తిగా సరికొత్త జీవులు ఆవిర్భవిస్తాయని వారు చెబుతున్నారు. దీనికి రిమైనర్స్.. "పోనీ, 'వై' క్రోమోజోము పోతుందనే అనుకుందాం. సో, వాట్. ఆ క్రోమోజోమ్‌లో ఉండే (లింగ నిర్ధారణలో కీలకమైన) మాస్టర్ స్విచ్ జన్యువైన 'ఎస్ఆర్‌వై' మరో క్రోమోజోమును ఆశ్రయిస్తుంది తప్ప మగ పుట్టుక ఆగిపోదు' అని బల్ల గుద్ది చెబుతున్నారు. లీవర్స్ ఉటంకిస్తున్న జపనీస్ స్పైనీ రాట్స్, మోల్ వోల్స్ విషయంలో అదే జరిగిందని, ఫలితంగా 'వై' క్రోమోజోము లేకుండానే ఆ జీవుల్లో మగవి పుడుతున్నాయని గుర్తుచేస్తున్నారు.




కొద్దిగా బ్రేకులు..

చెడులో మంచి ఏంటంటే.. జన్యు నష్టం వేగానికి కాస్త బ్రేకులు వేసేందుకు 'వై' క్రోమోజోము ఒక కొత్త విధానాన్ని అభివృద్ధి చేసుకున్నట్టు డెన్మార్క్ పరిశోధకుల అధ్యయనంలో తేలింది. నాణ్యమైన వీర్యాన్ని ఉత్పత్తి చేసేలా, జన్యు నష్టాన్ని తగ్గించేలా జన్యువులకు పలు కాపీలను తయారుచేస్తోంది. 62 మంది పురుషుల క్రోమోజోములను పరిశీలించి వారు ఈ విషయాన్ని వెల్లడించారు.

కొసమెరుపు

ఒకవేళ మానవుల్లో కూడా 'వై' క్రోమోజోము అంతరించి, అందులో ఉన్న ఎస్ఆర్‌వై జన్యువు వేరే క్రోమోజోమును ఆశ్రయిస్తే దానికీ భవిష్యత్తులో 'వై' క్రోమోజోము గతే పడుతుందట!!



ఎగిరిపోతే ఎంత బాగుంటుంది

పక్షిలా రివ్వున ఎగరాలని ఎవరికి ఉండదూ? ఆ ముచ్చట తీరే రోజు సమీపంలోనే ఉంది. దీనికోసం ఫ్రెంచి ఫ్లైబోర్డు ఆవిష్కర్త ఫ్రాంకీ జపాటా ఎజ్‌ఫ్లై హోవర్‌బోర్డు తయారుచేశారు. దీని సాయంతో గరిష్ఠంగా గంటకు 130 కిలోమీటర్ల వేగంతో గాలిలో ప్రయాణించొచ్చు. 10వేల అడుగుల ఎత్తుకు వెళ్లొచ్చు. సెగ్‌వే స్కూటర్ (2 చక్రాలున్న బోర్డుపై నిలబడి ప్రయాణించే పరికరం) తరహాలోనే ఇది ఉంటుంది. అయితే పైకి ఎగరడం కోసం దానికి జెట్‌థ్రస్టర్లను(రాకెట్‌కు అమర్చే ఇంజన్ల తరహాలో) ఏర్పాటుచేశారు. ఆకాశంలో దూసుకుపోయే సెగ్‌వే స్కూటర్‌గా దీనిని అభివర్ణిస్తున్నారు. పదిమంది పైలట్లు టెక్సస్‌లోని ఓ సరస్సుపై దీనిని పరీక్షించారు. కాకపోతే ఎజ్‌ఫ్లై వినియోగించాలంటే శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. బేస్‌బోర్డుకు అమర్చిన రెండు పొడవాటి హ్యాండిల్స్ ద్వారా దీనిని నియంత్రించాల్సి ఉంటుంది. ఎజ్‌ఫ్లైను వినియోగించే అంశం అమెరికా సైన్యం పరిశీలనలో ఉంది. అన్నట్టు.. హైదరాబాద్ లాంటి రద్దీ నగరాల్లో దీంతో ఆఫీసుకు ఎరుగుకుంటూ వెళ్లిపోవచ్చు కదూ?

స్పైస్ గాళ్ బతికే ఉంది


సియోల్‌లో ప్రత్యక్షమైన కిమ్ ఎక్స్ గాళ్‌ఫ్రెండ్

ఇంతకాలం ఆమె ఏమైపోయిందో తెలీదు! ఎక్కడుందో తెలీదు! అసలు ప్రాణాలతో ఉందో లేదో కూడా తెలీదు! ఉత్తర కొరియా చీఫ్ కిమ్ జాంగ్ ఉన్ ఆమెను చంపించేశాడని ప్రచారం జరిగింది. కానీ అవన్నీ వదంతులు మాత్రమేనని తేలిపోయింది. కిమ్ జాంగ్ ఉన్ మాజీ గాళ్‌ఫ్రెండ్ హ్యోన్ సాంగ్ వోల్ అకస్మాత్తుగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ప్రత్యక్షం కావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. దక్షిణ కొరియాలో ఫిబ్రవరిలో జరగనున్న వింటర్ ఒలింపిక్స్‌లో 'స్పైస్ గాళ్' బ్యాండ్‌కు ఆమె నేతృత్వం వహిస్తున్నారు. ఉత్తర కొరియాలో 'గాల్స్ బ్యాండ్' ద్వారా హ్యోన్ చాలా పాపులర్ అయ్యారు. కిమ్‌తో టీనేజ్ నుంచే ఆమెకు పరిచయం ఉంది. హ్యోమ్-కిమ్ మధ్య రిలేషన్ ఉందనీ, అయితే కిమ్ తండ్రి వారి ప్రేమను అంగీకరించలేదని చెబుతారు. సియోల్ రైల్వే స్టేషన్‌లో అడుగు పెట్టగానే..ఆమెపై కెమెరాలు ఫ్లాష్ అయ్యాయి. మీడియా ఆమె చుట్టూ గుమిగూడింది. డార్క్ వింటర్ కోట్‌లో హ్యోన్‌సాంగ్ ఆకట్టుకున్నారు.



నిగ్గదీసి అడుగు.. ఈ సమాజ జీవచ్ఛవాన్ని..!

'అత్యాచారాలు సమాజంలో భాగం. ఇవేం ఇప్పుడు కొత్త కాదు. చాలా కాలంగా జరుగుతున్నవే'- హరియాణాలో వరుస అత్యాచార ఘటనలపై ఆ రాష్ట్ర సీనియర్ పోలీస్ ఆఫీసర్ ఆర్‌సీ మిశ్రా నిస్సిగ్గుగా చేసిన ప్రకటన ఇది! మహిళల భద్రతపై పోలీసులే ఇంత నిర్లక్ష్యంగా వ్యాఖ్యలు చేస్తుంటే రేపిస్టులు రెచ్చిపోవడంలో ఆశ్చర్యం ఏముంది? మహిళల మానప్రాణాలకు రక్షణ కల్పిస్తామని సాక్షాత్తూ సీఎం ఖట్టర్ ప్రకటన చేసినా.. కురుక్షేత్రలో కీచక పర్వం కొనసాగుతోంది. పది రోజుల్లో హరియాణాలో పది అత్యాచార ఘటనలు వెలుగు చూశాయి. మూడేళ్ల పసి పాపసహా మైనర్లపై జరుగుతున్న అఘాయిత్యాలు దేశాన్ని కలచివేస్తోంది.



దేశంలోనే అత్యధిక గ్యాంగ్ రేప్ ఘటనలు హరియాణాలో నమోదవుతున్నాయి. 2014లో మహిళలపై నేరాలకు సంబంధించి హరియాణాలో 9019 కేసులు రికార్డు అయితే ..2015లో 9511, 2016లో 9838 నేరాలు నమోదయ్యాయి. రేపిస్టుల్లో ఎక్కువమంది 14 నుంచి 16 ఏళ్ల టీనేజర్లే! హరియాణా యువకులు పోర్న్ వీడియోలకు బానిసలుగా మారుతున్నారనీ, గ్రూప్ సెక్స్‌కి ఆకర్షితులవుతున్నారని సామాజిక పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'పోర్న్ వెబ్‌సైట్స్ ప్రభావం హరియాణా యువతపై తీవ్రంగా ఉంది. అమ్మాయి చేతులు, కాళ్లు కట్టేసి గ్రూప్ సెక్స్ చేస్తున్న దృశ్యాలను గంటలపాటు చూస్తున్న టీనేజర్లు పైశాచికంగా ప్రవర్తిస్తున్నారు' అని తీహార్ జైలులో బాల నేరస్థుల్లో పరివర్తన కోసం కృషిచేస్తున్న డాక్టర్ రాజేష్ పేర్కొన్నారు. ఫ్రీ డేటా స్ట్రీమింగ్‌తో పోర్నోగ్రఫీ పెచ్చుమీరిందనీ, తక్షణం పోర్న్ సైట్లను దేశంలో నిషేధించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. స్త్రీ పురుష నిష్పత్తిలో వ్యత్యాసం కూడా హరియాణాలో ఈ దుస్థితికి కారణమని సామాజిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. తాజా గణాంకాల ప్రకారం హరియాణాలో వెయ్యిమంది బాలురకు (0-6 ఏండ్ల లోపు)950 మంది బాలికలున్నారు. కాగా, నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో లెక్కల ప్రకారం..దేశంలో అత్యాచార ఘటనలు ఏడాదిలో 12 % పెరిగాయి. రోజుకు సగటున 100 రేప్ కేసులు నమోదవుతున్నాయి. అయితే జరుగుతున్నవాటిలో రిపోర్టు అవుతున్నవి సగం కంటే తక్కువే అంటున్నారు 'అప్నే ఆప్' సంస్థ ఫౌండర్ రుచిరా గుప్తా!

10 రోజుల్లో.. 10 అత్యాచార ఘటనలు

- హరియాణాలోని తిగ్రా గ్రామంలో 22ఏళ్ల మహిళను కారులోంచి బయటకు ఈడ్చుకొచ్చి గోల్ఫ్ కోర్స్ రోడ్డులో గ్యాంగ్‌రేప్ చేశారు.
- రోహ్‌తక్‌లో 27 ఏళ్ల మహిళను ఓ వ్యక్తి రేప్ చేశాడు.
- కురుక్షేత్ర జిల్లాలో 18ఏళ్ల యువతిపై 24 ఏళ్ల యువకుడు ఫంక్షన్ హాలులో అత్యాచారానికి పాల్పడ్డాడు.
- గుర్గావ్ సమీపంలో కాలేజ్ విద్యార్థినిని ఇద్దరు కిడ్నాప్ చేసి రేప్ చేశారు.
- హరియాణాలోని చఖిదాద్రి జిల్లాలో 17 ఏళ్ల దళిత యువతిని కత్తితో బెదిరించి నలుగురు యువకులు గ్యాంగ్ రేప్ చేశారు.
- హరియాణాలో జనవరి 17న జరిగిన దారుణం దేశాన్ని షాక్‌కు గురిచేసింది. 14 ఏళ్ల బాలుడు పొరుగింట్లోని మూడేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డ ఘటన హిసార్‌ను కుదిపేసింది.
- పింజోర్‌లో ఇటీవల పదేళ్ల బాలికను పొరుగింట్లోని 48ఏళ్ల వ్యక్తి మాటల్లో చెప్పలేని రీతిలో లైంగికంగా హింసించాడు.
- పానిపట్టులో 11ఏళ్ల బాలికను ఆమె పక్కింట్లోని ఇద్దరు రేప్ చేసి చంపేశారు.
- ఫరీదాబాద్‌లో గత శనివారం 23 ఏళ్ల మహిళను ముగ్గురు కిడ్నాప్ చేసి కదులుతున్న కారులో గ్యాంగ్ రేప్ చేశారు.
- గత శుక్రవారం కురుక్షేత్రకు చెందిన 15 ఏళ్ల విద్యార్థినిని గ్యాంగ్ రేప్ చేసి చంపేశారు. సభ్య సమాజం సిగ్గుపడేరీతిలో ఆమెను హింసించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఇంటర్ విద్యార్థిని అరెస్టు చేశారు.

-సెంట్రల్ డెస్క్

వివాహంతో రిజర్వేషన్ రాదు



ఉన్నత కులానికి చెందిన మహిళ షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తిని పెళ్లాడినంత మాత్రాన ఆమెకు ఎస్సీ రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవనీ, ఆ కారణంగా ఆమె ప్రభుత్వ ఉద్యోగం పొందలేదనీ జస్టిస్ అరుణ్ మిశ్రా సారథ్యంలోని సుప్రీం ధర్మాసనం గత వారం తేల్చి చెప్పింది. కులమతాల ప్రాతిపదికన ఏర్పడిన భారత సమాజంలో మత స్వేచ్ఛ ప్రాథమిక హక్కుగా రాజ్యాంగం హామీ పొందింది. కానీ 'కులహక్కు'కు ఎలాంటి గుర్తింపూ లేకపోవటం ఆశ్చర్యకరం. 1976లో రాజ్యాంగ సవరణ జరిగి ఇండియా సెక్యులర్ దేశంగా రూపాంతరం చెందినప్పటికీ 'కుల' ఆధిక్యతే ఎక్కువగా కనిపిస్తుంది. మతానికి ప్రభుత్వ గుర్తింపు, రిజిస్ట్రేషన్ వంటి తతంగాలు లేవు కానీ, రిజర్వేషన్ వ్యవహారాల్లో కుల ధ్రువీకరణ జరగాల్సి ఉంటుంది. మత ప్రాతిపదికన రిజర్వేషన్ ప్రయోజనాలు లేవు కాబట్టి కుల వ్యవస్థదే పైచేయి అయింది. మతమార్పిడులు జరుగుతున్నాయిగానీ.. ఎక్కడా 'కుల మార్పిడి' వార్తలు వినరాలేదు. కుటుంబంలో కుటుంబ పెద్ద గానీ, ఇతర సభ్యుడు కానీ మతం మార్చుకున్నంత మాత్రాన కుటుంబం మొత్తం వేరే మతానికి వలసపోయినట్లు భావించరాదని మహమ్మద్ సిద్దికీ (ఏప్రిల్ 2016) కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మనదేశంలో పాతుకుపోయిన 'కుల వ్యవస్థ' మతం కంటే ఉన్నతమైనది కాదనీ, పుట్టుకతోనే వ్యక్తి కులం పేరిట గుర్తించబడతాడనీ, అందుచేత మతం మార్చుకున్నట్టు 'కులమార్పిడి' జరగడం అసంభవమనీ ఈ కేసులో సుప్రీం తేల్చి చెప్పడం విశేషం. ఒకసారి మతం మార్చుకున్న వ్యక్తి మళ్లీ తన పూర్వ మతంలోకి తిరిగి ప్రవేశించే అవకాశముంది. అయితే కుల వర్గీయులు అందుకు తమ ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందని ఫిబ్రవరి 2015లో సుప్రీంకోర్టు ప్రకటించింది. షెడ్యూల్డు కులస్థునిగా గుర్తింపు పొందేందుకు ఏ వ్యక్తి అయినా తన మత గుర్తింపును పొందనవసరం లేదనీ, వ్యక్తి మతంతో ప్రమేయం లేకుండా కుల ధ్రువీకరణ జరగాల్సి ఉంటుందనీ 1976లోనే సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం గుంటూరు మెడికల్ కాలేజీ వర్సెస్ మోహనరావు కేసులో స్పష్టం చేసింది. పెళ్లి కారణంగా వ్యక్తుల కుల మతాలలో మార్పు జరుగుతుందా? అనే అంశం మీద కోర్టులు పలు కేసుల్లో తమ అభిప్రాయాల్ని వెల్లడించాయి. హిందూ వ్యక్తి క్రైస్తవ స్త్రీని పెళ్లాడితే వారి సంతానం హిందూ మతానికే చెందుతారని సుబ్రహ్మణ్యం కేసులో (2001) మద్రాస్ హైకోర్టు భావించగా, అగ్రకులం తండ్రికీ, షెడ్యూల్డు తెగ తల్లికీ జన్మించిన కుమారుడు 'షెడ్యూల్డ్ తెగ' ప్రయోజనాలు పొందలేడని అంజన్‌కుమార్ కేసు (2006)లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గత వారం జస్టిస్ అరుణ్ మిశ్రా సారథ్యంలోని సుప్రీం ధర్మాసనం ఇదే అంశాన్ని సునీతాసింగ్ కేసులో ప్రస్తావిస్తూ ఉన్నత కులానికి చెందిన మహిళ షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తిని పెళ్లాడినంత మాత్రాన ఆమెకు షెడ్యూల్డు కులానికి ఉద్దేశించిన రిజర్వేషను ప్రయోజనాలు వర్తించవనీ, ఆ పేరుతో ప్రభుత్వ ఉద్యోగం పొందలేదనీ తేల్చి చెప్పింది. అయితే షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన స్త్రీ సంతానం, సమాజంలో అవహేళనలకు, అణచివేతకూ గురవుతారనీ, ఉన్నత కుల వర్గానికి చెందిన తండ్రి ద్వారా వారికి దక్కే సామాజిక ప్రయోజనాలు చెప్పుకోదగినవి కావనీ 2012లో రమేష్‌భాయ్ దభాయి నైకా కేసులో సుప్రీం అభిప్రాయపడింది. సునీతాసింగ్ కేసులో ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం విచారకరం. కులాంతర వివాహాలను ప్రోత్సహించే సర్కారు తల్లి కులం ప్రాతిపదికన సంతతికి రిజర్వేషను ప్రయోజనాలందించే దిశగా కృషి చేయాల్సిన అవసరముంది.

లా-లోచనం
Law lochanam



– వేదాంతం సీతారామావధాని,
భారత సుప్రీంకోర్టు మాజీ సెక్రటరీ జనరల్, సెల్ : 70421 40099

అద్వితీయం



యాప్ డౌన్‌లోడ్స్‌లో రెండో స్థానంలో భారత్

భారతీయులు సూపర్ స్పీడ్‌తో మొబైల్ యాప్స్ డౌన్‌లోడ్ చేస్తున్నారు. యాప్ డౌన్‌లోడ్స్‌లో అమెరికాను వెనక్కి నెట్టిన భారత్..రెండో స్థానంలో నిలిచింది. అమెరికా మూడో స్థానంలో, చైనా మొదటి స్థానంలో ఉన్నట్లు యాప్‌ల డేటాను విశ్లేషించే 'యాప్ ఎన్నీ' సంస్థ తెలిపింది. యాపిల్ ఐఓఎస్ స్టోర్, గూగుల్ ప్లే, థర్డ్‌పార్టీ ఆండ్రాయిడ్ స్టోర్స్ నుంచి సేకరించిన డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు వచ్చింది. రిలయన్స్ 'జియో' అన్ లిమిటెడ్ 4జీ సేవలు, సబ్సిడీలతోబాటు ఇతర ఆపరేటర్లు కూడా రేట్లు తగ్గించడంతో.. భారత్‌లో యాప్‌లను ఉపయోగించడం విపరీతంగా పెరిగింది. ఒక్క 2017లోనే దేశంలో మొబైల్ యాప్స్ వాడకం 215% పెరిగిందని 'యాప్ ఎన్నీ' ప్రకటించింది. అదే అమెరికాలో 5 శాతం మాత్రమే యాప్స్ వాడకం పెరిగినట్లు తెలిపింది. యాప్ ఎకానమీలో భారత్ పెద్ద మార్కెట్‌గా మారుతోందనీ..సగటున భారతీయులు నెలకు 40 యాప్స్ వాడుతున్నారని పేర్కొంది. గతంలో యాప్‌ల ద్వారా భారతీయులు కొనుగోళ్లు చేసేవారు కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. యాప్‌ల ద్వారా ఖర్చుల జాబితాలో.. డేటింగ్ యాప్ 'టిండర్', ఓవర్-ద-టాప్(ఓటీటీ) ఎంటర్‌టైన్మెంట్ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ అగ్రస్థానంలో ఉన్నాయి. చైనా వీడియా బిగో లైవ్, గూగుల్ డ్రైవ్‌లలో భారతీయులు ఎక్కువగా ఖర్చుపెట్టారు. వినియోగ దారుల వ్యయాల పరంగా చూసినప్పుడు 'తీన్ పట్టి' దేశంలో టాప్ గేమింగ్ యాప్‌గా నిలిచింది. హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలతో నెట్‌ఫ్లిక్స్ పోటీపడుతోంది. **-సెంట్రల్ డెస్క్**

‘ఫీజుల పెంపు’పై మెమో అమలు నిలిపివేత!

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- అదనంగా వసూలు చేస్తే ప్రత్యేక ఖాతాలో జమచేయండి
- ఇస్మాను ఆదేశించిన న్యాయస్థానం

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం ఫీజులు పెంచడానికి వీల్లేదంటూ తెలంగాణ విద్యాశాఖ జారీ చేసిన మెమో అమలును ఉమ్మడి హైకోర్టు నిలిపివేసింది. 2018-19 విద్యా సంవత్సరం నుంచి ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు పెంచరాదంటూ విద్యాశాఖ ఈ నెల 4న మెమో జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ ఇండిపెండెంట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఇస్మా) దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి బుధవారం విచారించారు. ప్రభుత్వం జారీచేసిన మెమో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులకు విరుద్ధంగా ఉందని ఇస్మా తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. స్పందించిన న్యాయమూర్తి.. మెమో అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు. అయితే ప్రభుత్వం మెమోలో పేర్కొన్నదానికంటే అదనంగా ఫీజులు వసూలు చేస్తే ఆ మొత్తాన్ని ప్రత్యేక ఖాతాలో జమ చేయాలని, కోర్టు తుది తీర్పునకు లోబడి ఆ డబ్బు వినియోగం ఉంటుందని స్పష్టం చేశారు.

ఫీజులు పెంచేందుకు అనుమతులివ్వాల్సిందే: ట్రస్మా

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు పెంచుకునేందుకు అనుమతివ్వాలని తెలంగాణ గుర్తింపు పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రస్మా) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ట్రస్మా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫీజులు పెంచితే గుర్తింపు రద్దు చేసి జరిమానాలు విధిస్తామని ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. రూ.లక్షల్లో ఫీజు వసూలు చేసే సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంపీ వినోద్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తమ సమస్యల్ని ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీ హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.

మహాబతుకమ్మ సందర్భంగా మృతి చెందిన సృజన కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం



సృజన కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల చెక్‌ను అందిస్తున్న మామిడి హరికృష్ణ

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): గత ఏడాది ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన మహాబతుకమ్మ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ నూతన్‌కల్‌కు చెందిన గుండ్లపల్లి సృజన మృతి చెందగా.. ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ జాగృతి తరపున ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున 5లక్షలు, జాగృతి తరపున 5 లక్షల ఆర్థిక సహాయాన్ని బుధవారం ఇక్కడ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి అందజేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి సృజన తండ్రి సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

కోటి ఇస్తేనే బడికి దాతల పేరు

- డొనేషన్లను భారీగా పెంచిన ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలకు ఇతరుల పేరు పెట్టేందుకు ఇచ్చే డొనేషన్లను భారీగా పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన నిబంధన ప్రకారం ఉన్నత పాఠశాలకు ఇతరుల పేరు పెట్టాలంటే రూ.కోటి డొనేషన్‌గా చెల్లించాలి. గతంలో ఈ మొత్తం రూ.10లక్షలుగా ఉండేది. అలాగే, ప్రాథమిక పాఠశాలలకు ఈ డొనేషన్‌ను రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.7.50 లక్షల నుంచి రూ.50లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించింది.

30 నుంచి ఎక్సైజ్ కానిస్టేబుల్ పీఈటీ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 2 వరకు శారీరక దృఢత్వ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఇప్పటికే మూడు దశల్లో అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించామని, అభ్యర్థుల కొరత కారణంగా మరో దఫా సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ వాణీప్రసాద్ బుధవారం తెలిపారు. త్వరలో నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

ఎంసెట్ పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పులు

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఎంసెట్ పరీక్షల (ఇంజనీరింగ్, అగ్రికల్చర్) నిర్వహణలో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి ‘నీట్’ పరీక్షను మే 6న నిర్వహించనున్నట్లు సీబీఎస్ఈ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంసెట్ పరీక్షల్లో మార్పులు చేసినట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి తెలిపారు. కొత్త షెడ్యూల్ ప్రకారం అగ్రికల్చర్ స్ట్రీమ్ పరీక్షలను మే 2, 3 తేదీలు, ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షను 4, 5, 7 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

41 మంది జర్నలిస్టులకు ఆర్థిక సాయం

- ఫిబ్రవరిలో చెక్కుల పంపిణీ: అల్లం నారాయణ

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సాయం పొందడానికి ఎంపికైన లబ్ధిదారులకు ఫిబ్రవరిలో చెక్కులను పంపిణీ చేయనున్నట్టు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. ఈ ఏడాది అందిన దరఖాస్తుల్లో అర్హులైన 41 మంది జర్నలిస్టులకు సాయం అందించనున్నట్టు పేర్కొన్నారు. తెలుగు యూనివర్సిటీ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం మీడియా అకాడమీ పాలక మండలి, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ సమావేశం జరిగింది. భావితరాల జర్నలిస్టులకు స్ఫూర్తిగా నిలిచేవిధంగా ప్రధాన స్రవంతి పత్రికల సంపాదకుల జీవిత విశేషాలు, ఇంటర్వ్యూలతో ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు. సమావేశంలో అకాడమీ పాలక మండలి సభ్యులు, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్‌తోపాటు కట్టా శేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, గౌరీశంకర్, అంజయ్య, స్టీవెన్‌సన్, కె.శ్రీనివాసరెడ్డి, టంకశాల అశోక్ పాల్గొన్నారు.

అవినీతిని నిరూపిస్తే 10 వేల నజరానా!

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ జైళ్ల శాఖలో అవినీతిని నిరూపిస్తే రూ.10 వేల నజరానా అందజేస్తామని ఆ శాఖ డీజీ వీకే సింగ్ బుధవారం తెలిపారు. ఖైదీల నుంచి ఏ అధికారి లంచం డిమాండ్ చేయడం లేదని, ఈవిషయం థర్డ్ పార్టీ కాల్ సెంటర్ ద్వారా వెల్లడైందని వివరించారు. ఇప్పటి వరకు అవినీతిపై ఫిర్యాదు చేసిన ముగ్గురికి రూ. 5 వేల చొప్పున నజరానా అందించామని, ప్రస్తుతం దీనిని రూ. 10 వేలకు పెంచామన్నారు.

నిర్వాసితుల త్యాగాలకు వెల కట్టలేం



కొత్తగ్రామానికి శంకుస్థాపన సందర్భంగా ప్రజలకు భోజనం వడ్డిస్తున్న హరీశ్

- కడుపులో పెట్టుకొని చూసుకుంటాం
- ‘అనంతగిరి’పై మీకే పూర్తి హక్కులు
- కొచ్చగుట్టపల్లి వాసులకు హరీశ్ హామీ
- సిద్దిపేటలో కొత్త గ్రామానికి శంకుస్థాపన

సిద్దిపేట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : ప్రాజెక్టుల కోసం భూములిచ్చిన రైతుల రుణం తీర్చుకోలేనిదని, వారికి ఎంత చేసినా తక్కువేనని భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నిర్వాసితుల త్యాగాలకు వెలకట్టలేమని, వారిని కడుపులో పెట్టుకొని చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అనంతగిరి రిజర్వాయర్ పరిధిలో ముంపునకు గురవుతున్న కొచ్చగుట్టపల్లి గ్రామస్థులకు పునరావాసం కింద సిద్దిపేట శివారులో కొత్త గ్రామం నిర్మాణానికి హరీశ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులందరికీ సిద్దిపేట పట్టణానికి దగ్గరలో 250 గజాల ఇంటి స్థలం, 5.04 లక్షలతో డబుల్ బెడ్‌రూం ఇల్లు, ఇతర అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. 2013 చట్టం ప్రకారం భూసేకరణ చేస్తే నిర్వాసితులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నందునే 123 జీవో అమలు చేశామని తెలిపారు. కొత్త చట్టం ద్వారా పునరావాసం పొందుతున్న తొలి గ్రామం ఇదేనని, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులకు కూడా ఇదే విధంగా కొత్త గ్రామాలను నిర్మిస్తామని పేర్కొన్నారు. రైతులు, నిర్వాసితుల ఆశీస్సులు బలంగా ఉన్నందునే తెలంగాణలో ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అనంతగిరి రిజర్వాయర్‌పై కొచ్చగుట్టపల్లి వాసులకు పూర్తి హక్కు ఉంటుందని, చేపల పెంపకం ద్వారా ఏటా ఆదాయం సమకూరుతుందన్నారు. వచ్చే దసరా కల్లా కొత్త గ్రామంలో ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందని, అందరికీ తాళం చెవులు అందించి గృహ ప్రవేశాలు చేయిస్తానని హరీశ్ భరోసా ఇచ్చారు. నేడు భూమి పూజ జరిగినందున తాము భోజనాలు పెడుతున్నామని, గృహ ప్రవేశాలప్పుడు గ్రామస్థులే భోజనాలు పెట్టాలని, గొల్లకుర్మ అన్నలు యాటలను సిద్ధంగా ఉంచాలని అనడంతో సభలో నవ్వులు విరిశాయి. అనంతరం మంత్రి హరీశ్‌రావు నిర్వాసితులకు భోజనాలు వడ్డించడంతోపాటు వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

హరీశన్నను నమ్మినం

అనంతగిరి రిజర్వాయర్‌లో మా భూమి, ఇండ్లు పోతున్నందుకు బాధపడ్డం. ఓసారి మంత్రి హరీశన్నను కలిసి మా కష్టం చెప్పినం. భూమికి పరిహారం ఇప్పించిండు. సిద్దిపేట పట్టణంలో విలువైన స్థలం ఇచ్చిండు. కొత్త ఊరు కట్టిస్తున్నడు. మేమనుకున్న దానికంటే న్యాయం చేసిండు.
– కార్తీక్, నిర్వాసితుడు

ఊరికి ఆయన పేరే పెడతం

మా ఊళ్లే ప్రాజెక్టు కట్టి మమ్ములను చెట్టుకొకరిని, పుట్టకొకరిని చేత్తరనుకున్నం. అక్కడి నుంచి ఎల్లగొడితే యాడికి పోవాల్నా అని బాధపడ్డం. కొస్సకు మమ్మల్ని సిద్దిపేట నడిమిట్ల కలిపింద్రు. కొత్త ఇండ్లు కట్టిస్తున్నరు. భూమి, ఇల్లు పోయిన బాధ లేకుండా జేసింద్రు. ఈ ఊరికి హరీశ్‌రావు పేరు అచ్చేటట్లు పెట్టుకుంటం.
– అంతవ్వ, నిర్వాసితురాలు

తెలంగాణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పారిశ్రామిక విధానం, పెట్టుబడులకు రాష్ట్రంలో అనుకూల వాతావరణాన్ని వివరించారు. ఉదయం ఎయిర్ ఏషియా గ్రూపు సీఈవో అంతోనీ ఫెర్నాండెజ్, ఉప కార్యనిర్వహణ అధికారిణి ఎయిరీన్ ఒమర్‌తో సమావేశమయ్యారు. రానున్న రోజుల్లో భారత్‌లో విమానయాన రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు గెలుచుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ఏర్పాటు గురించి నోవార్టిస్ కంపెనీ పబ్లిక్ పాలసీ అధిపతి పెట్రాలక్స్‌కు వివరించారు. హైదరాబాద్‌లో నోవార్టిస్ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. నోవార్టిస్‌కు నగరంలో ఆర్ అండ్ డి డాటా సపోర్ట్, అనాలిటిక్స్ కార్యకలాపాలు కొనసాగిస్తుందని, హైదరాబాద్‌లో సంస్థ అభివృద్ధి పట్ల తాము సంతృప్తిగా ఉన్నామని లక్స్ అన్నారు. తమ కంపెనీ భారీ ప్రాజెక్టుల అవకాశాల కోసం చూస్తోందని కేటీఆర్‌కు మిట్సుబిషి భారీ పరిశ్రమల విభాగం కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు కెన్‌కవాయి బృందం తెలిపింది. పారిశ్రామికవాడలు, వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర ప్రాజెక్టుల నిర్మాణానికి తమ రాష్ట్రంలో అవకాశాలున్నాయన్న కేటీఆర్ తెలంగాణకు వారిని ఆహ్వానించారు. జపనీస్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ పార్కును తెలంగాణలో ఏర్పాటు చేయాలని మిట్సుబిషిని మంత్రి కోరారు. కువైత్‌కు చెందిన ఫవద్ అల్గానిమ్ కంపెనీ సీఈవో మహ్మమద్ అల్గానియంతోనూ మంత్రి సమావేశమయ్యారు. సోలార్ విద్యుత్ ఉత్పాదనలో తెలంగాణ ఇప్పటికే అగ్రస్థానంలో ఉందన్నారు.



మిత్సుబిషి ప్రతినిధులతో మంత్రి కేటీఆర్

ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ దుబాయ్ సీఈవో మహ్మమద్ అల్ షయిబానీతో భేటీ అయిన కేటీఆర్ తెలంగాణలో టెక్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరించారు. అలాగే హ్యూలెట్ ప్యాకర్డ్(హెచ్‌పీ) సంస్థ ఉపాధ్యక్షుడు అనాపిస్యూజుక్‌తోనూ భేటీ అయ్యారు. హెచ్‌పీ మరియు టీ హబ్‌ల భాగస్వామ్యానికి గల అవకాశాలను పరిశీలించాలని పిన్యూజుక్‌ను కేటీఆర్ కోరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సర్క్యులర్ అవార్డు గెలుచుకున్న టి.హబ్ బనయన్ నేషన్ సహ వ్యవస్థాపకుడు మని వాజ్‌పేయ్.. కేటీఆర్‌ను కలిశారు. టి.హబ్ సంస్థకు ప్రపంచ గుర్తింపు దక్కడం పట్ల వాజ్‌పేయ్ బృందానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

కువైత్ క్షమాభిక్షను ప్రవాసీలు వినియోగించుకోవాలి

కువైట్‌లో చిక్కుకున్న ప్రవాసీలు తెలంగాణకు వచ్చేందుకు కువైత్ ప్రభుత్వం ప్రకటించిన క్షమాభిక్షను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రవాసీ వ్యవహారాల శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. వివరాలకు కువైత్‌లోని భారత రాయబార కార్యాలయం, హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఐ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వీసా లేకుండా కువైట్‌లో ఉంటున్న ప్రవాసీలకు ఆ దేశ ప్రభుత్వం జనవరి 29 నుంచి ఫిబ్రవరి 22వ తేదీ వరకు సాధారణ క్షమాభిక్ష అవకాశం కల్పించిందన్నారు.



అన్నారంలో అధికారులతో మాట్లాడుతున్న కేంద్ర అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి సీకే మిశ్రా

ఇంటింటికీ నీరందించడం గ్రేట్

- ప్రజల కోసమే కాళేశ్వరానికి అనుమతులు
- కేంద్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి సీకే మిశ్రా

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

కాళేశ్వరం ద్వారా తెలంగాణలో ఇంటింటికీ తాగునీరు అందించడం గ్రేట్ అని, గోదావరినదిపై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుతో పాటు మిషన్ భగీరథ పనులకు ప్రజాప్రయోజనాలను ఆశించే అటవీ, పర్యావరణ అనుమతులు ఇచ్చామని కేంద్ర అటవీ, పర్యావరణశాఖ ముఖ్యకార్యదర్శి సీకే మిశ్రా అన్నారు. బుధవారం మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా విధానాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోమటిబండలో పరిశీలించారు. అనంతరం మిశ్రా జయశంకర్ జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ స్థలాలను హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. కన్నెపల్లి వద్ద పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఈ పథకాన్ని మూడేళ్లలోనే పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. నీటి శుద్ధి కేంద్రాలు, నిర్వహణ, నాణ్యత, డిజైన్ అద్భుతమన్నారు. నీటి పారుదల శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్కే జోషి, రాష్ట్ర అధికారులు హరిరాం, ప్రదీప్తా కుమార్ కలెక్టర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యలో సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

ఎంసీఐ అనుమతి పొందడంలోనూ ఇబ్బంది ఎదురవుతోంది. ఉదాహరణకు.. సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎంసీఐ అనుమతి రాలేదు. అక్కడ 22 మంది ప్రొఫెసర్లు ఉండాలి. కానీ, ఉన్నది ముగ్గురే. మిగతా 19 పోస్టులూ ఖాళీ. దీంతో ఎంసీఐ ఈ మధ్య పరిశీలనకు వచ్చినప్పుడు వేరే కళాశాలల నుంచి ప్రొఫెసర్లను అక్కడికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఏంసీఐ మళ్లీ తనిఖీకి రాబోతోంది. అప్పుడు కూడా కళాశాల యాజమాన్యం సినిమా ఫీట్లు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. నిజానికి ఈ ప్రొఫెసర్ల కొరత కేవలం ఒక్క తెలంగాణకే పరిమితం కాదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. కానీ, కేంద్ర ప్రభుత్వం, ఎంసీఐతోపాటు పలు రాష్ట్రాలు ఈ పరిస్థితి నుంచి బయటపడే చర్యలను ఇప్పటికే తీసుకున్నాయి. ప్రొఫెసర్ల వయోపరిమితి పెంపు ద్వారా ఈ లోటును కొంత వరకు భర్తీ చేసుకోగలిగాయి. తెలంగాణలో కూడా దీనిపై తర్జనభర్జనలు జరిగినా ఆ దిశలో మాత్రం ఇంకా అడుగు పడలేదు.

ఎంబీబీఎస్ సీట్లపై ప్రభావం!

వైద్యరంగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఆ తర్వాత ప్రొఫెసర్ పోస్టులు ఉంటాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిదేళ్ల అనుభవం తరువాత అసోసియేట్ ప్రొఫెసర్ అవుతారు. అసోసియేట్ ప్రొఫెసర్‌గా నాలుగేళ్లు చేసిన తరువాత ప్రొఫెసర్ హోదా వస్తుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు తగినంత మంది లేకపోతే నేరుగా నియామకం చేసుకోవచ్చు. ప్రొఫెసర్ల పోస్టుల భర్తీ మాత్రం అలా కాదు. అనుభవంతోనే ఈ హోదా వస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో అసోసియేట్ ప్రొఫెసర్లకు.. ప్రొఫెసర్లుగా పదోన్నతి ఇచ్చే అవకాశం లేదు. కారణం.. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అర్హులైన అసోసియేట్ ప్రొఫెసర్లందరికీ పదోన్నతి వచ్చేసింది. మిగిలింది ఇంకా కాలపరిమితి పూర్తికాని అసోసియేట్ ప్రొఫెసర్లే. ఒక ప్రొఫెసర్‌కు 30 ఎంబీబీఎస్, 3 పీజీ సీట్లు కేటాయిస్తారు. కానీ ఆ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఎంబీబీఎస్, పీజీ సీట్లతోపాటు సూపర్ స్పెషాలిటీ సీట్లను కోల్పోవలసి వస్తోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

అన్ని చోట్లా అదే పరిస్థితి..

నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 35 మంది ప్రొఫెసర్లకుగాను.. 12 మందే ఉన్నారు. ఉస్మానియా, గాంధీ, కాకతీయ వైద్య కళాశాలల్లోనూ 30 శాతం మేర ప్రొఫెసర్లు లేరు. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 90 శాతం మంది ప్రొఫెసర్లు లేరు. ఆదిలాబాద్ రిమ్స్ (రాజీవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో ప్రొఫెసర్ల కొరత 80 శాతానికి పైగానే ఉంది.

తెలంగాణలోనే తక్కువ..

అనుభవజ్ఞులైన వైద్యులతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, వైద్యరంగ పటిష్ఠతకు కేంద్ర మంత్రివర్గం ప్రొఫెసర్ల వయోపరిమితిని 65 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ దీనికి ఆమోదముద్ర వేశారు. ఎంసీఐ అయితే వయోపరిమితి 70 ఏళ్ల వరకూ ఉండొచ్చని అభిప్రాయ పడింది. ఈమేరకు పలు రాష్ట్రాలు వయోపరిమితిని పెంచాయి. ఆ రాష్ట్రాలన్నింటి కంటే తెలంగాణలోనే తక్కువ వయోపరిమితి(58) ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ కూడా వయోపరిమితి పెంచాలనే డిమాండ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఏడాది మే నెలలో వయోపరిమితి పెంపుపై ఉత్తర్వులు (జీవో 86) జారీ చేసింది.

తెలంగాణలో ఇలా.. మిగతా చోట్ల అలా..

వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణకు సంబంధించి.. దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా తెలంగాణలోనే అతితక్కువ వయోపరిమితి ఉంది. కావాలంటే చూడండి..

రాష్ట్రాలు	పదవీ విరమణ వయసు
తెలంగాణ	58
కేరళ	60
రాజస్థాన్	62
ఆంధ్రప్రదేశ్	63
కర్ణాటక	65
మహారాష్ట్ర	65
ఒడిశా	65
మధ్యప్రదేశ్	65
ఛత్తీస్‌గఢ్	65
ఉత్తరప్రదేశ్	65
హరియాణా	65

తెలంగాణలో మోకీలు మార్పిడి సర్జరీలు 16.. ఏపీలో 517

- బైపాస్ సర్జరీలు 26.. ఏపీలో 406

దేశంలోని చాలా రాష్ట్రాలతో పోలిస్తే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో జరిగే సర్జరీలు తెలంగాణలో చాలా తక్కువగా ఉన్నాయి. గత ఏడాది జనవరి-నవంబరు మధ్య తెలంగాణలోని బోధన ఆస్పత్రుల్లో మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు (నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ) 16 జరిగితే.. ఆంధ్రప్రదేశ్‌లో 517 జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. బైపాస్ సర్జరీ తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 26 మాత్రమే జరగ్గా ఆంధ్రప్రదేశ్‌లో 406 బైపాస్ సర్జరీలు జరిగినట్లు వెల్లడవుతోంది. అలాగే.. 2017 జనవరి-నవంబరు మధ్య తెలంగాణలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో జరిన 26 బైపాస్ సర్జరీల్లో 14 మంది మరణించారు. అంటే.. మరణాల రేటు 53%. అదేసమయంలో ఏపీలో జరిగిన 406 బైపాస్ సర్జరీల్లో మృతుల సంఖ్య 16. అంటే 4 శాతం.

వర్సిటీల్లో ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని 11 యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు 1,061 పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వర్సిటీల్లో ఖాళీల భర్తీ ప్రక్రియ వేగవంతం కానుంది. వర్సిటీల వారీగా భర్తీ చేయాల్సిన ఖాళీలను వర్సిటీలకు అందజేసింది. అదే విధంగా భర్తీ కావాల్సిన నిబంధనలను కూడా ఉన్నత విద్యామండలి రూపొందించింది. ఈ నేపథ్యంలో వర్సిటీలు నోటిఫికేషన్ జారీ చేసేందుకు కసరత్తు ప్రారంభించాయి. అయితే రోస్టర్ పాయింట్ల అంశంపై వర్సిటీల అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖలకు లేఖలు రాసినట్లు సమాచారం. ఆ శాఖల నుంచి రోస్టర్ పాయింట్లకు సంబంధించి ఆమోదం లభించగానే నోటిఫికేషన్లను జారీ చేయనున్నారు. మార్చి మొదటి వారంలో నోటిఫికేషన్ జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మొత్తం 1,061 ఖాళీల్లో ప్రొఫెసర్ పోస్టులు 99, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 270, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 692 ఉన్నాయి. అత్యధికంగా ఓయూలో 415 పోస్టులు, జేఎన్‌టీయూలో 186, కాకతీయలో 136 పోస్టులు భర్తీ చేస్తున్నారు. అయితే ఈ భర్తీ ప్రక్రియలో ఉస్మానియా, కాకతీయ, జేఎన్ఎఫ్ఏయూ, తెలుగు వర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టులే లేకపోవడం గమనార్హం. వాస్తవానికి ఓయూ, కేయూలలో ముఖ్యంగా ప్రొఫెసర్లే అవసరం. అలాంటిది ఆ పోస్టులే భర్తీ చేయకపోవడంపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

వర్సిటీల వారీగా పోస్టుల వివరాలు...

యూనివర్సిటీ	ప్రొఫెసర్	అసోసియేట్ ప్రొఫెసర్	అసిస్టెంట్ ప్రొఫెసర్	మొత్తం
మహాత్మాగాంధీ	10	15	09	34
పాలమూరు	12	10	41	63
శాతవాహన	09	16	15	40
తెలంగాణ	11	25	23	59
ఆర్‌జీయూకేటీ	25	11	60	96
అంబేద్కర్ ఓపెన్	00	03	07	10
తెలుగు వర్సిటీ	00	01	06	07
కాకతీయ	00	11	125	136
జేఎన్ఏఎఫ్‌యూ	00	05	10	15
జేఎన్‌టీయూ	32	52	102	18
ఓయూ	00	121	294	415
మొత్తం	99	270	692	1061

ఇంటర్న్‌షిప్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

150 నుంచి 160 క్రెడిట్లు సాధిస్తే.. ఇంజనీరింగ్ డిగ్రీకి అర్హతగా పరిగణిస్తారు. అదనంగా 20 క్రెడిట్స్ పూర్తిచేస్తే., హానర్స్‌తో కూడిన ఇంజనీరింగ్ డిగ్రీ (అడిషనల్ మైనర్ ఇంజనీరింగ్)కి అర్హులవుతారు. ఇంజనీరింగ్‌లో పీజీ కోర్సులో మోడల్ కరిక్యులమ్‌లో 68 క్రెడిట్స్ ఉంటాయి. ఈ మేరకు పీజీలో 18 స్పెషలైజేషన్స్‌ను ఆవిష్కరించారు. ఎంబీఏ/పీజీడీఎం కోర్సులకు కనీస క్రెడిట్స్ 102గా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మార్పులు చేసిన పాఠ్యప్రణాళికను ఎప్పటికప్పుడు ఏఐసీటీఈ సమీక్షిస్తుందని అధికారులు తెలిపారు. కాగా పరిశ్రమ అవసరాల మేరకే కరిక్యులమ్‌ను సవరించినట్టు, థియరీ కన్నా ప్రాక్టికల్స్‌పైనే విద్యార్థుల దృష్టి ఎక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్టు ఏఐసీటీఈ అధికారి ఒకరు తెలిపారు. ఢిల్లీలో బుధవారం సాంకేతిక విద్యలో నాణ్యతా ప్రమాణాల పెంపునకు చేపట్టాల్సిన చర్యలపై ఏఐసీటీఈ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ ఇంజనీరింగ్‌లో అండర్ గ్యాడ్యుయేట్ (బీటెక్), పోస్ట్ గ్యాడ్యుయేట్ (ఎంటెక్) కోర్సులకుగాను మోడల్ కరిక్యులమ్‌ను విడుదల చేశారు. పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా ఏటా కరిక్యులమ్‌ను సవరించాలని ఆయన సూచించారు. నాణ్యమైన విద్య ఒక్కటే ప్రగతికి మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేయడం వల్ల.. పరిశ్రమకు, సమాజానికి ఏం అవసరమో తెలుసుకోవడం విద్యార్థులకు సులభమవుతుందన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపకులు, అత్యుత్తమ మౌలిక వసతులు, అత్యుత్తమ స్కాలర్‌షిప్‌లు అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాగా.. కొత్త కరిక్యులమ్ ప్రకారం సహా 3 నెలలపాటు ఇంటర్న్‌షిప్ చేయడంవల్ల ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు సాధించగలుగుతారని ఏఐసీటీఈ చైర్మన్ అనిల్ సహస్రబుద్ధే తెలిపారు. కాగా.. ఏఐసీటీఈ రెగ్యులేషన్స్ 2012 ప్రకారం.. వీలైనంత త్వరలో సమస్యల పరిష్కార కమిటీలను ఏర్పాటు చేయాలని సాంకేతిక విద్యాసంస్థలకు ఏఐసీటీఈ సూచించింది. లేనిపక్షంలో తాము తీసుకోబోయే చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది.

‘పంచాయతీ’ ప్రతిపాదనలకు గడువు పొడిగింపు!

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. కొత్త పంచాయతీరాజ్ చట్టంపై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే అందించిన నివేదికపై కూడా సీఎం సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా సర్పంచ్ పదవికి ప్రస్తుతమున్న ప్రత్యక్ష విధానాన్నే కొనసాగించాలా? లేక పరోక్ష విధానాన్ని అమల్లోకి తేవాలా? అన్న అంశంపై కూడా కేసీఆర్ చర్చించారు. వార్డు సభ్యుల్లోనే ఒకరిని సర్పంచ్‌గా నియమించేలా చట్టంలో పొందుపరచాలని గతంలో ఆయన మంత్రివర్గ ఉపసంఘానికి, అధికారులకు సూచించారు. ఇటీవల కలెక్టర్ల సమావేశంలోనూ సీఎం ఈ విషయాన్ని ప్రస్తావించారు. కాగా తాజా భేటీలోనూ అధికారులు ఈ విషయంపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఒక రిజర్వేషన్‌ను వరుసగా రెండు సార్లు కొనసాగించాలని కూడా సీఎం గతంలో ఆదేశించారు. ఇందుకు కేంద్రం నుంచి అనుమతులు అవసరమా? లేదా? అన్న అంశాన్ని పరిశీలించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఇక గ్రామపంచాయతీలకు జనాభా ప్రాతిపదికన నేరుగా బడ్జెట్‌లో నిధులను కేటాయించడం కోసం శ్లాబులను రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు సమాచారం. పంచాయతీల్లో కో ఆప్షన్ సభ్యుల నియామకంపై కూడా సమావేశంలో చర్చించారు. గరిష్ఠంగా ముగ్గురు కో ఆప్షన్ సభ్యులను నియమించుకునే వెసులుబాటు ఇప్పటికే పంచాయతీలకు ఉంది. నూతన పంచాయతీరాజ్ చట్టంలోనూ దీన్నే కొనసాగిస్తూ, విధిగా కో ఆప్షన్ సభ్యుల నియామకం జరిగేలా చూడాలని ఆదేశించినట్లు తెలిసింది. మరోవైపు పంచాయతీ ఎన్నికల విషయమ్మై రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగానే సూక్ష్మ పరిశీలకుల నియామకంపై బుధవారం ఆదేశాలు జారీ చేసింది. సూక్ష్మ పరిశీలకులుగా కేంద్ర ప్రభుత్వోద్యోగులు, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్ అధికారులను నియమించనున్నారు. పోలింగ్ కేంద్రాల విషయంలో 200 ఓట్ల కంటే తక్కువగా ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారితోపాటు మరో పోలింగ్ అధికారిని నియమించాలి. 201-400 ఓట్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారితో పాటు ఇద్దరు పోలింగ్ అధికారులను, 400 పైబడి ఓటర్లుంటే ఒక ప్రిసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించాలి. ఇదిలా ఉండగా నూతన పంచాయతీరాజ్ చట్టం ఆమోదం కోసం ఫిబ్రవరిలో ప్రత్యేక శాసనసభా సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అయితే ఈ లోగానే పంచాయతీరాజ్ చట్టాన్ని సమగ్రంగా రూపొందించాలని కేసీఆర్ ఆదేశించారు. ముసాయిదాపై మరోమారు ఆయన మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ కావచ్చని సమాచారం. పంచాయతీలకు ఫిబ్రవరిలో ఎన్నికలు జరపాలని సీఎం ఇప్పటికే ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఆయా పాలకమండళ్ల పదవీ కాలం ముగియడానికి మూణ్నెల్ల ముందు మాత్రమే ఎన్నికల నిర్వహణ చేపట్టవచ్చు. ప్రస్తుత పాలకమండళ్ల పదవీకాలం ఆగస్టు 1 వరకూ ఉంది. ఈ క్రమంలో ఫిబ్రవరిలో ఎన్నికల నిర్వహణ, సాధ్యాసాధ్యాలు, ఎన్నికల సంఘం నిబంధనలు తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటు, తండా పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనల కోసం ఈ నెలాఖరు వరకు గడువు పొడిగిస్తున్న నేపథ్యంలో సంబంధిత ప్రక్రియలో మరికొంత జాప్యం చోటుచేసుకోనుంది.

4జి ఫోన్ల కోసం వొడాఫోన్, ఫ్లిప్‌కార్ట్ జట్టు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతిబిజినెస్): తన ప్రీపెయిడ్ కస్టమర్లకు అందుబాటు ధరల్లో 4జి స్మార్ట్‌ఫోన్లను అందించేందుకుగాను ఫ్లిప్‌కార్ట్‌తో వొడాఫోన్ జట్టుకట్టింది. ఈ మేరకు మై ఫస్ట్ 4జి స్మార్ట్‌ఫోన్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభ శ్రేణి స్మార్ట్‌ఫోన్లను కొనుగోలు చేసే కస్టమర్లకు క్యాష్‌బ్యాక్‌ను వొడాఫోన్ అందించనుంది. ఈ ఆఫర్‌ను పొందడానికి కస్టమర్లు నెలలో కనీసం 150 రూపాయల రీచార్జ్‌ను 36 నెలల పాటు చేసుకోవాల్సి ఉంటుంది. 18 నెలల తర్వాత 900 రూపాయలు, మరో 18 నెలల తర్వాత 1,100 రూపాయల క్యాష్‌బ్యాక్‌ను సంబంధిత కస్టమర్‌కు అందజేస్తారు. మొత్తంగా కస్టమర్‌కు 2,000 రూపాయలు లభిస్తుంది. ఈ క్యాష్‌బ్యాక్ మొత్తాన్ని వొడాఫోన్ ఎం-పెసా వాలెట్‌లో జమచేస్తారు.

మార్చి లోగా

పిఎస్‌బిలకు రూ.లక్ష కోట్లు

బ్యాంకింగ్ రంగంలో సిద్ధమైన సంస్కరణలు.. త్వరలో రుణ పత్రాల ద్వారా రూ.80,000 కోట్లు

- ఆంధ్రా బ్యాంక్‌కు రూ.1,890 కోట్లు
- గతం పునరావృతంకాకుండా గట్టి చర్యలు
- కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వెల్లడి

న్యూఢిల్లీ: వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ముందే ప్రభుత్వ రంగ బ్యాంకులను సంస్కరించాలని మోదీ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా మొండి బకాయిల(ఎన్‌పిఎ) భారంతో నీరసించిన 20 ప్రభుత్వ రంగ బ్యాంకు(పిఎస్‌బి)లకు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపే రూ.80,000 కోట్లు రుణ పత్రాల ద్వారా సమకూర్చనున్నట్టు ప్రకటించింది. మరో రూ.8,139 కోట్లు బడ్జెట్ కేటాయింపుల ద్వారా సమకూరుస్తారు. విదేశీ ఇన్వెస్టర్లకు వాటాల అమ్మకం ద్వారా సమకూర్చుకునే మొత్తాన్ని కూడా కలిపితే ఈ ఏడాది మార్చిలోగా పిఎస్‌బిలకు రూ.లక్ష కోట్లకుపైగా నిధులు అందుబాటులోకిరానున్నాయి. ఏ ఏ బ్యాంకుకు ఎంత నిధులు సమకూర్చాలనే దాని పైనా తమ మంత్రిత్వ శాఖ పూర్తి కసరత్తు చేసినట్టు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ బ్యాంకులు మళ్లీ సంస్థాగతంగా కష్టాల్లో పడకుండా అవసరమైన చర్యల తీసుకోవలసి ఉంటుందన్నారు. 'ఈ సమస్య మాకు వారసత్వంగా వచ్చింది. అందుకే ఈ సమస్యను ఎలా పరిష్కరించాలా? అనే అంశంపై తీవ్రంగా చర్చలు జరిపాం. 'ఇక్కడ మా పాత్రం పరిష్కారం చూపడంతో పాటు, మళ్లీ అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడానికి విస్తరిస్తుంది' అన్నారు. గుది బండగా మారిన ఎన్‌పిఎల నుంచి పిఎస్‌బిలను కాపాడేందుకు వచ్చే రెండేళ్లలో రుణ పత్రాలు, మూలధనం రూపంలో రూ.2.11 లక్షల కోట్లు సమకూరుస్తామని జైట్లీ గత ఏడాది అక్టోబరులోనే ప్రకటించారు. బుధవారం ఇందుకు సంబంధించిన రోడ్‌మ్యాప్ కూడా ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం నుంచి నిధులు అందుకునే పిఎస్‌బిలు తప్పనిసరిగా ఈ కింది నిబంధనలు పాటించాలి.


- ఎంఎస్‌ఎంఇల వృద్ధికి దోహదపడేలా తమ కార్యకలాపాలను పునర్ వ్యవస్థీకరించుకోవాలి.
- మూల ధన పునర్ వ్యవస్థీకరణ బ్యాంకుల పనితీరుపై ఆధారపడి ఉంటుంది.
- ఏ పిఎస్‌బికి ఆ పిఎస్‌పి తనకు ఏ రంగంపై పట్టుంటే ఆ రంగంపైనే దృష్టి పెట్టాలి.
- కీలకేతర ఆస్తులను గుర్తించి అమ్మి సొమ్ము చేసుకోవాలి.
- తమ మొత్తం రుణాల్లో పెద్ద కంపెనీలకు 10 శాతం మించకుండా చూసుకోవాలి. అలానే రూ.250 కోట్లకు మించిన రుణాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి.
- ఏదైనా బ్యాంకు అక్రమ చర్యలకు పాల్పడినా ఖాతాదారుల సొమ్ము చెల్లింపులకు ఢోకా ఉండదు.
- ప్రతి పిఎస్‌బి యాప్స్ ద్వారా ఖాతాల ప్రారంభానికి చొరవ తేసుకోవాలి. అలాగే ఖాతాదారులకు ఇంటి దగ్గరే బ్యాంకింగ్ సేవలు అందించాలి.
- ప్రతి బ్యాంకు తన పనితీరుపై ఏటా ఏదైనా ఒక ప్రముఖ సంస్థ చేత సర్వే చేయించాలి.
- ఏ రుణ గ్రహీత అయినా ఒప్పం దాన్ని అతిక్రమిస్తే ఆ విషయాన్ని మిగతా రుణదాతలతో పంచుకోవాలి.

రుణ పత్రాల ద్వారా పిఎస్‌బిలకు అందే నిధులు

బ్యాంకు	(రూ.కోట్లలో)
బ్యాంక్ ఆఫ్ ఇండియా	9,232
ఎస్‌బిఐ	8,800
యూకో బ్యాంక్	6,507
సెంట్రల్ బ్యాంక్	5,158
కెనరా బ్యాంకు	4,865
ఐఒబి	4,694
యూనియన్ బ్యాంకు	4,524
ఒబిసి	3,571
బిఒఎం	3,173
దేనా బ్యాంకు	3,045
సిండికేట్ బ్యాంకు	2,839
పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్	785
ఐడిబిఐ బ్యాంక్	610

ద్రవ్యలోటుపై భారం ఉండదు

మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరంలోనే పిఎస్‌బిలకు రుణ పత్రాల ద్వారా రూ.88,139 కోట్లు సమకూర్చడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీని వలన ఈ ఆర్థిక సంవత్సరానికి ద్రవ్య లోటును జిడిపిలో 3.2 శాతం దగ్గర కట్టడి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం కష్టమనే ఆందోళన వినిపిస్తోంది. అయితే ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి ఎస్.సి.గార్గ్ మాత్రం ఆ భయాలను తోసిపుచ్చారు. 10-15 ఏళ్ల గడువు ఉండే ఈ రుణ పత్రాలు ఎస్ఎల్ఆర్ పరిధిలోకి రావన్నారు. ఈ రుణ పత్రాలపై చెల్లించే వడ్డీ రేటూ గత మూడు నెలల్లో ప్రభుత్వ రుణాలపై ఉన్న సగటు వడ్డీ రేటే చెల్లిస్తామని చెప్పారు.



రూ.89,000 కోట్లు కావాలి : ఇండియా రేటింగ్స్

అప్పుల కేటాయింపుల కోసమే దేశీయ బ్యాంకులకు రూ.89,000 కోట్ల నిధులు అవసరమని ఇండియా రేటింగ్స్ సంస్థ అంచనా వేసింది. అందులో రూ.63,100 కోట్లు ఒక్క ప్రభుత్వ రంగ బ్యాంకులకే అవసరమవుతాయని తెలిపింది. ప్రైవేట్ బ్యాంకులకూ 25,800 కోట్ల రూపాయల వరకు నిధుల అవసరం ఉంటుందని పేర్కొంది. ప్రస్తుతం ఒత్తిడిలో ఉన్న రుణాల్లో 50 శాతం వసూలయ్యే అవకాశం లేదని అంచనా వేసింది.

భారత్ బయోటెక్ 'రొటావాక్'టీకాకు

డబ్ల్యుహెచ్ఒ గుర్తింపు

- అంతర్జాతీయ మార్కెట్లోకి ప్రవేశించేందుకు అవకాశం

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): చిన్న పిల్లల్లో అతిసార వ్యాధిని అరికట్టేందుకు భారత్ బయోటెక్ రూపొందించిన 'రొటావాక్ టీకాకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) గుర్తింపు లభించింది. భారత్ నుంచేగాక వర్ధమాన దేశాలకు చెందిన ఒక కంపెనీ అభివృద్ధి చేసిన ఈ తరహా టీకాకు డబ్ల్యుహెచ్ఒ గుర్తింపు లభించడం ఇదే తొలిసారని భారత్ బయోటెక్ సిఎండి కృష్ణ ఎల్లా చెప్పారు. దీంతో ఐక్యరాజ్యసమితికి చెందిన గవి, వ్యాక్సిన్ అలయన్స్ వంటి అంతర్జాతీయ సంస్థలు వర్ధమాన దేశాల ప్రభుత్వాలతో కలిసి తమ రొటావాక్ టీకాలు పెద్ద ఎత్తున కొనుగోలు చేసే అవకాశం ఉందని చెప్పారు. అత్యధికంగా 20 కోట్ల డోసుల వ్యాక్సిన్లు ఉత్పత్తి చేసే సామర్థ్యం తమ సంస్థ కలిగి ఉందని వివరించారు. 16 ఏళ్ల పరిశోధన ద్వారా అందుబాటులోకి తెచ్చిన ఈ వ్యాక్సిన్ గ్రామీణ ప్రాంత చిన్నారులకు ఓ వరంగా మారిందన్నారు. రూ.1600 కోట్లు బడ్జెట్‌తో రూపొందించిన ఈ వ్యాక్సిన్, పరిశోధన అభివృద్ధి కోసం బిల్-మిలిందా గేట్స్ ఫౌండేషన్ రూ.450 కోట్లు గ్రాంట్‌గా అందించిందని చెప్పా రు. 2015లో ప్రధాని మోదీ చేతులమీదుగా విడుదలై దేశంలో తొమ్మిది రాష్ట్రాల్లో పంపిణీ అవుతోందని, త్వరలో ఇతర రాష్ట్రాల్లోకి వస్తుందని వివరించారు. జాతీయ టీకాల కార్యక్రమం కింద 2016 నుంచి ఇప్పటి వరకు మన దేశంలో 3.5 కోట్ల డోసుల రొటావాక్ టీకాలు సరఫరా చేసినట్టు కృష్ణ ఎల్లా చెప్పారు.



సమావేశంలో పాల్గొన్న భారత్ బయోటెక్ సిఎండి కృష్ణ ఎల్లా, ది బిల్ అండ్ గేట్స్ ఫౌండేషన్ డిప్యూటీ డైరెక్టర్ డంకన్ స్టీలే

సిఎలు నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి

- నైతిక కట్టుబాటు తప్పొద్దు : దేవరాజ రెడ్డి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : చార్టర్డ్ అకౌంటెంట్ (సిఎ) నిపుణులు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) మాజీ అధ్యక్షుడు ఎం దేవరాజ రెడ్డి అన్నారు. సిఎ కోర్సు పూర్తి చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 1,100 మందికి డిగ్రీలు ప్రధానం చేసే స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిఎలు ఎప్పటికప్పుడు విషయ పరిజ్ఞానం పెంచుకోకపోతే అకౌంటింగ్ వృత్తితో సంబంధం కోల్పోతారని హెచ్చరించారు. 'ఐసిఎఐ అనుసరిస్తున్న ప్రమాణాలతో భారత సిఎలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు ఉంది. నైతిక విలువలు పాటిస్తూ ఆ పేరు ప్రతిష్టలు కాపాడాలి' అని కొత్తగా ఈ వృత్తిలోకి ప్రవేశిస్తున్న యువకులను కోరారు. ఆర్‌బిఐ గవర్నర్ సంతకంకన్నా సిఎల సంతకానికే ఎక్కువ విలువ ఉంటుందన్నారు. ప్రలోభాలకు ఆకర్షితులు కాకుండా సిఎలు నీతి, నిజాయితీలతో తమ వృత్తిని కొనసాగించాలని కార్యక్రమంలో పాల్గొన్న ఐఎఎస్ అధికారి సందీప్ సుల్తానియా కోరారు. కొంత మంది తప్పుడు చర్యలతో ఇటీవల సిఎల ప్రతిష్ఠ కొంత దెబ్బతిన్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని వ్యాపారాల తీరుతెన్నులను అర్థం చేసుకునే సామర్థ్యం సిఎల సొంతమని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి విశ్వేర రెడ్డి అన్నారు.



సిఎ విద్యార్థినికి పట్టా ప్రదానం చేస్తున్న ఐసిఎఐ మాజీ అధ్యక్షుడు దేవరాజ రెడ్డి

ఐడియా నష్టం రూ.1,284 కోట్లు

న్యూఢిల్లీ : టెలికాం సంస్థ ఐడియా సెల్యులార్ నష్టాలు మరింతగా పెరిగాయి. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి ఈ సంస్థ 1,284.5 కోట్ల రూపాయల నష్టాలను ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నష్టం 383.9 కోట్ల రూపాయలుగా నమోదైంది. కాగా గత సెప్టెంబరు త్రైమాసికంలో ఐడియా నష్టం 1,106.6 కోట్ల రూపాయలుగా ఉంది. ఇంటర్ కనెక్ట్ యూసేజ్ చార్జీలు తక్కువగా ఉండటం వల్లనే నష్టాలు పెరిగిపోతున్నాయని కంపెనీ చెబుతోంది. పోటీ కారణంగా రాబడులపై ఒత్తిడి ఉంటోందని అంటోంది. వొడాఫోన్ ఇండియాతో ఐడియా విలీనం కానున్న విషయం తెలిసిందే. ఈ విలీనానికి రెగ్యులేటరీ అనుమతులు రావాల్సి ఉంది. ఈ ఏడాది ప్రథమార్థంలో ఈ విలీనం పూర్తవుతుందని ఐడియా పేర్కొంది. గత వారంలో భారతి ఎయిర్‌టెల్ ఆర్థిక ఫలితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. మూడో త్రైమాసికానికి ఈ కంపెనీ లాభం 39 శాతం తగ్గి 306 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇందుకు భిన్నంగా రిలయన్స్ జియో 504 కోట్ల రూపాయల లాభాలను ప్రకటించింది. ఈ కంపెనీ ప్రవేశంతోనే ఇతర టెలికాం కంపెనీల రాబడులపై దెబ్బ పడుతోంది. 4జి డేటా చార్జీలను భారీగా తగ్గించడం, ఉచితంగా కాల్స్‌ను ఆఫర్ చేయడం వల్ల ఇతర కంపెనీలు కూడా ఇదే బాట పట్టాల్సి వచ్చింది. ఫలితంగా ఆయా కంపెనీల రాబడులకు గండిపడుతోంది.

Q3 ఫలితాలు

కెనరా బ్యాంక్ లాభం 61 శాతం డౌన్

బెంగళూరు : డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో కెనరా బ్యాంకు నికర లాభం 61 శాతం క్షీణించి 126 కోట్ల రూపాయలకు చేరుకుంది. అంతకు క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంకు 322 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది. మొండి పద్దుల (ఎన్‌పిఎ) కోసం కేటాయింపులు పెంచిన ఫలితంగా లాభాలు తగ్గినట్టు బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ రాకేష్ శర్మ తెలిపారు. అయితే ఇది కేటాయింపు మాత్రమేనని, వచ్చే త్రైమాసికంలో రాబడి ఏవిధంగా ఉంటుందో వేచి చూడాలని అన్నారు. స్థూల ఎన్‌పిఎలు సెప్టెంబరు త్రైమాసికంలో 10.51 శాతం ఉండగా.. డిసెంబరు త్రైమాసికంలో 10.38 శాతానికి తగ్గాయి. ఇదేకాలంలో నికర ఎన్‌పిఎలు 7.02 శాతం నుంచి 6.78 శాతానికి తగ్గాయి. నికర వడ్డీ మార్జిన్ 2.39 శాతం నుంచి 2.64 శాతానికి పెరిగింది. డిపాజిట్ల వ్యయం 6.31 శాతం నుంచి 5.59 శాతానికి తగ్గినట్టు శర్మ చెప్పారు. నికర వడ్డీ ఆదాయంలో 52.4 శాతం, వడ్డీయేతర ఆదాయంలో 11.29 శాతం వృద్ధి నమోదైనట్టు ఆయన తెలిపారు.

విజయ బ్యాంకు లాభంలో 65 శాతం తగ్గుదల

బెంగళూరు : ప్రభుత్వరంగంలోని విజయ బ్యాంకు డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి 79.56 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన (రూ.230 కోట్లు) లాభంతో పోల్చితే ఇది 65.45 శాతం తక్కువ. మొండి పద్దుల కోసం కేటాయింపులు పెంచడం వల్లనే లాభం తగ్గినట్టు బ్యాంకు పేర్కొంది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు మొత్తం ఆదాయం 7.09 శాతం తగ్గి 3,714.37 కోట్ల రూపాయల నుంచి 3,450.81 కోట్ల రూపాయలకు చేరింది. ట్రెజరీ విభాగంలో మార్క్ టు మార్కెట్ కోసం 276 కోట్ల రూపాయలు కేటాయించిన తర్వాత 80 కోట్ల రూపాయల లాభాన్ని ప్రకటించినట్టు బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆర్ఎ శంకర నారాయణన్ తెలిపారు. కేటాయింపులు జరపనట్టయితే లాభం 350 కోట్ల రూపాయలకు పైగా ఉండేదని ఆయన చెప్పారు. సమీక్షా త్రైమాసికంలో కేటాయింపులు 62.35 శాతం పెరిగి 416.95 కోట్ల రూపాయల నుంచి 676.92 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. వృద్ధి, లాభాలకు సంబంధించి బ్యాంకు సరైన మార్గంలోనే ఉందని ఆయన నారాయణన్ తెలిపారు. నాలుగో త్రైమాసికంలో మెరుగైన ఆర్థిక ఫలితాలను ప్రకటించే అవకాశం ఉందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. బ్యాంకు స్థూల మొండి పద్దులు (ఎన్‌పిఎ) 6.98 శాతం నుంచి 6.17 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పిఎలు 4.74 శాతం నుంచి 3.99 శాతానికి చేరాయి. గత ఆర్థిక సంవత్సరంలో 750 కోట్ల రూపాయల నికర లాభాన్ని సాధించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 515 కోట్ల రూపాయల లాభం నమోదైనట్టు నారాయణన్ తెలిపారు. వచ్చే మార్చినాటికి బ్యాంకు లాభం సులభంగా 800 కోట్ల రూపాయలు దాటుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సాగర్ సాఫ్ట్ లాభం రూ 1.31 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) హైదరాబాద్ కేంద్రంగా ఉన్న సాగర్‌సాఫ్ట్ డిసెంబర్ 2017తో ముగిసిన త్రైమాసికంలో 11.52 కోట్ల రూపాయల రాబడిపై 1.31 కోట్ల రూపాయల నికరలాభం సాధించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే రాబడి, నికరలాభంలో భారీ వృద్ధి ఉంది. 2016 అక్టోబర్-డిసెంబర్ మధ్యకాలంలో సంస్థ రాబడి 4.27 కోట్ల రూపాయలుండగా లాభం రూ.19 లక్షలుగా ఉంది.

ప్రపంచీకరణ ఆగితే యుద్ధాలే!

- ఆలీబాబా చీఫ్ జాక్ మా హెచ్చరిక

దావోస్: ప్రపంచీకరణను ఎవరూ ఆపలేరని, ఒకవేళ వాణిజ్యం నిలిచిపోతే యుద్ధాలు మొదలవుతాయని ఆలీబాబా చీఫ్ జాక్ మా హెచ్చరించారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "సమస్యల పరిష్కారానికి మనం ప్రపంచీకరణను స్వాగతించాలి. అది మన బాధ్యత. అంతేకాదు, పరిస్థితులను మెరుగుపర్చేందుకున్న అవకాశం కూడా" అని అన్నారు. వాణిజ్యం యుద్ధాలు జరగకుండా చేసే పరిష్కారమే తప్ప యుద్ధానికి కారణం కాదన్నారు. మనపై మనమే యుద్ధం చేసే బదులు వ్యాధులు, పర్యావరణ కాలుష్యం, పేదరికంపైన యుద్ధం ప్రకటించాలన్నారు. అంతర్జాతీయ వాణిజ్యం చాలా సరళంగా, ఆధునికంగా, సమ్మిళితంగా ఉండాలని జాక్ మా అభిప్రాయపడ్డారు.

వచ్చే తరం ప్రపంచీకరణలో యువతనూ భాగస్వాములను చేయాలన్నారు.



డబ్ల్యుఇఎఫ్ సదస్సులో భాగంగా ఎయిర్ ఆసియా గ్రూపు సిఇఒతో మంత్రి కెటిఆర్, జిఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంధి

కంపెనీల్లో 'నాయక్'ల కొరత

డిజిటల్ యుగంలో కంపెనీలకు వ్యాపారాన్ని విజయపథంలో నడిపించగలిగే నాయకత్వ లక్షణాలున్న సిబ్బంది లేరని మ్యాన్ పవర్‌గ్రూపు తాజా నివేదిక వెల్లడించింది. ప్రతి పదిలో తొమ్మిది మంది మానవవనరుల అధిపతుల అభిప్రాయం ఇదేనట. కంపెనీలు మార్పులను ఆకలింపు చేసుకోవాలని, పోటీలో నిలబడాలంటే ఇందుకు సదా సిద్ధంగా ఉండాలని డబ్ల్యుఇఎఫ్ సమావేశాల్లో విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. వ్యాపారాన్ని డిజిటలైజ్ చేసిన కంపెనీల లాభదాయకత వారి పోటీదారులతో పోలిస్తే 26 శాతం పెరిగిందని, 12 శాతం అధిక మార్కెట్ వాటా కలిగి ఉన్నారని నివేదిక వెల్లడించింది.

పరివర్తన దశలో ఉన్నాం..

నవతరం టెక్నాలజీలతో ప్రస్తుతం ప్రపంచం భారీ మార్పులకు లోనవుతోందని, ఇందులోభాగంగా ఆధునిక నైపుణ్యం అవసరమైన ఉద్యోగాలు పుట్టుకురానున్నాయని జాక్ మా అన్నారు. అయితే, ఈ పరిణామం సామాజిక ఇబ్బందులకూ కారణం కావచ్చన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో కొన్ని ఉద్యోగాలు కనుమరుగైన ప్పటికీ సేవా రంగంలో సరికొత్త ఉద్యోగావకాశాలను సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు.

భవిష్యత్‌లో ఇ-కామర్స్‌దే హవా

ఆన్‌లైన్ వాణిజ్యం శరవేగంగా వృద్ధి చెందుతున్న నేపథ్యంలో భవిష్యత్ అంతా 'మేడ్ ఆన్ ఇంటర్నెట్'దేనని జాక్ మా అన్నారు. మేడ్ ఇన్ చైనా, మేడ్ ఇన్ అమెరికా వంటి లేబుల్స్ క్రమంగా కనుమరుగవుతాయన్నారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంపై యువతీయువకులు, చిన్న వ్యాపారులు ప్రపంచంలో ఎక్కడినుంచైనా క్రయ, విక్రయాలు, చెల్లింపులు జరపడంతోపాటు ఎక్కడికైనా యాక్సెస్ పొందవచ్చన్నారు. ఈ ట్రెండ్‌ను ఎవరూ అడ్డుకోలేరన్నారు. నవతరం డిజిటల్ పాలసీలు అంతర్జాతీయ ఈ-కామర్స్ వ్యాపారానికున్న అడ్డంకులను తొలగించడంతోపాటు భవిష్యత్ తరం పారిశ్రామికవేత్తలు ఎదిగేందుకు దోహదపడనుందని జాక్ మా పేర్కొన్నారు. సమర్థవంతమైన సరుకు రవాణా, చెల్లింపుల వ్యవస్థతో ఇ-కామర్స్ వ్యాపారం భారీగా పుంజుకుందని అన్నారు. ఆలీబాబా గనుక దేశమైతే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో 21వ స్థానంలో ఉండేదన్నారు.



ఐకియాకు అవార్డు

అంతర్జాతీయ రిటైల్ దిగ్గజం ఐకియాకు దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో యాక్సెంచర్ సర్క్యులర్ ఎకానమీ అవార్డు లభించింది. సస్టైనబుల్ బిజినెస్ వ్యూహాన్ని అన్ని వ్యాపారవిభాగాల్లోనూ విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ఈ అవార్డును ఐకియాకు అందజేశారు. పునర్ వినియోగానికి అవకాశం ఉన్న ముడిపదార్థాలను ఉత్పత్తుల తయారీలో ఉపయోగించడం ద్వారా ముడిపదార్థాలు, ఉత్పత్తులు దీర్ఘకాలంపాటు వినియోగంలో ఉండేలా ఐకియా తీసుకుంటున్న చర్యలకు ఇది గుర్తింపు అని ఐకియా ఇండియా ప్రతినిధి పాట్రిక్ ఆంటోని వ్యాఖ్యానించారు. భారత్‌లో తాము వెదురు, జనుము, చెరుకు, కొబ్బరి, అరటినారా... వంటి సస్టైనబుల్ ముడిపదార్థాల వినియోగాన్నే ప్రోత్సహిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఒఎన్‌జిసికి ఐసిఐసిఐ బ్యాంకు రూ.4,000 కోట్ల రుణం

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగంలోని చమురు, సహజవాయువు సంస్థ (ఒఎన్‌జిసి) ప్రైవేటు రంగంలోని ఐసిఐసిఐ బ్యాంకు నుంచి 4,000 కోట్ల రూపాయల రుణం తీసుకుంది. ఈ రుణ కాలపరిమితి ఏడాది. 18,060 కోట్ల రూపాయల రుణం తీసుకోవడానికి గాను పంజాబ్ నేషనల్ బ్యాంక్ (రూ.10,600 కోట్లు), బ్యాంక్ ఆఫ్ ఇండియా (రూ.4,460 కోట్లు), యాక్సిస్ బ్యాంకు (రూ.3,000 కోట్లు)లతో ఇప్పటికే ఒఎన్‌జిసి ఒప్పందం కుదుర్చుకుంది. హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్)లో ప్రభుత్వానికి ఉన్న 51.11 శాతం వాటాను ఒఎన్‌జిసి కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం 36,915 కోట్ల రూపాయల అవసరం ఉంటుంది. ఈ మేరకు బ్యాంకుల నుంచి రుణాన్ని ఒఎన్‌జిసి తీసుకుంటోంది. రానున్న కాలంలో మరిన్ని బ్యాంకుల నుంచి కూడా కంపెనీ రుణం పొందాలనుకుంటోంది. 25,000 కోట్ల రూపాయల నుంచి 35,000 కోట్ల రూపాయల వరకు రుణాన్ని తీసుకునేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపినట్టు ఒఎన్‌జిసి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శశి శంకర్ ఇంతకు ముందే వెల్లడించారు.

పినిన్‌ఫరీనాతో మహీంద్రా రేసింగ్ జట్టు

న్యూఢిల్లీ: మహీంద్రా వ్యాపార సామ్రాజ్యానికి చెందిన మహీంద్రా రేసింగ్.. టెక్ మహీంద్రా, పినిన్‌ఫరీనాతో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. తద్వారా ఇటలీకి చెందిన డిజైనింగ్ కంపెనీ అయిన పిన్‌ఫరీనా అనుభవంతో పాటు మహీంద్రా గ్రూపునకే చెందిన టెక్ మహీంద్రా డిజిటల్ టెక్నాలజీల యాక్సెస్ పొందనుంది. అంతేకాదు, మహీంద్రా రేసింగ్ ఫార్ములా టీంకు పినిన్‌ఫరీనా స్పాన్సర్‌గానూ వ్యవహరించనుంది. ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభం కానున్న ఎఫ్ఐఎ ఫార్ములా ఇ ఛాంపియన్‌షిప్ సీజన్ 5 కోసం అభివృద్ధి చేస్తున్న ఎం5ఎలక్ట్రో రేస్ కారు పనితీరును మెరుగుపర్చేందుకు ఈ రెండు కంపెనీలతో మహీంద్రా రేసింగ్ జట్టుకట్టింది. టెక్ మహీంద్రాకు పినిన్‌ఫరీనాలో 76.06 శాతం వాటా ఉంది.

డిజిటైజేషన్‌తో 'బీమా'లో మరింత వృద్ధి

- నియంత్రణ పరంగా కొత్త సవాళ్లు ఎదురుకావచ్చు..
- ఐఆర్‌డిఎ చైర్మన్ టిఎస్ విజయన్ వెల్లడి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): డిజిటైజేషన్‌తో బీమా సంస్థల వ్యాపారం మరింత వృద్ధి చెందనుందని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డిఎ) చైర్మన్ టిఎస్ విజయన్ అన్నారు. డిజిటైజేషన్‌తో బీమా మార్కెట్‌లో చోటు చేసుకుంటున్న మార్పులతో నియంత్రణపరంగా కొత్త సవాళ్లు ఎదురుకావచ్చని ఆయన అన్నారు. అయితే బీమా పథకాల విక్రయం, నిర్వహణ ప్రక్రియల డిజిటైజేషన్‌తో పథకాల ఖరీదు తగ్గనుందని విజయన్ ఆశాభావం వ్యక్తం చేశారు. డేటా అనలిటిక్స్ సాయంతో కస్టమర్ల అవసరాలకు సరిపోయే కస్టమైజ్డ్ పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ బ్రోకర్ల 14వ వార్షిక సమావేశంలో పాల్గొన్న విజయన్.. భవిష్యత్ సవాళ్లపై మీడియా అడిగిన ప్రశ్నకు పై విధంగా సమాధానమిచ్చారు. పెద్దనోట్ల రద్దుతోపాటు జిఎస్‌టి అమలుతో ఆర్థిక వ్యవస్థలో సంఘటిత వ్యాపారాల వాటా గణనీయంగా పెరిగిందని విజయన్ అన్నారు. సంఘటిత రంగ వాటా పెరుగుదల బీమా వ్యాపార వృద్ధికి దోహదపడనుందని ఆయన అన్నారు.

బీమా రంగ వృద్ధిలో బ్రోకర్లకూ కీలకపాత్ర

బీమా రంగ వృద్ధిలో బ్రోకర్లు సైతం కీలక పాత్ర పోషిస్తున్నారని విజయన్ అన్నారు. గత ఏడాది సాధారణ బీమా ప్రీమియం వసూళ్లు రూ.1.28 లక్షల కోట్ల స్థాయిలో నమోదుకాగా, అందులో రూ.30 వేల కోట్లు బ్రోకర్ల ద్వారానే వసూళయ్యాయని ఆయన తెలిపారు. కొత్త పాలసీ ప్రీమియం వసూళ్లలో వీరి వాటా 27 శాతంగా ఉందన్నారు.

బీమా బ్రోకర్లకు త్వరలో కొత్త నిబంధనలు

బీమా బ్రోకర్ల కోసం రూపొందించిన కొత్త నిబంధనలను త్వరలోనే విడుదలకానున్నట్లు విజయన్ తెలిపారు. "బ్రోకింగ్ నిబంధనలు అతి త్వరలో విడుదల కానున్నాయి. ముద్రణ కోసం పబ్లిక్ గెజిట్‌కు పంపడం జరిగింది. ఏసమయంలోనైనా విడుదల చేయవచ్చు" అని అన్నారు. బీమా బ్రోకర్ల నిబంధనల్లో చేపట్టిన స్వల్ప మార్పులు వారి వ్యాపార వృద్ధికి దోహదపడగలవని విజయన్ అన్నారు.

ఉక్కు ధరల పెరుగుదలపై

బిల్డర్ల ఆందోళన

- పెరిగిన ధర సర్దుబాటు చేయాలని డిమాండ్

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు లౌకిక ప్రజాస్వామ్య వామపక్ష విశాల వేదిక అవసరముందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తమతో కలిసొచ్చే లౌకిక ప్రజాస్వామ్య పార్టీలు, శక్తులన్నింటినీ కలుపుకొని ముందుకెళ్తామని చెప్పారు. మగ్దూం భవన్‌లో జరిగిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం వివరాలను బుధవారం ఆయన మీడియాకు తెలిపారు. గ్యాంగ్‌స్టర్ నయీం కేసు విచారణను ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీపీఐ నేతృత్వంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో చాడ ఆరోపించారు. నయీం కేసు విచారణలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా వచ్చే నెల 12న హైదరాబాద్‌లో నయీం బాధితుల సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

1	2	3	4	5
212	ప్రైవేట్	మెట్ట	8509.788	బుచ్చవ్వ భర్త లక్ష్మణ్
213	ప్రైవేట్	మెట్ట	506.535	బుచ్చవ్వ భర్త లక్ష్మణ్
216	ప్రైవేట్	మెట్ట	3545.745	కిస్తాబాయి భర్త లచ్చన్న సునంద భర్త రమేష్ అనసూయ కూతురు ఊర్మిళ గోవిందబాయి భర్త గంగారాం
214	ప్రైవేట్	మెట్ట	3842.43	సత్తెవ్వ భర్త రాములు
215	ప్రైవేట్	మెట్ట	3004.46	అంజవ్వ భర్త నారాయణ
225	ప్రైవేట్	మెట్ట	3039.21	నారాయణ తండ్రి సాయన్న
224	ప్రైవేట్	మెట్ట	2779.34	హన్మండ్లు తండ్రి సాయన్న
223	ప్రైవేట్	మెట్ట	3748.359	హన్మండ్లు తండ్రి గాలన్న ఈరన్న తండ్రి హన్మండ్లు వెంకన్న తండ్రి ఈరన్న
237	ప్రైవేట్	మెట్ట	506.535	గంగమణి భర్త గంగాధర్
222	ప్రైవేట్	మెట్ట	2127.447	అంజవ్వ భర్త నారాయణ
221	ప్రైవేట్	మెట్ట	5021.23	లచ్చవ్వ భర్త విఠల్ రామన్న తండ్రి ఈరన్న
117	ప్రైవేట్	మెట్ట	7613.38	కె. మహేష్ తండ్రి గంగాధర్ కె. భాస్కర్ తండ్రి గంగాధర్ కె. ఇంద్రాబాయి భర్త గంగాధర్ కె. ప్రభాకర్ తండ్రి గంగాధర్ కె. ప్రభాకర్ తండ్రి గంగాధర్
115	ప్రైవేట్	మెట్ట	753.34	సాయన్న తండ్రి మల్లన్న
61	ప్రైవేట్	మెట్ట	3039.21	రామచందర్ తండ్రి లింగరామ్
62	ప్రైవేట్	మెట్ట	5203.78	కులకర్ణి. భాస్కర్ తండ్రి అనంతరావు
66	ప్రైవేట్	మెట్ట	4035.16	శశికళ భర్త గోవింద్‌రావు
68	ప్రైవేట్	మెట్ట	1924.833	శంకర్ తండ్రి దశరథ్
69	ప్రైవేట్	మెట్ట	2061.16	అంతూబాయి భర్త రామచందర్
67	ప్రైవేట్	మెట్ట	101.307	నక్కుబాయి భర్త దత్తు
33	ప్రైవేట్	మెట్ట	3444.438	బాల్‌కిషన్ తండ్రి వెంకన్న అలియాస్ ఎల్లప్ప
32	ప్రైవేట్	మెట్ట	1722.219	కమలాబాయి తండ్రి గంగారామ్
31	ప్రైవేట్	మెట్ట	4100.28	సత్తెవ్వ భర్త గంగారామ్
34	ప్రైవేట్	మెట్ట	2735.289	కమలాబాయి భర్త గంగారామ్ నవనీత్ రాజ్ తండ్రి బాసలింగ్
మండల్ : 6 మద్నూర్				గ్రామం : (6) వాడి ఫతేపూర్
30	ప్రైవేట్	మెట్ట	10782.77	గంగారామ్ తండ్రి విఠోభ కమలాబాయి భర్త విఠోభ బాబురావు తండ్రి మోనాజి (ఇతరులు) ప్రవీణ్ కుమార్ తండ్రి ప్రేమ్ కుమార్
2	ప్రైవేట్	మెట్ట	4964.043	సాయిలు, రమేష్, లక్ష్మన్న తండ్రి సాయిలు
1	ప్రైవేట్	మెట్ట	12359.454	బాబురావు తండ్రి గంగాధర్ రఘువీర్ తండ్రి గంగాధర్
	మొత్తం		947784.667	

[F.No. NHAI/PIU-HYD/NH-161/S-N-A/GC/1/2016]

రాజేష్ గుప్త, Dy. Secy.

సం/- ఎస్. రాజేశ్వర్

Revenue Divisional Officer/Compitent Authority,
For Land Acquition (NH. 161), NHAI, Banswada.

గులాబీ కూలీ వ్యవహారాన్ని పరిశీలించండి..!

- నిధుల సమీకరణ చట్టంలో లోపాలపై దృష్టి పెట్టండి
- రేవంత్ పిటిషన్‌పై ఈసీకి ఢిల్లీ హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): గులాబీ కూలీ పేరుతో రాష్ట్రంలో టీఆర్ఎస్ నిధుల సమీకరణ, అందుకోసం రాజకీయపార్టీలు అనుసరించే విధానాలకు సంబంధించిన చట్టాలలో లోపాలు కనిపిస్తున్నాయని ఢిల్లీ హైకోర్టు అభిప్రాయపడింది. గులాబీ కూలీ వ్యవహారంపై ప్రస్తుత కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి చేసిన ఫిర్యాదులోని అంశాల ఆధారంగా నిధుల సమీకరణ చట్టంలోని లోపాలపై దృష్టి సారించాలని కేంద్ర ఎన్నికల కమిషన్(ఈసీ)ను కోర్టు ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే... నిరుడు ఏప్రిల్‌లో వరంగల్‌లో టీఆర్ఎస్ ప్లీనరీ సమావేశాలను సందర్భంగా రాష్ట్ర మంత్రులు 'గులాబీ కూలీ' పేరిట ఉత్తుత్తి కూలి పనులు చేయడం, కొన్ని నిమిషాలపాటు తాము చేసిన పనులకు ప్రతిఫలంగా లక్షలాది రూపాయలు వసూలు చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా కేటీఆర్ ఐస్‌క్రీం అమ్మి రూ.7 లక్షలు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి జిన్నింగ్ మిల్లులో పనిచేసి రూ.8.50 లక్షలు, హరీశ్‌రావు రైస్‌మిల్లులో పని చేసి రూ.6.27 లక్షలు, నాయిని నర్సింహారెడ్డి బట్టల షాపులో పని చేసి రూ. 20.52 లక్షలు, పద్మారావు చేపలు అమ్మి రూ. 38.50 లక్షలు సంపాదించగా, ఈటల రాజేందర్ రైస్ మిల్లులో మూటలు మోసి రూ.11 లక్షలకు పైగా సంపాదించారు. మహేందర్‌రెడ్డి తాండూరు నర్సరీలో పనిచేసి రూ. 10లక్షలు, లక్ష్మారెడ్డి యశోదా ఆస్పత్రిలో వైద్యుడిగా బీపీ చెక్ చేసి రూ. 5 లక్షలు, ఇతర చోట్లలో కూడా పని చేసి రూ. 16 లక్షలు, తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్వీట్ స్టాల్‌లో మిఠాయిలు అమ్మి రూ.18.50 లక్షలు సంపాదించారు. టీఆర్ఎస్ మంత్రులందరూ గులాబీ కూలీ పేరిట పట్టుమని పది నిమిషాలు కూడా పని చేయకుండానే లక్షలాది రుపాయలు బహిరంగంగా వసూలు చేయడాన్ని ప్రశ్నిస్తూ రేవంత్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రజాప్రతినిధులుగా ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకుంటున్నవారు లాభదాయకమైన ఇతర పనులు చేయడం, విలువైన కానుకలను స్వీకరించడం కూడా అవినీతి నిరోధక చట్టం, ప్రజా ప్రాతినిధ్య చట్టానికి వ్యతిరేకమని, అలాంటప్పుడు బాధ్యతాయుతమైన మంత్రి పదవుల్లో ఉన్నవారు బహిరంగంగా కూలీ పేరిట కోట్లు వసూలు చేయడం అవినీతే అవుతుందని రేవంత్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అందుకే ఈ అంశాన్ని విచారించి తగిన ఆదేశాలివ్వాలని కోరుతూ ఈసీని ప్రతివాదిగా చేసి ఆయన కోర్టును ఆశ్రయించారు. ఈ అంశాన్ని విచారించిన కోర్టు ఈ వ్యవహారం రాజకీయపార్టీల నిధుల సమీకరణకు అనుసరిస్తున్న విధానాలను, అందులోని లోపాలను తెలుపుతోందని అభిప్రాయపడింది. ఇలాంటి విధానాలను రాజకీయపార్టీలు అనుసరిస్తున్నాయంటే ఆ చట్టాలలో ఉన్న లోపాలపై దృష్టి సారించాలని కోర్టు ఈసీని ఆదేశించింది. అలాగే రేవంత్ లేవనెత్తిన అంశాలను పరిశీలించి, ఒక అభిప్రాయానికి రావాలని ఆదేశించింది.

థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి రుణ సమీకరణ

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా జైపూర్‌లో నెలకొల్పనున్న 800 మెగావాట్ల సూపర్‌క్రిటికల్ పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం రుణాన్ని సమీకరించాలని సింగరేణి నిర్ణయించింది. ప్రస్తుతం అదే ప్రాంతంలో 1200 మెగావాట్ల ప్లాంట్ నడుస్తోంది. అయితే 800 మెగావాట్ల సూపర్‌క్రిటికల్ ప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు రావడం... కోల్ లింకేజీ కూడా ఇవ్వడంతో నిర్మాణం దిశగా సింగరేణి అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5879.62 కోట్ల రుణం తీసుకోవాలని సింగరేణి నిర్ణయించింది. ప్రస్తుతం నడుస్తున్న సింగరేణి ప్లాంట్ దేశంలోనే ఉత్పాదక సామర్థ్యంపరంగా అగ్రస్థానంలో ఉంది. రూ.3.42లకే యూనిట్‌కు కరెంట్‌ను అందిస్తూ తెలంగాణకు సేవలందిస్తోంది. ఇదే ప్రాంతంలో మరో 50 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కూడా పెట్టనున్నారు. అయితే రాష్ట్రంలో తొలి సూపర్‌క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ప్రస్తుతం పాల్వంచలో నిర్మాణంలో ఉండగా... త్వరలో సింగరేణి, ఈలోగా యాదాద్రి అల్ట్రా మెగా ప్లాంట్ నిర్మాణం జరగనుంది. సింగరేణి సూపర్‌క్రిటికల్ నిర్మాణానికి అవసరమైన పనులన్నీ పూర్తయ్యాయి. అయితే రుణం చేతికి రాగానే బీహెచ్ఈఎల్ ద్వారా ఈ ప్లాంట్‌ను కట్టనున్నారు. దాంతో రూ.5879.62 కోట్ల రుణాన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకోనున్నారు. దీనికోసం బుధవారం ఆసక్తి వ్యక్తీకరణ నోటిఫికేషన్ వెలువడింది.

దాడులను భరిస్తా!

ఇక జనం మధ్యే ఉంటా.. నాది బాధ్యతాయుత రాజకీయం

- తెలంగాణ పసిబిడ్డ.. జాగ్రత్తగా కాపాడుకోవాలి
- నల్గొండ ఫ్లోరైడ్ సమస్య వల్లే రాజకీయాల్లోకి
- సామాజిక న్యాయమంటే కులాలకు సీట్లివ్వడం కాదు
- కొత్తగూడెం, ఖమ్మంలో పవన్ కల్యాణ్
- పవన్ కారుపై చెప్పు విసిరిన అజ్ఞాతవాసి!



ఖమ్మంలో పవన్ ప్రసంగిస్తుండగా వేదికపైకి దూసుకొచ్చిన అభిమానులు

కొత్తగూడెం/ఖమ్మం, జనవరి 24(ఆంధ్రజ్యోతి): 'ఇక జనం మధ్యే ఉంటా. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. అభిమానులు సంయమనం పాటించాలి. ఫొటోలు, సెల్ఫీలు దిగే కంటే.. నా రాజకీయ ప్రయాణంలో వెంట నడవండి' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తాను ప్రజాసేవకుడినని, జనానికి ఏ సమస్యలు ఉన్నా రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార పక్షాలను నిలదీస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ పసిబిడ్డ అని.. జాగ్రత్తగా కాపాడుకోవాలని చెప్పారు. 'చలోరే.. చలోరే.. చల్' యాత్రలో భాగంగా మంగళవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడేనికి చేరుకున్న ఆయన సింగరేణి అతిథి గృహంలో బస చేశారు. బుధవారం ఉదయం అక్కడ విలేకరులతో మాట్లాడారు. కొత్తగూడెంలో చాలా సమస్యలున్నాయని, వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. మైనింగ్ విశ్వవిద్యాలయం, సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రైల్వేలైన్ నిర్మాణం, పోడు భూములు, పర్యావరణ సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. కొత్తగూడెం నుంచి రోడ్ షో ద్వారా ఖమ్మం చేరుకున్నారు. 'ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రారంభించిన ఈ పోరాటంలో ఎన్ని అవాంతరాలైనా భరిస్తా. కానీ, ఎవరిపైనా ఎదురుదాడులు చేయను' అని పవన్ స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఎంబీ గార్డెన్స్‌లో జరిగిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్తల సమావేశంలో ఉద్వేగంగా ప్రసంగించారు. తనది బాధ్యతతో కూడిన రాజకీయమన్నారు. 'సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఉడుకు నెత్తురు యువతే కావాలి. ఆ స్ఫూర్తి, ఉత్సాహం మీలో ఉంది' అని కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాను రాజకీయాల్లోకి రావడానికి కారణం నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్యేనన్నారు. రాజకీయ వ్యవస్థలో జవాబుదారీతనం లోపించినప్పుడు దానికి బలయ్యేది యువతేనని, దాన్ని నివారించేందుకే జనసేన పార్టీని స్థాపించానని వివరించారు. 2009లోలాగా సామాజిక న్యాయం అంటే సరిపోదని, ఆ కులాలకు సీట్లు ఇచ్చినంత మాత్రాన సామాజిక న్యాయం జరగదని చెప్పారు. తమ్ముడు సినిమా 100 రోజుల పండగ డబ్బుతో నల్గొండ జిల్లాలోని ఓ గ్రామాన్ని దత్తత తీసుకుని ఏదైనా చేద్దామనుకున్నప్పుడు అక్కడ స్థానిక రాజకీయ పక్షాలు పని చేయనివ్వలేదని, అది నాకు చాలా బాధ కలిగించిందని పవన్ గుర్తుచేసుకున్నారు. అందుకే తాను రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందన్నారు. 'కాంగ్రెస్ నేతలంటే నాకు గౌరవం. రాష్ట్రాన్ని విడదీసిన విధానమే నచ్చలేదు. అంతే తప్ప కాంగ్రెస్ నాయకులు ఎవరిమీదా నాకు కోపం లేదు' అని పవన్ చెప్పారు. వీహెచ్ విమర్శలపై స్పందిస్తూ.. కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణ సీఎం అభ్యర్థిగా వీహెచ్‌ను ప్రకటిస్తే ఆయనతో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడానికి వస్తానని బదులిచ్చారు.


తల్లాడ వద్ద పవన్ కల్యాణ్ కారుపై పడిన చెప్పు

సభలో తొక్కిసలాట.. కారుపై చెప్పు..

జనసేన సమన్వయకర్తల సమావేశంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పవన్ కొంత అసహనానికి గురై ప్రసంగాన్ని ముగించి వెళ్లిపోయారు. ఆయన ప్రసంగం వినకుండా అరుపులు, కేకలతో కళ్యాణ మండపంలో కుర్చీలను, బారికేడ్లను సైతం విరగ్గొట్టి వేదిక వద్దకు తోసుకురావడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. కొత్తగూడెం నుంచి ఖమ్మం వచ్చే మార్గంలో పవన్ కల్యాణ్ కారు కాలుపై ఎక్కడంతో ఒక ఎస్ఐతోపాటు మరొకరికి గాయాలయ్యాయి. తల్లాడ వద్ద పవన్ కారుపై ఓ అజ్ఞాతవాసి చెప్పు విసిరారు. అతడిని గుర్తించేందుకు వీడియో ఫుటేజీలు పరిశీలించినా ఫలితం లేకపోయింది. గతంలో పాండురంగాపురంలోని జీసెస్ అనాథాశ్రమ అభివృద్ధికి పవన్ తోడ్పాటు అందించారు. ఖమ్మంలో కార్యకర్తల సమావేశానికి వచ్చిన ఆశ్రమ నిర్వాహకురాలు లక్ష్మికి పవన్ పాదాభివందనం చేశారు.

అభిమానికి ఆర్థిక సాయం..

పాల్వంచకు చెందిన విద్యార్థిని శ్రీజ బ్రెయిన్ ఫీవర్‌తో బాధపడుతున్న విషయాన్ని వెలుగులోకి తెచ్చి ఓ ప్రాణాన్ని కాపాడారంటూ పవన్.. మీడియా ప్రతినిధులను కొనియాడారు. శ్రీజ కోలుకుని తన ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. 'అత్తారింటికి దారేది' సినిమా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో వెన్నుకు గాయమై నాలుగేళ్లుగా మంచానికే పరిమితమైన అభిమాని గుబ్బల సతీష్‌ను కుటుంబసభ్యులు స్ట్రెచర్‌పై తీసుకురాగా.. స్పందించిన పవన్ వెంటనే రూ.56వేలు అందజేశారు. మెరుగైన వైద్యం అందించేందుకు సహకరిస్తానని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు సిద్ధమన్నారు.


సూర్యాపేట జిల్లా దొండపాడులో విలేకరులతో మాట్లాడుతున్న ఉత్తమ్

ఈ ఏడాదిలోనే ఎన్నికలు

- కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి : ఉత్తమ్.. నేడు ఢిల్లీకి టీపీసీసీ చీఫ్ ?

చింతలపాలెం, జనవరి 24 : రాష్ట్రంలో ఈ ఏడాది చివరిలోనే సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు పరిధిలో ఓ శీతల గిడ్డంగి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల టీఆర్ఎస్ పాలన రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పతనం తప్పదని జోస్యం చెప్పారు. కాగా, ఫిబ్రవరిలో చేపట్టనున్న బస్సు యాత్రకు అధిష్ఠానం అనుమతి పొందేందుకు ఉత్తమ్ గురువారం ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది. యాత్ర రూట్ మ్యాప్ కు రాహుల్ అనుమతి రాగానే షెడ్యూల్ ప్రకటించాలని యోచిస్తున్నారు.

'ఎట్ హోమ్'కు వెళ్లాలా? వద్దా?

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఇచ్చే విందుకు వెళ్లాలా? వద్దా? అనే అంశంపై కాంగ్రెస్‌లో తర్జనభర్జన జరుగుతోంది. పార్టీలోని కొందరు నేతలు 'ఎట్ హోమ్'ను బహిష్కరించాలని అభిప్రాయపడుతుండగా, మరికొందరు విభేదిస్తున్నట్లు తెలిసింది. గవర్నర్ వ్యవహార శైలిని నిరసిస్తూ 'ఎట్ హోమ్'ను బహిష్కరించడమే సమంజసంగా ఉంటుందని నేతలు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఈ మేరకు మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఇప్పటికే ఉత్తమ్‌ను కలిసి విజ్ఞప్తి చేయగా అందరితో మాట్లాడి నిర్ణయిద్దామని చెప్పారట. అయితే విందును బహిష్కరిస్తే రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లు అవుతుందేమోనని ముఖ్యనేత ఒకరు అభిప్రాయపడ్డారని తెలుస్తోంది. ఈ విషయమై పార్టీలో తర్జనభర్జన కొనసాగుతోంది.

హస్తినకు చేరికల పంచాయితీ

- కాంగ్రెస్‌లోకి నాగం రాకపై వ్యతిరేకత
- ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి నేతృత్వంలో ఢిల్లీకి బృందం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీలో చేరికల పంచాయితీ ఏకంగా ఢిల్లీకి చేరడం కలకలం సృష్టిస్తోంది. రాష్ట్ర నాయకత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని, సీనియర్ నేతల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవడం లేదంటూ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసేందుకు కొందరు నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులోభాగంగా ఢిల్లీ వెళ్లిన నేతలు అక్కడే మకాం వేసి అధిష్ఠానం అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. గురువారం ఎలాగైనా ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని కలిసి ఈ విషయాలను వివరించాలని ప్రయత్నిస్తున్నారు. బీజేపీ నేత నాగం జనార్దన్‌రెడ్డి చేరికపై వీరు ప్రధానంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి నేతృత్వంలోని బృందం ఎంపీ నంది ఎల్లయ్యతో కలిసి ఢిల్లీలో ఏఐసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కొప్పుల రాజు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్‌సీ కుంతియాను కలిసినట్లు సమాచారం. టీడీపీలో ఉన్న నాగంతో పాలమూరు కాంగ్రెస్ నేతలకు తీవ్ర విభేదాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నాగంను పార్టీలోకి ఎలా తీసుకుంటారని జిల్లా నేతలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక నేతల అభిప్రాయం మేరకే చేరికలు ఉంటాయని రాష్ట్ర నాయకత్వం చెబుతున్నా, ఢిల్లీ స్థాయి నేత ఒత్తిడితో నాగం రాకను అడ్డుకోలేని పరిస్థితి ఉందని చెబుతున్నట్లు తెలిసింది. దీంతో ఈ విషయాన్ని ఢిల్లీలోనే తేల్చుకునేందుకు నేతలు సిద్ధం కాగా, వీరికి ఎమ్మెల్యే డీకే అరుణ మద్దతు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై అరుణను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా ఆ ప్రచారాన్ని ఖండిస్తూ పార్టీ క్రమశిక్షణకు లోబడే నడుచుకుంటానని స్పష్టం చేశారు. జైపాల్‌రెడ్డి ఒత్తిడితో హన్వాడకు చెందిన జెడ్పీటీసీ నారాయణమ్మ, ఆమె కుమారుడు సురేందర్‌రెడ్డిని పార్టీలో చేర్చుకోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా వారి చేరిక జరిగిపోయింది. ఈ నేపథ్యంలో నాగం రాకనైనా అడ్డుకోవాలని పాలమూరు నేతలు హస్తినలో మకాం వేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

దుబాయ్ కంపెనీకి టోపీ

- మోసం చేసి పరారైన సీపీఎం నేత కొడుకు
- రూ.13 కోట్ల స్కాం- కేరళలో దుమారం

తిరువనంతపురం, జనవరి 24: కేరళలో సీపీఎంకు ఊహించని సంకట స్థితి ఎదురైంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొడియార్ బాలకృష్ణన్ కుమారుడు వినయ్ వినోదిని బాలకృష్ణన్ ఓ దుబాయ్ కంపెనీని రూ.13 కోట్ల టోపీ పెట్టి పారిపోయినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. జాస్ టూరిజం-ఎల్ఐసీ అనే సంస్థ నుంచి అప్పు తీసుకున్న వినయ్ ఆ డబ్బు కట్టకుండా యూఏఈ నుంచి పారిపోయాడని, ఆయనపై కేసు నమోదుచేసి తన సొమ్ము ఇప్పించాలని కంపెనీ యజమానుల్లో ఒకరైన ఇస్మాయిల్ అబ్దుల్లా అల్మజూఖీ భారత ప్రభుత్వానికి లేఖ రాశారు. అయితే వినయ్ ఈ ఆరోపణలను తిరస్కరించాడు. తాను తీసుకున్న రుణం మొత్తం చెల్లించేశానని, ఏ మాత్రం బాకీ లేనని వివరించాడు. అయితే ఈ వ్యవహారం రాజకీయ దుమారం రేపింది. నీతులు వల్లించే మార్క్సిస్టులు ఈ అవినీతి బాగోతంపై ఏమంటారని బీజేపీ, కాంగ్రెస్ ప్రశ్నించాయి. దీనిపై ఈడీతో దర్యాప్తు చేయించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

పాక్‌లో అమెరికా డ్రోన్ దాడి!

- హక్కానీ కమాండర్ హతం.. మరో ఇద్దరు ఉగ్రవాదులు కూడా

పెషావర్, జనవరి 24: పాక్ భూభాగంలోకి ప్రవేశించి పలు ఉగ్రస్థావరాలపై అమెరికా డ్రోన్ దాడి చేసింది. అఫ్ఘానిస్థాన్ సరిహద్దులోని గిరిజన ప్రాంతం కుర్రంలో బుధవారం ఓ ఇంటిపై చేసిన ఈ దాడిలో హక్కానీకి చెందిన కమాండర్‌తో పాటు మరో ఇద్దరు హతమయ్యారు. డ్రోన్ ద్వారా రెండు క్షిపణులతో దాడి చేశారని, ఈ ఘటనలో హక్కానీ కమాండర్ ఇషాన్ అలియాస్ ఖవారీతో పాటు మరో ఇద్దరు ఉగ్రవాదులు మరణించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

బాల్యవివాహానికి నో అన్న బాలికకు పళని కానుక



చెన్నై, జనవరి 24(ఆంధ్రజ్యోతి): బాల్యవివాహాన్ని ఎదురించిన చిన్నారి ధైర్యసాహసాలను, సామాజిక స్పృహ ను మెచ్చుకుని తమిళనాడు సీఎం పళనిస్వామి రూ.లక్ష కానుక అందజేశారు. ఇటీవల తిరువణ్ణామలై జిల్లా ఆరణికి చెందిన 14ఏళ్ల బాలిక నందినికి వివాహం చేసేందుకు తల్లిదండ్రులు, బంధువులు ఏర్పాట్లు చేశారు. చదువుకుంటానని చెప్పినా తల్లిదండ్రులు అంగీకరించక పోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు బాలిక తల్లిదండ్రులు, బంధువులను హెచ్చరించి, వివాహాన్ని నిలిపివేశారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం సచివాలయంలో నందినికి పళనిస్వామి స్వయంగా రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.

త్రిపుర ఎన్నికలకు నోటిఫికేషన్

అగర్తల/కోహిమా, జనవరి 24: త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 60 స్థానాలకు ఫిబ్రవరి 18న ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి మార్చి 14తో ముగియనుండడంతో 15న కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. అసెంబ్లీ సీట్లలో 10 ఎస్సీ, 20 ఎస్టీలకు రిజర్వు చేశారు. మొత్తం 3,214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఫొటోలతో కూడిన ఓటర్ స్లిప్పులను ఎన్నికలకు వారం ముందుగా పంపిణీ చేస్తామని ఈసీ పేర్కొంది. కాగా, సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, యూట్యూబ్‌లతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు మరింత ప్రయత్నిస్తామని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఓపీ రావత్ తెలిపారు. 'సోషల్ మీడియా కమ్యూనికేషన్ హబ్'ను ఆయన బుధవారం ఢిల్లీలో ప్రారంభించారు. కాగా, నాగాలాండ్ అసెంబ్లీకి ఫిబ్రవరి 18న జరిగే ఎన్నికల్లో నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్), బీజేపీలు ఉమ్మడిగానే బరిలోకి దిగనున్నాయని ఇరు పార్టీల నేతలు వెల్లడించారు.

అడుగడుగునా బాంబు!

- సరిహద్దు గ్రామాలంతటా లైవ్ షెల్స్
- వారంలో 4వేల బాంబులు ప్రయోగించిన పాక్
- వాటిని ముట్టుకోవద్దని సైన్యం హెచ్చరిక.. కశ్మీర్‌లో హైఅలర్ట్

శ్రీనగర్, జనవరి 24: పాకిస్థాన్ దళాలు ప్రయోగించిన అనేక బాంబు షెల్స్ సరిహద్దు గ్రామాల్లోని ఇళ్లపై, పొలాల్లో పడి వందలాదిమంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న జమ్మూ, సాంబ, కతువా ప్రాంతాల్లోనూ, నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ) వెంబడి ఉన్న రాజౌరి, పూంచ్ జిల్లాల్లోనూ లైవ్ షెల్స్ పడి ఉన్నాయి. వీటిని ముట్టుకోవద్దని భద్రతా దళాలు హెచ్చరికలు జారీ చేశాయి. ఆ షెల్స్‌ను నిర్వీర్యం చేసే పనిలో సైన్యం నిమగ్నమైంది. బుధవారం సరిహద్దులోని అనేక గ్రామాలు, పంటపొలాల్లో 30 వరకూ లైవ్ మోటార్ షెల్స్‌ను నిర్వీర్యం చేశామని ఆర్ఎస్‌పురా సబ్ డివిజన్ పోలీసు అధికారి సురేందర్ చౌదరి పీటీఐకి తెలిపారు. ప్రాణభయంతో అనేకమంది గ్రామస్తులు ఇళ్లకు దూరంగా ఉండిపోయారన్నారు. గత వారం రోజుల్లో సరిహద్దు గ్రామాలు, పట్టణాల లక్ష్యంగా 3వేల నుంచి 4వేల వరకు మోర్టార్ షెల్స్‌ను పాక్ ప్రయోగించింది. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 12మంది మరణించారు. 65మంది గాయపడ్డారు. సుమారు 36వేల మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కశ్మీర్ వ్యాప్తంగా హైఅలర్ట్ వాతావరణం కనబడుతోంది. మరోవైపు, ఓ 18 ఏళ్ల యువతి గణతంత్ర దినోత్సవం నాడు ఆత్మాహుతి దాడికి పాల్పడే అవకాశం ఉందని కశ్మీర్ ఐజీ హెచ్చరించారు. ఆదివారం పూంచ్ జిల్లాలో భారత సైనిక శిబిరాలపై పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో గాయపడిన సైనికుడు నాయక్ జగదీశ్(34) మిలటరీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. సోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు, జవాన్ల మధ్య ఎదురుకాల్పుల్లో ఒక టీనేజర్ మృతి చెందగా, ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు.


బ్రిటిష్ ధార్మిక సంస్థ 'సేవ్ చిల్డ్రన్' కార్యాలయంపై దాడి నేపథ్యంలో ఓ చిన్నారిని రక్షిస్తున్న స్థానికుడు

అఫ్ఘాన్‌లో విదేశీ సంస్థపై ముష్కరుల దాడి

- ఒకరు మృతి.. 14మందికి గాయాలు

జలాలాబాద్, జనవరి 24: అఫ్ఘానిస్థాన్ మరోసారి ఉలిక్కిపడింది. ఇటీవల ఇంటర్ కాంటినెంటల్ హోటల్‌పై జరిగిన ఉగ్రదాడి ఘటనలో 22 మంది దుర్మరణం పాలైన ఘటన మరువక ముందే మరో దారుణం జరిగింది. తూర్పు అఫ్ఘాన్ జలాలాబాద్ పట్టణంలోని సేవ్ చిల్డ్రన్ అనే బ్రిటిష్ ధార్మిక సంస్థపై సాయుధులైన కొందరు బుధవారం దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో ఒకరు మరణించగా, 14మంది గాయపడ్డారు. తొలుత కారును పేల్చేసిన దుండగులు.. సేవ్ చిల్డ్రన్ సంస్థలోకి రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్‌ను ప్రయోగించారు. ముష్కరులంతా మిలటరీ దుస్తుల్లో వచ్చినట్టు అధికారులు తెలిపారు. సేవ్ చిల్డ్రన్ సంస్థ అఫ్ఘాన్‌లో గత నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తోంది. 1976లో ఈ సంస్థను స్థాపించారు. కాగా విదేశీ సంస్థలపై అఫ్ఘానిస్థాన్‌లో ఉగ్రదాడులు పెరిగిపోతుండడంతో ఇదివరకే రెడ్‌క్రాస్ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. నిరుడు జరిగిన దాడుల్లో ఏడుగురు ఉద్యోగులు దుర్మరణం పాలవ్వడంతో ఆ దేశంలో తమ సిబ్బందిని గణనీయంగా తగ్గిస్తామని గత అక్టోబరులో రెడ్‌క్రాస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే మరో విదేశీ స్వచ్ఛంద సంస్థపై దాడి జరగడం గమనార్హం.

ఇద్దరు ఎస్సైలు సహా ఐదుగురి మృతి

- ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ మందుపాతరకు బలి
- రెండు చోట్ల పేల్చివేత


మందుపాతరకు బలైన పోలీసులు

చింతూరు, జనవరి 24 : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు చెలరేగారు. రెండు వేర్వేరు చోట్ల మందుపాతర్లను పేల్చి ఐదుగురు జవాన్ల ప్రాణాలను బలిగొన్నారు. మరో 11 మంది జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ముందుగా మందుపాతరలు పేల్చి.. గాయపడి కదలలేని స్థితిలో ఉన్న జవాన్లపై మావోయిస్టులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారని పోలీసు వర్గాలు తెలిపాయి. నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ పరిసరాల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో బుధవారం 100 మంది జవాన్లు కూంబింగు చేపట్టారు. ఈ బలగాలు ప్రయాణిస్తున్న మార్గంలో మావోయిస్టులు మందుపాతర అమర్చి.. కాలినడకన అటువైపు జవాన్లు రాగానే పేల్చివేశారు. గాయపడినవారిపైకి, తప్పించుకోడానికి ప్రయత్నించిన జవాన్లపైకి మూకుమ్మడిగా కాల్పులు జరిపారు. మృతుల్లో డిస్ట్రిక్ రిజర్వుడు గ్రూప్‌కు చెందిన ఇద్దరు ఎస్ఐలు ఉన్నారు. వీరిని వినోద్, మూల్‌చంద్‌గా గుర్తించారు. గాయపడ్డ జవాన్లను హెలికాప్టర్‌లో రాయపూర్ ఆస్పత్రికి తరలించారు. మరో ఘటన బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో చోటుచేసుకొంది. బుధవారం ఈ ప్రాంతంలో కూంబింగు చేస్తున్న జవాన్లపైకి మావోయిస్టులు కాల్పులు జరిపి, ఒక కానిస్టేబుల్‌ను హత్యచేశారు.

సెల్ఫీ.. మ్యాడ్ఫీ!!

- దూసుకొచ్చే రైళ్లతో సెల్ఫీలు..
- హైదరాబాద్, కోయంబత్తూరులో యువకుల దుస్సాహసాలు
- రైలు వస్తుంటే పట్టాలపై పడుకున్న కశ్మీరీ



హైదరాబాద్/కోయంబత్తూరు/శ్రీనగర్, జనవరి 24: సోషల్ మీడియా పుణ్యమా అని యువతలో లైకులు, కామెంట్లపై క్రేజు పెరిగింది. వాటికోసం రకరకాల ఫీట్లు చేస్తూ సెల్ఫీలు, వీడియోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇలా వారు చేసే పిచ్చి పనులు, దుస్సాహసాలతో ఒక్కోసారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వేగంగా వస్తున్న రైలుతో సెల్ఫీ వీడియో దిగబోయి హైదరాబాద్ యువకుడు చావుకు దగ్గరగా వెళ్లాడు. భరత్‌నగర్ రైల్వే ట్రాక్‌పై వేగంగా వెళ్తున్న రైలుకు దగ్గరగా వచ్చి సెల్ఫీ వీడియో తీసుకునేందుకు ప్రయత్నించాడు. ఇంతలో ఒక్కసారిగా దూసుకొచ్చిన రైలు.. ఆ యువకుణ్ని ఢీకొట్టడంతో ఎగిరిపడ్డాడు. తలకు, చేతికి తీవ్రగాయాలవడంతో లింగంపల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇలాగే కోయంబత్తూరులో బుధవారం రన్నింగ్ ట్రైన్‌తో సెల్ఫీ దిగుతుండగా.. వేగంగా వచ్చిన రైలు ఇద్దరు యువకులను ఢీకొట్టింది. ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. మరోవైపు.. పిచ్చికి పరాకాష్ఠ అన్నట్లు జమ్మూకశ్మీర్‌కు చెందిన ఓ యువకుడు ఎదురుగా రైలు వస్తుంటే ఏకంగా పట్టాలపై పడుకున్నాడు. రైలు తనపై నుంచి వెళ్లిపోయాక గొప్ప పని చేసినట్లు యాహూ అని గంతులేశాడు. పైగా దీన్ని వీడియో కూడా తీయించుకున్నాడు. ఈ మీడియాలో వైరల్ కాగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


కొడుకు ఓ చేతిలో.. ఏకే-47 రైఫిల్‌ను మరో చేతిలో.. బ్రిటన్ నుంచి సిరియాకు పారిపోయి ఐఎస్‌లో చేరే ముందు సిద్ధార్థధర్ పోస్ట్ చేసిన ఫొటో

జిహాదీ జాన్... సిద్ధార్థధర్

- అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించిన అమెరికా
- భారత మూలాలున్న బ్రిటన్ పౌరుడు.. ఆ వీడియోలో శిరచ్ఛేదకుడు

వాషింగ్టన్, జనవరి 24: భారత సంతతికి చెందిన బ్రిటన్ పౌరుడు ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఉగ్రవాది సిద్ధార్థధర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. సిద్ధార్థ హిందూ మతం నుంచి ఇస్లాంకు మారి అబూ రుమేసాగా పేరు మార్చుకున్నాడు. 2014లో భార్యాపిల్లలతో బ్రిటన్ నుంచి సిరియా వెళ్లాడు. 2015లో 'జిహాదీ జాన్' మహమ్మద్ ఎమ్వాజీ వైమానిక దాడిలో హతమవడంతో అతని స్థానంలో నియమితుడయ్యాడు. 'కొత్త జిహాదీ జాన్'గా, 'జిహాదీ సిద్'గా పేరొందాడు. ఐఎస్ ఆదేశాల మేరకు బందీలను కెమెరా ముందు అతి దారుణంగా చంపడమే 'జిహాదీ జాన్' పని. 2016 జనవరిలో ఐఎస్ విడుదల చేసిన భీతిగొలిపే వీడియోలో ముసుగు ధరించి ఉన్న జిహాదీ జాన్ సిద్ధార్థేనని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. బ్రిటన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణతో పలువురు బందీలను దారుణంగా చంపుతున్న దృశ్యాలున్న వీడియో అప్పట్లో కలకలం రేపింది. తనను కిడ్నాప్ చేసి ఐఎస్ ఉగ్రవాదులకు సెక్స్ బానిసగా మార్చింది సిద్ధార్థేనని యాజిదీ బాలిక నిహాద్ బరకత్ గతంలో వెల్లడించింది. 33 ఏళ్ల సిద్ధార్థ తొలుత బ్రిటన్‌లో సేల్స్‌మన్‌గా పనిచేశాడు. సిద్ధార్థతో పాటు బెల్జియా-మొరాకో పౌరుడు అయిన అబ్దెలతీఫ్ గైనిని కూడా అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. వీళ్ల నుంచి ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని తమ దేశ పౌరులను హెచ్చరించింది.

న్యూజిలాండ్ x పాకిస్థాన్
రెండో టీ-20
ఉదయం 11: 30 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ సెలెక్ట్1 లో...

బంగ్లాదేశ్ x శ్రీలంక
ముక్కోణపు సిరీస్ వన్డే
ఉదయం 11.30 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ సెలెక్ట్ 2 లో...

ప్రొ రెజ్లింగ్ లీగ్
హరియాణా X యూపీ
రెండో సెమీస్.. రాత్రి 7 గం
సోనీ-ఈఎస్‌పీఎన్‌లో..



ఫెడరర్

మహిళల సెమీస్
వోజ్నియాకి x మెర్టెన్స్ (ఉ. 8.30 గం.)
హలెప్ x కెర్బర్ (ఉ. 10.30 గం.)
పురుషుల సెమీస్
సిలిచ్ x ఎడ్మండ్ (మ. 2 గం.)

నిరుడు సుదీర్ఘకాలం గాయంతో ఆటకు దూరం.. మళ్లీ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ ఐదోసారి గెలిచి టెన్నిస్‌లో ఘనమైన పునరాగమనం..అప్పటినుంచి దూసుకుపోతూ రికార్డుస్థాయిలో ఎనిమిదోసారి వింబుల్డన్ ట్రోఫీ కైవసం..అదే ఊపుతో ఈ ఏడాది మెల్‌బోర్న్ క్లబ్‌లో ఒక్క సెట్టూ కోల్పోకుండా సెమీస్ ప్రవేశం..ఇవీ స్విస్ దిగ్గజం రోజర్ ఫెడరర్ ఘనమైన ఆట తీరుకు మచ్చుతునకలు. లేటు వయస్సులో యువ ఆటగాళ్లను సునాయాసంగా మట్టికరిపిస్తూ 20వ గ్రాండ్‌స్లామ్ కిరీటం దిశగా ఫెడెక్స్ మరో అడుగు ముందుకు వేశాడు. మహిళల టాప్‌సీడ్ హలెప్, మాజీ విజేత కెర్బర్ కూడా సెమీఫైనల్లో ప్రవేశించారు.

ఫెడరర్ @ 14

ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్‌లో స్విస్ దిగ్గజం.. హలెప్, కెర్బర్ కూడా



చుంగ్

మెల్‌బోర్న్: డిఫెండింగ్ చాంపియన్ ఫెడరర్ రికార్డుస్థాయిలో 14వసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్‌కు చేరుకున్నాడు. బుధవారం రాడ్ లెవర్ ఎరీనాలో జరిగిన క్వార్టర్‌ఫైనల్లో రెండోసీడ్ ఫెడరర్ 7-6 (1), 6-3, 6-4తో చిరకాల ప్రత్యర్థి థామస్ బెర్డిచ్ (చెక్)పై వరుస సెట్లలో విజయం సాధించాడు. ఫెడరర్ శుక్రవారం జరిగే సెమీఫైనల్లో అన్‌సీడెడ్ ఆటగాడు చుంగ్ యాన్ (దక్షిణకొరియా)తో తలపడతాడు. మరో క్వార్టర్స్‌లో చుంగ్ తన అసమాన ఆటతీరును కొనసాగిస్తూ 6-4, 7-6 (5), 6-4తో శాండ్‌గ్రెన్ (అమెరికా)పై నెగ్గాడు.



కెర్బర్

ఫెడెక్స్..43వ సెమీస్..

1968 తర్వాత ఓపెన్ ఎరాలో ఏకంగా 43 సార్లు సెమీఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఫెడరర్ రికార్డు పుటల్లోకి ఎక్కాడు. ఫెడరర్ తాజా విజయం మెల్‌బోర్న్ పార్కులో 105 మ్యాచ్‌ల్లో 94వ విక్టరీ. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో 14కు 14 క్వార్టర్‌ఫైనల్స్ గెలుపొందిన ఫెడరర్..ఈ టోర్నీలో ఒక్క సెట్‌కూడా చేజార్చుకోకపోవడం మరో విశేషం. చుంగ్‌తో సెమీస్‌తో పోరుపై మాట్లాడుతూ..'అతడు చక్కగా ఆడుతున్నాడు. ఫోర్‌హ్యాండ్, బ్యాంక్‌హ్యాండ్ షాట్లను అతడు సంధిస్తున్న తీరు నొవాక్‌ను గుర్తుతెస్తోంది' అని ప్రశంసించాడు. రెండు గంటల 14 నిమిషాల క్వార్టర్‌ఫైనల్లో తొలి గేమ్‌లోనే సర్వీస్ కోల్పోయిన ఫెడెక్స్ 2-5తో వెనుకంజలో నిలిచాడు. అయితే తొమ్మిదో గేమ్‌లో ఓ బ్యాక్‌హ్యాండ్ షాట్‌తో బెర్డిచ్ సర్వీస్ బ్రేక్ చేసిన ఫెడరర్ సెట్‌ను టైబ్రేకర్‌కు మళ్లించాడు. టైబ్రేకర్‌లో వరుసగా ఐదు పాయింట్లు చేజిక్కించుకోవడమేకాదు.. ఓ డ్రాప్‌షాట్‌తో దానిని ముగించాడు. ఇదే ఊపును రెండో సెట్‌లోనూ కొనసాగించి ఎనిమిదో గేమ్‌లో థామస్ సర్వీస్ బ్రేక్ చేసిన రోజర్ ఆ సెట్‌నూ కైవసం చేసుకున్నాడు. ఇక మూడో సెట్ ఆరంభంలో ఫెడరర్, బెర్డిచ్‌లు ఒకరి సర్వీస్‌లు మరొకరు బ్రేక్ చేసుకున్నా అంతిమంగా స్విస్ మాస్టర్‌దే పైచేయి అయింది. 26 సార్లు బెర్డిచ్‌తో తలపడిన ఫెడరర్‌కిది 20వ గెలుపు. 20వ గ్రాండ్‌స్లామ్‌పై కన్నేసిన 36 ఏళ్ల రోజర్..1977లో కెన్ రోజ్‌వెల్ (42 ఏళ్లు) తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్ చివరి నలుగురిలో ప్రవేశించిన పెద్దవయస్సు ఆటగాడయ్యాడు.



హలెప్

మిక్స్‌డ్ సెమీస్‌లో బోపన్న జోడీ

మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత ఆటగాడు రోహన్ బోపన్న-టిమియా బబోస్ (హంగరీ) జోరు కొనసాగుతోంది. ఈ జోడీ సెమీస్‌లో ప్రవేశించింది. క్వార్టర్ ఫైనల్స్‌లో బోపన్న ద్వయం 6-4, 7-6 (5) స్కోరుతో జువాన్ సెబాస్టియన్ (కొలంబియా)-అబిగెయిల్ స్పియర్స్ (అమెరికా) జోడీని చిత్తు చేసింది.

ప్లిస్కోవాకు 'చెక్'

మహిళల్లో టాప్‌సీడ్ సిమోనా హలెప్ (రుమేనియా), 21వ సీడ్ ఏంజలిక్ కెర్బర్ (జర్మనీ) సెమీస్ పోరుకు సిద్ధమయ్యారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో రుమేనియాకు చెందిన హలెప్ 6-3, 6-2తో ఆరోసీడ్ కరోలినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)ను, కెర్బర్ 6-1, 6-2తో మాడిసన్ కీస్ (అమెరికా)ను చిత్తు చేశారు.



అర్ధరాత్రి మ్యాచ్‌లేల ?

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అర్ధరాత్రి, ఉదయాన్నే మ్యాచ్‌లు నిర్వహిస్తుండడంపై ఆరోసీడ్ కరోలినా ప్లిస్కోవా అసంతృప్తి వ్యక్తం చేసింది. బుధవారం టాప్‌సీడ్ హలెప్‌తో క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో ప్లిస్కోవా పరాజయం పాలైంది. అస్తవ్యస్త షెడ్యూల్ వల్లే తాను ఓడాల్సి వచ్చిందన్న ప్లిస్కోవా.. 'అర్థంలేని ఈ షెడ్యూల్ కారణంగా నేను రాత్రంతా మేల్కొని ఉదయం 7 గంటలకు నిద్రపోయా' అని వాపోయింది. బార్బరా స్ట్రికోవాతో ప్లిస్కోవా నాలుగో రౌండ్ మ్యాచ్ సోమవారం రాత్రి 11గంటలకు ప్రారంభమై మంగళవారం ఉదయం 2 గంటలకు ముగిసింది. మ్యాచ్ ఇలా అర్ధరాత్రి వరకూ నిర్వహించడాన్ని తప్పుపడుతూ టోర్నమెంట్ నిర్వాహకులపై ఆమె మండిపడింది.

సెమీస్‌లో పాక్

క్రైస్ట్‌చర్చ్: పాకిస్థాన్ అండర్-19 వరల్డ్‌కప్ సెమీస్‌కు చేరుకుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన క్వార్టర్స్ మ్యాచ్‌లో.. బౌలింగ్‌లో మహమ్మద్ మూసా, షాహీన్ అఫ్రీది తోపాటు బ్యాటింగ్‌లో అలీ జర్యాబ్ (74 నాటౌట్) అర్ధ శతకంతో రాణించడంతో పాక్ మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 190 పరుగుల లక్ష్యాన్ని పాక్ మరో 13 బంతులు మిగిలుండగానే ఛేదించింది. సెమీస్‌లో భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగే మ్యాచ్ విజేతతో పాక్ తలపడనుంది.

పీడబ్ల్యూఎల్ ఫైనల్లో పంజాబ్




న్యూఢిల్లీ: డిఫెండింగ్ చాంపియన్ పంజాబ్ రాయల్స్ ప్రొ రెజ్లింగ్ లీగ్ (పీడబ్ల్యూఎల్) టైటిల్ నిలబెట్టుకునేందుకు అడుగుదూరంలో నిలిచింది. లీగ్‌లో ఆరంభం నుంచి అద్భుత ప్రదర్శనతో అలరిస్తున్న పంజాబ్ సెమీఫైనల్లోనూ అదే జోరు చూపింది. బుధవారం జరిగిన సెమీస్‌లో పంజాబ్ 50-39 పాయింట్ల ఆధిక్యంతో వీర్ మరాఠాస్‌ను చిత్తుచేసి వరుసగా రెండో సారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. మరాఠాస్‌తో పోరులో మొత్తం 9 బౌట్లలో పంజాబ్ ఆరు గెలిచి ఆధిపత్యాన్ని చాటుకుంది.

కివీస్‌పై భారత్ గెలుపు

హామిల్టన్: నాలుగు దేశాల ఆహ్వాన హాకీ టోర్నీ రెండో అంచెలో టీమిండియాకు అద్భుత ఆరంభం లభించింది. మొదటి మ్యాచ్‌లో భారత్ 3-2తో పటిష్ట న్యూజిలాండ్‌పై నెగ్గింది. లలిత్ ఉపాధ్యాయ్ (7వ నిమిషం), హర్జీత్ సింగ్ (32వ), రూపీందర్ పాల్ సింగ్ (36వ)తలో గోల్ చేయగా.. కివీస్ తరపున డేనియల్ హారిస్ (23వ), కేన్ రస్సెల్ (37వ) గోల్స్ చేశారు. మ్యాచ్ ఆరంభంలో న్యూజిలాండ్ ఆధిపత్యం ప్రదర్శించినా.. భారత డిఫెన్స్ అప్రమత్తతతో వ్యవహరించింది. తర్వాతి మ్యాచ్‌లో బెల్జియంతో భారత్ తలపడనుంది.

సైనా శుభారంభం



జకర్తా: స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ ఇండోనేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సిరీస్‌లో శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్‌లో రెండో రౌండ్ చేరింది. బుధవారం జరిగిన తొలిరౌండ్లో సైనా 22-24, 21-15, 21-14తో చైనాకు చెందిన ఏడోసీడ్ చెన్ యుఫీపై గెలుపొందింది. పురుషుల డబుల్స్‌లో భారత జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి-చిరాగ్ శెట్టి ముందంజ వేసింది. డబుల్స్‌లో సుమిత్ రెడ్డి-మను అత్రి జోడీ తొలిరౌండ్లోనే ఓడింది.

ఐపీఎల్‌కు జహీర్ దూరం!



న్యూఢిల్లీ: టీమిండియా మాజీ పేసర్ జహీర్ ఖాన్ ఈ ఏడాది ఐపీఎల్‌కు దూరం కానున్నాడు. 2017లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన జహీర్ ఈ ఏడాది కామెంటేటర్ అవతారం ఎత్తనున్నట్టు తెలిసింది. అందుకే ఐపీఎల్ వేలం జాబితానుంచి తనపేరు ఉపసంహరించుకున్నాడట. ఈ మేరకు ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్లతో ఒప్పందం కూడా జరిగిందట. 2015లో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినా.. జహీర్ మాత్రం ఐపీఎల్‌లో కొనసాగుతూనే ఉన్నాడు.

అదే కథ.. అదే వ్యథ..! తొలి రెండు మ్యాచ్‌ల్లో బౌలర్లు గొప్పగా రాణించిన తర్వాత బ్యాట్స్‌మెన్ చేతులెత్తేస్తే.. ఇప్పుడు ముందుగానే బ్యాట్లెత్తేశారు..! అచ్చొచ్చిన వాండరర్స్ మైదానంలోనూ సఫారీల బౌలింగ్‌ను ఎదుర్కోలేక ఆపసోపాలు పడ్డారు..! క్రీజులో నిలదొక్కుకుంటే.. సహనంతో బ్యాటింగ్ చేస్తే పరుగులు అవే వస్తాయని పుజారా, కోహ్లీ నిరూపిస్తూనే ఉన్నారు..! కానీ, మనోళ్లు నిలిస్తే కదా..! కాస్తయినా ఓపిక చూపితే కదా..! ఓపెనర్లతో పాటు మిడిల్, లోయరార్డర్ చేతులెత్తేసిన వేళ భారత్ 187 పరుగులకే కుప్పకూలింది..! ఆఖర్లో భువనేశ్వర్ ఆదుకున్నాడు కానీ.. లేదంటే జట్టు 150 లోపే చాప చుట్టేసేదే..! ఆపై, మూడో ఓవర్లోనే ప్రత్యర్థి ఓపెనర్ వికెట్ తీసి భువీ భళా అనిపించాడు..! ఇక, రెండో రోజు అతనితోపాటు మిగతా పేసర్లు సఫారీలను ఏమేరకు కట్టడి చేస్తారనే దానిపైనే భారత భవితవ్యం ఆధారపడి ఉందిప్పుడు..



విజయ్‌ని అవుట్‌చేసిన దక్షిణాఫ్రికా ఆటగాళ్ల ఆనందం

మళ్లీ పడ్డారు!

187 రన్స్‌కే భారత్ ఆలౌట్

- కోహ్లీ, పుజారా అర్ధ శతకాలు
- ఆఖర్లో ఆదుకున్న భువీ
- మిగతా బ్యాట్స్‌మెన్ ఘోర వైఫల్యం
- సౌతాఫ్రికా 6/1

జొహాన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా గడ్డపై భారత బ్యాటింగ్ వైఫల్యం కొనసాగుతూనే ఉంది. బుధవారం ఇక్కడ మొదలైన మూడో, ఆఖరి టెస్టులో టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 187 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ విరాట్ కోహ్లీ (54), చటేశ్వర్ పుజారా (50) అర్ధ శతకాలతో రాణించగా.. ఆఖర్లో భువనేశ్వర్ (30) గొప్పగా పోరాడాడు. కానీ, మిగతా బ్యాట్స్‌మెన్ అంతా కలిసి 27 పరుగులే చేశారు. ఒక్కరూ రెండంకెల మార్కు దాటలేదు. ఆతిథ్య బౌలర్లలో రబాడ మూడు, మోర్కెల్, ఫిలాండర్, పెహ్లుక్వాయో తలో రెండు వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా తొలిరోజు చివరకు 6/1తో నిలిచింది. ఓపెనర్ మార్క్రమ్ (2)ను భువీ అవుట్ చేశాడు. ఎల్గర్ (4 బ్యాటింగ్)తో పాటు నైట్ వాచ్‌మన్ రబాడ (0 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

కోహ్లీ, పుజారా పోరాటం

ఊహించినట్టే ఈ మ్యాచ్‌లో రోహిత్, అశ్విన్ స్థానాల్లో రహానె, భువనేశ్వర్‌ను జట్టులోకి తీసుకుంది భారత్. అయితే, ఒక ఆల్‌రౌండర్ సహా ఐదుగురు పేసర్లతో బరిలోకి దిగిన కెప్టెన్ కోహ్లీ టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ నిర్ణయం తప్పని తేలడానికి ఎంతో సమయం పట్టలేదు. గ్రీన్ వికెట్‌పై ఆతిథ్య పేసర్లు భారత్‌ను వణికించారు. దాంతో, గత రెండు మ్యాచ్‌ల మాదిరిగా ఓపెనర్లు మరోసారి విఫలమయ్యారు. నాలుగో ఓవర్లోనే లోకేశ్ రాహుల్ (0)ను డకౌట్ చేసిన ఫిలాండర్ భారత్‌కు షాకిచ్చాడు. కొద్దిసేపటికే రబాడ ఆఫ్‌స్టంప్‌నకు దూరంగా విసిరిన బంతిని ఎలాంటి ఫుట్‌వర్క్ లేకుండా ఆడిన మురళీ విజయ్ (8) కూడా కీపర్‌కు చిక్కాడు. 13 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టుకు కెప్టెన్ కోహ్లీ, పుజారా ఆపద్బాంధవులయ్యారు. అనూహ్యమైన బౌన్స్ లభిస్తున్న పిచ్‌పై క్లిష్టమైన బంతులు సంధిస్తూ ఆతిథ్య బౌలర్లు పెట్టిన పరీక్షకు ఈ ఇద్దరూ తట్టుకొని నిలిచారు. ముఖ్యంగా పుజారా దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో క్రీజులో పాతుకుపోయాడు. రబాడ వేసిన 21 ఓవర్లో క్యాచ్‌ను ఫిలాండర్ వదిలేయడంతో కోహ్లీ బతికిపోయాడు. ఎట్టకేలకు తానెదుర్కొన్న 54వ బంతికి పుజారా ఖాతా తెరిచాడు. మరో ఎండ్‌లో కోహ్లీ స్వేచ్ఛగా బౌండ్రీలు కొడుతున్నా.. పుజారా డిఫెన్స్‌కే మొగ్గు చూపడంతో తొలి సెషన్‌లో భారత్ 45 పరుగులే చేసింది. విరామం తర్వాత చటేశ్వర్ ధాటిగా బ్యాటింగ్ చేయగా.. కోహ్లీ మరింత జోరు చూపాడు. మోర్కెల్ వేసిన 33వ ఓవర్లో కోహ్లీ ఇచ్చిన క్యాచ్‌ను థర్డ్‌స్లిప్‌లో డివిల్లీర్స్ వదిలేశాడు. అప్పుడతను 32 పరుగుల వద్ద ఉన్నాడు. దీన్ని సద్వినియోగం చేసుకున్న విరాట్ ఎదురుదాడిని కొనసాగించాడు. రబాడ బౌలింగ్‌కు వచ్చినా.. సమర్థవంతంగా ఎదుర్కొన్న భారత జోడీ.. లంచ్ తర్వాత తొలి గంటలోనే 50 పరుగులు రాబట్టింది. ఈ క్రమంలో 101 బంతుల్లో కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

1 ఒక్క స్పిన్నర్ కూడా లేకుండా భారత్ బరిలోకి దిగడం 2012 తర్వాత ఇదే తొలిసారి.

ఒకరివెంట ఒకరు..

అర్ధ సెంచరీ చేసిన కోహ్లీ, పుజారా క్రీజులో పాతుకుపోవడంతో 42 ఓవర్లలో 95/2 స్కోరుతో భారత్ చాలా మెరుగైన స్థితిలో కనిపించింది. కానీ, ఎంగిడి వేసిన తర్వాతి ఓవర్లో డివిల్లీర్స్‌కు క్యాచ్ ఇచ్చి కోహ్లీ వెనుదిరగడంతో మూడో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఈ వికెట్ తర్వాత సౌతాఫ్రికా మళ్లీ రేసులోకొచ్చింది. ఫిలాండర్ బౌలింగ్‌లో కీపర్‌కు చిక్కినా.. అది నోబాల్ కావడంతో అజింక్యా రహానె (9)కు లైఫ్ దక్కింది. కానీ, దీన్ని సద్వినియోగం చేసుకోలేకపోయిన అతను.. మోర్కెల్‌కు వికెట్ల ముందు దొరికిపోయాడు. అయినా.. పుజారా దృఢచిత్తంతో బ్యాటింగ్ చేశాడు. చక్కటి షాట్లతో బౌండ్రీలు కొడుతూ అలరించాడు. ఎంగిడి వేసిన 61వ ఓవర్లో హాఫ్ సెంచరీ మార్కు దాటాడు. కానీ, పెహ్లుక్వాయో వేసిన తర్వాతి ఓవర్లో పుజారా అవుటైన తర్వాత భారత ఇన్నింగ్స్ పేకమేడను తలపించింది. పార్థివ్ పటేల్ (2) మోర్కెల్ బంతిని కట్ షాట్ ఆడే ప్రయత్నంలో కీపర్‌కు చిక్కాడు. ఆ వెంటనే పెహ్లుక్వాయో వేసిన షార్ట్ బాల్‌కు నిర్లక్ష్యమైన షాట్‌తో హార్దిక్ పాండ్యా (0) మళ్లీ డకౌటయ్యాడు. దాంతో, 141/4తో ఉన్న భారత్ ఒక్కసారిగా 144/7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ, చివర్లో భువనేశ్వర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. షమి (8)తో 19 పరుగులు, బుమ్రా (0 నాటౌట్)తో 21 పరుగులు జోడించి స్కోరును 200 దగ్గరికి తీసుకెళ్లాడు.

54 ఈ మ్యాచ్‌లో ఖాతా తెరిచేందుకు పుజారా ఎదుర్కొన్న బంతులు. తద్వారా రాజేష్ చౌహాన్ (1994లో శ్రీలంకపై 57 బంతులు) తర్వాత ఇన్నింగ్స్‌లో తొలి పరుగు కోసం ఎక్కువ బం తులాడిన భారత రెండో ఆటగాడిగా నిలిచాడు.

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: విజయ్ (సి) డికాక్ (బి) రబాడ 8, రాహుల్ (సి) డికాక్ (బి) ఫిలాండర్ 0, పుజారా (సి) డికాక్ (బి) పెహ్లుక్వాయో 50, కోహ్లీ (సి) డివిల్లీర్స్ (బి) ఎంగిడి 54, రహానె (ఎల్బీ) మోర్కెల్ 9, పార్థివ్ (సి) డికాక్ (బి) మోర్కెల్ 2, హార్దిక్ (సి) డికాక్ (బి) పెహ్లుక్వాయో 0, భువనేశ్వర్ (సి) పెహ్లుక్వాయో (బి) రబాడ 30, షమి (సి) రబాడ (బి) ఫిలాండర్ 8, ఇషాంత్ (సి) డుప్లెసిస్ (బి) రబాడ 0, బుమ్రా (నాటౌట్) 0; **ఎక్స్‌ట్రాలు: 26; మొత్తం: 76.4 ఓవర్లలో 187 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-7, 2-13, 3-97, 4-113, 5-144, 6-144, 7-144, 8-163, 9-166; **బౌలింగ్:** మోర్కెల్ 17-5-47-2, ఫిలాండర్ 19-10-31-2, రబాడ 18.4-6-39-3, ఎంగిడి 15-7-27-1, పెహ్లుక్వాయో 7-1-25-2.

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: ఎల్గర్ (నాటౌట్) 4, మార్క్రమ్ (సి) పార్థివ్ (బి) భువనేశ్వర్ 2, రబాడ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు: 0; **మొత్తం: 6 ఓవర్లలో 6/1; వికెట్ పతనం: 1-3; బౌలింగ్:** భువనేశ్వర్ 3-2-3-1, బుమ్రా 3-2-3-0.


నాయర్ సెంచరీ

- కర్ణాటక భారీ విజయం

కోల్‌కతా: టీమిండియా బ్యాట్స్‌మన్ కరుణ్ నాయర్ (100) శతకంతో అదరగొట్టడంతో జార్ఖండ్‌పై కర్ణాటక 123 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. సయీద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో కరుణ్‌తోపాటు దేశ్‌పాండే (56) రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం ఛేదనలో కర్ణాటక బౌలర్లు విజృంభించడంతో జార్ఖండ్ 14.2 ఓవర్లలో 78 పరుగులకే కుప్పకూలింది. మరో మ్యాచ్‌లో సురేష్ రైనా (56) వరుసగా మూడో అర్ధ శతకం నమోదు చేయడంతో యూపీ మరో విజయాన్ని సాధించి ఫైనల్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. బరోడాతో మ్యాచ్‌లో యూపీ 7 వికెట్ల తేడాతో నెగ్గింది. బరోడా నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని యూపీ 18.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తమిళనాడుపై బెంగాల్, ముంబైపై రాజస్థాన్ గెలిచాయి.

మహిళలకు క్లిష్టం.. పురుషులకు సులువు

ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్‌షిప్



సింధు

అలోర్ సెటార్ (మలేసియా): ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత పురుషుల జట్టుకు సులువైన డ్రా లభించగా.. మహిళల బృందం క్లిష్టమైన డ్రా ఎదుర్కోనుంది. వచ్చేనెల 6 నుంచి 11 వరకు జరిగే ఆసియా టీమ్ ఈవెంట్‌లో జట్ల డ్రాలను బుధవారం ప్రకటించారు. ఈ టోర్నీలో రాణిస్తేనే సదరు జట్లు.. మే 20 నుంచి 27 వరకు జరిగే ప్రతిష్ఠాత్మక థామస్, ఉబెర్ కప్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. భారత మహిళల జట్టుకు పీవీ సింధు నేతృత్వం వహించనుంది. సింగిల్స్‌లో సింధుతో పాటు శ్రీకృష్ణప్రియ, రుత్వికా శివాని బరిలో ఉండగా.. సిక్కిరెడ్డి, అశ్వినీ పొన్నప్ప, ప్రజక్తా సావంత్, సంయోగిత, రీతూ పర్ణదాస్, మిథిల డబుల్స్‌లో పోటీపడతారు. సైనా నెహ్వాల్ ఆడుతుందా లేదా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. కిడాంబి శ్రీకాంత్ సారథ్యంలోని భారత పురుషుల జట్టులో సింగిల్స్ ఆటగాళ్లుగా హెచ్ఎస్ ప్రణయ్, సాయి ప్రణీత్, సమీర్ వర్మ.. డబుల్స్‌లో సుమిత్ రెడ్డి, మను అత్రి, సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి, శ్లోక్ రామచంద్రన్, ఎమ్ఆర్ అర్జున్ తలపడతారు.

జితేందర్‌కు రాష్ట్రపతి ఉత్తమ సేవాపతకం

టీఎస్‌పీఏ డైరెక్టర్‌తోపాటు డీఎస్పీ నరేందర్ నారాయణరావుకూ..

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్రం నుంచి 13 మందికి పోలీస్ సేవా పతకాలు
- దేశ వ్యాప్తంగా 795 మందికి పురస్కారాలు


జితేందర్


రమేశ్


రంగారావు

న్యూఢిల్లీ/హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖలో సమర్థవంతమైన సేవలందించిన అధికారులు, సిబ్బందికి కేంద్ర హోంశాఖ ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అందించే పతకాలను ఈసారి 795 మందికి ప్రకటించింది. ఇందులో 75 మందికి రాష్ట్రపతి ఉత్తమ సేవా పతకాలు, 107 మందికి రాష్ట్రపతి పోలీస్ సేవా పతకాలు (పీఎంజీ), 613 మందికి పోలీస్ శౌర్య పతకాల (పీఎంఎంస్)ను ఇవ్వనున్నట్లు బుధవారం తెలిపింది. కాగా తెలుగు రాష్ట్రాల నుంచి 37 మంది అధికారులకు ఈ అవార్డులు దక్కాయి. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు కనబరిచినందుకుగాను తెలంగాణ నుంచి ఇద్దరు అధికారులకు రాష్ట్రపతి ఉత్తమ సేవాపతకం లభించింది. వీరిలో రాజబహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శిక్షణా కేంద్రం (టీఎస్‌పీఏ) డైరెక్టర్ జితేందర్ ఒకరు కాగా.. డీఎస్పీ నరేందర్ నారాయణ్‌రావు చుంగీ మరొకరు. ఏపీ నుంచి సౌత్‌జోన్ ఐజీగా ఉన్న షేక్ మహ్మద్ ఇక్బాల్, ఏపీఎస్పీ కాకినాడ బెటాలియన్ కమాండెంట్ జంగారెడ్డి కోటేశ్వరరావుకు ఈ పురస్కారం దక్కింది. తెలంగాణ నుంచి ఒక ఐపీఎస్ సహా 13 మంది అధికారులు, సిబ్బందికి రాష్ట్రపతి పోలీస్ సేవా పతకం, ఆరుగురికి పోలీస్ శౌర్య పతకం, ఇద్దరికి ఉత్తమ సేవా పతకం లభించాయి. గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ అసాల్ట్ కమాండోలు బి. శ్రీరాములు, వెంకట శ్రీనివాసరెడ్డితోపాటు జూనియర్ కమాండోలు జి. సురేష్, ఎం.మురళి, పి.లక్ష్మణుడు, హరీశ్‌కు పోలీస్ శౌర్య పతకం లభించింది. అగ్నిమాపక శాఖలో...అర్జున్ హమిల్‌పూర్(ఫైర్‌మెన్), సుధాకర్ వీరగోని(ఫైర్‌మెన్)కి శౌర్య పతకం, రాజు(స్టేషన్ ఫైర్ ఆఫీసర్), కె.వెంకటేశ్వర్లు(డ్రైవర్ ఆపరేటర్)కు ఉత్తమ సేవా పతకం లభించింది. పతకాలు లభించిన అధికారులు, సిబ్బందికి డీజీపీ మహేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. కాగా ఏపీకి చెందిన 14 మందికి పోలీస్ మెరిటోరియస్ అవార్డులు, జీవన్ రక్షా పతకం అవార్డులలో ఏపీ నుంచి జి.రవి, నిమ్మ వీరవెంకట రమణకు దక్కాయి.

తెలంగాణ నుంచి రాష్ట్రపతి పోలీస్ సేవా పతకం దక్కినవారు..

- ఎం.రమేష్, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్, హైదరాబాద్
- డి.శివప్రసాద్‌రెడ్డి, టీఎస్ఎస్‌పీ అసిస్టెంట్ సీఎంటీ
- పి.వీరాస్వామి, అసిస్టెంట్ సీఎంటీ, హైదరాబాద్
- ఎస్.రంగారావు, ఏసీపీ, హైదరాబాద్
- టి.నరేందర్ సింగ్, డీఎస్పీ, హైదరాబాద్
- సీహెచ్.శ్రీనివాస శాంతి, సీఐ, హైదరాబాద్
- జి.రణవీర్‌రెడ్డి, సీఐ, హైదరాబాద్
- పల్లె శంకర్‌రెడ్డి, ఎస్ఐ, హైదరాబాద్
- ఎండీ.ఫయాజ్ అహ్మద్ షరీఫ్, ఏఆర్ ఎస్ఐ, హైదరాబాద్
- వేమూరి శివానందరావు, హెడ్‌కానిస్టేబుల్, హైదరాబాద్
- రాథోడ్ రోహిదాస్ నాయక్, హెడ్‌కానిస్టేబుల్, హైదరాబాద్
- పి.శ్రీనివాస్, జూనియర్ కమాండ్ పీసీ, హైదరాబాద్
- ఎం.సిద్ధయ్య, హెడ్ కానిస్టేబుల్, హైదరాబాద్


భోపాల్‌లో కర్ణిసేన సభ్యుల ఆగ్రహ జ్వాలకు గురైన కారు.. మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

'పద్మావత్'పై భగ్గు!

విడుదలకు ఒకరోజు ముందు.. దేశమంతటా నిరసన జ్వాలలు

- హరియాణాలో స్కూలు బస్సుకు నిప్పు
- గుజరాత్‌లో థియేటర్లపై దాడి.. 30బైకల కాల్చివేత
- నాసిక్‌లో జలసమాధికి యత్నం

గాంధీనగర్, ముంబై, న్యూఢిల్లీ, జనవరి 24: పద్మావత్ సినిమా విడుదలను అడ్డుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించినా, ఈ ఆదేశాలను పాటించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలే తీసుకొంటున్నా, ఈ చిత్రానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనలు మాత్రం ఎంతకీ సద్దుమణగడం లేదు. ఈ సినిమా విడుదలకు ఒక రోజు ముందు దేశమంతటా మరింతగా నిరసన జ్వాలలు వెల్లువెత్తాయి. కర్ణిసేన నాయకులు, వారికి మద్దతుగా ముందుకొచ్చిన పాటీదార్లు, ఠాకూర్లు, క్షత్రియుల ఆందోళనలతో బీజేపీ పాలిత రాష్ట్రాలు అట్టుడికాయి. మంగళవారం సాయంత్రం 'పద్మావత్'కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీసుకొన్న నిర్ణయంతో గురువారం ఈ చిత్రం విడుదలకు థియేటర్లు సిద్ధమయ్యాయి. అయితే, సుప్రీం నిర్ణయం వెలువడిన వెంటనే.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పలు సినిమా హాళ్ల వద్ద నిరసనకారులు చెలరేగిపోయారు. మూడు థియేటర్లపై రాళ్లవర్షం కురిపించారు. అక్కడి పార్కింగ్ స్థలంలోని 30 బైకులను తగులబెట్టారు. ఆందోళనల నేపథ్యంలో గుజరాత్‌లో సినిమాను ప్రదర్శించరాదని మల్టీప్లెక్స్ అసోసియేషన్ నాయకులు నిర్ణయించారు. మరోవైపు, యూపీలోని బరేల్లీలో పద్మావత్ సినిమాను ప్రదర్శించే థియేటర్లను పేల్చివేస్తామని అఖిల భారత క్షత్రియ మహాసభ సంస్థ హెచ్చరించింది. పద్మావత్ టైటిల్ పాత్రధారి దీపికా పదుకొనే ముక్కు కోసినవారికి రూ.కోట్ల నజరానా అందిస్తామని కాన్పూర్ క్షత్రియ మహాసభ ప్రకటించింది. హరియాణాలోని గుర్గావ్‌లో స్కూలు బస్సుకు కొందరు నిరసనకారులు నిప్పుపెట్టారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో 2బస్సుల అద్దాలను కర్ణిసేన కార్యకర్తలు పగలగొట్టారు. నాసిక్‌లోని గంగాపూర్ డ్యామ్ వద్ద జలసమాధికి ప్రయత్నించిన 20మందిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లా పరిధిలోని మూడో నంబరు జాతీయ రహదారిని నిరసనకారులు దిగ్బంధించారు. 'పద్మావత్' ప్రదర్శనను గుజరాత్‌లో నిషేధించాలని పాటీదార్ల నేత హార్దిక్ పటేల్, ఠాకూర్ల నేత అల్పేశ్ ఠాకూర్ కోరారు. పద్మావత్‌ను అడ్డుకోవద్దని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. కాగా, పద్మావతి సినిమా విడుదలకు అనుమతించొద్దని మరో పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలైంది. 29న ఈ పిటిషన్‌ను కోర్టు విచారించనుంది. కాగా, గణతంత్ర వేడుకల సందర్భంగా పాఠశాలల్లోని సాంస్కృతిక కార్యక్రమాల్లో పద్మావత్ సినిమాలోని ఘూమర్ పాటను ప్రదర్శించొద్దని రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లా యంత్రాంగం ఉత్తర్వు జారీ చేసింది.


ప్రధాని మోదీ 18 మంది సాహస బాలబాలికలకు జాతీయ సాహస అవార్డులు(2017) అందజేశారు. అనంతరం వారితో గ్రూప్ ఫొటో దిగారు. చిత్రంలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మేనకా గాంధీ, ఆ శాఖ కార్యదర్శి రాకేశ్ శ్రీవాస్తవ ఉన్నారు.

సలీం గఫూర్‌కు 'ఉత్తమ జీవన రక్షా పతకం'!

బస్సు డ్రైవర్‌కు రెండో అత్యున్నత పౌర పురస్కారం

52 మంది అమరనాథ్ యాత్రికుల ప్రాణాలు కాపాడినందుకే..



న్యూఢిల్లీ, జనవరి 24: పవిత్ర అమరనాథ్ యాత్ర.. 2017, జూలై 10.. మంచులింగ దర్శనం కోసం శివనామ స్మరణతో భక్తులు భారీగా తరలి వెళుతున్నారు.. అంతలోనే కాల్పుల మోత.. గుజరాతీ డ్రైవర్ షేక్ సలీం గఫూర్ నడుపుతున్న బస్సుపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు.. ఏం జరుగుతుందో అర్థమయ్యేలోపే ఉగ్రవాదుల తూటాలకు ఏడుగురు యాత్రికులు మృత్యువాత పడ్డారు. బస్సును ఆపితే మొత్తం ప్రయాణికుల ప్రాణాలకే ప్రమాదమని గుర్తించిన గఫూర్ సమయస్ఫూర్తితో వ్యవహరించాడు. బస్సును ఆపకుండా వేగంగా ముందుకు తీసుకెళ్లడంతో 52 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో 14 మంది గాయపడ్డారు. అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన గఫూర్‌కు 'ఉత్తమ జీవన రక్షా పతకం'ను ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం శాఖ ఈ అవార్డును ప్రకటించింది. ఇది పౌరులకు అందించే రెండో అత్యున్నత శౌర్య పురస్కారం కావడం గమనార్హం. పురస్కారంతోపాటు గఫూర్‌కు రూ.లక్ష అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. విధి నిర్వహణలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన 107 మంది పోలీసులకు కూడా శౌర్య పతకాలు అందజేయనున్నారు.

బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుశీల్‌కుమార్‌కు శౌర్య పతకం

న్యూఢిల్లీ, జనవరి 24: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అందించే పోలీసు శౌర్య పతకం(పీఎంజీ) బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుశీల్‌కుమార్ పాండేను వరించింది. 24వ బెటాలియన్‌కు చెందిన సుశీల్‌కుమార్.. 2014లో చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించారు. 2014 ఏప్రిల్ 23న కాంకేర్ జిల్లాలో జరిగే ఓ మేళాకు మావోయిస్టులు వస్తున్నారనే సమాచారంతో బీఎస్ఎఫ్ సిబ్బంది.. గాలింపు చర్యలు చేపట్టారు. ఆ సమయంలో ఎస్సైగా ఉన్న సుశీల్‌కుమార్ ప్రాణాలకు తెగించి ఓ మావోయిస్టును పట్టుకున్నాడు. కాగా, అతని ధైర్య సాహసాలకు మెచ్చి ఉన్నతాధికారులు అప్పట్లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి కల్పించారు.

అకస్మాత్తుగా కరెంట్ కట్ చేస్తే

భారీ జరిమానా

- డిస్కంల జీవితకాల లైసెన్స్‌కు మంగళం
- ఐదేళ్లకోసారి పునరుద్ధరించేలా విద్యుత్తు సవరణ బిల్లు
- బడ్జెట్ సమావేశాల్లో తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రణాళిక లేకుండా కరెంట్ కట్ చేస్తే విద్యుత్తు పంపిణీ సంస్థ(డిస్కంలు)లకు భారీ జరిమానా విధించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు లోక్‌సభలో విద్యుత్తు సవరణ బిల్లు ప్రవేశ పెట్టనున్నట్లు కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి రాజ్‌కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం జరిమానా రూ.1000 నామమాత్రంగానే ఉందని, వాటిని భారీగా పెంచనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక, డిస్కంలకు జీవితకాలానికి లైసెన్స్ ఇచ్చే విధానానికి స్వస్తి పలికి, ప్రతి ఐదేళ్లకు ఒకసారి లైసెన్స్‌ను పునరుద్ధరించే విధానాన్ని సవరణ బిల్లు ద్వారా తీసుకురాబోతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ సమావేశంలోనే బిల్లును ప్రవేశపెడతామన్నారు. వీటితోపాటు కొన్ని లక్షిత వర్గాలకు ప్రభుత్వాలు విద్యుత్తుకు రాయితీలు అందిస్తున్నారని, దాన్ని నేరుగా నగదు బదిలీ రూపంలో ఇవ్వడానికి సవరణ చేయాల్సి ఉందన్నారు. మార్పులన్నీ 2019 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రాబోతున్నట్లు వివరించారు.

రేప్ బాధితురాలికి అన్యాయం

- పుణె కోర్టు నిర్వాకంపై సీజేఐకు న్యాయవాది ఫిర్యాదు

న్యూఢిల్లీ, జనవరి 24: అత్యాచారానికి గురైన ఓ యువతి కింది కోర్టు నిర్వాకం కారణంగా తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటోందని ముంబైకి చెందిన ఓ న్యాయవాది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, సుప్రీంలోని నలుగురు సీనియర్ జడ్జీలకు ఓ లేఖ రాశారు. పుణె లోని ఓ ట్రయల్ కోర్టు ముందుకు ఓ రేప్ కేసు విచారణకొచ్చింది. కానీ ఆ కోర్టు నిబంధనలు సరిగా పాటించలేదు. మేం అంతరంగిక విచారణ (ఇన్ కెమెరా) జరపాలని కోరాం. ఆయన దానికి తిరస్కరించారు. ఫలితంగా అత్యాచారానికి గురైన యువతి పేరు, వివరాలు బహిర్గతమయ్యాయి. ఆ యువతి సమాజంలో తలెత్తుకు తిరగలేని పరిస్థితి నెలకొంది. రోహిత్ తిలక్ అనే ఆ రేపిస్టుకు బెయిల్ ఇవ్వొద్దని అభ్యర్థించాం. జడ్జి మా అభ్యర్థనలను కొట్టేసి ఆ రేపిస్టును వదిలేశారు. అతడు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ ఆ యువతి ఇంటి ముందు నుంచి వెళుతూ గర్వంగా తలెగరేస్తున్నాడు. పుణెలో బాధితురాల ప్రాథమిక హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయి.. ఈ దృష్ట్యా కేసును వేరే రాష్ట్రానికి మార్చాలి" అని ఆ న్యాయవాది ఆ లేఖలో పేర్కొన్నారు.



పొగమంచులో

గణతంత్రం!

రాబోయే 3 రోజులు ఢిల్లీలో 5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత

న్యూఢిల్లీ, జనవరి 24: ఈ సారి గణతంత్ర దిన వేడుకలు దట్టమైన పొగమంచులో చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. దేశ రాజధాని ప్రాంతంలో రాబోయే మూడు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, ఉష్ణోగ్రతలు 5 డిగ్రీలకు పడిపోవచ్చని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 30వరకు పొగమంచు సాధారణ స్థాయిలో ఉన్నా.. జనవరి 26న మాత్రం దట్టంగా మంచు కురిసే అవకాశముందని తెలిపింది. దీంతో రాజ్‌పథ్‌లో ప్రధాన కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా జరపడం కేంద్రానికి సవాలుగా మారింది. పొగమంచును క్లియర్ చేయడం చాలా ఇబ్బందితో కూడిన పని. పొగమంచు కారణంగా ప్రస్తుతం ఢిల్లీలో పది అడుగుల దూరంలో ఎవరున్నారనేది కూడా తెలుసుకోలేని పరిస్థితి నెలకొంది. సాధారణంగా జెండా వందనం కార్యక్రమాన్ని 8 గంటల లోపు పూర్తిచేస్తారు. కానీ ఈసారి ఉదయం 10 తర్వాత కానీ జరుపుకోలేమని ఢిల్లీ వాసులు చెబుతున్నారు.

లాలూకు మరో ఐదేళ్ల జైలు

10 లక్షల జరిమానా కూడా.. దాణా స్కాం మూడో కేసులోనూ శిక్ష

- చాయ్‌బాసా ట్రెజరీ నుంచి 37 కోట్లు స్వాహా
- విచారణలో మరో రెండు కేసులు



రాంచీ, జనవరి 24: బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు కొత్త సంవత్సరం మొదటి నెలలో వరుసగా రెండు జైలుశిక్షలు పడ్డాయి. 1990 నుంచి 97 వరకు ఆయన ఉమ్మడి బిహార్ ముఖ్యమంత్రిగా ఉండగా రూ.970 కోట్ల మేరకు పశుదాణా కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన ఐదు కేసుల్లో కీలక నిందితుడైన లాలూకు.. మూడో కేసులో కూడా సీబీఐ ప్రత్యేక కోర్టు జైలు శిక్ష విధించింది. 1992-93 మధ్య చాయ్‌బాసా ట్రెజరీ నుంచి రూ.37.62 కోట్లను అక్రమంగా డ్రా చేసుకున్నారన్న ఆరోపణలపై రాంచీ సీబీఐ కోర్టు న్యాయమూర్తి ఎస్ఎస్ ప్రసాద్ ఆయన్ను దోషిగా నిర్ధారించి బుధవారం ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించారు. మరో మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రాకు కూడా ఇవే శిక్షలు పడ్డాయి. దాణా సరఫరాదారులకు చెల్లింపులు చేయడానికి రాష్ట్రప్రభుత్వం రూ.7.10 లక్షలు మంజూరు చేయగా.. చాయ్‌బాసా ట్రెజరీ నుంచి నకిలీ కాంట్రాక్టు లేఖలతో కోట్ల రూపాయలు డ్రా చేసి స్వాహా చేశారన్న అభియోగం నిరూపితమవడంతో వీరిద్దరితో పాటు మాజీ మంత్రి విద్యాసాగర్ నిషాద్, పీఏసీ మాజీ చైర్మన్ జగదీశ్ శర్మ, మాజీ ఎమ్మెల్యేలు ధ్రువ్ భగత్, ఆర్‌కే రాణా, ముగ్గురు మాజీ ఐఏఎస్ అధికారులు సహా మొత్తం 50 మందిని న్యాయమూర్తి దోషులుగా పేర్కొన్నారు. ఇద్దరు ప్రభుత్వ అధికారులను, నలుగురు దాణా సరఫరాదారులను నిర్దోషులుగా ప్రకటించారు. భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లోని 120 బీ, 409, 420, 467, 471, 477ఏ సెక్షన్ల కింద లాలూకు ఐదేళ్ల జైలు, రూ.5 లక్షల జరిమానా విధించింది. అవినీతి నిరోధక చట్టం 13(2) సెక్షన్ ప్రకారం కూడా ఆయన్ను దోషిగా నిర్ధారించి ఐదేళ్ల కఠిన శిక్ష, మరో రూ.5 లక్షల జరిమానా వేశారు. జరిమానాలు రెండూ కలిపి చెల్లించాలి. శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని, జరిమానా చెల్లించకపోతే లాలూ, మిశ్రా మరో ఏడాది పాటు జైలులోనే ఉండాల్సి వస్తుందని న్యాయమూర్తి స్పష్టం చేశారు. జగదీశ్ శర్మ, రాణాలకు కూడా ఇవే శిక్షలు వేశారు. నిషాద్, ధ్రువ్ భగత్‌లకు చెరో మూడేళ్ల జైలు, రూ.లక్షన్నర చొప్పున జరిమానా విధించారు. దేవ్‌గఢ్ ట్రెజరీ నుంచి అక్రమంగా రూ.89.27 లక్షలు డ్రా చేసిన కేసులో ఈ నెల 6వ తేదీన లాలూకు వేరే సీబీఐ కోర్టు మూడున్నరేళ్ల జైలు, రూ.పది లక్షల జరిమానా విధించిన విషయం విదితమే. ఆయన సీఎంగా ఉండగా.. చాయ్‌బాసా ట్రెజరీ నుంచే రూ.37.7 కోట్లు డ్రా చేశారన్న మొదటి కేసులో 2013 సెప్టెంబరు 30న ఆయనకు మొదటిసారి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఈ కారణంగా ఆయన తన పార్లమెంటు సభ్యత్వాన్ని కోల్పోయారు. దుమ్కా ట్రెజరీ నుంచి రూ.3.97 కోట్లు, డొరండా ట్రెజరీ నుంచి రూ.184 కోట్లు అక్రమంగా డ్రా చేశారన్న కేసుల విచారణ ఇంకా కొనసాగుతోంది. కాగా.. దేవ్‌గఢ్ ట్రెజరీ కేసులో శిక్ష పడడంతో ప్రస్తుతం రాంచీలోని బిర్సా ముండా జైలులో లాలూ ఉన్నారు. బిహార్ సీఎం నితీశ్‌కుమార్, బీజేపీ తన తండ్రిని ఈ కుంభకోణంలో ఇరికించారని ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ ఆరోపించారు. సీబీఐ కోర్టు తీర్పు తుది నిర్ణయం కాదని.. హైకోర్టులో అప్పీల్ చేస్తామని, అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తామని తెలిపారు.

రాజీవ్ హత్య కేసులో మలుపు

కీలక అంశాలు లేవనెత్తిన సుప్రీం

న్యూఢిల్లీ, చెన్నై, జనవరి 24(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసు దర్యాప్తునకు సంబంధించిన కొన్ని కీలకాంశాలను సుప్రీంకోర్టు లేవనెత్తింది. వీటిపై సమాధానం చెప్పాలని సీబీఐని ఆదేశించింది. రాజీవ్ హత్య కేసు కుట్రతో తనకెలాంటి సంబంధం లేదని, అన్యాయంగా తననీ కేసులో ఇరికించారని 25 ఏళ్లగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఏజీ పేరరివాలన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాడు. ఆనాడు తాను రెండు 9 వోల్టుల బ్యాటరీలు కొనుగోలు చేశానని, అయితే అవి ఎందుకు ఉపయోగిస్తున్నారో తనకు తెలియదని పేర్కొన్నాడు. తన వాదనకు బలం చేకూర్చే విధంగా ఆనాటి సీబీఐ ఎస్పీ వి.త్యాగరాజన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లోని అంశాలను సుప్రీం ముందుంచాడు. ఆనాడు పేరరివాలన్ ఇచ్చిన వాంగ్మూలాన్ని టాడా చట్టం కింద నమోదు చేసింది త్యాగరాజనే. పైగా ఆ బ్యాటరీలు ఎందుకోసం కొనుగోలు చేశాడో పేరరివాలన్‌కు తెలియదని త్యాగరాజన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఉంది. అదే అంశాన్ని పిటిషనర్ గట్టిగా చెప్పడంతో జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ ఆర్ భానుమతిల ధర్మాసనం దీనినో అరుదైన అంశంగా పేర్కొంది. 'ఇలాంటిది గతంలో ఎప్పుడూ జరగలేదు. అవసరం అనుకుంటే విస్తృత ధర్మాసనానికి ఈ పిటిషన్‌ను పంపుతాం' అని కోర్టు స్పష్టం చేసింది. 'ఇందులో తీవ్రమైన, బలమైన ప్రశ్నలు ఉన్నాయి. మీకు 2 ప్రత్యామ్నాయాలు ఉన్నా యి. నిందితులను విడుదల చేయాలని 2016లో తమిళనాడు ప్రభుత్వం రాసిన లేఖపై కేంద్రం నిర్ణయం తీసుకునే వర కూ ఆగడం లేదా ఈ పిటిషన్‌లో మీరు వాదనలు కొనసాగించాలని భావిస్తే అలా ముందుకెళ్లడం' అని ధర్మాసనం చెప్పడంతో పేరరివాలన్ తరపు న్యాయవాది వాదనలు కొనసాగించడానికే మొగ్గు చూపించారు.



సూరీడికి కోటిన్నర దండాలు

నాసిక్, జనవరి 24: సూర్య నమస్కారాల్లో బుధవారం సరికొత్త రికార్డు నమోదైంది. నాసిక్ శిక్షణ్ ప్రసారక్ మండల్ (ఎన్ఎస్‌పీఎం) ఆధ్వర్యంలో సుమారు 15వేల మంది విద్యార్థులు ఏడాది కాలంలో 1,45,96, 786 సూర్య నమస్కారాలు చేసి రికార్డును సృష్టించారు. 'సూర్య నమస్కార్-ఏక్ ఆవిష్కార్' పేరిట నిర్వహించిన ఈ రికార్డును వరల్డ్ అమేజింగ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదు చేశాయి.

మోదీ దావోస్ ప్రసంగం సూపర్

ప్రశంసలు కురిపించిన చైనా

బీజింగ్, జనవరి 24: భారత ప్రధానిపై చైనా ప్రశంసలు కురిపించింది. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మోదీ చేసిన ప్రసంగం బాగుందని పేర్కొంది. చైనా విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి హు చూయింగ్ మాట్లాడుతూ..'స్వీయరక్షణ విధానంపై మోదీ ప్రసంగం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలతోసహా అన్ని దేశాలు స్వీయరక్షణ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. ప్రపంచీకరణను ప్రోత్సహిస్తున్నాయి. దీన్ని ప్రతిబింబించేలా మోదీ ప్రసంగం ఉంది.' అని హు వ్యాఖ్యానించారు. ప్రపంచీకరణను మరిం త బలోపేతం చేసేందుకు ఇండియాతోసహా అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా ఉందన్నారు. భారత్, చైనా నడుమ సత్సంబంధాలు ఉండాలన్నది రెండు దేశాల ప్రజల ఆకాంక్షగా హు తెలిపారు. మోదీ దావోస్ ప్రసంగానికి చైనా మీడియా భారీ కవరేజి ఇచ్చింది. గ్లోబల్ టైమ్స్ పత్రిక మోదీ ఫొటోతో ప్రసంగ పాఠాన్ని ప్రచురించింది.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.

1
ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
గురువారం • 25 జనవరి 2018

ఫ్లాష్ బ్యాక్



రామాయణ్ @ 30


సరిగ్గా 30 ఏళ్ల క్రితం భారతీయ టెలివిజన్ రంగంలో 'రామాయణ్' సీరియల్ ఒక సంచలనం. చిన్నాపెద్ద అనే తేడాలేకుండా అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసింది. అనేక రికార్డులు సృష్టించింది. సరిగ్గా 30 ఏళ్ల క్రితం ఇదే రోజున (జనవరి 25) 'రామాయణ్' పైలట్ ఎపిసోడ్ ప్రసారమైంది. సీరియల్ దర్శకుడు రామానందసాగర్ అప్పటికే నాలుగు ఎపిసోడ్ల రామాయణాన్ని చిత్రీకరించి దాన్ని ప్రసారం చేసేందుకు దూరదర్శన్ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నారు. ఒకరోజు హఠాత్తుగా 'మండీహౌస్' నుంచి ఆయనకు ఫోన్ వచ్చింది. 'రామాయణ్'కు సంబంధించి ఒక పైలట్ ఎపిసోడ్ కావాలని ఆయనను అడిగారు. కేవలం రెండువారాల గడువు మాత్రమే ఇచ్చారు. దాంతో ఆయన యూనిట్‌సభ్యులు అసాధ్యమంటూ చేతులెత్తేశారు. నాలుగు ఎపిసోడ్లను ఒక ఎపిసోడ్‌గా మార్చడం కుదరదని తేల్చేశారు. 'మండీహౌస్' అధికారులకు అప్పటికే మాట ఇచ్చిన రామానందసాగర్ పనిలో పడ్డారు. నాలుగు ఎపిసోడ్లనూ ఒక ఎపిసోడ్‌గా మార్చి ఇచ్చారు. 'రామాయణ్' ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. సీరియల్ కోసం జనం టీవీలకు అతుక్కుపోయేవారు. ఆ రోజుల్లోనే 55 దేశాల్లో సుమారు 65 కోట్ల మంది వీక్షించేవారు. ఈ సీరియల్‌లో రాముడిగా అరుణ్‌గోవిల్, సీతగా దీపికా చికాలియా, హనుమంతుడిగా దారాసింగ్ నటించారు. ఏడాదిన్నర పాటు (78 ఎపిసోడ్లు) ప్రసారమైన 'రామాయణ్' ఆ తర్వాత జీటీవీ, స్టార్‌టీవీల్లో పునఃప్రసారమైంది.



నగధగ

చెవులకు కళాత్మక సోయగం 'ఇయర్ కఫ్స్'. రొటీన్‌కు భిన్నంగా కనిపించాలనుకునేవారికి ఇట్టే నప్పే స్టయిల్ ఇది. రకరకాల సైజులు, ఆకారాలు, థీమ్‌లు, డిజైన్లలో దొరికే ఇయర్ కఫ్స్‌ను ఇలా ఎంచుకోవాలి.

* **మెజెస్టిక్ ఇయర్ కఫ్:** పెద్ద సైజులో భారీగా ఉండే ఈ రకం ఇయర్ కఫ్ నలుగురిలో ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. రాళ్లు పొదిగిన మెజెస్టిక్ ఇయర్ కఫ్ ధరిస్తే చాలు, మీరెలాంటి వస్త్రధారణలో ఉన్నా అందరి చూపు మీవైపే!
* **గర్లీ లుక్ ఇయర్ జాకెట్:** ఫ్యాషన్ అభిరుచిని ప్రదర్శించాలనుకునేవాళ్లు ఎంచుకోవలసిన ఇయర్ జాకెట్ ఇది. మరీ భారీగా కాకుండా, అలాగని మరీ సింపుల్‌గా కాకుండా ప్రత్యేకంగా కనిపించే ఈ రకం ఇయర్ కఫ్స్ కాలేజీ అమ్మాయిలకు చక్కగా సూటవుతాయి. డైలీవేర్‌గా కూడా వీటిని వాడొచ్చు.
* **హెలిక్స్ ఇయర్ కఫ్:** చెవి వెనక అమర్చినట్టు కనిపించే ఈ రకం ఇయర్ కఫ్స్ చెవి కుట్టించుకోవటానికి ఇష్టపడని వాళ్ల కోసమే! చెవి తమ్మెకు అతుక్కుని ఉండేలా ధరించే వీలున్న ఈ ఇయర్ కఫ్స్ మోడర్న్ దుస్తులకు చక్కగా సూటవుతాయి.
* **ఆథెంటిక్ ఇయర్ కఫ్స్:** ఇయర్ కఫ్స్ ధరించేవాళ్లందర్లో మీరొక్కరే ప్రత్యేకంగా కనిపించాలనుకుంటే వేర్వేరు ఇయర్ కఫ్స్‌ను కలిపి ధరించాలి. అప్పుడే ఆథెంటిక్ లుక్ సొంతమవుతుంది. ఇందుకోసం ఇయర్ జాకెట్స్, హెలిక్స్ ఇయర్ కఫ్స్‌లను ఎంచుకోవాలి.
* **క్రిస్టల్ ఇయర్ కఫ్స్:** వేసుకున్న దుస్తులకు కొత్త ఆకర్షణ తీసుకురావాలంటే క్రిస్టల్ ఇయర్ కఫ్స్ ధరించాలి. ధగధగా మెరిసే రాళ్లతో పొదిగిన ఈ రకం ఇయర్ కఫ్స్ రాత్రి వేళ జరిగే వేడుకల్లో ధరించటానికి బాగుంటాయి. పార్టీ వేర్‌గా వీటిని వాడుకోవచ్చు.





శ్రీ శక్తి




ఫామ్ టు హోమ్

'ఇదివరకు రోజుల్లో... ఎటువంటి రసాయనాలు వాడకుండా పండిన కూరగాయల్ని పొలం నుంచి నేరుగా ఇంటికి తెచ్చి... వండుకుని తింటే రుచిగా ఉండేవి. ఇప్పుడు అంత భాగ్యం ఎక్కడిది? రసాయనాలు గుమ్మరించి పండించిన వాటిని నిల్వచేసి వాడితే రుచీపచీ ఉండట్లేదు' అని వాపోతున్నారా! అయితే ఇక నుంచీ మీరలా బాధపడక్కర్లేదు. రసాయనాలు వాడకుండా పండించిన తాజా కూరగాయల్ని మీ ఇంటి దగ్గరికే తెస్తాం అంటున్నారు బి. దీపికా ప్రసాద్.

"బీటెక్ కంప్యూటర్‌సైన్స్ చదివాను కానీ అదే రంగంలో ఉద్యోగం చేయాలనిపించలేదు. దాంతో ప్రభుత్వోద్యోగాల కోసం రెండేళ్లు ప్రయత్నించాను. ఆ క్రమంలో నాకు సొంతంగా ఏదైనా చేస్తే బాగుంటుంది అనిపించింది. కానీ ఏం చేయాలనేది మాత్రం అగమ్యగోచరం. అప్పుడు నా భర్త, మా ఇంట్లో వాళ్లు హైదరాబాద్, బాగ్‌అంబర్‌పేటలో ఉన్న ఐ-ఫోకస్‌కు వెళ్లమన్నారు. అక్కడికి వెళ్లడం వల్ల భవిష్యత్ పట్ల స్పష్టమైన అవగాహన కలిగింది. నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఇంటర్మీడియెట్‌లో ఉన్నప్పుడు కంప్యూటర్‌సైన్సు చదివితే బాగుంటుంది అనుకున్నాను. అది చదివేటప్పుడు అదే రంగంలో ఉద్యోగం కాకుండా కొత్తగా ఏదైనా చేయాలనిపించేది. ఆ ఆలోచనలకు ఐ-ఫోకస్ సంస్థ మార్గం చూపించింది. ఇక్కడ పరిచయమైన నాగ కిషోర్ రెడ్డి భాగస్వామ్యంతో మేము 'ప్రాణసుహిత' అనే స్టార్టప్‌ను ఏర్పాటుచేశాం. సహజ సిద్ధంగా పండించిన కూరగాయలను హోండెలివరీ చేస్తున్నాం.

ఇవి పూర్తిగా సేంద్రియమా! అంటే... అవునని చెప్పలేం. ఎందుకంటే ఇప్పటికే నేల విపరీతమైన రసాయనాల బారిన పడింది. అది మళ్లీ మామూలు స్థితికి చేరుకోవాలంటే ఐదారేళ్లు వరసగా నేచర్ ఫార్మింగ్



చేయాలి. అప్పుడు కానీ నేల యథాస్థితికి చేరుకోదు. దానికోసం మేము రైతుల వద్దకు వెళ్లి సహజ పద్ధతిలో కూరగాయలు పండిస్తే కలిగే లాభాల గురించి చెప్పాం. అందుకు ఒప్పుకున్న వాళ్ల వద్ద నుంచి వాటిని తీసుకొచ్చి హైదరాబాద్‌లో మార్కెట్ చేస్తున్నాం" అని తాము చేస్తున్న పని గురించి వివరించారు దీపిక.

మార్పు కోసం మా ప్రయత్నం!

చదివింది బీటెక్ కదా మరిప్పుడు వ్యవసాయ రంగం వైపు వచ్చారు. దీని లోతుపాతుల గురించి ఎలా తెలుసుకుంటున్నారు అని అడిగితే "నేను పుట్టింది, పెరిగింది వరంగల్‌లో. నాన్న శ్రీనివాస్. పోలీసు డిపార్టుమెంట్‌లో ఉన్నారు. అమ్మ కృష్ణవేణి హోంమేకర్. మా ఇంట్లో నేనే పెద్ద. నాకు ఇద్దరు చెల్లెళ్లు, ఒక తమ్ముడు ఉన్నారు. మా నాన్న ఉద్యోగం చేస్తున్నారు కానీ... మా తాత వాళ్లది వ్యవసాయ కుటుంబమే. చిన్నప్పట్నించీ వ్యవసాయం ఎలా చేస్తున్నారు? ఏం చేస్తారు? వంటివన్నీ చూస్తూ పెరిగాను నేను. తొమ్మిదో తరగతి చదివేటప్పుడు సైన్స్ ఫేర్‌లో వ్యవసాయానికి సంబంధించిన అంశాన్నే తీసుకుని పాల్గొన్నాను. అందుకని ఐటి రంగానికి బదులుగా ప్రకృతికి దగ్గరగా వెళ్తే నేను ఎంతో నేర్చుకోవచ్చు అనిపించింది. 'ప్రాణసుహిత'ను ప్రారంభించేముందు సేంద్రియ వ్యవసాయం గురించి పరిశోధించాం. అప్పుడే మనం తింటున్న ఆహారం ఆరోగ్యం మీద ఎంత దుష్ప్రభావాల్ని చూపుతుందనే విషయాల గురించి తెలుసుకున్నాం. ఉదాహరణకి తలనొప్పి వచ్చిందని ఆసుపత్రికి వెళ్తారు. దానికి బోలెడు పరీక్షలు చేస్తారక్కడ. అసలు కారణం తెలియదు కానీ బోల్డెంత డబ్బు ఖర్చు అయిపోతుంది. ఇదంతా మనం తింటున్న రసాయనాల తిండి, వాతావరణ కాలుష్యం వల్లనే కదా! అయితే రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేస్తున్న పద్ధతులు ఇప్పుడు కొత్తగా చేస్తున్నవేం కాదు. పదిహేనేళ్ల క్రితం వరకు ఇలానే చేశారు మనవాళ్లు. ఆ పాత పద్ధతులనే రీజనరేట్ చేస్తున్నాం ఇప్పుడు. మాలా చేసేవాళ్లు చాలామందే ఉన్నారు. రసాయనాలు వాడి చేసే వ్యవసాయ పద్ధతుల్లో మార్పు రావాలని చాలామంది ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రయత్నంలో మేము ఒక భాగంగా ఉన్నాం.



నెమ్మదిగా విస్తరిస్తాం...

అనంతపురంలో కొందరు రైతుల వద్ద నుంచి కూరగాయల్ని తెచ్చుకుంటున్నాం. అక్కడ పది మంది రైతులతో మాట్లాడాం. కొందరు మాత్రమే కూరగాయలు పండిస్తున్నారు. మాది చిన్న స్టార్టప్. అందుకుని తక్కువ పెట్టుబడితో దశల వారీగా ముందుకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నాం. దీన్ని ప్రారంభించేందుకు అన్ని ఖర్చులు కలిపి దాదాపు మూడు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాం. ఇప్పుడు ఉప్పల్, అంబర్‌పేట్‌లలో కూరగాయల్ని డెలివరీ చేస్తున్నాం. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ఆలోచనలున్నాయి. బయట కొనే కూరగాయలతో పోలిస్తే మేం అందించే కూరగాయల ధరలు ఐదు నుంచి పది రూపాయలు ఎక్కువ. కారణం రసాయ ఎరువులతో పండిస్తే దిగుబడి బాగా వస్తుంది. ఆర్గానిక్ పద్ధతిలో చేస్తే దిగుబడి అంతగా రాదు. సహజ పద్ధతుల్లో పండిస్తున్నప్పుడు టన్ను దిగుబడి వస్తుందని చేస్తే దాన్లో సగం వస్తుంది. చాలాసార్లు అంతకంటే తక్కువ దిగుబడి కూడా ఉంటుంది.









పూర్వం నాగలి పట్టి దున్నే వాళ్లు కాబట్టి మూడు అడుగుల లోతు వరకే ప్రభావం ఉండేది. ఇప్పుడు ట్రాక్టర్లు పెట్టి దున్నడంవల్ల ఐదడుగుల లోతు వరకు వెళ్తోంది. దానివల్ల రసాయనాలు నేలలోపలికి చేరుతున్నాయి. అది తిరిగి మామూలుగా తయారవ్వాలంటే నేచర్ ఫామింగ్ ఐదారేళ్లు చేయాలి. అలాగే ఒక పొలంలో నేచర్ ఫామింగ్ చేసి, పక్క వాళ్లు రసాయనాలు వాడితే ఫలితం ఉండదు. అందుకని మేము పండించే కూరగాయలు గ్రీన్ హౌస్‌లో పండిస్తున్నాం. అలాగయితే పక్క పొలం వాళ్లు రసాయనాలు చల్లినా వీటి మీద ప్రభావం ఉండదు. ఇకపోతే నేలలో ఇంకిపోయిన వాటివల్ల ఉండే ప్రభావం తక్కువగా ఉంటుంది.



అందుకే వీటి ధర కాస్త ఎక్కువ. అయితే సేంద్రియంలో కూడా ఎక్కువ దిగుబడి తెచ్చుకోవచ్చు. దాని గురించి కాస్త తెలిసి చేసుకోవాలంతే.

కూరగాయలు నేరుగా...

కూరగాయల డెలివరీ ప్రతీ మంగళవారం చేస్తున్నాం. శనివారం నాడు ఏయే కూరగాయలున్నాయి, వాటి ధరలు ఏంటనే వివరాలు పంపిస్తాం. శని, ఆదివారాలు ఆర్డర్లు తీసుకుని, మంగళవారం డెలివరీ ఇస్తున్నాం. అన్ని కూరగాయలు కలిపి కనీసం మూడు కిలోల ఆర్డరు ఉండాలి. ఇప్పటికయితే వాట్సాప్ ద్వారా మార్కెటింగ్ చేస్తున్నాం. వెబ్‌సైట్, యాప్‌లు తయారు చేస్తున్నాం. ఈ స్టార్టప్ ప్రారంభించి ఆరునెలలే అయ్యింది కాబట్టి లాభాలు అంతగా ఏమీ లేవు. అలాగని నష్టాలు కూడా లేవు. తొందరపడకుండా ఒక్కో అడుగు నెమ్మదిగా వేస్తున్నాం. మా ధ్యేయం ఒక్కటే పంట కోయగానే కూరగాయలను నేరుగా ఇంటికి అందివ్వడం" అన్నారు దీపిక.

• కిరణ్మయి

నేపథ్యం తెలిస్తే మరింత ఆసక్తి



"ఈ పుస్తకం చదువు"
"ఈ సూత్రాన్ని కంఠస్థం చేయ్"

అనే మాటలు పదే పదే పిల్లలతో అనడం వల్ల వాళ్లకి విసుగ్గా అనిపిస్తుంది. కళ్లముందున్న వాటికే పరిమితమై పిల్లల్ని కార్యోన్ముఖుల్ని చేయాలని చూస్తే, ఆశించిన స్థాయి ఫలితాలు రావు.

ఎందుకంటే పిల్లలు ఆ పుస్తకాన్ని మొక్కుబడిగా చదువుతారు. ఆ సూత్రాన్ని ఒక టేప్ రికార్డర్‌లా కంఠస్థం చేస్తారు. ఆ వంతెన పొడవు, వెడల్పులను ఒక కాలిక్యులేటర్‌లా లెక్కలు వేస్తారు. వాటిని యంత్రంలా చూసే ధోరణి వల్ల విషయం మనసుకెక్కదు. ఎందుకంటే తనకు అవి చాలా నిష్ప్రయోజనమైనవిగా అనిపిస్తాయి. కానీ, అవన్నీ ఒక సామాజిక ప్రయోజనం కోసం, ఒక ఉన్నత లక్ష్యంతో రూపొందించబడ్డాయనే విషయం తెలిసినప్పుడు వాళ్లల్లో ఆ అనాసక్తి ఉండదు. పిల్లలకు వాటి పట్ల గౌరవం, ప్రేమ కలుగుతాయి. ఆ విషయాలకు సంబంధించి మరింత విస్తృత జ్ఞానాన్ని సముపార్జించుకోవాలన్న కుతూహలం కూడా పెరుగుతుంది.

వాస్తవానికి ఏ నిర్మాణం వెనుకైనా, ఒక సమస్యను పరిష్కరించే లక్ష్యం, ఒక కష్టం నుంచి తప్పించే ప్రయత్నం, ఒక దుఃఖాన్నించి విముక్తిని కలిగించే సంకల్పం ఉంటాయి. ఉదాహరణకు ఒక వ్యాధి గురించిన సమగ్రమైన వివరణలతో ఒక పుస్తకం వచ్చిందనుకుందాం. ఆ వ్యాధిని అధిగమించడానికి తోడ్పడే పలు పరిష్కార మార్గాలు కూడా అందులో ఉన్నాయనుకుందాం. ఆ పుస్తకాన్ని చదవమని చెప్పడానికి ముందు పిల్లలకు ఆ పుస్తకం ప్రయోజనం గురించి చెప్పాలి. ఈ జ్ఞానం లేకపోవడం వల్లే, లక్షలాది మంది పిల్లల జీవితాలు దెబ్బతినిపోయిన విషయాన్ని చెప్పాలి. ఆ మందు వచ్చిన తర్వాత కోట్లాది మంది ఆ వ్యాధి నుంచి విముక్తమైన వైనాన్ని చెప్పామనుకోండి. పిల్లలకు ఆ పుస్తకాన్ని చదవాలన్న ఆసక్తి కలుగుతుంది. అలాగే గణితశాస్త్రంలోని ఫార్ములా ఒకటి శతాబ్దాలుగా కోట్లాది మంది పడుతున్న శ్రమను తప్పించిన వైనాన్ని చెబితే, పిల్లలకు ఆ ఫార్ములా పట్ల ఎనలేని ప్రేమ ఏర్పడుతుంది. అప్పుడు అలాంటి ఫార్ములాలను కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతారు.

పేరెంటచ్

అలాగే ఒక వాగు మీద వంతెన లేనప్పుడు ఆ వాగుకు ఇరువైపులా ఉన్న ప్రజలు దాన్ని దాటడానికి ఎన్ని కష్టాలు పడ్డారో, ఆ వంతెన కట్టడం వల్ల ఆ కష్టం ఎలా తీరిందో చెప్పారనుకోండి. ఆ వివరాలు బట్టీపట్టాల్సిన పాఠంలా కాకుండా, ప్రాణప్రదంలా అనిపిస్తుంది. కనిపించిన ప్రతి వంతెన ఒక ప్రాణ మిత్రుడిలా అనిపిస్తుంది. అలాంటి వంతెనల నిర్మాణం కోసం జీవితాన్ని ధారపోసినా మేలే అనిపిస్తుంది. అందుకే పిల్లలకు ఒక విషయం చెప్పినప్పుడు దాని నేపథ్యం గురించి చెప్పడం చాలా అవసరం. ఇది వాళ్లలో చదవాలన్న ఆసక్తిని పది రెట్లు పెంచుతుంది.

బ్యూటీ కేర్

తేనె, నిమ్మ చెక్కల ప్యాక్

నిద్రకుపక్రమించే ముందు మాత్రమే పాటించాల్సిన చిట్కా ఒకటి ఉంది. అదేంటంటే...

- నాలుగైదు చుక్కల తేనెను నిమ్మ చెక్క మీద పోయాలి.
- ఆ చెక్కతో ముఖ చర్మం మీద సున్నితంగా ఒక నిమిషం పాటు రుద్దాలి.
- ఐదు నిమిషాల తరువాత ముఖాన్ని చల్లటి నీళ్లతో కడిగేయాలి.



ఈ చిట్కాను నిద్రపోయే ముందు ఎందుకు చేయాలంటే... నిమ్మ వంటి సిట్రస్ జాతి ఫలాలు కాంతిగ్రాహకాలు. అందుకని పగటి సమయంలో చేయడం వల్ల ఫలితం ఉండదు. చర్మం దెబ్బతినే అవకాశం ఉంది. అందుకని రాత్రి పూట మాత్రమే ఆచరించాలి.

ఆంధ్రజ్యోతి నవ్య యాత్ర

సందర్భం



జాతరెళ్ళి పోదామా...!

హైదరాబాద్, వరంగల్ వైపు నుంచి...

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ నుంచి...

ఛత్తీస్‌గఢ్, భద్రాచలం నుంచి...

ఖమ్మం, మహబూబాబాద్, నర్సంపేట నుంచి...

ట్రావెల్ ట్రెండ్



'మేఘాలలో తేలి పొమ్మన్నది' అంటూ బైక్ మీద రయ్‌మని దూసుకుపోతూ ఉంటే భలేగా ఉంటుంది కదూ! ఒంటరిగానో, దోస్తులతోనో లాంగ్ డ్రైవ్స్‌కు వెళ్ళడంలో ఉన్న సరదాయే వేరు. ఎంతో ఆహ్లాదం, కాస్తంత సాహసం కలగలిసిన బైక్ టూర్స్ కుర్రకారులో ఇప్పుడు లేటెస్ట్ ట్రెండ్. నచ్చిన చోట ఆగొచ్చు... రోడ్ సైడ్ ఫుడ్ ఎంజాయ్ చెయ్యొచ్చు... ప్రకృతిని ఆస్వాదించవచ్చు... మళ్ళీ గమ్యం వైపు ఉరకలెత్తొచ్చు. వీకెండ్స్‌లో ఎంజాయ్ చెయ్యడానికి వీలైన కొన్ని బైక్ టూర్స్ వివరాలివిగో... మీరు బండి స్టార్ట్ చెయ్యడమే లేటు...

రయ్ రయ్‌మంటూ!

విశాఖ To అరకు

హైదరాబాద్ To శ్రీశైలం

చెన్నై To పుదుచ్చేరి

ముంబై To గోవా

బెంగుళూరు To ఊటీ

మీ కరెన్సీ విలువెంత?

ట్రావెల్ యాప్

ఫ్లయిట్ ట్రాకింగ్ ఇలా!

ఈ-జీ ట్రావెల్

స్టార్ వెకేషన్



ప్రపంచ సుందరి

కలల గమ్యం

జైసల్మేర్ ఎడారి పండుగ

అమ్మో! అంత లోతా?

ఇక సర్దుకోవడం ఈజీ!

సవాళ్ళ

సాధారణమైన ఎత్తు, తెల్లని మేనిఛాయ, ఆకర్షణీయమైన చిరునవ్వు, ఆకట్టుకొనే నటన ఇవే కృ ష్ణకుమారిని సినీరంగంలో అగ్రస్థానంలో నిలిపాయి. నర్తకి కావాలనుకొని వచ్చిన ఆమె అగ్రనాయిక ఎదిగారు. అయితే ఆరంభంలో అందరిలాగే ఆమె ఎన్నో కష్టాలు అనుభవించారు.. అయినా పట్టుదలతో అనుకొన్నది సాధించారు. చూడాల్సిన విజయాలన్నీ చూసేసిన తర్వాత 'ఇక చాలు' అనుకొన్నారు. రెండు దశాబ్దాల పాటు వెండితెర కలల రాకుమారిగా వెలిగిన కృష్ణకుమారి గౌరవంగా సినిమాలనుంచి తప్పుకొన్నారు. ఆ తర్వాత బెంగళూరు శివార్లలో ఉన్న రాజభవనంలాంటి ఇంట్లో రాణీవాసాన్ని దర్జాగా అనుభవించారు. అది కూడా చాలు అనుకొన్న ఆమె బుధవారం ఉదయం.. రథసప్తమి రోజున బంధువుల నుంచి, అభిమానుల నుంచి శాశ్వతంగా సెలవు తీసుకొని, నింగిలోకి వెళ్లిపోయారు.

సినీ రాకుమారి



కృష్ణకుమారి

(1933-2018)

పెళ్లి, పిల్లలు, వైవాహిక జీవితానికి ఎక్కువ విలువిస్తూ... చిత్రాల్లో నటించడం మెల్లమెల్లగా తగ్గించిన కృష్ణకుమారి 'ఏకలవ్య' తర్వాత మానేశారు. మళ్లీ 19 ఏళ్ల తర్వాత దాసరి నారాయణరావు బలవంతం మీద, ఆయన దర్శకత్వం వహించిన 'ఫూల్స్'లో దాసరికి తల్లిగా నటించారు. నటిగా కృష్ణకుమారి నటించిన చిట్టచివరి చిత్రం కూడా అదే!

ఎన్టీఆర్ ధీరత్వంతో పునర్జన్మ!

'స్వప్నసుందరి'కి చెకిత.. 'నవ్వితే నవరత్నాలు' వచ్చింది!

అందరి దృష్టిలో నక్షత్రమయింది... ఎన్టీ ప్రభావ్ 'ఇలవేలుపు'

మార్వాడీల ఇంటికోడలు

చీరకట్టు... మాటతీరు... అక్కినేని పాఠాలు!

... మోడ్యులేషన్, నటనకు సంబంధించిన అంశాల్లో కృష్ణకుమారికి అక్కినేని మెళకువలు నేర్పించారు. ఆమెకు చీరకట్టుకోవడం నేర్పింది కూడా అక్కినేనే. 'భార్యాభర్తలు' చిత్రంలో నటించే సమయంలో కృష్ణకుమారికి చీర కట్టుకోవడంసరిగా వచ్చేది కాదట! నాటకాల్లో ఆడవేషాలు వేసిన అక్కినేని ఆమెకు చీరకట్టు నేర్పారు. వీళ్లిద్దరి కలయికలో మొత్తం 14 చిత్రాలొచ్చాయి. వాటిలో ఏడు చిత్రాల్లో కృష్ణకుమారి కథానాయికగా నటించారు.

... స్నేహముంది. మద్రాసులోని అడయారు గాంధీనగర్‌లోని కృష్ణకుమారి స్వగృహంలో కుటుంబ సభ్యులు సమక్షంలో హడావుడి హడావుడిగా జరిగిన పెళ్లికి... కృష్ణకుమారి అక్క, నటి షావుకారు జానకి సినిమా చిత్రీకరణల వల్ల హాజరుకాలేకపోయారు. పెళ్లి తర్వాత కృష్ణకుమారి కథానాయిక పాత్రలకు దాదాపు దూరమయ్యారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చేశారు.

అక్కచెల్లెళ్లిద్దరూ సాయిబాబా భక్తులే...

... నగరానికి శివారు ప్రాంతంలో ఫాంహౌస్‌లో అక్క చెల్లెళ్ళు కలిసే ఉంటున్నారు. ఎక్కడికి వెళ్ళినా ఇద్దరూ కలిసే వెళ్ళేవారు. చెల్లెలి మృతితో తీవ్రషాక్‌కు గురైన షావుకారుజానకి కన్నీళ్ళ పర్యంతమయ్యారు. ఆమెను ఓదార్చడం ఎవరితరం కాలేదు.

కత్తి కాంతారావుతో...

ఎక్కువ చిత్రాలు.. చివరి చిత్రమూ!

అప్పట్లోని అగ్ర కథానాయకులు అందరితోనూ కృష్ణకుమారి చిత్రాలు చేసినా... ఎక్కువ చిత్రాలు చేసుంది మాత్రం కత్తి కాంతారావుతోనే. ఆయనతో 28 జానపద చిత్రాల్లో నటించారు. కాంతారావు తర్వాత ఎన్టీఆర్‌తో ఎక్కువ చిత్రాలు చేశారు. 'జయ విజయ'.. కాంతారావు- కృష్ణకుమారి కలయికలో తొలి చిత్రం. 'ఆనంద నిలయం'... చివరి చిత్రం. కథానాయికగా కృష్ణకుమారి చివరి చిత్రమూ అదే.

అలాంటి పాత్రలు మాకూ దొరకలేదు

- కాంచన

"నాకు రమాప్రభ ఫోన్ చేసి చెప్పారు. విన్న వెంటనే షాక్‌కి గురయ్యాను. చాలా బాధగా ఉంది. ఏడుపు వస్తోంది. ఆమె నటిగా మాత్రమే కాదు, మా అందరితో ఎంతో ఆత్మీయంగా ఉండేవారు. కుటుంబ సభ్యురాలిగా చూసేవారు. జానకి, కృష్ణకుమారి, జమున మద్రాసులో టి.నగర్‌లో రోజుల్లో తరచూ కలిసేవాళ్లం. అందరం ఒక కుటుంబంలో వ్యక్తుల్లా ఉండేవాళ్లం. కృష్ణకుమారి చాలా గొప్ప సినిమాల్లో ...

ఆమె మళ్లీ పుట్టాలి

- శారద

నా కెరీర్ మొదటి నుంచి కృష్ణకుమారిగారితో పరిచయం, చనువు ఉన్నాయి. సినిమాల్లో చాలామంది హీరోయిన్స్‌ని చూశాను. కానీ, ఆమెలో ఉన్న సౌమ్యం, మర్యాద, వినయం మాటల్లో వర్ణించలేను. మర్యాద ఇచ్చి పుచ్చుకోవడంలో మారు పేరు ఆమె. పెద్ద హీరోయిన్ అయినా సరే, తనకంటే చిన్నవాళ్లని ...

బాధాకరం

- బాలకృష్ణ

నాన్నగారు నెలకొల్పిన 'ఎన్ఏటీ' సంస్థ నిర్మించిన తొలి సినిమా 'పిచ్చి పుల్లయ్య' సహా దాదాపు పాతిక సినిమాల్లో కృష్ణకుమారిగారు నటించారు. ...

వివాదాలకు దూరంగా.. మంచికి దగ్గరగా!

- కైకాల సత్యనారాయణ

"కృష్ణకుమారిగారు కన్నుమూశారని నాకు బెజవాడ నుంచి ఓ మిత్రుడు ఫోన్ చేసి చెప్పారు. దిగ్భ్రాంతికి గురయ్యాను. ఆమె అద్భుతమైన నటి. పరిశ్రమలో చాలా కాలం చాలా సినిమాలు చేసిన మహిళ. ఎంతోమందికి దోహదపడ్డారు. చిన్నా, పెద్దా అని తేడా చూడకుండా అందరి హీరోలతోనూ కలిసి పనిచేశారు. అలాగే పేరున్న సంస్థలా? కొత్త నిర్మాతలా అని ...

అమ్మ చేతివంట అమృతం

- కుమార్తె దీపిక





నా తొలి కథానాయిక

-కృష్ణంరాజు


డైలీ సుడోకు - 86

ఎలా పూరించాలి?

సుడోకు- 85 సమాధానం

పేరు చిట్టిబాబు...

పెద్ద సౌండ్ ఇంజినీర్!



గోదావరి గట్టున ఓ ఊరుంది. ఆ ఊళ్లో ఒక ఇంజినీరున్నాడు. అతని పేరు చిట్టిబాబు. అతను ఇంజినీర్ ఎందుకు అయ్యాడంటే... ఊళ్లోని ఎవరి చెరువులోనైనా నీళ్లు నిండాలన్నా, చేను ఫుల్లుగా తడవాలన్నా చిట్టిబాబు చేతికి పని చెప్పాల్సిందే. నీళ్లు తోడే డీజిల్ ఇంజిన్ చిట్టిబాబు దగ్గరే ఉంది మరి! ఇంకొకటి... మనోడు పెద్ద సౌండ్ ఇంజినీరు కూడా! ఊళ్లో అందరూ అతణ్ణి అలానే పిలుస్తారు. ఎందుకంటే... చిట్టిబాబుకి సౌండ్ వినపడదు. కనపడుతుందంతే! అర్థమయిందిగా... చెవిటి వ్యక్తి అని! యస్... సుకుమార్ దర్శకత్వంలో హీరోగా చేస్తున్న 'రంగస్థలం'లో రామ్‌చరణ్ చెవిటి వ్యక్తిగా నటిస్తున్నారని బుధవారం విడుదల చేసిన టీజర్‌తో స్పష్టమైంది. అందులో రామ్‌చరణ్ పాత్రను పరిచయం చేశారు. గోదావరి యాసలో చరణ్ చెప్పిన డైలాగులు, గళ్ల లుంగీ, రంగు రంగుల చొక్కాలు, మెడలో తువ్వాలు... మొత్తంగా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని చిత్రబృందం పేర్కొంది. సమంత కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్, సీవీ మోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరకర్త.

సమంత 'యు టర్న్'

కన్నడలో మంచి విజయాన్ని సాధించిన చిత్రం 'యు టర్న్'. ఇప్పుడు ఆ 'యు టర్న్' రీమేక్‌లో సమంత నటించనున్నారు. మాతృకను దర్శకత్వం వహించిన పవన్‌కుమార్ తాజాగా తెలుగు, తమిళంలో రూపొందించనున్నారు. ఈ రెండు భాషల్లోనూ అదే టైటిల్‌నే పెట్టారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై రూపొందనుంది. ఈ విషయాన్ని సమంత బుధవారం ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. "ఫిబ్రవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ఉంటుంది. పవన్‌కుమార్ డైరెక్ట్ చేస్తారు. అందరి సపోర్ట్‌కి ధన్యవాదాలు. 2018లోనూ నేను ప్రేమించే ప్రతిదీ నా సొంతం కావాలి" అని ఆమె ట్వీట్ చేశారు. హీరోతో పాటు మిగిలిన నటీనటుల, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్టు దర్శకుడు తెలిపారు.





రాశీఖన్నా

అంత దమ్ముందా?

కయ్యానికి కాలు దువ్వక్కర్లేదు. మన తెగువని ప్రదర్శించడానికి, ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేయడానికి కూడా, ఏదీ.. 'టచ్ చేసి చూడు' అని అనొచ్చు. ఇప్పుడు రవితేజ కూడా 'టచ్ చేసి చూడు' అనే అంటున్నారు. ఇంతకీ ఆయన ఏ అర్థంలో అంటున్నారు? తెలియాలంటే ఫిబ్రవరి 2 వరకు ఆగాల్సిందే. ఎందుకంటే ఆ చిత్రం విడుదలయ్యేది ఆ రోజే కనుక! లక్ష్మీ నరసింహా ప్రొడక్షన్స్ పతాకంపై నల్లమలుపు శ్రీనివాస్ (బుజ్జి), వల్లభనేని వంశీ సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం 'టచ్ చేసి చూడు'. బేబీ భవ్య సమర్పిస్తున్నారు. రవితేజ సరసన రాశీఖన్నా, సీరత్‌కపూర్ నటించారు. విక్రమ్ సిరికొండ దర్శకుడు. నిర్మాతలు మాట్లాడుతూ "మా చిత్రం సెన్సార్ పూర్తయింది. యు/ఎ సర్టిఫికెట్‌ను అందుకొంది. వచ్చేనెల 2న విడుదల చేస్తాం ఇదే వారంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహిస్తాం. ఇటీవల సోషల్ మీడియా ద్వారా విడుదల చేసిన పాటలకు, టీజర్‌కు ట్రెమండస్ స్పందన వస్తోంది. రవితేజ స్టైలిష్‌గా కనిపిస్తున్నారని అందరూ ప్రశంసిస్తున్నారు. వక్కంతం వంశీ మంచి కథను తయారుచేస్తున్నారు" అని అన్నారు.



నాన్నగారి కోరిక నెరవేరింది

వి.వి.వినాయక్



లావణ్య త్రిపాఠి, సాయిధరమ్‌తేజ్, వినాయక్, కల్యాణ్

"సి.కల్యాణ్ గారి సంస్థలో సినిమా చేయమని మా నాన్న ఎప్పుడూ చెప్పేవారు. ఇప్పుడు 'ఇంటెలిజెంట్' చేశాను. దీంతో మా నాన్నగారి కోరిక నెరవేరింది" అని దర్శకుడు వి.వి.వినాయక్ అన్నారు. సాయిధరమ్ తేజ్, లావణ్య త్రిపాఠి జంటగా సి.కల్యాణ్ నిర్మిస్తున్న 'ఇంటెలిజెంట్' చిత్రానికి వినాయక్ దర్శకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 9న విడుదల కానున్న ఈ సినిమా గురించి బుధవారం చిత్రయూనిట్ హైదరాబాద్‌లో విలేకరులతో సమావేశమైంది. వినాయక్ మాట్లాడుతూ "సి.కల్యాణ్ నాకు అన్నయ్యలాంటి వారు. శివ ఆకులతో నా కాంబినేషన్‌లో వచ్చిన 'కృష్ణ' లాగా ఇందులోనూ అన్నీ అంశాలూ ఉంటాయి. ఎంటర్‌టైన్‌మెంట్, సెంటిమెంట్ ప్రధానంగా సాగుతుంది. విశ్వాసానికి మారుపేరులాంటి పాత్రలో హీరో కనిపిస్తాడు. 'కొండవీటి దొంగ'లోని 'చమక్కు చమక్కు...' పాటను రీమిక్స్ చేశాం. తేజ్ వేసిన స్టెప్పులు చూస్తే చాలా ఆశ్చర్యంగా అనిపించింది. దర్శకుడిని నమ్మే హీరో అతను. లావణ్య త్రిపాఠి ఇందులో చాలా గ్లామర్‌గా కనిపిస్తుంది. నవ్వుల పువ్వులు పూయించే చిత్రమిది" అని అన్నారు. సి.కల్యాణ్ మాట్లాడుతూ "మా సినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నాం. మా చిత్రం దేనికీ పోటీకాదు. సంక్రాంతికి 'జైసింహా'తో హిట్ కొట్టాం. ఫిబ్రవరిలో ఈ సినిమా హిట్ అవుతుంది. ఇంటెలిజెంట్‌గా వస్తున్నాం. ఇంటెలిజెంట్‌గా కొడతాం. వినాయక్‌గారి తరహా ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ ఎలిమెంట్స్‌తో ఎనర్జిటిక్‌గా సాగే చిత్రమవుతుంది. 2018 మాసీకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌దే అవుతుంది" అని తెలిపారు. మంచి పాత్రల్లో నటించినట్టు లావణ్య త్రిపాఠి, సప్తగిరి చెప్పారు. ఈ కార్యక్రమంలో కెమెరామేన్ విశ్వేశ్వరరావు, రచయిత శివ ఆకుల తదితరులు పాల్గొన్నారు.

ఐస్‌క్రీమ్‌ను చూసినట్టు చూశారు!



అశోక్

"ఒకరిద్దరు చంటిపిల్లలను పెంచడమే మహాకష్టం. అలాంటిది మా ఆవిడ నా సాయం లేకుండా ముగ్గురు పసిపిల్లలను చూసుకుంటోంది. ఈ మధ్య 'భాగమతి' వేడుకలో వాళ్లతో కాసేపు సమయం గడిపాను. ఆ కొంచెం సమయం వాళ్లు నన్ను ఐస్‌క్రీమ్‌ని చూసినట్టు చూశారు. దొరక్కుండా ఎక్కడ కరిగిపోతానోనని వాళ్ల భయం. ఎందుకంటే ఇప్పుడు త్రికరణ శుద్ధిగా నేను 'భాగమతి'కోసం పనిచేస్తున్నాను. ఈ సినిమా తప్పితే ఇంకేవీ నా మనసులో లేవు" అని అన్నారు అశోక్. అనుష్క నాయికగా ఆయన దర్శకత్వం వహించిన 'భాగమతి' ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సందర్భంగా బుధవారం అశోక్ విలేకరులతో మాట్లాడారు. "భాగమతి కథను 'మిర్చి' అయ్యాక ప్రభాస్ గారికి చెప్పాను. పది మంది బాగోగులు కోరుకునే వ్యక్తి ఆయన. అలాగే కథ వినగానే అనుష్కగారు కూడా చేయడానికి అంగీకరించారు. యువీ క్రియేషన్స్ లావిష్‌గా తెరకెక్కించింది. ఇది లేడీ ఓరియంటెడ్ సినిమా కాదు. అన్నీ అంశాలు పుష్కలంగా ఉన్న చిత్రం. మరే సినిమాతోనూ పోలిక ఉండదు. అనుష్క ఒకచేత్తో సుత్తి పట్టుకుని అరచేతిని గోడకు కొట్టుకున్న పోస్టర్‌లోనే నా సినిమా కథ సర్వస్వం ఉంది. యూనివర్శల్ సబ్జెక్ట్ ఇది. భాగమతి బంగ్లా కూడా ఓ పాత్రలా ఉంటుంది. ఉన్ని ముకుందన్, జయరామ్‌తో పాటు ప్రతి ఒక్కరి పాత్రా కీలకమే. 4కెలో చిత్రీకరించాం. సౌండ్‌కి ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుంది. సంగీతం కూడా చాలా బాగా కుదిరింది. స్క్రీన్‌ప్లే ఓరియంటెడ్ థ్రిల్లర్. ప్రతి షాట్‌నూ గుర్తుపెట్టుకుని అనుష్క ఇందులో నటించిన తీరు ప్రశంసనీయం. ఆమెకు డస్ట్ అలర్జీ ఉంది. అయినా ఈ చిత్రం కోసం దుమ్ములో చేశారు. ట్రైలర్‌లో కనిపించే చాలా సన్నివేశాలను మేం అర్ధరాత్రి ఓకే చేశాం. అంతంత సేపు విసుగులేకుండా నటించారామె. శరీరకమైన కష్టంతో పాటు మానసికంగానూ ఈ చిత్రం చేసే సమయంలో ఆమె ఎక్కువ ఒత్తిడికి లోనయ్యారు" అని చెప్పారు.







సప్న
70 ఎంఎం ఎ/సి
అబిడ్స్ 11.30AM
శివశక్తి 70 ఎంఎం ఎ/సి - తాండూర్



కుమార్
- 70 కాచిగూడ 11.15,2.15

ASIAN - 4.30PM | MULTIPLEX - 11.00AM | PVR - 11.30AM | Cinepolis - 11.15AM
వెంకట్రామ - వరంగల్ | సాయికృష్ణ 70 | త్వరలో | వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీమాధవి ఎ/సి - ఐజ | ఎ/సి - కరీంనగర్ | విశ్వరూప - కొత్తగూడెం | నవరంగ్ ఎ/సి - గద్వాల్

Trident films 9989776611



సుదర్శన్
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
CINEPRIDE - మూసాపేట 2.45,6.30, MULTIPLEX ఎ/సి - ఎల్.బినగర్ 7.30PM
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45, శారదా - కాప్రా 11.00,2.00,6.00,9.00

లక్ష్మణ్ ఎ/సి - వరంగల్ | తిరన్‌దాస్ - కరీంనగర్ | గణేష్ ఎ/సి - షాద్‌నగర్ | కిషోర్ ఎ/సి - సూర్యాపేట్ | రంగా ఎ/సి - వనపర్తి
అశోక ఎ/సి - హన్మకొండ | విజయ - నిజామాబాద్ | శారద ఎ/సి - పరిగి | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం | సీతారామ - సిద్దిపేట
వినోద ఎ/సి - ఖమ్మం | తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర - కోదాడ | వెంకటేశ్వర - మిర్యాలగూడ | లక్ష్మి ఎ/సి - మర్రిపెడ



సప్తగిరి
ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సంతోష్/స్వప్న కాంప్లెక్స్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,9.45PM

PRASADS ఎ/సి - 11.45AM | - 4.20 PM | - 4.40PM
PVR - 2.20PM | INOX - 2.30PM | Cine - 10.40,4.30
PVR - 4.45 PM | INOX - 4.15 PM | ASIAN - 1.20PM
PVR - 11.30 AM | - 11.30AM | ASIAN - 10.35,4.20,7.40
MULTIPLEX - 11.00 AM | Cinetown - 11.15AM | - 5.00PM
- 4.00 PM | ASIAN - 10.30 4.30 | TIVOLI - 2.00PM

ASIAN - హన్మకొండ 4.45PM | కిన్నెరసాని - ఖమ్మం | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ | మయూరి - మంచిర్యాల
ఎ/సి - నిజామాబాద్ | రాజా డీలక్స్ - కరీంనగర్ | శ్రీనివాస - తాండూర్ | బాబా - నారాయణపేట్
SVC ఎ/సి - కరీంనగర్ | మహేశ్వరి - మహబూబ్‌నగర్ | దేవి 70 ఎ/సి - జడ్చర్ల | లక్ష్మీశ్రీనివాస్ - ములుగు ఘనపూర్
ఎ/సి - వరంగల్ | సినీమ్యాక్స్ - జహీరాబాద్ | లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ | రేపటి నుండి
రామ్ 70 - వరంగల్ | శ్రీనివాస - మహబూబాబాద్ | తిరుమల కాంప్లెక్స్ - సిసి నర్సాపూర్ | విశ్వరూప - కొత్తగూడెం

VKA FILMS

విజయవంతమైన 2వ వారం SENSATIONAL BLOCKBUSTER HIT...



దేవి
70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
రంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - ఆర్సీపురం 11.15,2.15,6.15,9.15

CINEPRIDE 11.15,2.45,6.15,9.45 | INOX కాచిగూడ 3.55PM
ASIAN ఉప్పల్ - 1.40,7.30 | దిల్‌సుఖ్‌నగర్ - 11.15PM
ASIAN కూకట్‌పల్లి - 1.25 PM | అమీర్‌పేట - 10.00PM
ASIAN ఎ/సి 1.30,7.30PM | శామీర్‌పేట - 1.35PM
ASIAN కాప్రా - 1.25,7.15 | Cinepolis కూకట్‌పల్లి 6.40PM
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 1.00PM | Cinepolis - మల్కాజ్‌గిరి 7.15PM
ASIAN చింతల్ - 2.15,9.15 PM | Cinepolis అత్తాపూర్ - 6.40PM
PVR మాదాపూర్ - 10.50PM | TIVOLI సికింద్రాబాద్ - 1.45,7.15
PVR పంజాగుట్ట - 11.00PM | Cinetown మియాపూర్ - 6.00PM
PVR కూకట్‌పల్లి - 4.40PM | - 11.15,2.15,6.15,9.15
Cine Planet కొంపల్లి - 1.157.25PM | MULTIPLEX ఎల్బీనగర్ - 4.30,10.30
INOX బంజారాహిల్స్ 1.40PM

జెమిని - వరంగల్ | దర్శన్ - కామారెడ్డి | సాయికృష్ణ - కోదాడ
శ్రీనివాస - ఖమ్మం | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | నవ్య - సూర్యాపేట
ఆదిత్య - ఖమ్మం | సాయిరాజా - షాద్‌నగర్ | నటరాజ్ - ఆదిలాబాద్
సీతారామ - ఇల్లందు | వెంకటేశ్వర - వనపర్తి | లక్ష్మి - మంచిర్యాల
వెంకటేశ్వర - కరీంనగర్ | తిరుమల - నల్గొండ | మోహన్ - జహీరాబాద్
శ్రీనివాస - జగిత్యాల | శ్రీనివాస - మిర్యాలగూడ | శాంతమహల్ - తాండూర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల
నటరాజ్ - నిజామాబాద్

GLOBAL CINEMAS LLP
GLOBAL CINEMAS

నేడే బ్రహ్మాండమైన విడుదల



తెలుగు వెర్షన్ 3డి:

శ్రీమయూరి
70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00 (1రోజు మాత్రమే)

మీరాజ్ సినిమాస్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.45,4.00,10.00

తెలుగు వెర్షన్ 2డి:

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00
మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 (1రోజు)

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీదేవి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00 | రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00 | ఇంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00

CINEPRIDE లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 10.45,2.15,5.45,9.15

AMEERPET 7.20,10.35 | ASIAN ఎ/సి - 4.20PM | ASIAN RADHIKA ఎ/సి - 1.15PM
Cine Planet ఎ/సి - 1.15PM | ASIAN 10.10,10.15,10.40PM | ASIAN ఎ/సి - 6.15PM

హిందీ వెర్షన్ 3డి:

వెంకటరమణ మెగాప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.00,9.15

రామకృష్ణ 35 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15 | తారకరామ - కాచిగూడ 11.00,2.15,5.45,9.00
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.30 | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.00

PRASADS బిగ్‌స్క్రీన్: 10.00,1.15,4.30,7.45,11.00 (3డి) 10.00,10.30,1.15,1.45,2.00,4.15,4.30,5.00, 5.15,7.30,7.45,10.15,10.45,10.45,11.00 (2డి)
PVR మాదాపూర్ - 10.00,10.05,12.40,1.30,4.00, 4.10,5.00,7.30,7.40,10.50,11.00,11.10
PVR 10.00,11.30,3.05,3.30,6.35,7.20,10.10,11.10
PVR 10.00,12.40,4.00,4.10,7.30,7.40,11.00,11.10
PVR కూకట్‌పల్లి - 10.00,10.05,12.30,1.25,1.30, 4.00,5.00,7.30,7.30,10.50,11.00,11.00
INOX - 10.00,10.00,10.55,1.20,2.10,4.05, 7.00, 7.35,10.20,10.40,11.00, 2డి:10.10, 10.25,12.55,3.50,4.10,7.10,10.30,10.50
INOX 9.00,9.15,12.15,3.10,3.30,6.25,6.45,9.40,10.00, 2డి:9.30,9.40,9.50,12.45,12.55,4.00,7.05,7.15,10.20,10.30
AMEERPET 10.00,1.15,4.30,7.50,11.10
SHAMEERPET 10.00,1.15,4.30,7.45,11.00
Cinepolis కూకట్‌పల్లి - 9.00,9.15,9.30,12.30, 12.45,3.40,4.00,7.00,7.30,10.20,10.30,11.0

Cinepolis 9.00,9.30,12.30,3.35,4.00,7.05,7.30,10.35,11.00
Cinepolis 9.00,9.20,12.30,1.00,3.25,4.00,6.45,7.30,10.00,10.10,11.00
TIVOLI 10.00,1.10,4.20,7.40,10.50
Cine Planet 9.50,1.05,4.15,7.30,10.35
- ఎ/సి 10.00,1.15,4.30,7.45,11.00
ASIAN 10.05,1.10,4.15,7.20,10.30
CINEPRIDE 11.00,2.30,6.00,9.30
ASIAN 9.55,1.10,4.20,7.30,7.40,10.40,10.50
ASIAN 9.55,1.00,4.05,7.10,10.15
ASIAN RADHIKA 9.55,1.05,4.15,7.25,10.35
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,5.45,9.00
Cinetown - మియాపూర్ 10.45,2.00,5.45,9.00
MULTIPLEX - 10.45,1.45,4.45,7.45,10.45
ASIAN ఎ/సి - 11.00,2.30,6.00,9.30

హిందీ వెర్షన్ 2డి:

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15 | ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00 | ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 7.00,10.00 | లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ప్రియా - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30 | రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00 | సెన్సేషన్ ఇన్‌సోమ్నియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15 | శ్రీరమణ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00 | సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00 | షమా సినిమా - జహనుమా 11.30,2.45,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00 | యాకుత్ మహల్ - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30 | మహాలక్ష్మి - కొత్తపేట 11.00,2.30,6.00,9.30
శారదా - కాప్రా 11.00,2.00,6.00,9.00 | ప్రశాంత్ - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఒక్కరోజు మాత్రమే:

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15 | గెల్యాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

హిందీ 3డి
S2 సినిమాస్ - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మల్టీప్లెక్స్ - హన్మకొండ
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
తిరుమల - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
వినోద ఎ/సి - ఖమ్మం
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
సితారా - సంగారెడ్డి
హిందీ 2డి
రామ్ లక్ష్మణ్ - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మల్టీప్లెక్స్ - హన్మకొండ
గీతా ఏషియన్ - నిజామాబాద్
శ్రీదేవి థియేటర్ - నిజామాబాద్
మయూరి - మంచిర్యాల
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి - తాండూర్

సాయిబాబా - షాద్‌నగర్
అనురాగ్ - జహీరాబాద్
తెలుగు 3డి
విజయ థియేటర్ - హన్మకొండ
తెలుగు 2డి
ఏషియన్ శ్రీదేవి మల్టీప్లెక్స్ - హన్మకొండ
శాంభవి - కాజీపేట
రామక్రిష్ణ - తొర్రూర్
వెంకట్రామ - మహబూబాబాద్
సత్యభాస్కర్ - మణుగూరు
అరవింద్ - నర్సంపేట
క్రిష్ణ కళామందిర్ - జనగాం
శాంతి - మర్రిపెడ
శివ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీరామ - జగిత్యాల
లక్ష్మి ఎ/సి - సిరిసిల్ల

సాయికృష్ణ - మెట్‌పల్లి
హరిహర - జమ్మికుంట
శ్రీనివాస - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
గీతా ఏషియన్ - నిజామాబాద్
విఆర్‌డిఆర్ - సూర్యాపేట
పివిఎన్ సినీమాక్స్ - నల్గొండ
క్రిష్ణప్రియ - కోదాడ
రాఘవ - మిర్యాలగూడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - తిరుమలగిరి
ఆదిత్య 70 - ఖమ్మం
వేణుగోపాల్ - పాల్వంచ
గోపాలకృష్ణ - భద్రాచలం
విశ్వరూప - కొత్తగూడెం
సీతారామ - ఇల్లందు
శ్రీనివాస - సత్తుపల్లి

మయూరి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
శారద ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
శైలజ - వికారాబాద్
సాయిబాబా - షాద్‌నగర్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
వెంకటేశ్వర - నారాయణఖేడ్
శ్రీరామ - వనపర్తి
లక్ష్మి ఎ/సి - అచ్చంపేట
యాదగిరి - గజ్వేల్
బాలాజీ - సిద్దిపేట
మహేశ్వరి - సదాశివపేట
సంతోష్ - రామాయంపేట
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్
35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

PRASADS 8.45,8.45,8.45,10.15,11.00, 11.30,1.00,1.45,2.00,4.00,4.30, 7.00,7.45,8.00,10.00,10.45,11.00
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX ఎ/సి - 10.10,1.00,3.55,7.50,10.50
INOX ఎ/సి - 10.10,1.05,4.30,7.25,10.20
AMEERPET - 10.10,10.25,1.50,4.20,8.00,10.40
SHAMEERPET - 10.30,1.30,4.40,7.40,10.45
Cinepolis ఎ/సి - 9.45,1.30,4.20,7.40,10.50

Cinepolis ఎ/సి - 9.30,12.50,4.10,7.25,10.35
Cinepolis ఎ/సి - 9.30,12.40,4.40,7.25,10.20
TIVOLI 11.00,1.50,4.40,7.40,10.40
Cine Planet 10.30,10.45,1.05,1.25,4.20,7.15,7.40,10.10
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - 11.00,2.00,6.00,9.00
ASIAN ఉప్పల్ - 10.30,10.40,1.25,1.30, 4.25,4.30,7.15,7.45,10.10,10.15
CINEPRIDE ఎ/సి - 11.30,2.30,6.30,9.15
ASIAN 10.30,1.25,4.20,7.15,10.10

ASIAN - 10.40,10.50,1.35,1.45,4.30,7.25,7.30,10.20
ASIAN RADHIKA 10.30,1.30,4.25,7.30,10.20
ASIAN ఎ/సి - 11.15,2.00,6.00,9.15
Cinetown ఎ/సి - 11.15,2.15,6.00,9.15
MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,11.15,1.45, 2.00,4.30,4.45,7.15,7.30,10.00,10.45
ASIAN చింతల్ 11.00,2.15,6.15,9.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

శాంతి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00 | సుష్మా - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | శ్రీరామ - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00 | శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30 | సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00 | కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00 | అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30 | స్వప్న 70 - కాటేదాన్ 11.00,2.15,6.00,9.00
పద్మావతి సినీప్లెక్స్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00 | విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00 | జ్యోతి - ఐడిఎబోల్లారం 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | సత్యం - అమీర్‌పేట 11.00,2.00,6.00,9.00 | సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15 | BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00 | వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00 | మహేశ్వరి సినిమాస్ - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15 | విమల్ - బాలానగర్ 11.00,2.00,6.00,9.00 | గణేష్ - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00 | జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00 | ముక్తా 35 - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15 | SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00 | కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ మల్టీప్లెక్స్ ఎ/సి - కరీంనగర్ | SVC తిరుమల ఎ/సి - ఖమ్మం | SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC నటరాజ్ 70 - నల్గొండ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ 70 ఎ/సి - వరంగల్
దేవి 70 ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
ఎస్‌విసి దేవి - జనగాం
భవాని 70 - కాజీపేట
జయశ్రీ - నర్సంపేట
వెంకటేశ్వర - తొర్రూర్
లక్ష్మి 70 - మర్రిపెడ
తిరుమల - ములుగు
బాలాజి - చేర్యాల
ఊర్వశి - భూపాలపల్లి
జయ డీలక్స్ - పరకాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
మెహర్‌రంగ ఎ/సి - పసర
అన్నపూర్ణ ఎ/సి - చేల్పూర్
సూర్యకళామందిర్ - నెక్కొండ
తిరుమల ఎ/సి - పాలకుర్తి
మోహన్ ఎ/సి - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
సన్ సినిమా - కమలాపురం

ఖమ్మం
నర్తకి 70 - ఖమ్మం
దుర్గా కళామందిర్ - కొత్తగూడెం
ఉదయభాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
కళాంజలి ఎ/సి - ఇల్లందు

శాంతి 70 ఎ/సి - మధిర
సాయిసుమన్ - అశ్వరావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి 70 ఎ/సి - వైరా
శివం 70 ఎ/సి - సారపాక
శ్రీదుర్గ 70 - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
సాయిబాలాజి - నేలకొండపల్లి

కరీంనగర్
శ్రీసాయికృష్ణ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - జగిత్యాల
విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజరాజేశ్వరి - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
రాజశ్రీ ఎ/సి - రాయ్‌కల్
శ్రీనివాస - చొప్పదండి
శారది పిక్చర్‌ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
లలిత - నిజామాబాద్
ప్రియా 35 - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర ఎ/సి - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం

పరమేశ్వర - బిచ్‌కుంద
లక్ష్మి 70 ఎంఎం - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
సుదర్శన్ ఎ/సి - భీమ్‌గల్
క్రిష్ణ సినిమా - నందిపేట్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా 70 - నారాయణపేట
శ్రీనివాస 70 ఎంఎం - జడ్చర్ల
శ్రీ సాయిరామ్ - అచ్చంపేట
రవి ఎ/సి - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కోస్గి
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేరు
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
సత్యనారాయణ - మద్దూర్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ ఎ/సి - సూర్యాపేట
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
రంగ 70 ఎ/సి - కోదాడ

వసుంధర ఎ/సి - భువనగిరి
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
సుజన ఎ/సి - చిట్యాల
లక్ష్మి 70 ఎంఎం - మాల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
సత్యనారాయణ - చండూర్
వెంకటరమణ - నేరేడుచెర్ల
జగదాంబ - వెంకటాపురం
లక్ష్మి సినిమా - యాదగిరిగుట్ట
ఆనంద్ రాయల్ - దిండి
తారా 70 - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస ఎ/సి - మంచిర్యాల
నారాయణ 70 - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - ఖాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - భైంసా
లక్ష్మి 70 ఎంఎం - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి రామ్‌నగర్
జగదాంబ ఎ/సి - ఇచ్చోడ

మెదక్
సినీమాక్స్ 70 ఎ/సి - మెదక్
సీతారామ 70 - సిద్దిపేట
శ్రీనివాస - సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి

జ్యోతి ఎ/సి - సదాశివపేట
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరామ్ - రామాయంపేట
సువర్ణ 70 - నారాయణఖేడ్
పావని 70 - వెల్దుర్తి
వెంకటేశ్వర 70 - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
లక్ష్మి ఎ/సి - శంకరంపేట

రంగారెడ్డి
సినీమాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
2K Projectionతో ప్రారంభ చిత్రం
భవాని 70 ఎ/సి - పరిగి
లక్ష్మి 70 ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర 70 - చేవెళ్ల

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడలి సంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
లక్ష్మి 70 ఎ/సి - కర్టగి
సవిత - దేశాయ్‌క్యాంప్
శివమాత - సరివార్
విజయ 70 ఎ/సి - మస్కి
భారతి 70 - దేవదుర్గ్
ఎస్ఐ టాకీస్ - పొట్నాల్
శివ 70 ఎ/సి - కొప్పల్
మంజునాథ - అంచనాల క్యాంప్
మరియు మీ అభిమాన థియేటర్లలోత



శ్రీకృష్ణ తులాభారంలో కృష్ణకుమారి, ఎన్టీఆర్, జమున

నిక్కీ.. 'పక్కా' రజనీ ఫ్యాన్ !

"నా పేరు నిక్కీ. నేను సౌత్ ఇండియన్ సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారికి చాలా పెద్ద ఫ్యాన్‌ని. సినిమా పరిశ్రమలోకి వచ్చినప్పటి నుంచే కాదు. నా చిన్నతనం నుంచే సూపర్‌స్టార్ సినిమాలు చూసి పెరిగాను. ఇప్పుడు 'పక్కా' చిత్రంలో నటించడానికి కూడా ఆయనే కారణం" అని అంటున్నారు నిక్కీ గల్రాని. నటి సంజన చెల్లెలుగా సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టారు నిక్కీ గల్రాని. దక్షిణాది భాషల్లో పలు సినిమాల్లో నటించారు. తాజాగా ఆమె విక్రమ్‌ప్రభు సరసన 'పక్కా' అనే సినిమాలో నటిస్తున్నారు. విక్రమ్ ప్రభు సరసన నిక్కీ నటిస్తోన్న రెండో చిత్రమిది. ఇందులో ఆమె గ్రామీణ యువతిగా, రజనీకాంత్‌కి పెద్ద అభిమానిగా కనిపిస్తారు. "నిజ జీవితంలో నేనెలా ఉంటానో, నా అభిమానం ఎంత గొప్పగా ఉంటుందో 'పక్కా' చిత్రంలో చూడొచ్చు. నేను ఈ సినిమాను అంగీకరించడానికి ఏకైక కారణం రజనీసార్" అని ఆమె అన్నారు. ఈ చిత్రంలో బిందుమాధవి మరో నాయిక. ఎస్.ఎస్.సూర్య దర్శకత్వం వహిస్తున్నారు.



నిక్కీ గల్రాని




విజయ్ దేవరకొండ, పునీత్‌రాజ్‌కుమార్

సీనియర్.. జూనియర్!

పరిశ్రమలో ఎదుగుతున్న కొద్దీ సీనియర్లల గుర్తిస్తుంటే, మనసారా ఆదరిస్తుంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ఇప్పుడు అలాంటి అనుభూతికే లోనవుతున్నారు విజయ్ దేవరకొండ. 'పెళ్లిచూపులు', 'అర్జున్‌రెడ్డి' చిత్రాలతో ఆయన ఫేమ్ ఎల్లలుదాటింది. తెలుగు వారితో పాటు పొరుగు వారు కూడా విజయ్ దేవరకొండ ప్రతిభను మెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన తెలుగుతో పాటు తమిళంలోనూ సినిమాలు చేయడానికి ఉత్సాహపడుతున్నారు. కారణాలు తెలియదు కానీ, ఇటీవల బెంగుళూరుకు కూడా వెళ్లారు. అక్కడ పునీత్ రాజ్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయన్ని కలిశారు. ఆయనతో కలిసి ఫొటో కూడా తీసుకున్నారు. విజయ్ దేవరకొండ, పునీత్ ఇద్దరూ నల్లటి రంగు దుస్తుల్లో మెరిశారు. వారిద్దరూ కలిసి తీసుకున్న ఫొటో బుధవారం సోషల్‌మీడియాలో హల్‌చల్ చేసింది. 'పునీత్ అన్నతో సరదాగా గడిపాన'ంటూ విజయ్ ట్వీట్ చేశారు. 'సూపర్ టాలెంటెడ్ విజయ్‌ని ఇంట్లో కలిశాన'ని పునీత్ చెప్పారు. ఈ వారం గొప్పగా ప్రారంభమైందని ఆయన సోషల్ మీడియా సాక్షిగా వెల్లడించారు.

'ప్యాడ్‌మ్యాన్' సైకిల్ వేలం!

అక్షయ్‌కుమార్ హీరోగా నటించిన చిత్రం 'ప్యాడ్‌మ్యాన్'. ఆయన భార్య ట్వింకిల్ ఖన్నా ఈ సినిమాకు నిర్మాత. మహిళలకు నెలసరి సమయంలో ఉపయోగపడే శానిటరీ ప్యాడ్‌లను తయారు చేసి పంచిన ఘనత అరుణాచలం మురుగనాథమ్ సొంతం. ఆయన కథతో రూపొందిన చిత్రం 'ప్యాడ్‌మ్యాన్'. ఆర్.బాల్కీ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో అక్షయ్‌కుమార్ ఓ సైకిల్ తొక్కుతారు. ఆ సైకిల్‌ను ఓ వెబ్‌సైట్ ద్వారా వేలం వేసి, వచ్చే నగదుతో శానిటరీ న్యాప్‌కిన్‌లను కొనే ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాటిని ఓ స్వచ్ఛంధ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఉచితంగా పంచడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాను వచ్చేనెల విడుదల చేయనున్నారు. అక్షయ్‌కి జోడీగా ఇందులో రాధికా ఆప్టే, సోనమ్ కపూర్ నటించారు. అక్షయ్‌కుమార్ ఈ సినిమా ప్రమోషన్‌లో అత్యంత ఉత్సాహంతో పాల్గొంటున్నారు. ఆయన మాట్లాడుతూ "సెట్లో ఉన్నంతవరకు నేను దర్శకులకు బానిసను. వాళ్లేం చెప్తే అది చేస్తాను. నాతో పనిచేయించుకోమని వాళ్లకు చెప్తుంటాను" అని అన్నారు.



అక్షయ్‌కుమార్



వరుణ్ ధావన్, బనితా సందు

ఏప్రిల్‌లో అక్టోబర్!

నిజమే... ఏప్రిల్‌లో అక్టోబర్ వచ్చేస్తుంది. కొంతమంది ప్రేక్షకులు కూడా ఈ అక్టోబర్ కోసం చాలా ఎగ్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. ఊరుకోండి... అలా ఎలా వస్తుంది? మీరు ఏ క్యాలెండర్ చూస్తున్నారేంటి? వంటి ప్రశ్నలు మైండ్ లోంచి తీసేయండి! ఇక్కడ 'అక్టోబర్' అనేది నెల కాదు... ఒక హిందీ సినిమా పేరు. 'విక్కీ డోనర్', 'మద్రాస్ కేఫ్', 'పీకూ' వంటి హిట్ సినిమాల తర్వాత సుజిత్ సర్కార్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. ఇందులో వరుణ్ ధావన్ హీరో. బనితా సందు హీరోయిన్. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 13న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అదండీ సంగతి... ఏప్రిల్‌లో అక్టోబర్ వచ్చేస్తుందన్న మాట!